సంపుటి-10, సంచిక-3
15వ శాసనసభ
సమావేశము-VIII

వెల : రూ. 17-00
23 మార్చి, 2022
బుధవారం
(శక సంవత్సరము-1943
ఫాల్గుణం-21)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం	పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)	1
2.	వాయిదా తీర్మానం - తిరస్కరణ	1
3.	వాగ్రూప ప్రశ్నలు - సమాధానాలు	2 - 52
4.	జీరో అవర్	52 - 58
5.	ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్	58 - 59
6.	జీరో అవర్ కొనసాగింపు	59 - 89
7.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	89
8.	ప్రభుత్వ బిల్లుల ప్రవేశం, చర్చ, ఆమోదం 1. The Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022 2. The Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022	89 - 104
9.	గౌరవ సభాపతిచే ప్రకటన (శాసనపరిషత్తులో ఆమోదం పొందిన బిల్లుల గురించి)	104
10.	ఆర్థిక ప్రతిపాదనల ప్రవేశం, ఆమోదం	104 - 106
11.	స్వల్పవ్యవధి చర్చ (లిక్కర్ పాలసీపై)	106 - 130
12.	సభ వాయిదా (సా.గం.4.42ని.లకు)	130

J.NO. 42-146

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ అధికారులు :

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి

శాసనమండలి అధికారులు :

కార్యదర్శి (ఇంఛార్జ్)	:	శ్రీ కె. రాజకుమార్
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎం.విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీమతి ఆర్. వనితారాణి
సహాయ కార్యదర్శులు	:	శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె.భారతి
		శ్రీమతి డి.విజయ కుమారి
		శ్రీమతి జి.భారతలక్ష్మి
		శ్రీ ఆర్.శ్రీనివాసరావు
		శ్రీమతి వై.వి.రజని
		శ్రీ వి.విశ్వనాథం
		శ్రీ ఎం.ఈశ్వరరావు
		శ్రీమతి ఎన్. ఇందిరా కుమారి
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్.శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

బుధవారం, మార్చి 23, 2022

* * *

(సభ ఉదయం గం. 9.00లకు ప్రారంభమైనది, గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

(ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి ఆదిరెడ్డి భవాని, శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు, శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి), శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) నల్ల కండువాలు ధరించి సభకు హాజరయ్యారు)

వాయిదా తీర్మానం

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మద్య నిషేధం గురించి శ్రీమతి ఆదిరెడ్డి భవానీ మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి ఆదిరెడ్డి భవాని, శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు, శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి), శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) స్పీకర్ పోడియం వద్దకు చేరి, కల్తీ సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అంటూ నినాదాలు చేశారు. సహజ మరణాలు అంటున్నారు దాని మీద డిస్కషన్‌కు అవకాశం ఇవ్వండి అధ్యక్షా అని కోరారు)

ఎరువుల లభ్యత

ప్రశ్న నం.1534(71)

సర్వశ్రీ ఏలూరి సాంబశివరావు, డా. నిమ్మల రామానాయుడు, నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అచ్చెన్నాయుడు కింజరాపు – ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా?

అ) రాష్ట్రంలో ఎరువుల కొరత, ధరల పెరుగుదల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చినదా;

ఆ) అయినచో, జిల్లాల వారీగా ఎరువుల లభ్యత మరియు వాటి ధరల వివరములు ఏమి?

ఇ) ఎరువుల కొరతను తీర్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి?

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ కురసాల కన్నబాబు) గారి సమాధానం:

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) రాబోవు 2022 ఖరీఫ్ సీజన్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని శాఖ ఈ క్రింది విధంగా 4 అంచెల వ్యవస్థలో ఎరువులు నిల్వ చేయడం, ముందుగా సిద్ధంగా ఉంచడం ప్రారంభించింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా గ్రామ స్థాయిలో ఎరువుల నిలువలు పెడుతున్నాము. అన్ సీజన్ అయినప్పటికీ, వైయస్ఆర్ రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచుతున్నాము.

1. గ్రామ స్థాయి ఆర్.బి.కె / మార్క్‌ఫెడ్ గోడౌన్లలో 10.5.2022న లేదా అంతకు ముందు అన్ని గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ ద్వారా ప్రారంభ పరిమాణంలో ఆర్‌బికె ఒక్కింటికి 10 మెట్రిక్ టన్నుల చొప్పున 60,000 మెట్రిక్ టన్నులు. (అంటే ఆర్.బి.కె ఒక్కింటికి 7.0 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియా 1.0 మెట్రిక్ టన్నుల చొప్పున డిఏపి 0.5 మెట్రిక్ టన్నుల చొప్పున ఎం.ఓ.పి మరియు 1.5 మెట్రిక్ టన్నుల చొప్పున మిశ్రమాలు).
2. మండల స్థాయిలో మే 31కి ముందు పిఏసిఎస్ / ఎల్ఏఎంపిఎస్ / డిసిఎంఎస్‌లో 60,000/-మెట్రిక్ టన్నుల నిల్వ ప్రదేశం అందుబాటులో ఉంది.
3. మే 31 కంటే ముందు సబ్ డివిజనల్ స్థాయి – ఆర్.బి.కె హబ్‌లు – 30,000/- మెట్రిక్ టన్నులు
4. జూన్ 15కి ముందు జిల్లా స్థాయి మార్క్ ఫెడ్ గోడౌన్ – (1,50,000/- మెట్రిక్ టన్నులు)/ రిటైలర్లు మరియు టోకు వ్యాపారులు (4,00,000 మెట్రిక్ టన్నులు) / కంపెనీ / తయారీదారు (1,00,000 గోడౌన్‌లు ఉన్నాయి)

అధ్యక్షా, రాష్ట్రంలో గత ఖరీఫ్‌లో గానీ అంతకుముందు గానీ, ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల ప్రకారం బఫర్ స్టాక్సు పెద్ద ఎత్తున ఉంటాయి. ఎక్కడా రైతులకు కొరత రాకూడదని, ఎరువులు అందక రైతు ఇబ్బంది పడకూడదని, ఎరువుల కోసం క్యూలో నిలబడి అష్టకష్టాలు పడకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నాము. గతంలో ఎప్పుడూ లేని విధంగా బఫర్ స్టాక్సు ఉంచడమే కాకుండా, ఆర్.బి.కెల్లో ఎరువులను అందుబాటులో ఉంచడం వల్ల, రైతుకు చాలా సౌలభ్యంగా ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఎరువుల లభ్యత గురించి కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల, ఎరువుల కొరత ఉందని తెలుగుదేశం పార్టీ వారు చాలా చోట్ల ఆందోళనలు సృష్టించడానికి ప్రయత్నాలు చేశారు. నిజానికి ఎక్కడా ఎరువుల కొరత లేదు అనే విషయాన్ని మీకు అంకెలతో సహా సోదాహరణంగా వివరిస్తాను. ఖరీఫ్ 2021లో కావలసిన ఎరువులు 20 లక్షల 20 వేల మెట్రిక్ టన్నులైతే, ప్రారంభ నిల్వతో కలుపుకుని మొత్తం 23 లక్షల టన్నులను అందుబాటులో ఉంచాము. ముగింపు నిల్వ, అంటే అమ్మకాలు పూర్తవగా మిగిలినది 6 లక్షల 96 వేల మెట్రిక్ టన్నులు. అలాగే, రబీలో 2021–22 సంవత్సరానికి 23 లక్షల 45 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు కావలసి ఉందని అంచనా వేయగా, 24 లక్షల 07 వేల మెట్రిక్ టన్నులు

అందుబాటులో పెట్టాము. దానివల్ల దాదాపు 19 లక్షల 18 వేల మెట్రిక్ టన్నులు అమ్మితే, ముగింపు నిల్వగా 4 లక్షల 88 వేల మెట్రిక్ టన్నులు మన దగ్గర ఉన్నాయి. అదే విధంగా, డిఏపి కొరత ఉందని తెలుగుదేశం వారు పెద్ద ఎత్తున ప్రచారం చేశారు.

(వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం ఇస్తున్నప్పుడు, స్పీకర్ పోడియం వద్ద నిల్చున్న ప్రతిపక్ష సభ్యులు, ధాన్యం ధర ఇవ్వలేదు, ఎరువులు అందుబాటులో లేవు, ఆన్‌లైన్‌లో కనపడట్లేదు అని, కొంతమంది రైతులకు ఎరువులు ఇవ్వట్లేదు, ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి ఇంత సమయం తీసుకుంటున్నారు, ఇది ప్రశ్నలకు సమాధానమా లేక ఉపన్యాసమా అంటూ వ్యాఖ్యలు చేశారు.)

ఉ.9.10

(వెల్ మరియు పోడియంలోనున్న సభ్యులు టీడీపీ సభ్యులపై ఉన్న సస్పెన్షన్ ఎత్తి వేయమని గౌరవ సభాపతితో అన్నారు)

నిజానికి డీఏపీ కొరత ఎప్పుడూ రాలేదు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వాళ్ల అనివార్యత దృష్ట్యా వేరే రాష్ట్రాలకు అత్యధికంగా కేటాయింపులు చేసినప్పటికీ యూరియా, డీఏపి కొరత ఎక్కడా రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. డీఏపీ లభ్యత 3.75లక్షల టన్నులు అయితే మొత్తం 3,52,000టన్నులు డీఏపీని విక్రయించగా ఇంకా 23వేల టన్నుల నిల్వ ప్రభుత్వం దగ్గర ఉంది. ఎప్పటికప్పుడు ఇతర రాష్ట్రాల్లో ఇబ్బంది ఉన్నా రైతులకు కోటా పెట్టి ఎరువులు ఇచ్చినప్పటికీ కూడా, మన రాష్ట్రంలో ఏ రోజు ఆ పరిస్థితి రాలేదు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు కేంద్ర రసాయన మరియు ఎరువుల శాఖ మంత్రిగారికి ఎప్పటికప్పుడు లేఖల వ్రాస్తూ తద్వారా కేటాయింపులు ఇస్తామన్న పరిమాణంలో తప్పకుండా వారు కేటాయిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగం చాలా వేగంగా వృద్ధి చెందుతున్న తరుణంలో ఎరువులకు ఎక్కడా ఎలాంటి లోటు లేకుండా చూడాలని ఎప్పటికప్పుడు మన రాష్ట్రానికి కేటాయింపులు ఇవ్వాలని లేఖలు రాశారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా ఎరువులు నిరంతరం ఇచ్చే విధంగా ఉన్నతాధికారుల్ని నేరుగా దిల్లీలోని కేంద్ర ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపే విధానాన్ని తీసుకొచ్చాం. ఎప్పుడూ, ఎక్కడా ఏ సమస్య రాకుండా చూస్తున్నాం. దాంతోపాటు ఎరువుల దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం చేశాం. ఎందుకంటే, కృత్రిమ కొరత ఉందని కొన్ని పత్రికల్లో రాశారు. ఆ కృత్రిమ వార్తలను చూసి ధరలు పెంచే కార్యక్రమాలు జరగడం, కొన్ని సందర్భాల్లో చూసినప్పుడు, విజిలెన్స్ దాడులు, ఎమ్మార్పీ కన్నా అదనంగా అమ్మితే, వాళ్ల లైసెన్సులు రద్దు చేసే స్థాయికి కూడా తీసుకువెళ్లామని మీకు తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా వచ్చే సీజన్ కోసం ఎరువులన్నింటినీ సిద్ధంగా ఉంచాం. ముందస్తు ఎరువుల నిల్వలు 8లక్షల టన్నులు మన దగ్గర ఉన్నాయి. ఇందులో ఇంతకుముందు నేను చెప్పినట్టుగా ఆర్‌బీకేల్లో, మండలాల్లో, మండల స్థాయి హబ్స్‌లో, జిల్లా స్థాయిలో, డీలర్స్ దగ్గర ఎంతెంత నిల్వలు

ఉన్నాయో వివరాలు చెప్పాం. మార్క్‌ఫెడ్ దగ్గర బఫర్ స్టాక్స్ 1లక్షా 50వేల మెట్రిక్ టన్నులు పెట్టాం. ఎప్పుడైతే బఫర్ స్టాక్స్ మన దగ్గర ఉన్నాయో, ఎక్కడైనా ఏ చిన్న సమస్య వచ్చినా సత్వరమే అధిగమించడానికి బఫర్ స్టాక్స్ నుంచి, మార్క్‌ఫెడ్ నుంచి సరఫరా చేస్తున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఒక విషయం చెప్పాలి. తెలుగుదేశం పార్టీ నాయకులు రైతుల కోసం చాలా చేశామని చెబుతుంటారు. సూటిగా వారిని అడుగుతున్నాను. ఏ రోజైనా గ్రామాల్లో నేరుగా రైతుకి ఒక బస్తా ఎరువు ఇవ్వాలన్న ఆలోచన వారికి వచ్చిందా అని అడుగుతున్నాను. ఇవాళ ఆర్‌బీకేలో ఆర్డర్ చేస్తే నేరుగా రైతు ఇంటికి తీసుకువెళ్లే కార్యక్రమం చేస్తున్నాం. వాళ్లే ఊహించుకుంటారు. వాళ్ల ఊహ వచ్చిన వెంటనే కొన్ని పత్రికల్లో వార్తలు వస్తాయి. ఆ వార్తలను పట్టుకొని వాళ్లే ఆందోళనలు చేస్తారు.

(మా సభ్యుల పైన ఉన్న సస్పెన్షన్ ఎత్తి వేయండి సార్ అని టీడీపీ సభ్యులు జోగేశ్వరరావు గారు అన్నారు)

ఇది తెలుగుదేశం నాయకులకు అలవాటై పోయింది. దయచేసి మీద్వారా సభ్యులు ఏదైనా అనుబంధ ప్రశ్నలు వేస్తే సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం.

(కపిలేశ్వరపురం మండలం, వల్లూరు గ్రామంలో ఎరువుల కోసం రైతులు ఆందోళన చేస్తే నేనే నచ్చజెప్పానని టీడీపీ సభ్యులు జోగేశ్వరరావు గారు అన్నారు)

జోగేశ్వరరావు గారు మాట్లాడాలని అనుకుంటున్నారు. వారికి మైకు ఇవ్వండి సర్. మైకు తీసుకొని మాట్లాడమనండి. మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. ప్రతిపక్ష సభ్యులు ఏదైనా అడిగితే సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

రాష్ట్రంలోని పేద ప్రజలకు ఇళ్ళు

ప్రశ్న నెం.1520(72)

సర్వశ్రీ అమర్‌నాథ్ గుడివాడ, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కొఠారి అబ్బయ్య చౌదరి, శ్రీమతి రెడ్డి శాంతి, అనంత వెంకట రామిరెడ్డి– ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో పేద ప్రజలకు పక్కా గృహాల మంజూరు కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

ఆ) 2019, జూన్ నుండి ఇప్పటి వరకు ఆ గృహాల నిర్మాణం కోసం ప్రభుత్వం ఖర్చు చేసిన పూర్తి మొత్తం ఎంత;

ఇ) ఆ వివరాలేమిటి?

గౌరవనీయులైన గృహనిర్మాణ శాఖ (శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు) గారి సమాధానం:

అ) రాష్ట్రంలోని అర్హులైన పేద ప్రజలందరికీ 30.6 లక్షల గృహాల మంజూరుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఫేజ్–I కింద రూ.28,080కోట్ల ప్రాజెక్టు వ్యయంతో 15.6లక్షల గృహాలను ఇప్పటికే మంజూరు చేయడమయింది.

ఆ) ఇప్పటి వరకు ప్రభుత్వం ఖర్చు చేసిన మొత్తం వివరాలు క్రింది విధంగా ఉన్నాయి

1. ఇళ్ళ స్థలాల కోసం భూసేకరణపై ఖర్చు చేసిన మొత్తం రూ.10,244కోట్లు
2. భూమిని చదును చేయడంపై ఖర్చు చేసిన మొత్తం రూ.1,234కోట్లు
3. లేఅవుట్లలో మౌలిక సదుపాయాలపై ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం రూ.1,200కోట్లు
4. లబ్ధిదారులకు చేసిన చెల్లింపులు రూ.2,643.31కోట్లు
5. లబ్ధిదారులకు చేసిన చెల్లింపులపై జిల్లా వారీగా వివరాలను అనుబంధంగా సమకూర్చడమయింది.

2019, జూన్ నుండి నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ళ క్రింద లబ్ధిదారులకు చేసిన చెల్లింపుపై జిల్లా వారీ వివరాలు

వరుస సంఖ్య	**జిల్లా పేరు**	**లబ్ధిదారులకు చేసిన చెల్లింపు (రూ.కోట్లలో)**
1	అనంతపురము	225.05
2	చిత్తూరు	477.53
3	తూర్పు గోదావరి	219.40
4	గుంటూరు	149.44
5	కృష్ణా	175.43
6	కర్నూలు	136.96
7	ప్రకాశం	125.71
8	ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు	86.82
9	శ్రీకాకుళం	229.45
10	విశాఖపట్నం	112.95
11	విజయనగరం	228.28
12	పశ్చిమ గోదావరి	327.41
13	వైఎస్ఆర్ కడప	148.82
	మొత్తం	**2643.31**

(మద్యంపై న్యాయ విచారణ జరిపించాలని టీడీపీ సభ్యులు అన్నారు)

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్. అమర్‌నాథ్ గుడివాడ (SRI A.V.S.S. AMARNATH GUDIVADA) (అనకాపల్లి): అధ్యక్షా, ధన్యవాదాలు. రాష్ట్రంలో పేదలందరికీ ఇళ్లు ఇచ్చే పథకానికి సంబంధించి వేసిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం తెలియజేశారు. గౌరవ మంత్రిగారిని కొన్ని అంశాలు అడగాలనే ఉద్దేశంతో వేసిన ప్రశ్న ఇది. స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాల కాలంలో మనం ఉన్నాం. స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలకు అంటే 1971–72లో దేశంలో "గరీబీ హఠావో" నినాదం చాలా పెద్ద యెత్తున జరిగింది. దేశంలో ఉన్న ప్రజలు మన బ్రతుకులు మారుతాయి, మన జీవన విధానం మారుతుంది, పేదవాడి కష్టాలు గట్టెక్కుతాయనే ఆశతో ఎదురు చూసిన సందర్భాలను మనం చూశాం. టైటిల్ అయితే "గరీబీ హఠావో" అనే పేరు హిట్ అయినప్పటికీ పేదవాడి జీవితాల్లో మాత్రం మార్పు ఎక్కడా రాలేదు. పేదవాడి కష్టం, పేదవాడి వారి ఆలోచనా విధానం, మన పుట్టుక అనేది మన చేతుల్లో ఉండదు. మన నుదుటి మీద రాసిన రాత, చేతి మీద గీత దేవుడు రాస్తాడు. మనం గొప్ప వాడుగా పుట్టాలా, లేదా పేదవాడుగా పుట్టాలా అనేది మన చేతుల్లో ఉండదని మనందరికీ తెలుసు. ఒక గుర్రం మీద స్వారీ చేసినప్పుడు సదరు గుర్రానికి గంతలు కట్టి గమ్యానికి చేరుతాం. 75 సంవత్సరాల స్వాతంత్ర్యంలో ఎన్నో ప్రభుత్వాలు, పేదవాడు అనే గుర్రం మీద స్వారీ చేసి, అధికారం చేజిక్కించుకోవడం కోసం, గమ్యాన్ని చేరిన తరవాత వారిని వదిలి వెళ్లిపోయిన సందర్భాలను మనం ఎన్నో చూశాం.

కానీ ఈ రోజు, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు నవరత్నాల కింద అనేక కార్యక్రమాలు పెట్టినప్పటికీ, అనేక పథకాలు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబిటి) ద్వారా ప్రతి పేదవాడికి అందించినప్పటికీ, ప్రపంచ చరిత్రలో పేదలందరికీ ఇళ్లు సాకారం చేయాలనే ఒక గొప్ప పథకాన్ని తీసుకొచ్చారు. ఇందులో ఏ విధమైన అనుమానం లేదు. ఎందుకంటే 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఎంతో మంది రాష్ట్ర ముఖ్యమంత్రులు, దేశంలో ఎంతోమంది ప్రధాన మంత్రులుగా పని చేశారు. ఒక రాష్ట్రంలో 30లక్షల మంది పైచిలుకు పేదవారికి సొంత ఇంటి కలను నెరవేర్చిన ప్రభుత్వం నాకు తెలిసి ఈ 75 సంవత్సరాల చరిత్రలో దేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం లేదని చెప్పడానికి గర్వ పడుతున్నాను.

ఈ రోజు 30లక్షల మంది పేదలకు ఇళ్లు అందించే కార్యక్రమం మన ప్రభుత్వం చేస్తోంది. ఈ రోజు పేదవాడికి సొంత ఇల్లు, తినడానికి తిండి, అవసరానికి విద్య ఉండాలి. వారి జీవన విధానంలో మెరుగైన మార్పులు తీసుకురావాలి, వారికి ఆరోగ్యపరమైన సమస్య వస్తే సరైన వైద్యం అందించాలనే నాలుగు స్తంభాల మీద జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం నడుస్తోంది. ప్రతి పేదవాడికి ఎదగాలనే ఉత్సాహం, పరిగెత్తే మనసు ఉంటుంది. కానీ దానిని సాకారం చేసుకోడానికి సరైన నాయకుడు, పాలించే రాజు సరైన పద్ధతిలో ఆ రాజ్యాన్ని ముందుకు తీసుకెళ్లినప్పుడు మాత్రమే ఆ పేదవాడి కల సాకారం అయ్యే సందర్భాలు వస్తాయి. రానున్న కాలంలో రాష్ట్రంలో ఉన్న పేదవారి జీవన విధానం మారుతుందనే నమ్మకం రాష్ట్రంలోనున్న ప్రతి పేదవాడికి కలిగింది. అలా కాని పక్షంలో వారు రెక్కలు లేని పక్షులుగా మిగిలిపోయే పరిస్థితులు ఉంటాయని మనందరికీ తెలుసు.

ఉ.9.20

(అప్పటికే ప్రతిపక్షసభ్యులు నల్లకండువాలు ధరించి పోడియం వద్ద నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

ప్రభుత్వం ఏర్పాటై దాదాపు 32నెలలు పూర్తయిన సందర్భంలో ఈ రోజు దాదాపు రూ.1,35,000కోట్లు డైరక్ట్ బెనిఫిషియరీ ట్రాన్స్‌ఫర్ (DBT) ద్వారా అనేక పథకాలను రాష్ట్రంలో ఉన్న ప్రజలకు అందించాం. ఈ రోజు అమలు చేస్తున్న ప్రతీ పథకాన్ని ఎంతో పారదర్శకతతో, ఎక్కడా అవినీతికి చోటు ఇవ్వకుండా ఖర్చు పెట్టే ప్రతీ రూపాయి నేరుగా పేదవాడికి అందించే కార్యక్రమం చేశాం. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న ఏ ప్రతిపక్షపార్టీ కూడా గ్రామాలలో ఉన్న వారి పార్టీ నాయకులకో, కార్యకర్తలకో కక్ష్య సాధింపుగా వారికి పథకాలు అందించలేదు అనే మాట అనడానికి వారికి అవకాశం ఇవ్వకుండా చేసిన సందర్భాలు మనం చూశాం.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు మా సభ్యులపై సస్పెన్షన్ ఎత్తి వేయండి అని సభాపతిని అడిగారు)

ఈ రోజు రాష్ట్రంలో దాదాపు 13,000పంచాయితీల పైచిలుకు ఉంటే దాదాపు 17,000 జగనన్న కాలనీలు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన సందర్భాలు మనం చూస్తున్నాం. దాదాపు రూ.25,000కోట్లు విలువైన భూమిని దాదాపు 70,000 ఎకరాలు సమీకరించి 30లక్షల మంది పైచిలుకు పేదవారి సొంత ఇంటి కలను నెరవేర్చే కార్యక్రమం మన ప్రభుత్వం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

(మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదు సార్ అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యురాలు శ్రీమతి ఆదిరెడ్డి భవానీ అన్నారు)

అధ్యక్షా, 2019లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాం? ఎన్ని లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం అనే దానిని ప్రధానమైన ప్రశ్నగా వేసిన తరుణంలో దాదాపు 15,60,000 ఇళ్ల నిర్మాణం చేపడుతున్నాం. దానికి దాదాపు రూ.28,000కోట్లు ఖర్చు పెడుతున్నాం అని మంత్రిగారు సమాధానం చెప్పారు.

(కట్టిన ఇళ్లను ఇవ్వండి అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు వి.జోగేశ్వరరావు అన్నారు)

కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరానికి దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చిందని అడిగితే, కొంతమంది సహచర సభ్యులు దాదాపు 70–75లక్షల ఇళ్ల నిర్మాణానికి దేశవ్యాప్తంగా అనుమతులు ఇచ్చిందని చెబితే, అందులో 5వ వంతు అంటే 15లక్షల ఇళ్లు ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే నిర్మాణం చేపట్టడం అనేది గర్వంగా ఈ రాష్ట్ర ప్రజలందరూ భావిస్తున్నారు.

(మార్షల్స్ కూడా సభలో సభ్యులు అయిపోయారు సార్ అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు వి.జోగేశ్వరరావు అన్నారు)

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ రోజూ పేదవాడికి ఇళ్లు కట్టాలని గాని, పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చాలనే ఆలోచన గాని రాలేదు.

(సభలో పది రోజుల నుంచి మాట్లాడడానికి అవకాశం ఇవ్వడం లేదు అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యురాలు శ్రీమతి ఆదిరెడ్డి భవాని అన్నారు)

ఈ రోజు అటువంటి పేదవారికి ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు లేదా ఇళ్లు మంజూరు చేస్తున్న తరుణంలో ప్రతిపక్ష సభ్యులు ఏ రకంగా అడ్డుపడుతున్నారో మనం చూస్తున్నాం. విశాఖపట్నం లాంటి మహా నగరపాలక సంస్థలో దాదాపు 1,80,000 మందికి అర్బన్ ప్రాంతంలో సొంతింటి స్థలం ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దాదాపు 5,500 ఎకరాలు సమీకరిస్తే దానిపై రెండు సంవత్సరాల పాటు కోర్టులో అడ్డంకులు సృష్టించి, ఇబ్బందులు పెట్టి పేదవాడికి సొంతింటి కల సాకారం అయితే మన మనుగడకు కష్టం అని చెప్పి వారు అడ్డుపడిన సందర్భాలు మనం చూశాం. ఈ రోజు వారు చెప్పిన ఇదే అమరావతి ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, వెనుకబడిన తరగతుల వారికి సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో ఇస్తే వాళ్లు కోర్టులో సోషల్ ఇంబ్యాలన్స్ వస్తుంది (బెల్)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): క్వశ్చన్‌కు కన్‌ఫైన్ అవ్వండి

శ్రీ ఎ.వి.ఎస్.ఎస్. అమర్‌నాథ్ గుడివాడ (SRI A.V.S.S. AMARNATH GUDIVADA): మా కులానికి సంబంధించిన వారు లేరు అనే ఉద్దేశంతో వారు రాసిన లేఖను మన చూశాం. ఇటువంటి సందర్భంలో ఈ రోజు ప్రభుత్వం తరఫు నుంచి రాష్ట్రంలో 15 లక్షల ఇళ్ల నిర్మాణంతోపాటు సొంతింటి స్థలం ఉన్న పేదవారి ఇళ్ల నిర్మాణం చేపట్టాలనే డిమాండ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. దానికి కూడా ముఖ్యమంత్రి గారు పెద్ద మనసుతో అంగీకరించారు. సొంతింటి స్థలం ఉన్న వారికి పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టడానికి సహకరించాల్సిందిగా సోదరులు, పెద్దలు, మంత్రివర్యులను కోరుతున్నాం.

(పోడియం వద్దనున్న ప్రతిపక్షసభ్యులు భజన, భజన అని అనగా ప్రతిస్పందనగా జయము, జయము చంద్రన్న అదే భజన అని దేవదాయ శాఖామంత్రి శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు అన్నారు)

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి(SRI KOTHARI ABBAYYA CHOWDARY)(దెందులూరు): ధన్యవాదాలు అధ్యక్షా, మాట ఇవ్వకముందు ఆలోచించాలి, ఇచ్చాక చేసేది ఏముంది? చెయ్యాల్సిందే ప్రజలకు ఇబ్బంది లేకుండా మీరు ఏర్పాటు చెయ్యండని ఆనాడు రాజశేఖర రెడ్డి గారు చెప్పిన మాటలు. అది రాజన్న రాజసం. 'అందమైన కాలనీలు, పేదలందరికీ సొంతిల్లు అందించాలి, ఇది నా కల. ఇందుకోసం మీ అందరి సహకారం కావాలి' అది మన జగనన్న విధానం అని మీకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

(ఎంతోమంది మహిళలు బయట ఏడుస్తున్నారు సార్ అని పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యురాలు శ్రీమతి ఆదిరెడ్డి భవాని అన్నారు)

ఈ రోజు రాష్ట్రంలో ఉన్న 31లక్షల మందికి దాదాపుగా ఇంటికి నలుగురు చొప్పున వేసుకున్నా కోటి మంది కంటే పైచిలుకు మందికి నివాసయోగ్యం కల్పిస్తున్నాం. దీనిమీద ప్రత్యేకంగా నేషనల్ మీడియాలో ప్రపంచవ్యాప్తంగా ఇంత పెద్దయెత్తున హౌసింగ్ కార్యక్రమం ఎప్పుడూ జరగలేదని Andhra Pradesh Government housing projects a boon for economic growth అని అనేక పత్రికలలో రాశారు. (సభకు కొన్ని పత్రికల క్లిప్పింగ్స్ చూపిస్తూ). ఈ రోజు మేము పేదలందరికీ ఇళ్లు ఇవ్వడం కాదు, ఊళ్లు నిర్మిస్తున్నాం. ఎప్పుడూ లేని విధంగా తొలి దశలోనే 17,005 ఊళ్లు నిర్మిస్తూ పేదలందరికీ అందిస్తున్న ఒక గొప్ప సంకల్పం. ఈ రోజు when your commitment is true and you are determined new opportunities fall in it అనే విధంగా ఈరోజు హౌసింగ్ ఇవ్వడమే కాదు. ఈ రోజు allied sectors అన్నీ కూడా మా సభ్యులు అమర్‌నాథ్ గారు ఎంతో విపులంగా చెప్పారు. ఈ రోజు హౌసింగ్ ద్వారా పేదలందరి కల నెరవేరుస్తున్నాం. ఈ రోజు మా శాసనసభ్యులందరం ఏ ఊరు వెళ్లినా వాళ్లందరితో మాట్లాడుతున్నప్పుడు వాళ్లు "మేము ఎప్పుడో ఈ ఊరు వచ్చి 15-20 సంవత్సరాలు అయ్యింది. అద్దె ఇంట్లో ఉంటున్నాము, పెళ్లై వచ్చాక ఇప్పటివరకు కూడా అద్దె ఇంట్లో ఉంటున్నాము" మా కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిదని ఎంతోమంది కన్నీటిపర్యంతమై మాట్లాడుతుంటే చాలా ఆనందమనిపిస్తోంది. ఈ రోజు not only housing, ఈ రోజు a boon for economic growth కనపడుతోంది. Not just housing ఈ రోజు మనం చూస్తే such a large housing projects also create an opportunity for 21 allied sectors like banking, transport, brick industries, electrical and labour ఈ విధంగా జరుగుతోంది. ఇది మేము చెబుతున్నది కాదు. నేషనల్ మీడియా, అదే విధంగా ప్రపంచమంతా అనేక మీడియాలలో ఈ విధంగా రాశారు. ఈ రోజు ముఖ్యంగా కొన్ని విషయాలు మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్దామని అనుకుంటున్నాను. ఇంత పెద్ద ప్రాజెక్టు మనం చేస్తున్నాం. గత పాలకుల తప్పిదాల వలన కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. దానిని కూడా మీ దృష్టికి తీసుకురావాలని తెలియజేస్తున్నాను. గతంలో చంద్రబాబునాయుడి గారి హయాంలో చాలామంది శాసనసభ్యులతో మాట్లాడినప్పుడు, మా దెందులూరు నియోజకవర్గంలో explicitగా there houses grounded without sanction. అంటే గత ప్రభుత్వ హయాంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతున్నారని చెప్పి వాళ్ల ఇల్లు సగం కట్టుకున్నాక వాళ్లకు పేమెంట్ చేయకుండా సగంలో ఆగిపోయిన ఇళ్లు చాలా వచ్చాయి. ఈ రోజు మనం కొత్త ఇళ్లు ఇస్తున్నాం. ఈ రోజు పెద్ద మనసుతో 31లక్షల మందికి ఇస్తున్నాం. వివరాలు చూస్తే కేవలం మా నియోజకవర్గంలోనే 1524 మంది లబ్ధిదారులకు గతంలో చంద్రబాబునాయుడి గారి వల్ల కానీ, మాజీ శాసనసభ్యుల చర్యల వలన, వైఎస్సార్ పార్టీకి మద్దతు పలుకుతున్నారు, ఇంటిని ఆన్‌లైన్ చెయ్యవద్దు, డబ్బులు వెయ్యవద్దు అని ఆపేసిన ఘనత. ఈ రోజు 31 లక్షల మందికి ఇంటి స్థలాలు ఇచ్చినపుడు ఎక్కడా కూడా మా గౌరవ ముఖ్యమంత్రి కులం, మతం, పార్టీ అనే తేడా లేకుండా

ఇచ్చారు. వారిలో అనేకమంది మాకు ఓటు కూడా వేసి ఉండరు. అయినప్పటికీ వాళ్లకు ఇళ్లు ఇచ్చిన ఘనత మా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది. అదే పెద్ద మనసుతో ఈ రోజు (బెల్) ఇది చాలా ముఖ్యమైనది అందరికీ కావలసింది. 1500మందికి దాదాపుగా పాత ఇళ్లు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అందరివీ ముఖ్యమైనవే, కాని టైం....

(పోడియం వద్దనున్న ప్రతిపక్షసభ్యులు పోడియంపై దరువేస్తూ మా సభ్యులపై సస్పెన్షన్ ఎత్తివేయండి అని అనగా వారిపై గౌరవ సభాపతి ఆగ్రహం వ్యక్తం చేశారు)

What is this? This is not correct. అబ్బయ్యచౌదరి గారు మీరు ఆగండి. If it is your behaviour, I don’t lift the suspension. Call the marshals.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలంటూ నినాదాలు చేయసాగారు)

స్పీకర్ పోడియంకు వచ్చి గుద్దడం ఏమిటి? మీరు వీధి రౌడీలా? హౌస్ అంటే ఏమనుకుంటున్నారు? ఒక పద్ధతి, వ్యవహారం ఉండాలి.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అంటూ నినాదాలు చేయసాగారు)

ఏమిటండీ ఇది? చినరాజప్ప గారు you are a senior Legislator. ఉపముఖ్యమంత్రిగా చేశారు. మీ మీద నాకు మంచి గౌరవం ఉంది. ఏమిటిది? స్పీకర్ పోడియంను కొడతారా? For everything, there is a system. If you violate the system, the Chair will never tolerate you. Be in your limits and act properly.

(మా సభ్యులపై సస్పెన్షన్ ఎత్తివేయండి అని పోడియం వద్ద నున్న ప్రతిపక్షసభ్యులు అన్నారు)

సస్పెన్షన్ ఎత్తివేయాలా, వద్దా అనేది మేం నిర్ణయించుకుంటాం. మీరు terms dictate చేస్తారా? దయచేసి కూర్చోండి. చౌదరి గారు పూర్తి చెయ్యండి.

(పోడియం వద్ద ఉన్న ప్రతిపక్షసభ్యులు జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అంటూ నినాదాలు చేయసాగారు)

ఉ.9.30

(పోడియం వద్ద తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ గొట్టిపాటి రవి కుమార్, శ్రీ వి.జోగేశ్వరరావు, శ్రీమతి ఆదిరెడ్డి భవాని, శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, శ్రీ పి.జి.వి.ఆర్.నాయుడు నిలబడి నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి(SRI KOTHARI ABBAYYA CHOWDARY): అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పేదవారికి ఇళ్లు ఇస్తుంటే కూడా అడ్డుపడిపోతూ మీ పోడియం వద్దకే వస్తున్నారంటే వీళ్లను

ఏమనాలి? వారు ఇళ్లు ఇవ్వలేదు. మేము ఇస్తున్నాము. పేదల గురించి మాట్లాడుతుంటే కూడా వారు ఈ విధంగా చేస్తే ఎలా? ప్రతి విషయంలో ఇందాక చెప్పినట్లుగా పేదలకు ఇళ్లు ఇస్తుంటే కేసులు కూడా వేశారు. మీద్వారా వారిని కేసులను ఇప్పటికైనా ఉపసంహరించుకోమని కోరుతున్నాను. చాలా మందికి ఇళ్లు ఇవ్వలేకపోతున్నాం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అబ్బయ్య చౌదిరి గారూ మీరు సబ్జెక్టు పైన మాట్లాడండి.

శ్రీ కొఠారి అబ్బయ్య చౌదరి(SRI KOTHARI ABBAYYA CHOWDARY): సార్, నేను మాట్లాడుతుంటే వాళ్లు అడ్డుపడుతున్నారు. ఈ రోజు ఒక ముఖ్యమైన విషయం. మా దెందులూరు నియోజకవర్గంతోబాటు, ఉంగుటూరు, కైకలూరు నియోజకవర్గాలు కొల్లేరు ప్రాంతంలో ఉన్నాయి. అక్కడ ఇళ్లు మంజూరు చేశాము. అక్కడ సెకండ్ లెవలింగ్ చేయాల్సిన అవసరముంది. సెకండ్ లెవలింగ్ చేయగలిగితేనే వాళ్లందరికీ ఇళ్లు కట్టుకునే అవకాశం ఉంటుంది కాబట్టి సెకండ్ లెవలింగ్‌ని ఈ సమ్మర్‌లోనే పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఇందిరమ్మ ఇళ్లు ఇప్పుడు శిథిలావస్థలో ఉన్నాయి. ప్రతి నియోజక వర్గంలో ఇళ్లు శిథిలావస్థకు వచ్చాయి. ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారు కేంద్రంతో మాట్లాడి పాత ఇళ్లు అన్నింటినీ రిపేర్ చేసే విధంగా ఒక్కో ఇంటికి రూ.30 వేలో, రూ.40 వేలో ఇస్తే పేదవారికి న్యాయం జరుగుతుందని కోరుతూ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

(పోడియం వద్ద ఉన్న టీడీపీ సభ్యులు పోడియంను చేతులతో చరుస్తూ సభకు అంతరాయం కలిగిస్తున్నారు)

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI)(పాతపట్నం): స్పీకర్ గారికి ధన్యవాదాలు. ఈ రోజు హౌసింగ్ మీద, హౌసింగ్ మినిస్టర్ గారు ఇచ్చిన సమాధానానికి మనసారా నమస్కరిస్తున్నాను. మాది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం. అత్యంత వెనుకబడిన నియోజకవర్గం. అభివృద్ధికి నోచుకోక రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 2011 తలసరి ఆదాయం ప్రకారం 175వ స్థానానికి వచ్చిన మా నియోజకవర్గంలో ఆనాటి దివంగత నేత, అభిమాన నేత, జగన్మోహన్ రెడ్డి గారి నాన్న గారు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పేదవారందరికీ ఇళ్లు ఇచ్చి భారతదేశంలోనే చాలా ఘనమైన ముఖ్యమంత్రిగా, ప్రతి పేదవారికి ఇళ్లు కల్పించిన ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. తరువాత మన ముఖ్యమంత్రి గారు గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు చేసిన సుదీర్ఘ పాదయాత్రలో మాలాంటి వెనుకబడిన నియోజకవర్గాల్లో ప్రతి అక్క, చెల్లి పేదవారి బాధలు చూసి అద్దెలు కట్టుకోలేక ఇళ్లు లేక, ఉండటానికి గూడు లేక పడిన కష్టాలు చూసి మా నియోజకవర్గానికి 4 వేల పైన ఇళ్లకు పట్టాలు, 133 లేఅవుట్లు ఇచ్చారు. ముఖ్యమంత్రి గారికి మా తరఫున, గౌరవ శాసనసభ్యుల తరఫున మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఒక మహిళను. ప్రతి అక్కా, చెల్లి కోరుకునే కలలను సాకారం చేశారు. అధ్యక్షా, 2014–2019 మధ్య కాలంలో తెలుగుదేశ ప్రభుత్వ అరాచక చర్య ఒకటి తెలియచేస్తాను. అప్పుడుండే వంశధార నిర్వాసితులను 7000 కుటుంబాలు, 23 గ్రామాలు, 20 వేల మందిని వయసు మీరిన వారిని, మహిళల్ని, గర్భవతుల్ని, చంటిబిడ్డలతో ఉన్న తల్లులని, రైతుల్ని కేవలం వారి ప్యాకేజీలను దోచుకోవాలనే ఉద్దేశంతో, తెలుగుదేశం ప్రభుత్వం 7000 కుటుంబాలను ఇంటి నుంచి బయటకి లాగి వాళ్ల ఇళ్లను పెద్ద పెద్ద బుల్డోజర్లతో కూల్చారు. అలాంటి ఇళ్లు కూల్చిన చరిత్ర తెలుగుదేశం ప్రభుత్వానిది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు చేసిన సుదీర్ఘపాదయాత్రలో ఇవన్నీ తెలుసుకుని రాష్ట్రమంతటా 31 లక్షల ఇళ్లు ఇవ్వడమనేది నిజంగా దేవుడి సుకృతం. ఇది మనకు దేవుడు ఇచ్చిన వరం. ఆయనకు ఇంత మంచి ఆలోచన రావడం ఎన్ని రకాల కష్టాలున్నా మహాశివుడి లా హాలాహలాన్ని కంఠంలో ఉంచుకుని, విష్ణుమూర్తి లా అమృతాన్ని (ఇళ్లను) మనకిస్తూ తలరాత మార్చే ఈ బ్రహ్మాండ నాయకుడు, బ్రహ్మరాత లా ప్రతి అక్కా, చెల్లెళ్ల తలరాత మారుస్తూ, ప్రతి అక్కా, చెల్లి కనే సొంతింటి కలను సంపూర్ణం చేస్తున్న ముఖ్యమంత్రి గారికి సభ ద్వారా మరొక్కసారి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి నా ప్రశ్న ఏమిటంటే, మాకు మొదటి ఫేజ్‌లో ఇళ్లు మంజూరు అవనందుకు, సెకండ్ ఫేజ్‌లో ప్రతి ఇంటినీ మంజూరు చేయాలని, పాతపట్నం, పక్కనే ఉన్న పాలకొండ నియోజకవర్గంలోని భామిని, సీతంపేట, వీరఘట్టం, పాలకొండ, ఎల్లంపేట, కొత్తూరు, హిరమండలం, పాతపట్నం, మెలియాపుట్టిలో ప్రతిచోటా ఇళ్లను మంజూరు చేయాలని మనసారా, సభ ద్వారా కోరుకుంటున్నాను.

(పోడియం వద్దనున్న టీడీపీ సభ్యులు జుడీషియల్ ఎంక్వైరీ వేయాలంటూ నినాదాలు చేశారు)

శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు(SRI CHERUKUVADA SRIRANGANADHA RAJU): అధ్యక్షా, ఈ రోజు గౌరవ సభ్యులు హౌసింగ్ మీద చర్చలో గుడివాడ అమర్‌నాథ్ గారు మాట్లాడుతూ సొంత స్థలంలో కూడా ఇళ్లు ఇవ్వమని అడిగారు. తప్పకుండా ఇప్పటికే వివరాలు సేకరించాం. ఇంకా ఎవరైనా ఉన్నా కూడా రాబోయే రోజుల్లో ఇస్తాం. సొంత స్థలం ఉన్న వాళ్లు కూడా అప్లికేషన్స్ ఇస్తే వాళ్లకు కూడా ఇళ్లు ఇస్తామని మొన్ననే శాసనసభ్యులందరికీ తెలియచేశాము. అబ్బయ్య చౌదరి గారు చెప్పినట్లుగా గతంలో ఏవైతే కట్టిన ఇళ్లు రికార్డు అయి ఉంటే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం జియో ట్యాగింగ్ అయి రికార్డైన ఇళ్లన్నింటికీ కూడా పేమెంటు ఇస్తాము. పాడైపోయిన ఇందిరమ్మ ఇళ్ల రిపేర్‌కి డబ్బులు ఇవ్వమని అడిగారు. రిపేర్ చేసినా అవి పనికి రావు. వాటి స్థానంలో లబ్ధిదారులు అప్లై చేసుకుంటే మరలా కొత్త ఇళ్లు మంజూరు చేయడానికి మాకెటువంటి అభ్యంతరం లేదు. రెడ్డి శాంతి గారు పాతపట్నం నియోజకవర్గం గురించి రెండు, మూడుసార్లు శ్రీకాకుళం వెళ్లినప్పుడు నా దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా సెకండ్ ఫేజ్‌లో గ్రామీణంలో ఏవైతే గిరిజన

ప్రాంతాలు గానీ, మిగిలిన ప్రాంతాలన్నింటికీ కూడా ఇళ్లు ఇస్తామని మీద్వారా తెలియచేస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో నిరుపేదలందరికీ ఇళ్లు ఇస్తామని, ప్రతిపక్ష శాసనసభ్యులు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి మీద్వారా వారికి తెలియచేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు పార్టీ లేదు, కులం, మతం లేదు, అర్హతను ప్రామాణికంగా తీసుకుని ఇస్తానని చెప్పారు. దానికి నిదర్శనం గత నెలలో మీ అనుమతితో శ్రీకాకుళం జిల్లాలో పర్యటించాను. దానిలో భాగంగా శ్రీకాకుళం, నర్సన్నపేట, టెక్కలి, పైడిభీమవరం ఏరియాలో కూడా పర్యటించాను. అక్కడ ఎంతో చక్కగా నిరుపేదలందరూ ప్రభుత్వం ఇచ్చిన దానికంటే ఇంకా సొంతంగా, క్వాలిటీ కన్‌స్ట్రక్షన్‌తో పెద్ద యెత్తున ఇళ్లు కట్టుకుంటున్నారు.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం, ఈ సభలో స్పీకర్‌గా అత్యున్నత పదవిలో ఉన్న తమరి నియోజకవర్గానికి 7000 ఇళ్లు ఇచ్చాము. మా డెప్యూటీ చీఫ్ మినిస్టర్ (రెవెన్యూ) గారు, నేను కలిసి 13 జిల్లాలు తిరిగి ఇళ్లు మంజూరీ చేస్తే, ఇళ్ల పట్టాలను ఆయన చేతుల మీదుగా 30 లక్షల మందికి ఇస్తే ఆయన నియోజకవర్గానికి ఇచ్చింది 9000. ఈ రోజు ప్రతిపక్షంలో ఉన్న అచ్చెన్నాయుడుగారి నియోజకవర్గంలో 12,000 ఇళ్లు ఇచ్చాము. ఇదీ మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. ఒక పార్టీ ప్రెసిడెంట్‌గా ఎక్కడో పల్లం ప్రాంతంలో ఇచ్చారు, స్మశానంలో ఇచ్చారు, లేకపోతే సముద్రం దగ్గర ఇచ్చారని విమర్శించారు. ఆయన నియోజకవర్గంలో నేను చూసిన లేఅవుట్‌లో సెంట్ భూమి ధర రూ.10 లక్షలు ఉంది. నేను, మా డెప్యూటీ చీఫ్ మినిస్టర్ (రెవెన్యూ) గారు కూడా వచ్చారు. మేమిద్దరం పర్యటించినప్పుడు నేషనల్ హైవే పక్కనే ఒక సెంటు భూమి ధర రూ.10 లక్షలు ఉంది. నేను మీ నియోజకవర్గానికి వస్తున్నాను, ఇళ్ల కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. మీరు కూడా వచ్చి చూస్తే మీ సూచనలు, సలహాలు కూడా తీసుకుంటానని గౌరవ ప్రతిపక్ష నాయకుడు, అచ్చెన్నాయుడు గారికి కూడా ఫోన్ చేశాను. ఇదీ మా పార్టీకి, మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి. రాష్ట్రంలో ఈ రోజు 17,005 కొత్త గ్రామాలు రాబోతున్నాయి.

ఉ.9.40

ప్రతి నియోజకవర్గానికి కూడా కొత్తగా ఇళ్లు మంజూరు చేశాం. ఎక్కడా ఇబ్బంది లేదు. పాతిక వేలు నుంచి ముప్పై వేల వరకు ఇళ్లు కొత్తగా మంజూరు చేయబోతున్నాం. కొత్తగా మునిసిపాలిటీలు కూడా ఏర్పడబోతున్నాయి. పెద్దయెత్తున కన్‌స్ట్రక్షన్ పనులు జరుగుతున్నాయి. గౌరవ సభ్యులు ప్రస్తావించినట్టుగా ఇళ్ల నిర్మాణం జరుగుతుంది కాబట్టి గ్రామాల్లోని అన్ని రంగాల ప్రజానీకానికి ఉపాధి కల్పిస్తున్నాం. బిల్డర్, తాపీ మేస్త్రీ, సెంట్రింగ్ మేస్త్రీ, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్ తదితరులెంతో మందికి ఉపాధి కల్పిస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో పెద్దయెత్తున గృహ నిర్మాణ కార్యక్రమం జరుగుతోంది. రాబోయే రోజుల్లో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోయి సెకండ్ శాంక్షన్స్ క్రింద మరో 15 లక్షల ఇళ్లను మంజూరుచేస్తాం. తద్వారా భారతదేశంలోనే గృహ నిర్మాణ విషయంలో మన రాష్ట్రం అగ్రగామిగా ఉండబోతుంది. ముఖ్యమంత్రి గారి సూచనలతో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుపోతాం. అలాగే పల్లం ప్రాంతాల గురించి గౌరవ సభ్యులు

ప్రస్తావించారు. ముఖ్యంగా కొల్లేరు వంటి ప్రాంతానికి సంబంధించి ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ఆదేశాలిచ్చారు. కొల్లేరు ప్రాంతంతో పాటు అమలాపురం పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలు, అలాగే కాకినాడ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు తీర ప్రాంతమైన మచిలీపట్నం తదితర తీర ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న భూములకు సంబంధించి first and second selling చేసినవాటిలో సత్వరమే గృహ నిర్మాణానికి సంబంధించి మంజూరు చేయమని ముఖ్యమంత్రి గారు ఆదేశాలిచ్చారు. ఈ వారంలోనే అన్నింటికీ శాంక్షన్స్ ఇచ్చి 2022, ఏప్రిల్ మాసాంతానికి ప్రక్రియ పూర్తి చేయడానికి కార్యాచరణ సిద్ధంగా ఉంది. కాకినాడ, అమలాపురం ప్రాంతాల్లో ఇప్పటికే పర్యటించాను. అన్నింటికీ తొందర్లో శాంక్షన్స్ ఇస్తాం. వైజాగ్‌తో పాటు కొన్ని ప్రాంతాల్లోని గృహాలకు సంబంధించి కోర్టు కేసులు ఉండేవి. కోర్టు కేసుల్లో కూడా తుది తీర్పు వెలువడింది. త్వరలోనే ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా అర్హులైన పేదలందరికీ పట్టాలిచ్చే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తాం. నిర్మాణాల్లో నాణ్యతా లోపం లేకుండా చూస్తాం. నిర్మాణ బిల్లులకు సంబంధించి కూడా బిల్లు వేసిన 24 గంటల్లో పేమెంట్ జరిగేట్టుగా చర్యలు తీసుకుంటాం. నిన్నటి వరకు అప్‌డేట్ చేసిన బిల్లులకు పేమెంట్ చేశాం. గతంలో మండలానికి ఒక అసిస్టెంట్ ఇంజనీర్ ఉండేవారు. వారి పర్యవేక్షణలో బిల్లుల పేమెంట్ జరిగేది. ప్రస్తుతం గ్రామ సచివాలయాల్లో ఇంజనీర్ అసిస్టెంట్లు గ్రామ వాలంటీర్ల సహాయంతో ఎప్పటికప్పుడు బిల్లులను అప్‌డేట్ చేస్తూ పేమెంట్ చేస్తున్నారు. ఈ రోజున ప్రశ్నకు సంబంధించి పూర్తి సమాచారాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నందుకు సంతోషంగా ఉంది. రాష్ట్ర ప్రజానీకానికి కూడా సభ ద్వారా పూర్తి సమాచారాన్ని తెలియజేసే అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(వెల్‌లో ఉన్న ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ గొట్టిపాటి రవికుమార్, వి.జోగేశ్వరరావు, పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు), నిమ్మకాయల చినరాజప్ప, శ్రీమతి ఆదిరెడ్డి భవాని ''సారా మరణాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయాలి'' అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నెం.1599 (73) Deputy Chief Minister garu..........

మూత్రపిండాల రోగుల మరణాలు

ప్రశ్న నెం.1599 (73)

శ్రీ గద్దె రామమోహన్– ఎమ్మెల్యే.

(ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతి స్థానం క్రింద ఉన్న బల్లను చరుస్తూ శబ్దం చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం) గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా;

అ) కృష్ణా జిల్లాలోని ఏ.కొండూరు మండలం మరియు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో మూత్రపిండ వ్యాధులు నమోదైనట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) మూత్రపిండాల వ్యాధుల కారణంగా మరణాలు పెరుగుతున్న విషయం కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఇ) అయితే, దానికి కారణాలేమిటి;

ఈ) మూత్రపిండ రోగులను ఆదుకొనేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవ ఉప-ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం) (శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)) గారి సమాధానం:

అ) అవునండి.

ఆ) 2021-22 కాలంలో ఏ.కొండూరు మండలంలో 3 మరణాలు సంభవించాయి.

ఇ) నీటి నాణ్యత నాసిరకంగా ఉంది. సిలికాన్ మరియు ఫ్లోరైడ్ మోతాదులు అధికంగా ఉన్నట్టు నమోదైంది.

ఈ) ఫ్లోరైడ్ సమస్యను గుర్తించిన 14 జనావాసాల్లో ప్రభుత్వం ఆర్.ఓ.ప్లాంట్లను ఏర్పాటు చేసింది. డయాలసిస్‌పై (10) మంది రోగులు ఉన్నారు. సంరక్షణ చికిత్సపై 130 మంది రోగులు ఉన్నారు. ట్రీట్‌మెంట్ పొందుతున్నారు. వైఎస్ఆర్ ప్రత్యేక పింఛను కానుక రూ.10,000/- లను 10 మంది డయాలసిస్ రోగులు పొందుతున్నారు. అన్ని తండాలలో రెగ్యులర్ స్క్రీనింగు చేయబడుతున్నది. అవసరమైన మందులను అందించడమవుతున్నది.

(సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి అని ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రశ్న నెం.1493 (74) , Deputy Chief Minister garu..........

కరోనా మహమ్మారిపై ప్రభుత్వ స్పందన

ప్రశ్న నెం.1493 (74)

సర్వశ్రీ డా.మొండితోక జగన్ మోహన్ రావు, డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్రీ మొపురుగుండు తిప్పేస్వామి, ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన ఉప-ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం) గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా;

అ) కరోనా మహమ్మారి సమయంలో ప్రజలకు సహాయం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ;

ఆ) కరోనా సమయంలో ఎంత మొత్తం ఖర్చు చేశారు, వాటి వివరాలేమిటి?

గౌరవ ఉప-ముఖ్యమంత్రి (ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమం) (శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని)) గారి సమాధానం:

అ) కరోనా మహమ్మారి సమయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలను అనుబంధం-ఎ గా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) కొవిడ్ నియంత్రణ కోసం రూ. 4031.31 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. వివరాలను అనుబంధం - బి గా సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం – ఎ

శాసనసభ ప్రశ్న నెం.1493 (ఎ) ఖండానికి సమాధానం

1. కొవిడ్-19 నివారణ, నియంత్రణ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని సాధ్యమైన చర్యలను తీసుకొంది. ఈ కార్యకలాపాలలో దిగువ పేర్కొన్నవి చేరివున్నాయి.

ఎ) రెగ్యులర్ పర్యవేక్షణ.

బి) టెస్టింగ్.

సి) కాంటాక్ట్ ట్రేసింగ్, కట్టడి.

డి) ప్రకటిత కొవిడ్ ఆసుపత్రులు, కొవిడ్ సంరక్షణ కేంద్రాలలో చికిత్స.

ఇ) రిస్క్ కమ్యూనికేషన్ సమాజ ప్రమేయం.

ఎఫ్) కొవిడ్ ఆసుపత్రులు, ల్యాబొరేటరీలకు అదనపు సిబ్బంది రిక్రూట్‌మెంట్.

జి) 104 కాల్ సెంటర్ల ద్వారా హెల్ప్ లైన్ సేవలు.

హెచ్) హాస్పిటల్ డెస్క్ నిర్వహణ, సిసిటివి పర్యవేక్షణ.

ఐ) వ్యాక్సినేషన్.

రెగ్యులర్ నిఘా

2. క్రమ ప్రాతిపదికన రాష్ట్రం పర్యవేక్షణ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. ముందస్తు దశలో కొవిడ్ కేసులను గుర్తించడానికి ఇంటింటి జ్వరం సర్వే, సెంటినల్ పర్యవేక్షణ అనే రెండు కార్యకలాపాలను చేపట్టడమయింది.

3. కొవిడ్ లక్షణాలు వున్న వ్యక్తులను గుర్తించడం కోసం ఎఎన్ఎం, ఆశా, గ్రామ / వార్డు వాలంటీర్ బృందాల ద్వారా ఇంటింటి జ్వరం సర్వేను నిర్వహించడమవుతున్నది. లక్షణాలు ఉన్న వ్యక్తులను తక్షణమే పరీక్షించి, పరీక్ష ఫలితం ఆధారంగా చికిత్సను సమకూర్చడమవుతున్నది.

4. ఇప్పటివరకు, ప్రతి రౌండ్‌లో మొత్తం జనాభా వర్తింపుతో రాష్ట్రంలో 39 రౌండ్ల జ్వర సర్వేను నిర్వహించడమయింది.

5. ఆరోగ్య సంరక్షణ వర్కర్లు, నిర్మాణ కార్మికులు, షాపింగ్ మాల్స్‌లో వర్కర్లు, మార్కెట్ యార్డ్, కూరగాయల పండ్ల మార్కెట్లు, వ్యవసాయ కార్మికులు, పారిశ్రామిక కార్మికులు, దుకాణదారులు, టోకు మార్కెట్లలో పనిచేస్తున్న వ్యక్తుల వంటి అధిక రిస్క్ గ్రూప్‌ల కోసం సెంటినల్ నిఘాను నిర్వహించడమవుతున్నది.

6. రాష్ట్రం విస్తృతంగా కోవిడ్ పరీక్షలను నిర్వహిస్తున్నది. ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు నిర్వహించడానికి రాష్ట్రంలో 150 ల్యాబొరేటరీలు పనిచేస్తున్నాయి. ఆర్‌టిపిసిఆర్ టెస్టులే కాకుండా అత్యవసర వైద్య చికిత్స అవసరమయ్యే వ్యక్తుల నిమిత్తం రాపిడ్ యాంటిజెన్ పరీక్షలను కూడా నిర్వహించడమవుతున్నది.

వరుస సంఖ్య	జిల్లా	సిబిఎన్ఎటి	సిఎల్ఐఎ	ఎన్ఎసిఓ	ట్రూనాట్	విఆర్‌డిఎల్	వెరశి మొత్తం
1.	అనంతపురము	1	0	1	7	2	11
2.	చిత్తూరు	2	0	1	7	4	14
3.	తూర్పు గోదావరి	0	0	0	7	1	8
4.	గుంటూరు	0	1	1	6	7	15
5.	కడప	0	0	0	6	1	7
6.	కృష్ణా	1	1	0	7	8	17
7.	కర్నూలు	0	1	0	7	8	16
8.	నెల్లూరు	1	1	0	8	4	14
9.	ప్రకాశం	0	1	0	6	1	8
10.	శ్రీకాకుళం	0	0	0	5	2	7
11.	విశాఖపట్నం	1	0	0	9	4	14
12.	విజయనగరం	0	0	1	6	1	8
13.	పశ్చిమ గోదావరి	0	0	1	9	1	11
	వెరశి మొత్తం	6	5	5	90	44	150

7. తీవ్రత సమయంలో, వికేంద్రీకృత విధానంలో రోగులకు చికిత్స అందించడానికి 6493 ఐసియు పడకలు, 23,203 నాన్-ఐసియు ఆక్సిజన్ పడకలు, 17,473 నాన్-ఐసియు

నాన్ ఆక్సిజన్ పడకలతోపాటుగా 47,169 పడకలతో 649 ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఆసుపత్రులు కొవిడ్ ఆసుపత్రులుగా సేవలను అందిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రతి చోట కొవిట్ ఆసుపత్రులు ఉన్నాయి. ప్రస్తుతం కేసుల సంఖ్య ఆధారంగా ఆసుపత్రులను నోటిఫై చేయడానికి, డి-నోటిఫై చేయడానికి జిల్లా కలెక్టర్లకు అధికారమివ్వడమయింది.

8. అన్ని కొవిడ్ ఆసుపత్రులకు సరిపడా ఆక్సిజన్ సరఫరాలను సమకూర్చడమయింది. ఆక్సిజన్ లభ్యత నిమిత్తం గంటల ప్రాతిపదికన ప్రతి ఆసుపత్రిని పర్యవేక్షించి, సరిపడా ఆక్సిజన్ సరఫరాలను ఉండేలా చూడటానికి తక్షణ చర్యలను తీసుకోవడమవుతున్నది.

9. వైద్య, పారా మెడికల్ సిబ్బంది రిక్రూట్‌మెంట్ : కొవిడ్ ఆసుపత్రులలో కొవిడ్ నివారణ, నిర్వహణ నిమిత్తం ప్రస్తుత సిబ్బందితోపాటుగా తాత్కాలిక ప్రాతిపదికన 22,647 మంది వైద్య, నర్సింగ్, పారామెడికల్ సిబ్బందిని నియమించడమయింది.

10. కొవిడ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా 104 కాల్ సెంటర్లను రాష్ట్రం ఏర్పాటు చేసింది. టెస్టింగ్, చికిత్స, కౌన్సిలింగ్ సేవలపై ప్రజలకు 104 కాల్ సెంటర్లలోని వైద్యాధికారులు, కార్యనిర్వాహకులు సహాయాన్ని సమకూర్చుతారు. కొవిడ్ టెస్టింగ్ / చికిత్సపై 104 కాల్ సెంటర్లు అభ్యర్ధనలు / ఫిర్యాదులను స్వీకరించి, నిర్దిష్ట సమయంలో వాటిని పరిష్కరిస్తుంది.

11. ఆసుపత్రులలో వినియోగానికి, ఇతర క్షేత్ర కార్యకలాపాల నిమిత్తం జిల్లాలలో ఎన్95 మాస్కులు, పిపిఇలు, సర్జికల్ మాస్కులు, గ్లోవ్‌లు, విటిఎం, హోం ఐసోలేషన్ కిట్‌లను సరిపడా స్టాకులను లభ్యంగా ఉంచడమవుతుంది.

12. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రాష్ట్రంలో కొవిడ్ వ్యాక్సినేషన్‌ను చేపట్టడమవుతున్నది. ఇప్పటివరకు 102.57 శాతం మొదటి డోస్‌ను, 96.80 శాతం రెండవ డోస్‌ను రాష్ట్రంలోని అర్హులైన జనాభాకు పూర్తి చేయడమయింది.

అనుబంధం — బి

శాసనసభ ప్రశ్న నెం.1493 లోని (సి) ఖండానికి సమాధానం

సంస్థ	మొత్తం (రూ.కోట్లలో)
ఏపిఎంఎస్ఐడిసి, మేనేజింగ్ డైరెక్టర్ - ఔషధాలు, మందులు, వినియోగితాలు & ఇతర వ్యక్తిగత సంరక్షణ సామాగ్రి సేకరణ, వెంటిలేటర్లు, ట్రూనాట్ మెషిన్ చిప్స్ & ఇతర వైద్య సామాగ్రి సేకరణ, ఆక్సిజన్ పైప్ లైన్ల అమరిక, నెగెటివ్ ప్రెజర్ గదుల అమరిక, వ్యాక్సిన్ మున్నగువాటి సేకరణ	2119.29
డా.వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ - ప్రయోగశాల ఏర్పాటు, ప్రయోగశాలల్లో ల్యాబ్ రీ ఏజెంట్లు, కిట్లు, హెచ్ఆర్‌ల సేకరణ.	197.48
ఆయుష్ కమీషనర్ - కొవిడ్ నివారణ మరియు నిర్వహణ కోసం ప్రమేయాలు	2.00
వైద్య విద్య డైరెక్టరు - ఆక్సిజన్ బిల్లుల నిమిత్తం	60.87
ఏపివివిపి కమీషనర్ - ఆక్సిజన్ బిల్లుల నిమిత్తం	27.04
జిల్లాలకు చేసిన విడుదలలు - టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్, రవాణా, క్వారంటైన్, కొవిడ్ కేర్ సెంటర్లు, ఐఇసి కార్యకలాపాలు, సిబ్బందికి మొబిలిటీ సపోర్ట్, పరిపాలనా ఖర్చులు, అనాథలకు ఎక్స్-గ్రేషియా	1573.30
ప్రధాన కార్యస్థానాలలో ఖర్చు చేసిన వ్యయం - సిసి కొవిడ్ సిబ్బందికి ఓయో రూమ్‌లు, ఏపిటిడిసి, జీతాలు, ఐటి మద్దతు కార్యకలాపాలు, ఐఇసి కార్యకలాపాలు, కొవిడ్ ఆసుపత్రులలో సిసి కెమెరాలు, బల్క్ ఎస్ఎంఎస్ సర్వీసులు, ఇతర కార్యాలయ వ్యయం, ఇంటర్ నెట్ కనెక్టివిటీ మున్నగునవి మరియు పోలీస్ శాఖకు చెల్లింపు	51.34
ఖర్చు చేసిన మొత్తం వ్యయం	4031.31

డా. మొండితోక జగన్మోహన రావు (DR. MONDITHOKA JAGANMOHANA RAO)(నందిగామ): ధన్యవాదాలు అధ్యక్షా, కరోనా మహమ్మారికి సంబంధించిన ప్రశ్నపై మాట్లాడే అవకాశం కల్పించిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

కరోనా మహమ్మారి మీద జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు మంచి ఫలితాలను ఇచ్చాయి. వ్యాధిని అరికట్టడానికి, నివారించడానికి కట్టుదిట్టమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంది.

అధ్యక్షా, కరోనా వచ్చిన తరవాత వ్యాధిని పూర్తి అవగాహనతో సమగ్రంగా చూసి, వ్యాధితో సహా జీవనం చేయాలని first wave తరవాత మొట్టమొదటిసారిగా చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. ఆ మాటకొస్తే అందరికన్నా ముందు చెప్పారు. మనం సెకండ్ వేవ్‌లో డెల్టా చూశాం, ఓమిక్రాన్ చూశాం. Different Covid waves మనం చూశాం. కానీ దానికన్నా ముందే ముఖ్యమంత్రి

గారు కరోనాతో సహజీవనం చేయాలని చెప్పారు. అంటే వ్యాధి గురించి సమగ్రంగా అర్థం చేసుకుని, వ్యాధిని సత్వరమే నివారించడానికి, దాని వలన సమాజానికి జరిగే నష్టాన్ని, ప్రభావాన్ని నివారించడానికి ఏ విధమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో సంసిద్ధతను తెలుపుతూ ముఖ్యమంత్రి గారు చెప్పిన ఒకే ఒక మాటగా చెప్పుకోవాలి. ఆయన చేపట్టిన చర్యలు, పనితీరు ఏ విధంగా ఉందంటే భారతదేశంలో మరణాల రేటు 1.46 శాతం ఉంటే, మన రాష్ట్రంలో ఆ రేటు 0.81 శాతానికి వచ్చింది. అంటే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో అలాంటి కట్టడి చర్యలు చేపట్టిందనేందుకు ఒక ఉదాహరణగా మనం చెప్పుకోవాలి. అదే విధంగా కొవిడ్ టెస్ట్‌లు తీసుకున్నా సరే సగటున 10 లక్షలకు 1 లక్ష టెస్టులు చేస్తే, మన రాష్ట్ర ప్రభుత్వం 1.86 లక్షల టెస్టులు చేసింది. Initial గా ఒక్క ల్యాబ్ కూడా లేని మన రాష్ట్రం 10 లక్షలకు 1.80 లక్షల పైచిలుకు టెస్టులు చేయగలిగే స్థాయికి రాష్ట్ర ప్రభుత్వం వచ్చింది. ప్రస్తుతం 150 ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో రకరకాలైన టెస్టులు చేసే స్థాయికి వచ్చింది. అదే విధంగా రికవరీ రేటు కూడా ఉంది. దేశంలో రికవరీ రేటు 93 శాతం ఉంటే, మన రాష్ట్రంలో 98 శాతంగా ఉంది. ఐదు శాతం వ్యత్యాసం ఉంది. అదీ కరోనా మీద రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ఉన్న శ్రద్ధ. కరోనా మహమ్మారి నుంచి రాష్ట్ర ప్రజలను ఏ విధంగా రక్షించాలనే నిబద్ధతతో రాష్ట్రాన్ని సంసిద్ధపర్చిన ముఖ్యమంత్రి గారి మాట అది. కరోనాతో సహజీవనం చేయడమనేది. సహజీవనం ఎలా చేయొచ్చు, మరణాల రేటు ఏ విధంగా తగ్గించవచ్చు, టెస్టులు ఎలా చేయొచ్చు, అలాగే రికవరీ రేటు ఎలా పెంచవచ్చు అనేందుకు ఉదాహరణ.

అధ్యక్షా, ఇందాక చెప్పాను. ఒక్క ల్యాబ్ కూడా అందుబాటులో లేని పరిస్థితుల్లో నుంచి 150 ల్యాబ్‌లను ఏర్పాటు చేసుకున్నారు, 122 వీరా బస్సులను ఏర్పాటు చేసి ఎక్కడికక్కడ టెస్టులు చేసిన పరిస్థితిని మనం చూశాం. ముఖ్యమంత్రి గారు కరోనా ఉధృతంగా ఉన్న రోజుల్లో టెస్టింగ్, ట్రేసింగ్, ట్రీట్‌మెంట్ అనే సూత్రాన్ని పాటించారు. అందులో భాగంగా పబ్లిక్‌కు కావాల్సిన హెల్త్ ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్, ఉండే రిస్క్‌లు, ఎలా నియంత్రించాలనే విషయాలను చెప్పడంతోపాటు పబ్లిక్‌కు మాస్క్‌లను కూడా ఉచితంగా ఇంటికి తీసుకెళ్లి ప్రభుత్వమే ప్రొవైడ్ చేసింది. ప్రతిదీ ఎప్పటికప్పుడు ట్రాన్స్‌పరెంట్‌గా చక్కగా టెస్టులు చేయడం, రోగులను ట్రేసౌట్ చేయడం, ఏ రోగికి ఇంటి దగ్గర ఉంచి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి, ఎవరిని కొవిడ్ కేర్ సెంటర్లో ఉంచి ట్రీట్‌మెంట్ ఇవ్వాలి, క్రిటికల్ కేర్‌కు ఎవరిని తీసుకెళ్లి ట్రీట్‌మెంట్ ఇవ్వాలనే విషయంలో ప్రత్యేకంగా దృష్టి సారించి ఎక్కడా ఇబ్బంది లేకుండా అంత బాగా చేశారు. అందుకు గల ప్రధాన కారణం 104 సెంటర్లను ఏర్పాటు చేయడమే. 104 సెంటర్లలో 20 మంది డాక్టర్లను, 60 మంది స్టాఫ్‌ను నియమించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది. రాష్ట్రవ్యాప్తంగా వైద్యానికి సంబంధించి ఏ సమాచారం కావాలన్నా, ఏ రకమైన హెల్త్ ఫిర్యాదులున్నా, చివరకు ఆసుపత్రుల్లో బెడ్స్ ఖాళీల వరకు కూడా పూర్తి సమాచారాన్ని 104 సెంటర్లలో లభించేట్టుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. 104 సెంటర్లు 24X7 పనిచేశాయి. ప్రతి ఒక్కరికి కొవిడ్‌కు సంబంధించిన వైద్యం సత్వరమే అందేట్టుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. కేవలం ఒక జిల్లాకే కాదు, ప్రతి జిల్లాకు ఒక 104 సెంటర్‌ను పెట్టి ఆసుపత్రుల్లో బెడ్స్ ఖాళీలు మొదలుకుని టెస్టులు, చికిత్స

వరకు పూర్తి సమాచారాన్ని 104 సెంటర్లలో లభించేట్టుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు మనందరికీ తెలిసిందే.

అధ్యక్షా, కొవిడ్ రోగి ట్రీట్‌మెంట్‌కు వస్తే, రోగితోపాటు వచ్చే అటెండెంట్ కూడా అతనితో పాటు ఉండలేని పరిస్థితి. అందుకు సంబంధించి ప్రతి ఆసుపత్రి దగ్గర హెల్ప్ డెస్క్‌లను, సీసీటీవీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎవరికి ఏ సమాచారం కావాలన్నా, ఎప్పుడు వచ్చినా హెల్ప్ డెస్క్‌లు పెట్టి, అందులో స్టాఫ్‌ను ఉంచి రోగికి అందించే చికిత్స, వారి కండీషన్ వంటి సమాచారాన్ని సత్వరమే తెలుసుకునే అవకాశం కొవిడ్ సమయంలో ప్రభుత్వం కల్పించింది. ఆ సమయంలో ప్రతిదీ యుద్ధ ప్రాతిపదిక న ప్రభుత్వం చేపట్టింది. ప్రతిదీ ట్రాన్స్‌పరెంట్‌గా ఉంది. ప్రభుత్వ వైద్యం మీద, హెల్త్‌కేర్ ఫెసిలిటీ మీద ప్రజలకు నమ్మకం లేని రోజుల నుంచి కరోనా అంటే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లితే చాలు, మనం ఆరోగ్యంతో బయటకు వస్తామనే పరిస్థితి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకొచ్చారు. కరోనా సమయంలో ముఖ్యంగా ఆరోగ్య వ్యవస్థను మెరుగుపర్చారు. అందుకు గౌరవ వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, ఉప ముఖ్యమంత్రి గారు, వైద్య బృందం, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ తదితరులు ఎంతగానో శ్రమించారు. వాళ్లందరూ తోడ్పాటు, సహకరించి కృషి చేయగలరనే నమ్మకంతో ముఖ్యమంత్రి గారు కరోనా రోగులకు భరోసా ఇవ్వగలిగారు. తద్వారా కొవిడ్ మరణాల రేటు తగ్గించుకోగలిగాం, రికవరీ రేటు పెంచగలిగాం, కొవిడ్ బాధితులను అన్ని విధాలుగా ఆదుకున్నాం. కొవిడ్ చికిత్సను ఆరోగ్యశ్రీ క్రిందకు తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 47 వేల బెడ్లను ఆరోగ్యశ్రీ క్రిందకు చేర్చారు. అందులో Advance Life support ఉన్నవి నాలుగు వేల పైచిలుకు బెడ్లు. అదే విధంగా, ఆక్సిజన్ సపోర్ట్ ఉన్నవి 27 వేల బెడ్లుకాగా, నాన్ ఆక్సిజన్, నాన్ ఐసీయూ సపోర్ట్ ఉన్న 17 వేల బెడ్లు అందుబాటులోకి తేగలిగాం. వైద్యం అవసరమై ఆసుపత్రికి వచ్చిన రోగులకు ఇవ్వగలిగాం.

ఉ.9.50

కొవిడ్ సమయంలో ఎవరికి ఏ మందులు కావాలో, including monoclonal antibodies వంటి అన్ని రకాల మందులను కూడా సరఫరా చేయగలిగాము. కాంప్లికేటెడ్ కేసులకు కూడా ట్రీట్‌మెంట్‌ను ఇవ్వగలిగాము. కొవిడ్ ట్రీట్‌మెంట్ ఇవ్వడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశంలోని ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచింది. కొవిడ్ సమయంలో ప్రతి కుటుంబానికి రూ.1000లు ఇచ్చిన ఘనత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికే దక్కుతుంది. లాక్‌డౌన్ కారణంగా రెండు నెలలు ఎటువంటి పనులు లేకుండా ఉన్నామని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అందుతుందా అని భవన నిర్మాణ కార్మికులు అడుగుతున్నారు. వారి గురించి కూడా ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి (DR. GOPIREDDY SRINIVASA REDDY)(నరసరావుపేట): అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం క్లిష్టమైన కొవిడ్ పరిస్థితుల్లో దేశానికే ఆదర్శంగా పనిచేసిందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. మార్చి, 2020లో మొట్టమొదటి కొవిడ్ కేసు నెల్లూరులో నమోదైనపుడు

టెస్టింగ్ కోసం పుణెకు పంపించవలసి వచ్చింది. ఆనాడు కొవిడ్ టెస్టింగ్ కోసం ఒక్క ల్యాబ్ లేని పరిస్థితి నుంచి 150 ల్యాబ్‌లను మన రాష్ట్రానికి తీసుకొచ్చిన జగనన్నకు మనమంతా ఈ రాష్ట్ర ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేయాలి. కొవిడ్ టెస్టింగ్ నుంచి ట్రీట్‌మెంట్ వరకూ ఆంధ్రప్రదేశ్‌లో కరోనా సమయంలో వాలంటీర్ వ్యవస్థ చాలా బాగా పనిచేసిందని దేశమంతా ఎంతో ప్రశంసించింది. అటువంటి వాలంటీర్లను చంద్రబాబు ఏమని అన్నాడంటే, వాలంటీర్లంటే సంచులు మోయడానికి ఉన్నారని కామెంట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ ద్వారా కరోనాను బ్రహ్మాండంగా అరికట్టడం జరిగిందని, ట్రేసింగ్ అండ్ టెస్టింగ్ ద్వారా కరోనాను జయించగలిగామని, ఈ వాలంటీర్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేయాలని బ్రిటీష్ హై కమీషనరు ఆండ్రూ ఫ్లెమింగ్ చెప్పడం చాలా గొప్ప విషయం. మన రాష్ట్రంలో జరిగినన్ని ఫీవర్ సర్వేలు ఏ ఇతర రాష్ట్రంలో కూడా జరగలేదు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా కొవిడ్ సమయంలో 39 ఇంటింటి సర్వేలను కూడా మన రాష్ట్రంలో నిర్వహించాము. 22,647 తాత్కాలిక ఉద్యోగులను కొవిడ్ సమయంలో మనం నియమించాము. దేశంలో ఎక్కడా ఇంత పెద్దఎత్తున చర్యలు తీసుకోలేదు.

అధ్యక్షా, కొవిడ్ మరణాల రేటు తగ్గించడం, రోగుల కోసం అనేక వేల సంఖ్యలో బెడ్లు సమకూర్చడం వంటి చర్యలు మన రాష్ట్రంలో తీసుకున్నాము. ఆరోగ్యశ్రీ క్రింద కొవిడ్ ట్రీట్‌మెంట్‌ను, టెస్టింగ్‌ను ఉచితంగా చేయగలిగామంటే ఇది చాలా గొప్ప విషయం. పొరుగు రాష్ట్రాల్లో టెస్టింగ్ లేదు, అది ఎక్కడ చేస్తారో తెలియదు. ఉచితంగా కొవిడ్ టెస్ట్‌లు చేయడం అనేది ఎక్కడా లేదు. ఇక్కడ టెస్టింగ్ మరియు ట్రీట్‌మెంట్ బాగుందని కొవిడ్ సమయంలో ఎంతో మంది పొరుగు రాష్ట్రాల్లోని సిటీల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామాలకు వలసకు వచ్చి కొవిడ్ టెస్ట్‌లు చేయించుకుని ఆ గ్రామాల్లోనే ఉండిపోయారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు కూడా మన రాష్ట్రంలో ఉండి work from home చేసేవారు.

అధ్యక్షా, కొవిడ్ సమయంలో ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన భోజన సదుపాయం ఫైవ్ స్టార్ హోటల్‌లో కూడా లభించలేదు. మల్టీ విటమిన్లు, ప్రొటీన్లతో కూడిన పౌష్టికాహారాన్ని మన రాష్ట్రంలో కొవిడ్ రోగులకు అందించాము.

అధ్యక్షా, కొవిడ్ సమయంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క పేదవాడు కూడా ఇబ్బంది పడకుండా ఉన్నాడంటే జగనన్న సంక్షేమ పథకాలు బ్రహ్మాండంగా ఉపయోగపడ్డాయనేది వాస్తవం. కొవిడ్ సమయంలో The State of the States అని ఇండియా టుడే సర్వే చేసింది. కొవిడ్ సమయంలో ఏ రాష్ట్రాలు ఎలా పనిచేశాయని 15 అంశాల్లో సర్వేను నిర్వహిస్తే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2వ ఉత్తమ రాష్ట్రంగా ఇండియా టుడే సర్వేలో నిలిచింది. దీనిని బట్టి కొవిడ్ సమయంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంత బాగా పనిచేసిందో మనకు అర్థమవుతుంది. కరోనాతో సహజీవనం చేయాలని ఆనాడు జగన్మోహన్ రెడ్డి గారు చెబితే చాలామంది హేళన చేశారు. ఆ రోజు చంద్రబాబు నాయుడు గారు ఏదేదో మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన 6 నెలల తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థ అధ్యక్షులు, ప్రధాన మంత్రి

నరేంద్ర మోదీ గారు కూడా కరోనా గురించి ఇదే మాటను చెబితే, తెలుగుదేశం పార్టీ వాళ్లు నోళ్లు తెరచుకుని చూశారు. ఇది వాస్తవం. జగన్మోహన్ రెడ్డి గారు ఎంతో ముందుచూపుతో కరోనాను కట్టడి చేయాలని తీసుకున్న అనేక సాహసోపేతమైన నిర్ణయాలు ఈ రాష్ట్ర ప్రజలకు ఎంతో అండగా నిలిచాయని మనం చెప్పుకోవాలి.

అధ్యక్షా, మీద్వారా మంత్రి గారికి కొన్ని సూచనలు చేయదలిచాను. కరోనా 4వ దశలో పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని చెబుతున్నారు. మన రాష్ట్రంలో జీనోమ్ స్టడీ ల్యాబ్‌ను కొత్తగా ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే, ఇంకా ఎన్ని రకాల కరోనాలు వస్తాయో, ఎన్ని మ్యుటేషన్లు జరుగుతాయో తెలియదు. చాలాచోట్ల ఏరియా ఆసుపత్రులు, ఆరోగ్యకేంద్రాల్లో శాశ్వతంగా ఆర్టీపీసీఆర్ ల్యాబ్‌లను మనం ఏర్పాటు చేశాము. వాటన్నింటినీ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి ఆపరేషన్‌లోకి తీసుకొస్తే మరింత ఉపయోగకరంగా ఉంటుంది.

అధ్యక్షా, భవిష్యత్తులో 4వ దశ లేదా ఆ తర్వాత దశల్లో కొవిడ్ బాధితుల అడ్మిషన్లు ఎక్కడా ఉండవు. Probably, it is just like Flu. గతంలో జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన విధంగా కొవిడ్ ట్రీట్‌మెంట్ కోసం పారాసిటమాల్ ట్యాబ్లెట్లు వేసుకుంటే సరిపోతుందనేది వాస్తవమని ఫోర్త్ వేవ్‌లో కూడా మనం చూడబోతున్నాము. కచ్చితంగా 104 సేవలను కూడా వినియోగించుకుని, వాటితో లింకప్ చేస్తే కొవిడ్ ట్రీట్‌మెంట్ అనేది ఇంటింటికీ ప్రజల చెంతకు వెళ్లిపోతుంది. భవిష్యత్తులో ఈ వ్యాధిపై పెద్దగా పట్టించుకునే అవసరం ఉండకపోవచ్చని తెలియజేస్తున్నాను.

డా. మోపురుగుండు తిప్పేస్వామి (DR. MOPURUGUNDUTHIPPESWAMY) (మడకశిర): అధ్యక్షా, కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా ఆదుకుంది, ఎంత డబ్బు ఖర్చు చేయడం జరిగిందనే అంశంపై చర్చ జరుగుతోంది. కరోనా సమయంలో జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మన రాష్ట్రంలో ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు అందించి, కొవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవడం జరిగిందని దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి పేరు వచ్చింది. ముఖ్యమంత్రి గారు ప్రతి రోజూ రెవ్యూ చేస్తూ, ఆరోగ్యశాఖ మంత్రి గారిని, శాసనసభ్యులు, రాష్ట్రంలోని వైద్యశాఖలో ఉన్న అన్ని విభాగాలను ఇన్‌వాల్వ్ చేసి ప్రజలకు ఏ మాత్రం ఇబ్బంది లేకుండా కొవిడ్ సమయంలో ఎంతో మంది ప్రజల ప్రాణాలను కాపాడారు.

ఉ.10.00

కరోనా సమయంలో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. కరోనా బారిన పడిన వారికి కేవలం మందులు ఇవ్వడం, హాస్పిటల్స్‌లో చేర్చుకోవడమే కాకుండా పాలు, పండ్లు, బియ్యం, కూరగాయలు, నీరు వంటి సహాయ సహకారాలను ప్రభుత్వం అందించి ఆదుకుని ప్రజల్ని కాపాడింది. ఒక్క వైద్య ఆరోగ్య, విద్యా శాఖ తోపాటు, రెవెన్యూ, పోలీసు శాఖలు కూడా కరోనా రోగులకు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకునే విధంగా ముఖ్యమంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు.

శాసనసభ్యులందరూ, గౌరవ సభాపతి అయిన తమరు కూడా తమ నియోజకవర్గంలో ప్రజల వద్దకు వెళ్లి వారికి కావల్సిన సహాయ, సహకారాలు అందించినట్లు పత్రికల్లో చూశాను. కరోనా సమయంలో ఆదుకున్నందుకు రాష్ట్ర ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. దేశ వ్యాప్తంగా ఈ ప్రభుత్వం ప్రశంసలను అందుకుంది. సుమారు రూ.4031 కోట్లు ఖర్చు చేసి కరోనా పరీక్షలు, మందులు, ఆక్సిజన్, రోగులకు వసతి, భోజన సదుపాయాలు ప్రత్యేకంగా కోవిడ్ హాస్పిటల్స్, కేర్ సెంటర్స్ ఏర్పాటుచేసి ప్రజల్ని ఆదుకుంది ఈ ప్రభుత్వం. కరోనా పరీక్షలు చేసేందుకు సరిపడా ల్యాబొరేటరీస్‌ను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేసింది కూడా ఈ ప్రభుత్వమే. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కరోనా కాలంలో చేపడుతున్న, తీసుకుంటున్న చర్యలను కూలంకషంగా పరిశీలించి ఎప్పటికప్పుడు సమాచారం అందించి ప్రజలను అప్రమత్తం చేసి ఆదుకుంది.

ఈ రోజు గ్రామాలకు వెళ్లితే కరోనా బారి నుండి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాపాడింది అంటూ ప్రజా ప్రతినిధులుగా మమ్మల్ని ప్రజలంతా ఆదరిస్తున్నారు. ఆక్సిజన్ కొరతను అధిగమించి కోవిడ్ రోగుల ప్రాణాలు కాపాడింది. అందుకు ప్రజలంతా ప్రభుత్వాన్ని ప్రశంసిస్తున్నారు. కోవిడ్ వచ్చిన కారణంగా నేను హాస్పిటల్‌లో చేరితే గౌరవ ముఖ్యమంత్రి నాకు మూడు పర్యాయాలు ఫోన్ చేసి సమాచారం తెలుసుకుని ధైర్యం చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు కోవిడ్ సమయంలో రాష్ట్ర ప్రజల యోగ, క్షేమాలు మరచి హైదరాబాద్‌లోని తన ఇంటికే పరిమితమయ్యారు. అటువంటి ప్రతిపక్ష నాయకుడు ఈరోజు రకరకాలుగా మాట్లాడుతుంటే నాకు బాధ అనిపిస్తోంది. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు, విపత్తులు సంభవించినప్పుడు ఒక నాయకుడిగా, 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడే పారిపోయి హైదరాబాద్‌లోని తన ఇంటిలో కూర్చున్నారు. అది ఎంత వరకు సమంజసం అని ప్రజలంతా అడుగుతున్నారు.

(పోడియం ముందున్న ప్రతిపక్ష సభ్యులు జుడీషియల్ ఎంక్వైరీ వేయాలి, జుడీషియల్ ఎంక్వైరీ వేయాలంటూ నినాదాలు చేస్తున్నారు.)

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI)ః అధ్యక్షా, ఇప్పటి వరకు గౌరవ సభ్యులంతా చెప్పినట్లుగా గత రెండు సంవత్సరాలుగా దాదాపుగా కోవిడ్ పాండమిక్‌కు సంబంధించి మూడు దశలలో కోవిడ్‌ను ఎదుర్కొన్నాం. వాస్తవానికి కోవిడ్ మొదటి దశలో భారతదేశంతోపాటు ప్రపంచ దేశాలన్నీ కోవిడ్‌ను ఎదుర్కొన్నట్లు గానే మన రాష్ట్రంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అత్యంత సమర్ధవంతంగా ఇతర రాష్ట్రాల కన్నా ఎంతో ఆదర్శవంతంగా పనిచేశాం. దేశ ప్రధానమంత్రి గారు, ప్రపంచ ఆరోగ్య సంస్థలు ప్రశంసించే విధంగా సమర్థవంతంగా ఎదుర్కొన్నాం, కోవిడ్‌ను తరిమి కొట్టి రాష్ట్ర ప్రజలను కాపాడగలిగిన సంగతి ఈ రాష్ట ప్రజలందరకీ తెలుసు. అందుకు నిదర్శనం ఒక దశలో రోజుకు పది వేల

కేసులకు పైగా నమోదు అయ్యే పరిస్థితి ఉండేది. ఈ రోజు రాష్ట్రమంతా కలిపి అన్ని ఆసుపత్రుల్లో ఉన్న కొవిడ్ కేసుల సంఖ్య కేవలం 20 నుండి 25 మాత్రమే.

ముఖ్యమంత్రి గారి మార్గ నిర్దేశకత్వంలో ఎంత సమర్ధవంతంగా ఎదుర్కొన్నామో గౌరవ సభ్యులతోపాటు ప్రజలందరికీ తెలుసు. భవిష్యత్‌లో కొవిడ్ లాంటి మరొక విపత్తు వస్తే మనం ఏ విధంగా ఎదుర్కోగలమో, ఏ విధంగా ముందుకు వెళితే బాగుంటుందన్న విషయంలో ముఖ్యమంత్రి గారు కొన్ని సలహాలు, సూచనలు కూడా ఇచ్చారు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం అందించే సహాయ, సహకారాలకు సంబంధించి ప్రస్తావించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా కొవిడ్‌ను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తీసుకొచ్చారు. ఆ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది. రాష్ట్ర వ్యాప్తంగా కొవిడ్ బారిన పడిన వారందరినీ ఎక్కడా వారిపై ఒక్క రూపాయి కూడా భారం పడకుండా కొవిడ్ పరీక్షలు, చికిత్స , మందుల పంపిణీ విషయంలో కానీ ఎక్కడా, ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం సమకూర్చింది. పేద, మధ్య తరగతి ప్రజలు కొవిడ్ సమయంలో బయటకు వెళ్లి పనులు చేసుకుని సంపాదించుకోలేక పోయారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను అర్ధం చేసుకున్న ప్రభుత్వం మానవతా ధృక్పథంతో ఆలోచన చేసి ప్రభుత్వంపై ఉన్న ఆర్థిక భారాన్ని సైతం లెక్కచేయకుండా కొవిడ్ బారిన పడిన ప్రతి ఒక్కరికీ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించడం జరిగింది.

భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి... కొవిడ్ బారిన పడిన కొన్ని వందల మందికి పైగా ఉన్న కార్మికులందరికీ సంపూర్ణ చికిత్స చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. లాక్‌డౌన్ కారణంగా పనులు లేక పస్తులుంటున్న పేద, నిరుపేద ప్రజల స్థితిగతులను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి గారు ప్రతి ఇంటికి నిత్యావసర వస్తువులు, ఖర్చుల నిమిత్తం కొంత నగదు మొత్తాన్ని ఇవ్వాలని ఆదేశాలిచ్చారు. ఆ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని పేద కుటుంబాలను ఆదుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

ఉ.10.10

(కొంతమంది ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్ద నిలబడి సార్ మావైపు చూడండి, సార్ మావైపు చూడండి అన్నారు)

ఆ సందర్భంలోనే అక్కడున్న భవన నిర్మాణ కార్మికులకు కూడా ఆ ప్రయోజనాన్ని కల్పించిన సందర్భాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కొవిడ్ సందర్భంగా రాష్ట్ర ప్రజలు ఎక్కడా ఆకలితో అలమటించకుండా, ఏ పేద కుటుంబం కూడా మరణాల బారిన పడకుండా ముఖ్యమంత్రి గారు అమలు చేసిన ప్రతి కార్యక్రమాన్ని భవన నిర్మాణ కార్మికులకు కూడా అందజేసిన విషయాన్ని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఇది క్వశ్చన్ అవర్ అధ్యక్షా, అవన్నీ ఇప్పుడు చెప్పాలంటే కొంచెం ఎక్కువ సమయం పడతుంది. ఇప్పటికే ఆ సౌకర్యాల గురించి, అందించిన చికిత్సల గురించి గౌరవ

సభ్యులందరికీ తెలిసిందే. అదే సందర్భంలో ముఖ్యమంత్రిగారు మానవతా దృక్పథంతో, మానవతా హృదయంతో తీసుకున్న నిర్ణయం ఏమంటే, ఎక్కడైనా కొవిడ్ బారిన పడి మరణాలు సంభవించిన పరిస్థితుల్లో, తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరు కొవిడ్‌తో చనిపోయినా, తల్లిదండ్రులు ఇద్దరూ లేని పరిస్థితిలో ఎవరైనా అనాథలుగా మిగిలిన పిల్లలుంటే వారి పేరు మీద రూ.10లక్షలు డిపాజిట్ చేసిన సందర్భం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

కొవిడ్ పరిస్థితుల్లో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా ఉందో మనకు తెలియనిది కాదు. అటువంటి పరిస్థితుల్లో కూడా ఎక్కడైనా తల్లిదండ్రులు కొవిడ్‌తో చనిపోతే, వారి పిల్లలు అనాథలుగా మిగిలిపోతే, ఆ పిల్లలు ఏమైపోతారోనని ఆలోచన చేసిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు. ఆ సందర్భంలో భవన నిర్మాణ కార్మికులకు దురదృష్టవశాత్తు అటువంటి సంఘటన జరిగితే, వారికి కూడా ఆ రూ.10లక్షలు అందించడం, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 252మందికి పైగా ఆ ప్రయోజనాన్ని ప్రభుత్వం ద్వారా అందించామని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇప్పటివరకూ ఏ ఒక్క అప్లికేషన్ పెండింగ్ లేకుండా, అటువంటి దురదృష్టకర సంఘటన ఏ కుటుంబంలోనైనా జరిగి పిల్లలు అనాథలుగా మిగిలితే వారికి రూ.10లక్షలు డిపాజిట్ చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తూ, భవన నిర్మాణ కార్మికులకు కూడా ఆ సహాయాన్ని అందజేస్తున్న విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంలో ప్రతి అవకాశాన్ని నిర్లక్ష్యం చేయకుండా, వారికి సంబంధించిన అన్ని సహాయ సహకారాలు, కొవిడ్ బారిన పడిన రోగులకు కానివ్వండి, భవన నిర్మాణ కార్మికులు కానివ్వండి, అందరికీ ఆ విధంగా సహకారం అందించాము. స్పెసిఫిక్‌గా ఇబ్బందులు పడుతున్నవారు ఇంకా ఎవరైనా ఉంటే, గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకొస్తే, నేను దానిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా వారికి కూడా సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా మరొక గౌరవ సభ్యులు మాట్లాడుతూ జీనోమ్ ల్యాబ్స్‌కు సంబంధించి రాష్ట్రంలో ఒకటి ఏర్పాటుచేస్తే ఇక్కడ ఇంకా ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. కొత్త కొత్త వైరస్‌లు వచ్చే అవకాశం ఉంది, వివిధ దశలలో కొత్త వైరస్‌లు వచ్చినప్పుడు మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆ శాంపిల్స్ పంపించి రిపోర్టులు వచ్చే వరకు వెయిట్ చేసే పరిస్థితి గతంలో ఉండేది. గతంలో ఒక్క ల్యాబ్ లేని పరిస్థితి నుంచి ఇప్పుడు మనమే 150ల్యాబ్‌లను ఏర్పాటు చేసుకునే దశకు చేరుకున్నాము. కొత్త వైరస్‌లు ఎన్ని వచ్చినా ఎదుర్కొనే విధంగా అన్ని రకాల మౌలిక వసతులను మనం ఏర్పాటు చేసుకోగలిగాము. జీనోమ్ ల్యాబ్‌ను మనం ఏర్పాటుచేసుకుంటే బాగుంటుందని గౌరవ సభ్యులు మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే విజయవాడలో జీనోమ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశాము.

అది ఇప్పటికే పనిచేస్తోంది. ఇంకా భవిష్యత్తులో కొత్త వైరస్‌లు వచ్చినా, లేదా కొత్త వేవ్‌లు వచ్చినా ఎదుర్కోడానికి అన్ని రకాలుగా ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

దానికి ఉదాహరణ, ఈ రోజు రాష్ట్రంలో హాస్పిటల్‌లో అడ్మిట్ అయిన కొవిడ్ రోగుల సంఖ్య కేవలం20 నుంచి 25కు మాత్రమే ఉన్నా కూడా, ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ప్రభుత్వం తరఫున మేమంతా ఎంతో ప్రిపేర్డ్‌గా ఉన్నాము. ఎప్పుడు ఏ వేవ్‌ను మనం ఎదుర్కొనాల్సి వచ్చినా, ఇప్పటికే 6,493 ఐసియు పడకలు, 23,203 నాన్ ఐసియు పడకలు, 17473 నాన్ ఆక్సిజన్ పడకలతో మొత్తంగా 47,169 పడకలతో 649 ప్రభుత్వ, ప్రైవేటు రంగ ఆసుపత్రుల్లో కొవిడ్ సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇప్పుడు మళ్లీ కొవిడ్ వేవ్ వచ్చినా ఎదుర్కొనేందుకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నాము.

అదే విధంగా ఆక్సిజన్ పరంగా గతంలో మనం చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాం. ఒక దశలో ఆక్సిజన్ కోసం మనం ఇతర రాష్ట్రాల మీదో, లేదా ఇతర రాష్ట్రాల్లో ఉన్న కంపెనీల మీదో, కేంద్రప్రభుత్వం ఇచ్చే కోటా పైన కూడా ఆధారపడ్డాం. ఈ రోజు మన రాష్ట్రంలోనే దాదాపు 167 ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుని, అవన్నీ దాదాపు పూర్తయి ఆక్సిజన్ సప్లై చేయడానికి సిద్ధంగా ఉన్నాయన్న విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కొవిడ్‌కు వ్యాక్సినేషన్‌కు సంబంధించి శాశ్వత పరిష్కారంగా, కొవిడ్ వ్యాక్సినేషన్ ఎంత సమర్థవంతంగా మన రాష్ట్రంలో అమలుచేస్తున్నామో మీ అందరికీ తెలిసిన విషయమే. ఆ కార్యక్రమంలో భాగంగానే, మొదటి డోసు వంద శాతం పూర్తి చేశాము, రెండవ డోసు 99.7శాతం, బూస్టర్ డోసు ఈ రోజుకు 17లక్షల మందికి ఎలిజిబిలిటీ ఉంటే, సుమారు 15.50లక్షల మందికి పైగా బూస్టర్ డోసు వేశాము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అదే విధంగా, 12 నుంచి 14సంవత్సరాలు వయసు గల వారికి కొద్ది రోజుల క్రితమే మనం వ్యాక్సినేషన్ మొదలుపెట్టినా 48శాతం వ్యాక్సినేషన్‌ను పూర్తిచేశాము. ఈ విధంగా అన్ని రకాలుగా, గత మూడు వేవ్‌లను ఎంత సమర్థవంతంగా ఎదుర్కొన్నామో, భవిష్యత్తులో దురదృష్టవశాత్తు ఇంకా మనం అటువంటి కొత్త కొత్త వైరస్‌లను, మళ్లీ కరోనా కొత్త వైరస్‌ను ఎదుర్కొనాల్సి వచ్చినా అన్ని విధాలుగా మనం సంసిద్ధంగా ఉన్నామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఆర్టీపీసీఆర్ ల్యాబ్స్‌ను కూడా ఇంకా కొనసాగించాలని గౌరవ సభ్యులు కోరుతున్నారు. అధ్యక్షా, ఇప్పుడున్న 150ల్యాబ్‌లకు సంబంధించి వాటి సేవలను కంటిన్యూ చేయడానికి అవసరమైన సందర్భంలో, ఒకవేళ కేసులు పెరిగే పరిస్థితి ఉంటే ఆ ల్యాబ్‌లకు సంబంధించి సేవలు

అందించడానికి, అక్కడున్న ల్యాబ్‌లలో ఎక్విప్‌మెంట్, టెస్టింగ్ కిట్లు అన్నీ సిద్ధంగా ఉన్నాయి; టెక్నీషియన్లు కూడా సిద్ధంగా ఉన్నారు. మళ్లీ కొత్తగా ఆ వైరస్‌ను ఇంకొక దశలో ఎదుర్కొనే పరిస్థితి ఉంటే ల్యాబ్స్ అన్నీ యథావిధిగా సేవలను కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

104 సేవలను కూడా కొవిడ్ చికిత్సకు అనుసంధానం చేయమని గౌరవ సభ్యులు అడుగుతున్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కొవిడ్ రోగులకు అన్ని దశలలో 104 సేవలు ఏ విధంగా అందిస్తున్నాయో మనం చూస్తున్నాము. భవిష్యత్తులో అవసరాన్ని బట్టి 104 సేవలను కూడా ప్రభుత్వం తప్పకుండా వినియోగించుకుంటుదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. కొవిడ్‌కు సంబంధించి ప్రజలెవ్వరూ ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. ఇప్పటి వరకూ మూడు దశలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎంత సమర్థవంతంగా ఎదుర్కొన్నామో, భవిష్యత్తులో ఎన్ని కొత్త రకాల వైరస్‌లు వచ్చినా, ఈ కరోనా వైరస్ ఇంకా ఎన్ని దశల్లో వచ్చినా, మన ప్రభుత్వం మరింత సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఉందని ప్రజలందరికీ తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగానే ప్రజలందరూ ఇప్పటివరకూ ప్రభుత్వం చెప్పిన నిబంధనలన్నీ పాటిస్తూ కొవిడ్ మేనేజ్‌మెంట్‌కు ఏ విధంగా సహకరించారో, రానున్న రోజుల్లో కూడా ఆ విధంగా సహకరిస్తారని ఆశిస్తున్నాను. మన రాష్ట్రాన్ని కొవిడ్ రహిత రాష్ట్రంగా చేసేందుకు ప్రజలందరి సహకారం అవసరమని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వేయాలంటూ ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేశారు)

ఉ.10.20

(అప్పటికే కొంతమంది ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నిలబడి కల్తీసారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యండి అని నినాదాలు చేశారు)

వైరస్ దాడి కారణంగా పంట నష్టం

ప్రశ్న నం.1494 (75)

సర్వశ్రీ ఏలూరి సాంబ శివరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డా. నిమ్మల రామానాయుడు, నిమ్మకాయల చినరాజప్ప, మంతెన రామరాజు – ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో తామర మరియు బొబ్బర తెగులు వచ్చినందున మిరప రైతులకు భారీ నష్టం వాటిల్లిందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగిందా?

ఆ) మిరప పంట నష్టాలకు సంబంధించి జిల్లావారీ వివరాలేవి?

ఇ) నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన వ్యవసాయ, సహకార మరియు మార్కెటింగ్ & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి (శ్రీ కురసాల కన్నబాబు) గారి సమాధానం:

అ) అవునండీ.

ఆ) రాష్ట్రంలో మిరపపంట ఖరీఫ్ సీజన్‌లో ప్రధాన పంటగా ఉంది. దీని ట్రాన్స్‌ప్లాంటేషన్ జూన్ నుండి మొదలై అక్టోబర్ వరకు కొనసాగుతుంది. పంట ఎదుగుదల వివిధ దశలలో ఉంది మరియు కోత మార్చి వరకు కొనసాగుతుంది. అందువలన, జిల్లాల వారీగా నష్టాన్ని ఇంకా అంచనా వేయవలసి ఉంది.

ఇ) నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకున్నది.

i. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యానవన శాఖ మిరప పండిస్తున్న జిల్లాలన్నింటిలో నవంబర్ 1వ తేదీ నుండి త్రిప్స్ పార్విస్పైనస్ నిర్వహణపై ప్రచారాలను ప్రారంభించింది.

ii. రాష్ట్రంలో మిరపను పండిస్తున్న అన్ని గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికే) స్థాయిలో శిక్షణలు నిర్వహించబడ్డాయి.

iii. త్రిప్స్ పార్విస్పైనస్ నియంత్రణ చర్యల గురించి కరపత్రాలు మరియు పోస్టర్లు ముద్రించి మరియు మిరపను పండిస్తున్న ప్రాంతాలలోని అన్ని రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికే)లలో పంపిణీ చేయడం జరిగింది.

iv. డా. వైఎస్ఆర్ ఉద్యానవన విశ్వవిద్యాలయం యొక్క శాస్త్రవేత్తలను అన్ని స్థాయిలలో శిక్షణా కార్యక్రమాల కోసం నియమించడమయింది.

v. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హార్టికల్చర్ రీసెర్చ్ (ఐఐహెచ్ఆర్), బెంగళూరు, డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్ & స్టోరేజ్ (డిపిపిక్యు & ఎస్), ఫరీదాబాద్ మరియు డైరెక్టర్ జనరల్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపిహెచ్ఎం), హైదరాబాదు, నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ (ఎన్‌సిఐపిఎం), న్యూఢిల్లీ నుండి శాస్త్రవేత్తల బృందం రాష్ట్రాన్ని సందర్శించి, ఉద్యానవన శాఖ అధికారులు మరియు డా. వైయస్ఆర్ ఉద్యానవన విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తల సమన్వయంతో త్రిప్స్ పార్విస్పైనస్ నియంత్రణకు శాస్త్రీయ బృందం సిఫారసు చేసిన స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక వ్యూహాలను గురించి మిరపను పండించే రైతులలో ప్రచారం చేయడం జరిగింది.

అధ్యక్షా, ఈ త్రిప్స్ కేవలం మన రాష్ట్రంలోనే కాదు, 5 రాష్ట్రాలలో వ్యాపించింది. ఇటు తెలంగాణా మొదలుకుని, మహారాష్ట్ర వరకు వివిధ ప్రాంతాల్లో ఈ త్రిప్స్ అనేది పెద్ద

ఎత్తున ఈ సీజనులో వ్యాపించడం వల్ల, మిరప పంటకు నష్టం జరిగిన మాట వాస్తవం అధ్యక్షా. ఆంధ్రప్రదేశ్‌లో తీసుకుంటే 1,90,221 హెక్టారుల్లో ఈ పంట సాగు చేస్తున్నారు. దీని ఉత్పత్తి 11,60,348 టన్నులు. గుంటూరు జిల్లాలో అత్యధిక సాగు విస్తీర్ణం ఉంది, తరువాత ప్రకాశం, కృష్ణా, కర్నూలు జిల్లాల్లో కూడా అత్యధికంగా మిరప సాగు జరుగుతోంది. ఈ నాలుగు జిల్లాల్లోనే 80 శాతం సాగు ఉంది. అక్టోబర్ చివరి వారంలో ఈ త్రిప్స్‌ను గమనించాము. ఇది గమనించి, రైతులు, క్షేత్ర స్థాయి అధికారులు సమాచారం ఇచ్చిన వెంటనే, మన బృందాలన్నీ కూడా ఫీల్డ్స్ లోకి వెళ్ళాయి. నేను, హోం శాఖామాత్యులు సుచరిత గారు మేమందరం కూడా ఫీల్డ్స్‌లో తిరిగాము. తిరిగి చూసిన తరువాత అధికారులు, మా సెక్రటరీలు, కమీషనర్లు అందరూ ఫీల్డ్స్‌లో ఉన్నారు. ఇది ఇక్కడ మాత్రమే వస్తే తక్షణమే కంట్రోలు చేస్తామనే పరిస్థితి లేదని శాస్త్రజ్ఞులు చెపుతున్నారు. ఇది మొత్తం దేశ వ్యాప్తంగా వచ్చింది. దీన్ని ఏవిధంగా ఎదుర్కోవాలి అనే దాని మీద ఒక వ్యూహంతో ముందుకు వెళుతున్నాము. ఇది ఇతర పంటలకు కూడా వ్యాపించకుండా చర్యలు తీసుకుంటున్నాము. ఇది ఒక రకంగా చెప్పాలంటే ఇంతకుముందు ఎప్పుడూ ఇంత పెద్ద ఎత్తున వ్యాప్తి చెందలేదు. మొదటిసారిగా ఇది భారీగా వ్యాప్తి చెందింది, ఇతర పంటలకు కూడా వ్యాపించే అవకాశం ఉందంటే, దాని మీద కూడా అప్రమత్తమై, ఇతర పంటలకు వ్యాపించకుండా స్ప్రేయింగ్స్ ఎలా చేయాలన్న దానిపై పెద్ద ఎత్తున శిక్షణా కార్యక్రమాలు, రైతులకు అవగాహన కలిగించే కార్యక్రమాలను చేశాము. నవంబరు 25వ తేదీ నుంచి డిసెంబర్ 12వ తేదీ వరకు ఇవి నిర్ధారించడం కోసం సెంట్రల్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్, వైయస్ఆర్ యూనివర్సిటీ ఉద్యాన శాఖ అందరం కలిసి తనిఖీలు నిర్వహించాము. ఈ త్రిప్స్ సర్వేలో మనకు చాలా ఆసక్తికరమైన విషయాలు కూడా బయటపడ్డాయి. ఇతర రాష్ట్రాలు కూడా, తెలంగాణా, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడుల్లో కూడా వ్యాప్తి చెందడం వల్ల, ఆ రాష్ట్ర అధికార బృందాలు, మనం గానీ, అసలు ఏమి జరుగుతోంది, ఏవిధంగా దీన్ని కంట్రోలు చెయ్యాలి అని నిపుణులతో ఒకరితో ఒకరు చర్చించుకుంటూ, సహకరించుకుంటూ కార్యక్రమాలను చేస్తున్నాము. దీర్ఘకాలిక వ్యూహాలు అమలు చేయాల్సిన అవసరం ఉందని కూడా గుర్తించాము. దీనిని కంట్రోలు చేయడానికి దీర్ఘకాలిక వ్యూహాలు ఎలా ఉండాలి అని ఆయా ఇన్‌స్టిట్యూట్స్ నుంచి అంటే హార్టికల్చర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, డైరెక్టర్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్ క్వారంటైన్ అండ్ స్టోరేజ్ ఇన్‌స్టిట్యూట్ వాళ్ళని కూడా భాగస్వామ్యులను చేసి సమాచారం తీసుకుంటున్నాము. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడూ ఒకటే చెపుతారు. ఒక్క రైతు కూడా ఈ రాష్ట్రంలో నష్టపోవడానికి వీలు లేదు. ఏ విధంగా వారిని ఆదుకోవాలి అనే దాని గురించి మీరు ప్రయత్నం చేయండి అని. మొత్తం పంట

నష్టపోయిన తరువాత ఆదుకోవడమే కాదు, ఏదైతే పంట నష్టపోయారో, ఆ నష్టాన్ని తగ్గించడం కోసం, తక్షణమే ఉన్న పంటలను రక్షించడం కోసం ఏ విధంగా చర్యలు తీసుకోవాలనేది కూడా ఆయన మాకు ఆదేశాలివ్వడంతో, జరిగిన నష్టం ఎలాగూ జరిగింది, అది ఇతర ప్రాంతాలకు విస్తరించకుండా, ఇతర తోటలను నాశనం చెయ్యకుండా కంట్రోలు చేశాము. దాని వల్ల కొంతవరకు ప్రొటెక్ట్ చెయ్యగలిగాము. కొన్ని కొన్ని పెస్టిసైడ్స్‌కి కూడా లొంగలేదు. ఇతర ప్రాంతాల నుంచి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్ నుంచి సమాచారాన్ని తీసుకొచ్చి ఏ విధంగా దీనికి స్ప్రేయింగ్స్ జరగాలి, ఏ విధంగా రైతులు అప్రమత్తమవ్వాలి అని పెద్ద ఎత్తున చర్యలు తీసుకున్నామనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): Single supplementary, పదిన్నర కావస్తోంది, సభ్యులు పరిగణన లోకి తీసుకోవాలి.

(కల్తీసారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యండి అంటూ ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్ద నిలబడి నినాదాలు చేశారు)

రాష్ట్రంలో పాల ఉత్పత్తి

ప్రశ్న నం.1588 (76)

సర్వశ్రీ/ శ్రీమతి విడదల రజని, జొన్నలగడ్డ పద్మావతి, కంగటి శ్రీదేవి, రెడ్డి శాంతి – ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

ఈ) రాష్ట్రంలో వార్షిక పాల ఉత్పత్తి వివరాలు మరియు పాల ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

ఉ) ఇటీవలి కాలంలో ప్రభుత్వ చర్య తర్వాత పాల ఉత్పత్తిదారులు పొందే ప్రయోజనాలు ఏమిటి?

గౌరవనీయులైన పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి (శ్రీ సీదిరి అప్పల రాజు) గారి సమాధానం:

అ) వివరాలను అనుబంధం–ఎ గా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) వివరాలను అనుబంధం–బి గా సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం–ఎ

అధ్యక్షా, మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలో వచ్చిన తరువాత పాల ఉత్పత్తులను పెంచడం, పాల ఉత్పత్తిదారులు ప్రయోజనాలు పొందే విధంగా అనేక చర్యలు తీసుకోవడం జరిగింది. రాష్ట్రంలో వార్షిక పాల ఉత్పత్తి 2021-22 సంవత్సరానికి 150.54 లక్షల మెట్రిక్ లీటర్లుగా

అంచనా వేయడమయింది. రాష్ట్రంలో పాల ఉత్పత్తిని పెంచడానికి ప్రభుత్వం వివిధ వినూత్న కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో 10,606 రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె) ద్వారా ఇంటి ముంగిటకు పశుగణ సేవలు, ఆర్‌బికెల ద్వారా సబ్సిడీ / పూర్తి వ్యయ ప్రాతిపదికన సర్టిఫైడ్, నాణ్యత పరీక్షించిన ఇన్‌పుట్‌ల సరఫరా, ఆవులు, గేదెల సరఫరా (మహిళా లబ్ధిదారులకు వైఎస్‌ఆర్ చేయూత క్రింద చూడి పశువులు (pregnant heifers), పాలిచ్చే పశువులు(milch animals)) వంటి కార్యక్రమాలు చేరి ఉంటాయి.

వైఎస్ పశు నష్టపరిహార పథకం క్రింద పశువులు / గేదెలు మరణం సంభవించినపుడు అర్హత గల రైతులకు నష్టపరిహారం ఇస్తున్నాం.

పశువులకు నూటికి నూరు శాతం నివారక టీకాలు (preventive vaccination), అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో డా.వైఎస్ఆర్ సిఎడిడిఎల్ (Constitution Level Animal Disease Diagnostic Laboratory (CADDL)ల ఏర్పాటు, పశు కిసాన్ క్రెడిట్ కార్డులు మున్నగు వాటి పంపిణీ.

అనుబంధం-బి

శాసనసభ ప్రశ్న నెం. 1588 లోని (బి) ఖండానికి సమాధానం

- రాష్ట్రంలోని పాడి సహకార సంఘాలను పటిష్టపరచడానికి, పాడి సహకార సంఘాలకు పాలు పోయాలని అనుకునే రైతులకు అత్యుత్తమ సాధ్యమయ్యే పాల ధరను కూడా అందించడానికి 21-07-2020 తేదీన రాష్ట్ర ప్రభుత్వం అమూల్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.
- పాల సేకరణ కేంద్రాలలో రైతుల సమక్షంలో నాణ్యత కోసం పాలను పోసే రైతులు పాలను పరీక్షించుకోవడానికి వీలుఅవుతుంది. పాలలోని క్రొవ్వు, ఎస్ఎన్ఎఫ్ ఆధారంగా పోసిన పాలకు సంబంధించిన చెల్లింపుల గురించి అక్కడికక్కడే సమాచారం పొందే వీలుంటుంది.
- రాష్ట్రంలోకి అమూల్ ప్రవేశించిన తర్వాత పాల సేకరణ ధర నిమిత్తం తమ రైతులకు ఇతర డైరీలు చెల్లిస్తున్న ధర కంటే లీటరు ఒక్కంటికి రూ.5/-ల నుండి రూ.20/-ల వరకు అదనపు ధరను పాడి రైతులు పొందగలుగుతున్నారు.
- ప్రభుత్వ చర్య కారణంగా రాష్ట్రంలోకి అమూల్ ప్రవేశించిన తర్వాత స్థానిక వ్యాపారులతోపాటుగా అన్ని ప్రైవేటు డైరీలు పాల సేకరణ ధరను తరచుగా పెంచడం వల్ల పాడి రైతులకు మెరుగైన ధర రావడానికి నేరుగా సహాయపడుతుంది.
- ఇందువల్ల పాల కల్తీని తనిఖీ చేయడానికి నాణ్యత నియంత్రణ ఉండేలా చూడటానికి కూడా సాధ్యపడింది.
- వ్యవస్థలో దళారులను నివారిస్తూ అమూల్ ద్వారా 10 రోజులకు ఒకసారి రైతుల బ్యాంక్ ఖాతాలకు నేరుగా పాడి రైతుల చెల్లింపులు పొందగలుగుతున్నారు.
- సంవత్సరంలో 182 రోజులపాటు సొసైటీకి పాలు పోసే రైతులకు ప్రతి సంవత్సరం చివరన లాయల్టీ ప్రోత్సాహకం నిమిత్తం అదనపు ధరగా లీటరు పాలకు రూ.0.50 చొప్పున పాలు పోసేవారు బోనస్ పొందగలుగుతున్నారు.

- పోటీ ధరకు నాణ్యమైన దాణా వంటి ఇన్‌పుట్‌లను పాడి రైతులు పొందగలుగుతున్నారు. ఇప్పటివరకు, ప్రతి రైతుకు 50 కిలోల బస్తా ఒక్కింటికి రూ.1100/-ల చొప్పున రూ.157.02 లక్షల అంచనా వ్యయంతో 6 జిల్లాలలో 7372 క్వింటాళ్ల దాణాను సరఫరా చేయడమయింది.
- పశువుల నిర్వహణ నిమిత్తం అవసరమైన ఆర్థిక సహాయాన్ని భరించడానికి ఒక్కొక్కరికి రూ.30,000/-ల నిర్వహణ మూలధన రుణాన్ని పాడి రైతులు పొందగలుగుతున్నారు. డిసిసిబిల నుండి 3623 మంది పాడి రైతులకు రూ.17.02 కోట్ల మొత్తాన్ని నిర్వహణ మూలధన రుణంగా మంజూరు చేయడమయింది.
- వాణిజ్య బ్యాంకులు మరియు సహకార బ్యాంకుల నుండి కూడా పాలిచ్చే పశువులను కొనుగోలు చేయడం కోసం కాలిక రుణాలుగా రూ.32.41 కోట్ల సహాయంతో ఎండిఎసిలకు చెందిన 5401 మంది పాడి రైతులకు సహాయం అందించడమయింది.
- ఇప్పటివరకు రాష్ట్రంలో నమోదు అయిన 1,92,046 మంది మహిళ రైతులకు ప్రభుత్వ కార్యక్రమాన్ని అందుబాటులో ఉంచడమయింది.
- ఇప్పటివరకు 2020, డిసెంబరు నుండి 28-02-2022 వరకు 39473 మంది మహిళ రైతుల నుండి 229.64 లక్షల లీటర్ల పాలను సేకరించడమయింది మరియు 7 జిల్లాలు (చిత్తూరు, కడప, ప్రకాశం, గుంటూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, అనంతపురము జిల్లాలు) లోని రైతులకు పాల బిల్లుల నిమిత్తం రూ.97.73 కోట్ల మొత్తాన్ని చెల్లించడమయింది.
- 28-02-2022 తేదీవరకు ఈ కార్యక్రమం వల్ల పాడి రైతులకు సమకూర్చిన అదనపు లబ్ధి రూ.1638 లక్షల కంటే ఎక్కువగా ఉంది.

ఉ.10.30

(అప్పటికే వెల్ మరియు పోడియంలోనున్న టీడీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు)

పాడి రైతులు వాళ్లు పాలు పోసే దగ్గరే కచ్చితమైన క్వాలిటీ టెస్టింగ్ చేసి తద్వారా పాలలోని క్రొవ్వు, ఎస్ఎన్ఎఫ్ (solids not fat) ఆధారంగా తీసుకొని పాలకు సంబంధించిన చెల్లింపుల కూడా అక్కడక్కడే సమాచారం పొందే వీలుంటుంది. అలాగే ప్రతి రైతుకు పాల సేకరణ ధర నిమిత్తం లీటర్‌కు రూ.5 నుంచి రూ.20లు అదనపు ధర వచ్చే విధంగా అమూల్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న కారణంగా దోహదం చేస్తుందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. అమూల్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న కారణంగా లీటర్‌కు రూ.5 నుంచి రూ.20లు అదనంగా ఏదైతే ఇన్సెంటివ్ వస్తుందో, దాన్ని చూసి ప్రైవేటు డెయిరీలు పాల సేకరణ ధరను తరచుగా పెంచడం వల్ల పాడి రైతులకు మెరుగైన ధర రావడానికి నేరుగా సహాయ పడుతుంది. తద్వారా రాష్ట్రంలో ఉన్న పాడి రైతులందరు గవర్నమెంట్ కో–ఆపరేటివ్ డెయిరీకి మిల్క్ పోసేవారు లేదా ప్రైవేటు డెయిరీలకు మిల్క్ పోసే వారికి

(బహ్మాండమైన మిల్క్ (పొక్యూర్‌మెంట్ (పైస్ వచ్చే పరిస్థితి ఈ MoU దోహదం చేస్తుందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అలాగే adulteration of milk ను (గ్రామ స్థాయిలో చెక్ చేసుకోవడానికి కూడా ఇది దోహదం చేస్తోంది. (ప్రతి రైతుకి పది రోజుల్లోనే పేమెంట్ ఇచ్చే విధంగా అమూల్‌తో (ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఎట్టి పరిస్థితిలో దళారులు లేకుండా రైతు, (ప్రభుత్వ డెయిరీ, ఫాలోడ్ బై మార్కెటింగ్ ఈ మధ్యలో ఎక్కడా దళారులు లేకుండా దళారీ వ్యవస్థను రద్దు చేసింది. అలాగే ఒక సంవత్సరంలో 182 రోజులపాటు సొసైటీకి పాలు పోసే రైతులకు అదనంగా ఒక లీటర్‌కి రూ.0.50పైసల చొప్పున (ప్రతి సంవత్సరం చివరన రాయల్టీ వచ్చే విధంగా చర్యలు తీసుకున్నాం. అలాగే ఈ ఎంఓయూలో భాగంగా అమూల్ సంస్థ ద్వారా నాణ్యమైన దాణా కాంపిటెటివ్ (reduced price) ధరకు సరఫరా చేసింది. ఇప్పటివరకు ఆరు జిల్లాల్లో 7,372క్వింటాళ్ల దాణా రూ.157.02కోట్ల విలువైన దాణాను (ప్రభుత్వం పాడి రైతులకు సరఫరా చేసింది. (ప్రతి రైతుకు 50కేజీల బ్యాగు రూ.1100లకు సరఫరా చేశాం. అలాగే పాడి రైతులకు మూలధన రుణం (క్రింద ఆప్కాబ్ ద్వారా రూ.30వేలు ఇచ్చాం. ఇప్పటివరకు 3,623మంది పాడి రైతులకు ఆప్కాబ్ ద్వారా రూ.17.02కోట్లు నిర్వహణ మూలధన రుణంగా మంజూరు చేశాం. 5401 పాడి రైతులకు రూ.32.41కోట్లు, టర్మ్ లోను, కింద పాడి గేదేలు కొనుక్కోడానికి పాడి రైతులకు రుణం ఇచ్చాం. ఇప్పటివరకు 1,92,046మంది మహిళా రైతులు ఏపీ అమూల్ సంస్థతో భాగస్వాములు అయ్యారు. 28 ఫి(బవరి 2022కు వరకు 229.64లక్షల లీటర్ల పాలను ఇప్పటివరకు సేకరించాం. 39,473మంది మహిళా రైతుల నుంచి ఇప్పటివరకు రూ.97.73కోట్ల రెమ్యునరేషన్ కింద ఇచ్చాం. ఇప్పటివరకు మహిళా పాడి రైతులకు అదనపు లబ్ధి (క్రింద రూ.1,638లక్షలు కంటే ఎక్కువగా ఇచ్చామని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీమతి విడదల రజిని (SMT. VIDADALA RAJINI)(చిలకలూరిపేట): అధ్యక్షా, మేము అడిగిన (ప్రశ్నకు మం(త్రిగారు సమాధానం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన ముఖ్యమం(త్రిగారు (ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు 3648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయా(త్ర చేసిన సమయంలో అనేక మంది రా(ష్ట్ర (ప్రజలను కలిశారు. అలాగే వారికున్న సమస్యలను జగన్మోహన్‌రెడ్డిగారితో ఆనాడు కలిసి పంచుకున్నారు. అందులో భాగంగా ఆనాడు పాడి రైతులు కూడా వారి సమస్యలను విన్నవించుకున్నారు. అప్పట్లో మినరల్ వాటర్ కంటే ఒక లీటర్ పాల ధర తక్కువగా ఉందనే విషయాన్ని జగన్మోహన్‌రెడ్డిగారి దృష్టికి ఎన్నికల ముందు పాడిరైతులు తెచ్చారు. అయితే ఆ సమస్యను విని మన (ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత పాడి రైతులకు కచ్చితంగా న్యాయం చేయాలని ఆనాడు జగనన్న సంకల్పించారు. ఆ విధంగానే వారు ఈ రోజు అడుగులు ముందుకు వేస్తున్నారు. దాంట్లో భాగంగానే అమూల్ సంస్థతో (ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. పాడి రైతులకు, అక్కచెల్లెమ్మలకు అమూల్ సంస్థ ఒక వరంలా మారిందని చెప్పుకోవచ్చు. గత (ప్రభుత్వ హయాంలో (ప్రభుత్వ సహకార సంఘాలన్నింటినీ నిర్వీర్యం చేసి (పైవేటు పరం చేశారు. ఏ (పైవేటు సంస్థలను వారు (పోత్సహించారో, ఏ

విధంగా మార్కెట్‌ను క్యాప్చర్ చేశారో అందరికి కూడా తెలుసు. మన ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందో అప్పటి నుంచి పాడి రైతులకు, అక్కచెల్లెమ్మలకు ఎంతగానో ఆనందాన్ని అందించింది. అలాగే గతంతో పోలిస్తే పాడి రైతులకు ఒక లీటర్‌కు రూ.5 నుంచి రూ.20 వరకు ఈ రోజున వాళ్లకు అదనంగా లభిస్తోంది. అందుకు ఎంతో సంతోషంగా ఉంది.

అలాగే గతంలో ఎన్నో సమస్యలు ఉండేవి. పాడి రైతులకు పాల డెయిరీలు డబ్బులు నెలకో, రెండు నెలలకో ఇచ్చేవారు. తద్వారా పాడి రైతులు చాలా ఇబ్బందులు పడేవారు. అలాగే గేదేలకు ఆరోగ్య సమస్యలు వస్తే గతంలో పట్టించుకునే వాళ్లే కాదు. ఈ గేదేలకు సంబంధించి రుణాలు తీసుకోవాలన్నా బ్యాంకుల్లో చాలా సమస్యలు ఉండేవి. అన్ని ఇబ్బందులను ఎదుర్కొంటూ మన ప్రభుత్వం అమూల్ సంస్థతో ఒప్పందమై అమూల్ తీసుకొచ్చాక వెన్న కచ్చితత్వం ఎంత శాతం అనేది ఈ రోజు చెప్పగలుగుతున్నాం. అలాగే పది రోజుల వ్యవధిలో పాడి రైతులకు డబ్బులు నేరుగా వాళ్ల అకౌంట్లో జమ అవుతున్నాయి.

గేదేలకు సంబంధించిన లోన్స్ కేంద్ర సహకార సంఘాల ద్వారా మన ప్రభుత్వం అందిస్తోంది. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం అమూల్‌తో ప్రభుత్వం ఒప్పందం అయిన తరవాత పరిష్కారం అవుతున్నాయి. మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు రాష్ట్రంలో డాక్టర్ వైఎస్సార్ పశు సంవర్ధక వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో ఏకంగా 60 ప్రయోగశాలలకు ఒకేసారి National Accreditation Board Limited (NIBL) గుర్తింపుతోపాటు ISO International organization for standardization certificate లభించింది. ఈ రోజు మీడియాలో వార్తలు వచ్చాయి. దేశ చరిత్రలో ఎప్పుడూ ఇన్ని ల్యాబ్స్ ఏర్పాటుకు ఒకేసారి గుర్తింపు ఇచ్చిన దాఖలాలు లేవు.

(టీడీపీ సభ్యులు వెల్ మరియు పోడియంలోనున్న శ్రీ వి.జోగేశ్వరరావు మరియు ఇతర సభ్యులు చిడతలు సభలోకి తీసుకొచ్చి వాయించసాగారు)

అది మన జగనన్న వల్లే సాధ్యమయిందని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఉ.10.40

(పోడియం వద్ద నున్న ప్రతిపక్షసభ్యులు చిడతలు వాయిస్తూ రామ్, రామ్ సీతారాం అని అనగా గౌరవ సభాపతి కోపోద్రుక్తులయ్యారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఏంటిది రోజుకొకటి? అది మంచిది కాదు. అమ్మా భవానీ అది మంచి పద్ధతి కాదు.

(పోడియం వద్ద నున్న ప్రతిపక్షసభ్యులు చిడతలు వాయిస్తూ, పోడియంపై కొడుతూ శబ్దం చేయసాగారు)

మీకు ఏమైనా సంస్కారం ఉందా? మీరు ఇంగితం లేని మనుషుల్లా వ్యవహరిస్తున్నారు. This is not correct. ప్లీజ్.. మార్షల్స్ అవి వారి చేతిల్లోంచి తీసుకోండి. మీరు రోజు, రోజుకీ చిల్లర మనుషుల్లాగా మారుతున్నారు. మార్షల్స్‌ను రమ్మనమనండి.

(పోడియం వద్ద నున్న (ప్రతిపక్షసభ్యులు చిడతలు వాయిస్తూ అంతరాయం కలిగించారు)

మీరు శాసనసభ్యులేనా, మీకు సంస్కారం ఉందా? మీకు ఇంగిత జ్ఞానం లేదా? ఇదేమనుకుంటున్నారు?

(జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని పోడియం వద్ద నున్న (ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మీరు శాసనసభ ఔన్నత్యాన్ని దిగజారుస్తున్నారు.

(జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని పోడియం వద్ద నున్న (ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మీరు శాసనసభ ఉన్నతిని దిగజారుస్తున్నారు. ఈనాడు (ప్రజలు ఏమనుకుంటారో మీకు అర్థం కావడం లేదా? విజిల్స్ కొడతారు. భజన ఇక్కడ కాదు, ఎక్కడికో వెళ్లి చేసుకోండి. మాకు అభ్యంతరం ఏమీ లేదు.

(జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని పోడియం వద్ద నున్న (ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మానవత్వం లేని వ్యక్తుల్లా (ప్రవర్తిస్తున్నారు. అర్థం, పర్థం ఉండాలి దేనికైనా,, ఒక లిమిట్, పద్ధతి ఉండాలి. ఏమిటి మీ వ్యవహారం? శాసనసభ గౌరవాన్ని ఎక్కడికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారు? ఇంతమంది త్యాగాలతో వచ్చిన ఈ సభ దీని కోసం కాదు. గుర్తు పెట్టుకోవాలి.

(సారా మరణాలపై జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని (ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి అన్నారు)

ఇది మంచి పద్ధతి కాదు. మీకు ఓటు వేసిన (ప్రజలు గమనిస్తారు. మీరు రోజు, రోజుకి దిగజారిపోతున్నారు. ఇది కరెక్టు కాదు. మీరు ఏదో గొప్ప అనుకుంటున్నారు ఏమో. ఏంటి ఈ పిల్లల చేష్టలు? పిల్ల చేష్టలు కాకపోతే ఏంటమ్మా ఇది?

(జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని పోడియం వద్ద నున్న (ప్రతిపక్షసభ్యులు అన్నారు)

శ్రీ వెల్లంపల్లి శ్రీనివాసరావు (SRI VELLAMPALLI SRINIVASA RAO) : అధ్యక్షా, ఈ తెలుగుదేశం నాయకులందరికీ కూడా చిడతలు కొట్టడం బాగా అలవాటు అయ్యింది. ఏ విధంగా పోలవరం వెళ్లి చిడతలు కొట్టుకున్నారో నిన్ననే సభలో ఉన్న (స్క్రీన్లపై చూశాం. రేపు ఉదయం చం(ద్రబాబునాయుడు గారు కూడా రోడ్ల మీదకు వెళ్లి చిడతలు కొట్టే పరిస్థితి వచ్చింది. వాళ్లకి అడుక్కోవడం తప్ప, శవాల మీద పేలాలు ఏరుకోవడం లా కొద్ది రోజుల నుంచి ..... ఒక స్పైడర్ సినిమా

ఉంది. దాంట్లో ఎవరైనా చనిపోతే వారి శవాలు చూస్తే కానీ విలన్ ఆనందపడడు. ఇక్కడ అటువంటి క్యారెక్టర్ చంద్రబాబునాయుడి గారిది. ఇటువంటి శవ రాజకీయాలు మానకపోతే చాలా ఛండాలంగా ఉంటుంది. చంద్రబాబునాయుడి గారికి చిడతలు బాగా అలవాటు అయిపోయాయి. తెలుగుదేశం ఎమ్మెల్యేలు కూడా చిడతలు తీసుకురావడం, రేపు 2024 తరవాత చంద్రబాబు, లోకేష్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరి దగ్గరకు వెళ్లి చిడతలు వాయిస్తూ బిచ్చం ఎత్తుకోవడం తప్ప వాళ్లలో ఎవరికి ఒక్క ఓటు కూడా పడదు.

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి చిడతలు వాయిస్తూ అంతరాయం కలిగించసాగారు)

(గౌరవ సభాపతి అనుమతితో మార్షల్స్ సభలోకి ప్రవేశించి ప్రతిపక్షసభ్యులను వారి స్థానాల వద్దకు తీసుకువెళ్లారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): లేడీ మార్షల్స్, భవాని గారి చేతిలోని చిడతలను తీసుకోండి.

(ప్రతిపక్షసభ్యుల చేతిల్లోంచి చిడతలను మార్షల్స్ తీసుకున్నారు)

మీ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించడానికి ఇది గౌరవ సభ అనుకుంటున్నారా, మీకు ఎన్నిసార్లు చెప్పాలి? సభ్యత, సంస్కారం ఉన్న వాళ్లకి ఒకసారే చెబుతారు.

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలంటూ నినాదాలు చేయసాగారు)

ప్రతిరోజూ ఇదేనా? ఏదో ఒకసారి అన్నారు అర్థం ఉంది. రాజా గారు మాట్లాడండి.

శ్రీ జక్కంపూడి రాజా (SRI JAKKAMPUDI RAJA)(రాజానగరం): అధ్యక్షా, రోజూ తెలుగుదేశం పార్టీ సభ్యుల ప్రవర్తన గమనించినట్లైతే, కేవలం సభ లోపలికి వచ్చి ఏదో ఒక రకమైన disturbance క్రియేట్ చేసి మీరు సస్పెండ్ చేసి బయటికి పంపించాలి అనే తీరు కన్పిస్తోంది. ఒక్కసారి మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నది ఏమిటంటే ఎవరైతే ఈ రోజు పోడియం దగ్గరకు వచ్చి, చీటికిమాటికి విజిల్ వెయ్యడం, చిడతలు కొట్టడం వంటివి చేస్తున్నారో ఒక్కసారి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సభ్యులందరికి కూడా drunken test చెయ్యాల్సిందిగా కోరుతున్నాను. బహుశా వాళ్లు తాగేసి సభకు వస్తున్నారో ఏమిటో తెలియడం లేదు. గౌరవసభ పట్ల ఏ రకమైన గౌరవం లేకుండా వాళ్లు ప్రవర్తించే తీరు. హోం మినిస్టర్‌గా పనిచేసిన చినరాజప్ప గారు, జుడీషియల్ ఎంక్వైరీ, సార్ మీద వెయ్యాలని అడుగుతున్నారు. అసలు ఆయన హోం మినిస్టర్‌గా ఉన్నప్పుడు రాజమండ్రిలో పుష్కరాల పేరు చెప్పి 28 మంది ప్రాణాలను బలిగొన్నారు. ఈ రోజుకీ వాళ్ల మీద ఎటువంటి చర్యలు లేవు. ముందు హోం మినిస్టర్‌గా పనిచేసిన చినరాజప్ప గారిని, చంద్రబాబునాయుడి గారిని, ఇద్దరినీ తీసుకుని లోపల వేస్తే అప్పుడు సరిగ్గా సెట్ అవుతారు. వీళ్లు ఇక్కడ చిడత భజనలు కాదు, వీళ్లకి బడిత పూజ చెయ్యడానికి

ప్రజలు సిద్ధంగా ఉన్నారు. వారు ప్రజలలో తిరిగితే వాళ్లకు బుద్ధి చెప్పే కార్యక్రమం చెయ్యడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. దయచేసి ఇప్పుడైనా వాళ్ల ప్రవర్తన, తీరు మార్చుకోన్నట్లైతే 23 సీట్లు కాదు మొత్తం సున్నా అయిపోయి తెలుగుదేశం పార్టీ తాళాలు వేసుకునే పరిస్థితి వస్తుంది.

శ్రీ మల్లాది విష్ణు (SRI MALLADI VISHNU)(విజయవాడ సెంట్రల్) : అధ్యక్షా, గత కొన్ని రోజులుగా తెలుగుదేశం పార్టీ వారు వ్యవహరిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. అసలు శాసనసభ గంట సేపు జరిగితే ఎంత ఖర్చు అవుతుంది? ఈ రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో పొరపాటున 23మంది గెలిచారు.

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని నినాదాలు చేయసాగారు)

ఆ 23 మందిని గెలిపించిన నియోజకవర్గాలలో ప్రజలు వాళ్లను చూసి ఏ విధంగా అసహ్యించుకుంటారో వాళ్లు అర్థం చేసుకోవడం లేదు. నేల టిక్కెట్ లాగా ఈలలు వెయ్యడం, లేకపోతే చిడతలు తీసుకురావడం. ఈ సభలో మహా మహా పెద్ద, పెద్ద దిగ్గజాలు ఉన్న శాసనసభ. ఇది దేవాలయంతో సమానం. రాజశేఖరరెడ్డి గారు, పుచ్చలపల్లి సుందరయ్య గారు, నర్సిరెడ్డి గారు వీళ్ల పేర్లు చెప్పుకుంటూ పోతే వాళ్లందరినీ ఆదర్శంగా తీసుకుని లైబ్రరీకి వెళ్లి చదువుకోవలసింది పోయి ఈలలు వేస్తూ, చిడతలు కొడుతూ వాళ్లు వ్యవహరిస్తున్న తీరు. గంటసేపు శాసనసభ జరిగితే బయట అధికారులు, పోలీసు వ్యవస్థ ఎంతమంది మన కోసం పనిచేస్తున్నారు? ప్రశ్నలు ఏదైనా అడుగుతారేమో .. ఎంతమంది అధికారులు ఆఖరికి వారు ఏ స్థాయికి దిగజారిపోయారంటే ప్రశోత్తరాల సమయంలో ప్రజల సమస్యలు వచ్చినప్పటికీ కూడా దానికి సంబంధించి సిగ్నేటరీస్ ఉన్నప్పటికీ కూడా ఒకళ్లూ లేచి దాని గురించి మాట్లాడడం లేదంటే ప్రజా సమస్యల పట్ల వాళ్లకు ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుంది.

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని నినాదాలు చేయసాగారు)

ఇది అంతా కూడా చంద్రబాబునాయుడి గారి డైరెక్షన్. చంద్రబాబునాయుడి గారి సూచనలతో ఆఖరికి మంత్రులుగా చేసిన వాళ్లు కూడా పోడియం వద్ద పడిగాపులు పడి చిడతలు వాయించడం అంటే ఇది వాళ్లకే చెల్లింది. దీనికి పరిష్కారం కనుక్కోవాలి. వాళ్లమీద యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

(మీ మంత్రి గారు శాసనపరిషత్‌లో పోడియం దగ్గరకు వెళ్లారా, లేదా అని ప్రతిపక్షసభ్యులు శ్రీ వి. జోగేశ్వరరావు అన్నారు)

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU)(సత్తెనపల్లి): ఈ శాసనసభ ప్రారంభం అయిన దగ్గర నుంచి ప్రధాన ప్రతిపక్షం వ్యవహరిస్తున్న తీరు రోజు, రోజుకీ దిగజారిపోతోంది. నిన్న శాసనసభలోకి విజిల్స్ తీసుకొచ్చి విజిల్స్ ఊదే కార్యక్రమం చేశారు.

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి శ్రీ అంబటి రాంబాబు గారు మాట్లాడేటప్పుడు ఓ, ఓ అని అనసాగారు)

(ఆర్థిక శాఖ మరియు శాసనసభ వ్యవహారాలు చూస్తున్న మంత్రి కౌన్సిల్‌లో పోడియం దగ్గరకు వెళ్లారా, లేదా సమాధానం చెప్పాలి, రూలింగ్ ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు శ్రీ వి. జోగేశ్వరరావు అన్నారు)

మొత్తానికి వాళ్లు ట్రైనింగ్ అవుతున్నట్టుగా ఉన్నారు. ఈ రోజు రెండు చిడతలు తీసుకొచ్చారు. ఎందుకంటే రేపు రాబోయే ఎన్నికల తరవాత వాళ్లు, వాళ్ల నాయకులు చిడతలు వాయించే పరిస్థితే వస్తుంది. ఎందుకంటే నిన్న ముఖ్యమంత్రి గారి సమక్షంలో వేశారు. పోలవరంలో చిడతల భజన. అలాంటి భజన వేసి ఇలా అయిపోయారు. ఈ భజన చేసి అలా వెళ్లిపోయేటట్టుగా ఉన్నారు.

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని నినాదాలు చేయసాగారు)

మీరు మొదటి రోజున కొంతమందిని సస్పెండ్ చేశారు. నిన్న కొందరిని సస్పెండ్ చేశారు. ఈ రోజు ఎప్పుడు వారిని సస్పెండ్ చేస్తారని చిడతలు వాయించుకునే కార్యక్రమం చేస్తున్నారు.

(ప్రతిపక్షసభ్యులు వారి స్థానాలలో నిలబడి జుడీషియల్ ఎంక్వైరీ వెయ్యాలి అని నినాదాలు చేయసాగారు)

మిత్రులు చాలా మంది చెప్పినట్టుగా ఈ శాసనసభ చాలా పవిత్రమైనది. చాలా కష్టపడి మనం ఫైట్ చేస్తే శాసనసభకు ప్రజలు మనల్ని పంపిస్తారు. మనం శాసనసభకు వస్తాం. దీనిని చాలామంది దేవాలయంగా కూడా భావిస్తారు. ముఖ్యంగా ఈ సందర్భంలో ఒక విషయాన్ని చెప్పదలుచుకున్నాను. మొన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారిని అడిగాను. ఆయన కాళ్లకు చెప్పులు వేసుకోకుండా సభలోకి వచ్చారు. ఏమిటి భాస్కర్ రెడ్డి గారు కాళ్లకు చెప్పులు వేసుకోలేదు అని అడిగితే, "నేను ఎప్పుడూ శాసనసభలో చెప్పులు వేసుకోను అన్నా" అని అన్నారు. నేను ఆశ్చర్యపోయాను. ఎందుకంటే ఎవరో గురువుగారు 'చెప్పులు వేసుకుని శాసనసభకు వెళ్లవద్దు అది దేవాలయం' అని వారికి చెప్పారట. ఆయన నమ్మారు. అలాంటి వ్యక్తులు ఉన్న ఈ శాసనసభలో వారు చిడతలు వాయించుకుంటున్నారంటే ఈ రోజు వారి బ్రతుకు, వారి పరిస్థితి ఏమిటి నాకు అర్థం కాలేదు. ఇలాంటి దుర్మార్గమైన ఆలోచన శాసనసభలో చేస్తున్నారు. బహుశా అందులో వీరి తప్పు ఏమీ లేదు. ఎందుకంటే చంద్రబాబునాయుడు గారి సలహా మేరకే వారు చిడతలు వాయించే కార్యక్రమం చేస్తున్నారు. ఈ సందర్భంగా చెబుతున్నాను. చిడతలు తెచ్చిన వాళ్ల దగ్గర నుంచి చిడతలు తీసుకోమని మీరు మార్షల్స్‌ను ఆదేశిస్తే ఇక్కడ దాచుకోను, ఇక్కడ దాచుకోను (వారి దుస్తుల్లో దాచుకుంటున్నారని అన్నారు) చివరికి ఎట్లాగో చిడతలు పట్టుకున్నారు. చిడతలు సప్లై చేసింది చంద్రబాబునాయుడు గారు, వాయిస్తున్నది వీరు. నేను అనేది ఏమిటంటే, ఎవరైతే చిడతలు తెచ్చారో వారిని తక్షణమే మీరు సస్పెండ్ చెయ్యాల్సిన అవసరం ఉన్నది. ఇలాంటి వాటిని ప్రోత్సహించడం

సమంజసం కాదు. ఇవాళ చిడతలు తీసుకొచ్చారు. నిన్న విజిల్స్ తీసుకొచ్చారు. రేపు ఏదో ఒక వస్తువు తీసుకొస్తారు. వాళ్లు వస్తువులు తీసుకొచ్చే కార్యక్రమం చెయ్యడం చాలా దుర్మార్గమైన పద్ధతి. దీనిని బట్టి మనకు అర్థం అవుతున్నది ఏమిటంటే వారు శాసనసభకు వస్తున్నది చిడతలు వాయించడానికి తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడానికి, చర్చించడానికి కాదు అనేది ప్రజలు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా చెబుతున్నాను. వాళ్లు ఈ రోజు చాలా ప్రశ్నలు వేశారు. చాలా విషయాలు మనం చర్చిస్తున్నాం. ఎంతసేపూ మాట్లాడితే ఉలికిపడినట్లుగా మరణాలు అంటారు వాటి మీద దిగుతారు. మళ్లీ మరణాలు అంటారు దిగుతారు.

ఉ.10.50

అధ్యక్షా, ఏంటో ఇది? మధ్యలో నిద్రపోతున్న వాళ్లు ఉలుకు వచ్చినట్లుగా మధ్యలో లేవడం, మరి చంద్రబాబు నాయుడు గారి నుంచి ఫోన్ వచ్చిందో, ఏమో మరలా "కల్తీ మరణాల మీద విచారణ జరపాలి" అంటారు. మళ్లా మామూలే. మరలా కాసేపు కూర్చుంటారు. ఏమిటిది? చేసేదేదైనా చిత్తశుద్ధిగా చేయండయ్యా బాబూ... పోరాటం కూడా చిత్తశుద్ధితో చేయలేని పరిస్థితుల్లో మీరున్నారు. (టీడీపీ సభ్యుల నుద్దేశించి) ఒకళ్లు బయటకు వెళతారు. ఏమండీ చంద్రబాబు నాయుడు గారూ "ఏమి చేయమంటారు, ఇప్పుడు చిడతలు వాయించాము, మమ్మల్ని నిలుచోబెట్టారు, అంటే మమ్మల్ని సస్పెండ్ అయ్యేంత వరకూ నిలుచోమంటారా" అంటారు, ఏమిటీ ఈ శాసనసభలో డ్రామాలు? ఎంత కష్టపడి, ఎంత ఖర్చు పెట్టి ఈ శాసనసభ జరుగుతున్నది? చిడతలు వాయించడానికి, ఈలలు వేయడానికి ఈ శాసనసభకు వారు వస్తున్నారంటే నిజంగా వారు సిగ్గుపడాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ప్రధాన ప్రతిపక్షం ఈ విధంగా వ్యవహరించడం ఘోరమైన విషయం. దీనిమీద గౌరవ స్పీకర్ గారు యాక్షన్ తీసుకోవలసిన అవసరమున్నది. ఇలాంటి వాటిని ప్రోత్సహించడం సమంజసం కాదు. ఇప్పటికైనా మనవి చేస్తున్నాను. ఇంకో రెండు రోజులో, మూడు రోజులో ఈ శాసనసభ ఉంది. చిడతలు వాయించడం, విజిల్స్ వేయడం మానేయండి. వారు వేసిన ప్రశ్నలకు మంత్రి గారు సమాధానం చెబుతుంటే ఆ సమాధానాలకు ఉప ప్రశ్నలు వేసి ప్రజలకు ఉపయోగపడే చర్చలో పాల్గొనండి. అనేక సమస్యలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. ఆ సమస్యలేవీ వారికి పట్టవు. ఎంతసేపూ చిడతలు వాయిస్తున్నారు. శాశ్వతంగా వారు చిడతలు వాయించుకోడానికి మాత్రమే పనికొస్తారని ప్రజలు భావించే స్థితికి దిగజారిపోవద్దని ఒక సలహా వారికి ఇస్తున్నాను. పాటిస్తే పాటించండి. లేకపోతే గంగలో దూకండి. ముందు మాత్రం వారి మీద యాక్షన్ తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ హత్యలే అని తెలుగుదేశం పార్టీ సభ్యుల నినాదాలు)

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH)(పెడన): అధ్యక్షా, నిన్నేమో ఈలలు వేశారు, ఈరోజేమో చిడతలు వాయిస్తున్నారు. ఈలలు ఎక్కడ వేస్తారో నిన్న చెప్పాను. సినిమా హాళ్లల్లో, బ్లాక్ టికెట్స్ అమ్మేవాళ్లు, 420లు ఈలలు వేస్తారు. చిడతలు ఎవరు వాయిస్తారు? గుళ్ల దగ్గర కూర్చుని కళ్లులేని కబోదులు చిడతలు కొట్టుకుంటూ ఉంటారు. అంటే చంద్రబాబు నాయుడు గారు వాళ్లను

కళ్లులేని కబోదుల్లా మార్చేశారు. అసెంబ్లీకి వెళ్లండి, ఈలలు వేయండి, చిడతలు వాయించండి అని చెబుతున్నారు. ఈ రోజు అసెంబ్లీలో వారు చిడతలు వాయించారు. రేపు వారికి ప్రజలు బడితపూజ చేస్తారు. ప్రజలు వారిని గెలిపించి అసెంబ్లీకి ఎందుకు పంపించారు? ప్రజా సమస్యల్ని పరిష్కరించండి, నియోజకవర్గాల్లో మా అభివృద్ధి గురించి మాట్లాడండి అని ప్రజలు పంపిస్తే వారు ఈలలు వేయడం, గోల చేయడం, చిడతలు వాయించడం చేస్తున్నారు. వారికి బడితపూజ చేస్తారు, మొన్నే చేశారు. 23 మందే మిగిలారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రేపు రాబోయే రోజుల్లో ప్రజల్లోకి వెళ్లండి. ఈరోజు జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వారు చూడలేక, ఓర్వలేక వారు చేస్తున్న దుర్మార్గం ఇదంతా. ఇటువంటి దుర్మార్గులను....

(మీరు కూడా ప్రజల్లోకి వస్తారు కదా మీకూ తెలుస్తుంది అని

టీడీపీ సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు అన్నారు)

చూద్దాం. ఎవరికి బడిత పూజ చేస్తారో, రేపు మీరు ఎంత మందితో కలిసినా, ఎంత మందితో లాలూచీ పడ్డా ప్రజలు మీకు బడిత పూజ చేస్తారు. చూసుకోండి. ప్రజలు మిమ్మల్ని తరిమి కొడతారు. మరలా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో అధికారంలోకి వస్తుంది. అధ్యక్షా, వారు ఒక ఇష్యూని ఎన్ని రోజులు సాగదీస్తారు? అవి కూడా సారా మరణాలు కావని స్పష్టంగా నివేదిక ఇచ్చిన తరువాత కూడా దానినే పట్టుకుని వేలాడటం ఎంత వరకు సబబు? ప్రజా సమస్యలు చాలా ఉన్నాయి. వాటిని పరిష్కరించవలసిన బాధ్యత ఉంది. వారికి కనీస బాధ్యత కూడా లేకుండా, మేమందరం మాట్లాడుతూ ఉంటే మా హక్కులను వారు హరిస్తున్నారు. ప్రజలు ఊరుకుంటారా? అధ్యక్షా, ఈ సభలో ఉన్నది నలుగురు. ఈ నలుగుర్నీ బయటకు పంపిస్తే సభ ప్రశాంతంగా జరుగుతుంది.

శ్రీ తోగూరు ఆర్థర్ (SRI THOGURU ARTHUR)(నందికొట్కూరు): అధ్యక్షా, నేను అడిషనల్ ఎస్పీ చీఫ్ మార్షల్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేశాను. కాంగ్రెస్ పార్టీ, వై.ఎస్.ఆర్.పార్టీ, బీజేపీ టీఆర్ఎస్, సీపిఐ, సీపిఎం అన్ని పార్టీలున్నా ఏ రోజూ ఇటువంటిది నేను ఎదుర్కోలేదు. తెలంగాణ రాష్ట్రం కొరకు టీఆర్ఎస్ పార్టీ agitation చేసిన సమయంలో కూడా ఏరోజు గానీ వాళ్లు వచ్చినప్పుడు మొదటి క్వశ్చన్ అవర్ సమయంలో ఎంతో స్తబ్ధుగా కూర్చుని వారి కార్యక్రమం ముగించుకుని ఎప్పుడో ఒకసారి వారి సీట్ల నుంచి మాట్లాడేవారు. ఎప్పుడన్నా కొద్దిగా ముందుకు వచ్చేవారే గానీ ప్రతి రోజూ ఇలాంటిది మాత్రం ఏ పార్టీ నుంచి మేము చూడలేదు. మరీ ముఖ్యంగా నాకు తెలిసినంత వరకూ ఆ రోజు మినిస్టర్లు గానీ, ప్రతిపక్షాలు గానీ ఏదైనా ఒక సబ్జెక్టు మీద మీరు ఈ ప్రశ్న అడగండి, ఈ ప్రశ్న ప్రజలకు ఉపయోగపడుతుందని మనం చర్చిద్దాము అని చెప్పి అవినాభావ సంబంధంతో ఒకరికొకరు అధికారపక్షం గానీ, ప్రతిపక్షం గానీ మాట్లాడుకుని దాని గురించి చర్చ జరిపి ప్రజలకు ఉపయోగపడేలా చేసేవారు. ఇన్ని పార్టీలు ఉన్న సమయంలో కూడా, మూడు సంవత్సరాల్లో ఏ రోజూ కూడా మేము ఇలాంటివి చూడలేదు. కానీ ఈ రోజు 23 మంది తెలుగుదేశం సభ్యుల్లో ఈ సభలో ఉన్నది

ఐదారుగురు. ప్రతి రోజూ ఇదే పని. రావడం సభను ఆటంకపరచడం చేస్తున్నారు. మరీ ముఖ్యంగా చెబుతున్నాను. చాలా మంది విద్యార్థినీ, విద్యార్థులు సివిల్స్ చేసేవాళ్ళు, నా కూతురే సివిల్స్‌కు ప్రిపేర్ అవుతోంది. తాను అడుగుతోంది. "మీ బడ్జెట్ సమావేశాల్లో మాకు ఉపయోగపడే అంశాలు ఏవైనా చర్చకు వస్తాయని రోజూ టీవీ దగ్గర కూర్చుంటున్నాను. కానీ ఉదయం లేచినప్పటి నుంచీ అల్లరే తప్ప వేరే ఏమీ లేదు. మా టైమ్ వేస్ట్ అవుతోంది. వాళ్లను సస్పెండ్ చేసి బయటకు పంపించొచ్చు కదా" అని అడుగుతోంది. సభలో ఇందాక చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గారు చెప్పినట్లుగా సభను ఒక పవిత్ర దేవాలయంగా భావించి వారు చెప్పులు కూడా లేకుండా సభలోకి వస్తూ సభను గౌరవిస్తున్నారంటే ఇటువంటి గౌరవప్రదమైన సభలో మనం ఉంటూ పది మందికి మన మెసేజ్‌ను బయటకు పంపించాల్సింది పోనిచ్చి రోజూ ఈ అల్లర్లు, చెక్క భజనలు, ఈలలు వేస్తున్నారు. ఈలలు సినిమా హాళ్లల్లో వేస్తారు. రౌడీల మాదిరి మనం ఇక్కడ ప్రవర్తించడం పద్ధతి కాదు. నేను చీఫ్ మార్షల్‌గా ఉమ్మడి రాష్ట్రంలో మూడు సంవత్సరాలు ఉన్నంత కాలం అంత పెద్ద సభలో ఏ రోజూ ఇలాంటి పరిస్థితి ఎదుర్కోలేదని, కాబట్టి వీరిని కఠినంగా శిక్షించి సభ అయిపోయేంత వరకూ బయటకు పంపించాలని కోరుతున్నాను. వారి ఇళ్లల్లో వారి పిల్లలు అడగటం లేదేమో నాకు అర్థం కావడం లేదు. వారు చేసే పని ఎంత వరకు కరెక్టు, ఇది ఎంత వరకు న్యాయం అని వారిని ప్రజలు ఏవగించుకుంటున్నారు అని వారి పిల్లలు కూడా అడిగి ఉంటారు. కానీ వాళ్లు చెప్పుకోలేరు. ఎందుకంటే ఒకరి నుంచి వచ్చే ఆదేశాలు కాబట్టి ఆ ఆదేశాలను వారు పాటించాలి. లేకపోతే మరలా వారికి టిక్కెట్లు ఇవ్వరేమోననే బాధతో వాళ్లు ఇది చేస్తుంటారేమో! కాబట్టి దయచేసి వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని అర్థిస్తున్నాను. థ్యాంక్యూ.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు)ః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ సభ్యుల వ్యవహార శైలి పూర్తిగా మా హక్కులను కాలరాయడం, హక్కులకు భంగం కలిగించడం, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఉన్న ఈ సభలో ఏకపక్షంగా గొడవ చేయడం, ఒకమారు పేపర్లు చింపి మీ తలమీద విసిరి వేయడం, మరుసటి నాడు ఖాళీ బాటిల్స్‌తో బల్లలు చరచడం చేశారు. తదుపరి ఈరోజేమో చిడతలు తీసుకుని వచ్చారు. వాళ్ల డిమాండ్ మొదట్లో ఏమి ఉంది, చర్చించడానికి సమయం అడిగారు. మాట్లాడే అవకాశం ఇచ్చారు. ఆ మాట్లాడే అవకాశం ఇస్తామని మీరిప్పుడు అంటే, కాదు జుడీషియల్ ఎంక్వైరీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. గత 14 రోజుల నుంచి తెలుగుదేశం పార్టీ సభ్యులు ఈ సభలో జరిగిన అనేకమైన అర్థవంతమైన చర్చలలో పాల్గొనడానికి కనీస అవకాశం లేక, వాళ్ల దగ్గర చర్చించే అంశాలలో వాళ్ల పరిపాలనలో జరిగిన ఏ విషయాన్ని చెప్పుకోలేకపోతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమం అయినా, వ్యవసాయ రంగం, విద్యారంగం, ఆరోగ్య రంగమైనా, లేదా మా సోదరీమణి చిడతలు తీసుకొచ్చిన వారికి కూడా విన్నవించుకుంటున్నాను. స్త్రీ శక్తి మీద, స్త్రీ అభ్యున్నతిపైన ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో తీసుకురాబడిన మహిళా సంక్షేమం పైన మాట్లాడటానికి డిమాండ్ చేసి ఉంటే, కేటాయింపుల గురించి మాట్లాడి ఉంటే బాగుండేది. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో తీసుకు

రాబడిన రూ.2,56,000 కోట్ల బడ్జెట్ పైన చర్చను డిమాండ్ చేస్తారని ఆశించాం. ఈ రాష్ట్రంలోని పేదవాళ్లు, దళితులు, బలహీన, మైనార్టీ వర్గాల వాళ్ల కుటుంబంలో జరుగుతున్న మేలు గురించి 10 మందికి పింఛన్లు తగ్గాయనో, 10 మందికి ఇళ్లు రాలేదనో, 10 మందికి పంటకు సంబంధించిన రైతు భరోసా డబ్బులు రాలేదనో, వారి నియోజకవర్గాల్లో కూడా నాడు నేడు కార్యక్రమం ద్వారా కొన్ని స్కూళ్లు కావాలనో తెలుగుదేశం పార్టీ అడిగి, డిమాండ్ చేసి ఉంటే కనీసం వాళ్ల నియోజక వర్గాలకు వెళ్లి మాట్లాడుకోడానికి ఒక చిన్న అంశమైనా దొరికి ఉండేది.

ఉ.11.00

కానీ ఆఫ్ ద రికార్డ్ వాళ్లు బూతులు మాట్లాడుతున్నా, సభలో వాళ్లు అనుచితంగా ప్రవర్తిస్తున్నా, వ్యంగ్యంగా సంభాషణలు చేస్తున్నా, స్వయంగా పోడియం చుట్టుముట్టి మిమ్మల్ని అవమానపరుస్తున్నా, మా గుండెలు రగులుతున్నా, మాకూ వాళ్లకన్నా గట్టిగా అరిచే గొంతు ఉన్నా కేవలం ఈ సభకు సంస్కారం ఉందని, చరిత్ర ఉందని, సభలో చారిత్రాత్మక నిర్ణయాలు జరిగాయనే త్రికరణ శుద్ధి కల్గిన మా జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో పనిచేస్తున్న మేమందరం చాలా క్రమశిక్షణతో ఉన్నామని మీద్వారా మనవి చేస్తున్నాను. వాళ్ల నాయకుడు నేర్పించిన క్రమశిక్షణ ఏమిటో, వాళ్ల నాయకుడి చరిత్ర ఏమిటో, వాళ్ల నాయకుడి చరిత్రలో ఈ రాష్ట్రంలో జరిగిన ఘోరాలు, నేరాలు ఏమిటనేది చర్చిద్దామంటే ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని పెట్టుకుందాం. నారా చంద్రబాబు నాయుడు గారి పాలనలో జరిగిన ఘోరాలు, నేరాలు ఏమిటి, వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి మూడు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి, విషయాల గురించి పూర్తి స్థాయిలో చర్చిద్దాం. అందుకు ఎవ్వరికీ అభ్యంతరం లేదు. వాళ్లకు నిజంగానే దమ్ము ఉంటే, వాళ్లకు నిజంగానే చారిత్రాత్మక నిర్ణయాల మీద చర్చించే అంశం ఉంటే, వాళ్లకు నిజంగా ఖలేజా ఉంటే నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో సారాను ఏ విధంగా ఊరు, వాడా పారించారో, బెల్టు షాపులను ఏ విధంగా పెట్టారో, ఎన్.టి.రామారావు గారు రద్దు చేసిన మద్యపాన నిషేధాన్ని నారా చంద్రబాబు నాయుడు గారు ఎందుకు రాష్ట్రంలో మళ్లీ అమలుచేశారనే విషయాలపై సభలో చర్చిద్దాం. సారా మీద పూర్తి స్థాయిలో సభలో చర్చిద్దాం. వాళ్లకు నిజంగానే దమ్ముంటే ముందుకు రమ్మనండి. చౌకబారు, పనికిమాలిన, చేతగాని వాళ్ల నాయకుడు చేసే అనేక దురాగతాల గురించి చర్చిద్దాం. ఎక్కడ చంద్రబాబు నాయుడు గారు, ఎక్కడ జగన్మోహన్ రెడ్డి గారు? ఆకాశమంత ఎత్తులో ఉన్న జగన్మోహన్ రెడ్డి గారి మీద ఉమ్మి వేస్తే తిరిగి వాళ్ల ముఖం మీదే పడుతుందని సభా సాక్షిగా ప్రతిపక్షసభ్యులకు తెలియజేస్తూ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): అధ్యక్షా, సభలో ఉన్న ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ సభ్యులు గత మూడు రోజులుగా మూడు విడతలుగా సభ నుండి సస్పెండ్ అయ్యారు. ప్రస్తుతం సభలో ఉన్న వాళ్లంతా పెద్ద

మనుషులు. మాజీ హోం మినిస్టర్ గారు నిమ్మకాయల చిన రాజప్ప గారు వారి హయాంలో ఎప్పుడు కూడా హోం గార్డును కూడా పల్లెత్తు మాట అని ఉండరు. అట్లాగే జోగేశ్వరరావు గారు ఉన్నారు. ఆయన కూడా వెల్ వద్దకు వచ్చి నిలబడతారు గానీ ఏమీ మాట్లాడరు. గొట్టిపాటి రవి కుమార్ గారు కూడా పెద్ద మనిషి తరహాలో ఉంటారు. ఆయన కూడా పెద్దగా పైకి ఎక్కడం, క్రిందకు దూకడం వంటి పనులకు పాల్పడరు. గణబాబు గారు కూడా అంతే. కాకపోతే రాక్షసుల మధ్యలో భవాని గారు మాత్రం అటు, ఇటు తిరుగుతుంటారు. తెలుగుదేశం పార్టీ సభ్యురాలు కాబట్టి ఆవిడకు తప్పదు. ప్రతిపక్షంలో ఉన్న సభ్యుల్లో దాదాపుగా ప్రస్తుతం సభలో ఉన్న ఐదుగురు సభ్యులు కాస్త మంచివాళ్లు. ఎప్పుడూ ఎవరితో ఏమీ అనిపించుకోరు కాబట్టి వారి నాయకుడి ఆదేశంతో హౌస్‌కు వచ్చిన కారణంగా తప్పిదం జరిగితే మీరేమైనా మందలిస్తారేమోనని భయం గుప్పిట్లో ఉన్నారు. మనం చేసే ప్రవర్తన సభలో అసహ్యంగా ఉంటుందేమోననే మదనపడుతున్నారు. బయటకు వెళితే రాక్షసుడు ఒకడు ఉన్నాడు. మీరెందుకు సభలో యాక్టివ్‌గా ఉండరు, మీరెందుకు సస్పెండ్ అవ్వరు, మీరెందుకు స్పీకర్ చైర్‌లో కూర్చోరు, మీరెందుకు విజిల్స్ వేయరు, మీరెందుకు చిడతలు కొట్టరు, చేయకూడని పనులన్నీ సభలో చేసి సస్పెండ్ అయ్యి బయటకు రండి, వాళ్లను ఎందుకు సస్పెండ్ చేశారు, మిమ్మల్ని ఎందుకు సస్పెండ్ చేయరు అని వాళ్ల నాయకుడు క్లాస్ తీసుకుంటున్నాడు.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారికి పూర్తిగా మైండ్ చెడిపోయింది. అల్జీమర్స్ జబ్బుతో విపరీతంగా బాధపడుతున్నారు. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాక సారాయికి భారతదేశంలో ఒక పేరు పెట్టారు. ఆ పేరు మీకు కూడా గుర్తు ఉంటుంది. సారాకు ''Varuni Vahini'' వారుణి వాహిని అనే పేరు పెట్టారు. మా చిన్న తనంలో సారా ప్యాకెట్లు ఉండేవి. సారా ప్యాకెట్లను మన చిన్న తనంలో చూశాం. సారాను బాటిల్‌లో తీసుకొచ్చి వారుణి వాహిని పేరుతో పెద్ద పెద్ద పాకలు వేసి, వచ్చే వాళ్ల సౌకర్యార్థం కూర్చోవడానికి కుర్చీలు, టేబుల్స్ వేసి సారాను సప్లై చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. భారతదేశంలో వాళ్లే ఆదర్శం. సారాను ఎలా బాట్లింగ్ చేయాలి, దానికి ఏ పేరు పెట్టాలి, సారాను జనంతో ఎలా తాగించాలనే ఆలోచనతో జనాలకు దారి చూపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ.

అదే విధంగా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యాక చీప్ లిక్కర్‌ను భారతదేశంలో కనిపెట్టిన వ్యక్తి చీప్ చీఫ్ మినిస్టర్ చంద్రబాబు నాయుడు గారు. అంతకుముందు భారతదేశంలో చీప్ లిక్కర్ అనేది లేదు. చీప్ లిక్కర్‌ను బాటిల్‌పెట్టి పేదవాళ్లకు చీప్‌గా మందు అందించాలి, వాళ్లతో బాగా సారా తాగించాలి అనే ఉద్దేశంతో మద్యాన్ని పేదప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి తద్వారా ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలనే దరిద్రపుగొట్టు ఆలోచన చేసి చీప్ లిక్కర్‌ను కనిపెట్టిన నీచుడు చంద్రబాబు నాయుడు గారు. చీప్ లిక్కర్‌ను కనిపెట్టిన రాష్ట్రాల్లో భారతదేశంలో మన రాష్ట్రం ముందు ఉండేది.

అధ్యక్షా, ఇప్పుడు తెలుగుదేశం సభ్యులు పదే పదే జగన్మోహన్ రెడ్డి గారి జే బ్రాండ్ అని చెబుతున్నారు చూడండి, ఆ జే బ్రాండ్‌కు లైసెన్స్‌లు ఇచ్చిన నిష్ట దరిద్రుడు చంద్రబాబు నాయుడు

గారు. 240 బ్రాండ్‌లకు 2017-18 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు గారి హయంలో లైసెన్స్‌లు ఇచ్చారు. వాళ్లు ఇప్పుడు చెప్పే బూంబూం బ్రాండ్ గానీ, ప్రెసిడెన్షియల్ మెడల్ కావచ్చు అటువంటి 240 బ్రాండ్లకు అనుమతులిచ్చిన నీచాతి నీచుడు గతంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన నిష్ట దరిద్రుడు చంద్రబాబు నాయుడు గారు. వాటికి జగన్మోహన్ రెడ్డి గారు అనుమతులు ఇచ్చినట్లుగా, వాటిని జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొచ్చినట్లుగా సిగ్గులేకుండా తెలుగుదేశం సభ్యులు మాట్లాడుతున్నారు. అల్జీమర్స్ జబ్బుతో బాధపడుతున్న చంద్రబాబు నాయుడు గారు మరిచిపోయి ఉండవచ్చు. కానీ వాళ్ల సభ్యులకైనా తలకాయ పనిచేస్తుంది కదా! అరె సన్నాసి, ఈ బ్రాండ్లకు పర్మిషన్ ఇచ్చిన వెధవవు నీవు, మేం అసెంబ్లీలోకి వెళ్లి గొడవ చేసి నీవు పర్మిషన్ ఇచ్చావని చెబితే అసహ్యంగా ఉంటుంది, ఈ రాష్ట్ర ప్రజలు చూస్తున్నారని చెప్పాలి కదా! అల్జీమర్స్ వ్యాధి వచ్చి, జబ్బుతో బాధపడుతూ, పిచ్చెక్కి, రోడ్లమీద తిరుగుతున్న చంద్రబాబు నాయుడు గారికి బుద్ధిలేకపోతే లేకపోయి ఉండొచ్చు కానీ వాళ్ల సభ్యులైనా ఆలోచించాలి కదా! కనీసం తెలుగుదేశం సభ్యులు కూడా ఆలోచించరు.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత 45 వేల బెల్టు షాపులను రాష్ట్ర వ్యాప్తంగా రద్దు చేశారు. ఉన్న వాటిని తీసివేశారు. అదే విధంగా గతంలో ప్రతి వైన్ షాపుకు ఒక పర్మిట్ రూమ్ ఉండేది. వైన్ షాపు ప్రక్కనే రూమ్ ఏర్పాటుచేసి కుర్చీలు, బల్లలు వేసి మద్యం అందించేవాళ్లు. ఉన్న పర్మిట్ రూమ్‌లను రద్దు చేశారు. అంతకు ముందు ఉన్న వైన్ షాపులకన్నా రెండు వేల వరకు వైన్ షాపుల సంఖ్యను తగ్గించి, ముఖ్యంగా బడి దగ్గర, గుడి దగ్గర ఉన్న వైన్ షాపులను తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిది. బార్లను రద్దు చేయమని గతంలో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ హయాంలో డిమాండ్ ఉంటే, పనికిమాలిన 420 చంద్రబాబు నాయుడు 2018 సంవత్సరం ఆఖరులో పదవి నుండి దిగిపోతూ ఐదు సంవత్సరాలకు కాలపరిమితిని రెన్యువల్ చేసి దిగిపోయాడు. ఉన్న వాటి కాలపరిమితి పెంచడమే కాకుండా కొత్త బార్లకు అనుమతులిచ్చారు. బార్లకు ఐదు సంవత్సరాల కాలపరిమితిని గత ప్రభుత్వం పెంచింది, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కాలపరిమితిని రద్దుచేసిందనే నెపంతో బార్ల యాజమాన్యం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుని బార్లు నడుపుతున్నారు. ప్రస్తుతం బార్లు నిరాటంకంగా నడవడానికి ప్రధాన కారణం ఈ దుర్మార్గుడు చంద్రబాబు నాయుడు గారే. మద్యాన్ని విచ్చలవిడిగా ప్రవహింపచేసి వారుణి వాహిని పేరుతో సారాను బాట్లింగ్ చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ. చీప్ లిక్కర్‌ను భారతదేశంలో కనిపెట్టిన చీప్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు. మహానుభావుడు ఎన్.టి.రామారావు గారు మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తే, 1994 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 1995 జనవరి 1 వ తారీఖు నుంచి మద్యపాన నిషేధాన్ని అమలుచేస్తే, ఈ నిష్ట దరిద్రుడు రామారావు గారికి వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయ్యాక ఈ దుర్మార్గుడు చంద్రబాబు నాయుడు మద్యపాన నిషేధానికి కూడా వెన్నుపోటు పొడిచి వచ్చిన 18 నెలల్లో మళ్లీ రాష్ట్రంలో లిక్కర్‌ను ప్రవేశపెట్టిన నీచాతి నీచుడు, నీచమైన చరిత్ర కల్గిన 420 వెన్నుపోటుదారుడు చంద్రబాబు నాయుడు గారు. అటువంటి

సన్నాసిని పార్టీ అధ్యక్షుడిగా పెట్టుకుని, అటువంటి వెధవను ప్రతిపక్ష నాయకుడిగా పెట్టుకుని మళ్లీ సభకు వచ్చి మాట్లాడుతున్నారు. ఇన్ని రోజుల నుంచి మద్యపానానికి, కల్తీ సారాకు వ్యతిరేకంగా మేం పోరాటం చేస్తున్నామంటే కొంచమైనా తెలుగుదేశం నాయకులకు, సభ్యులకు సిగ్గు, శరం ఉండొద్దా, అధ్యక్ష.

చంద్రబాబు నాయుడు గారికి సిగ్గు, శరం లేదు. చివరకు 23 సీట్లకు తెలుగుదేశం పార్టీని దిగజార్చాడు. పార్టీని (Defaulter) డీఫాల్టర్ పార్టీ క్రిందకు మార్చాడు. కనీసం వాళ్లకైనా ఆలోచన ఉండాలి కదా! అటువంటి సన్నాసులను పెట్టుకుని పార్టీని నడిపితే తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి ఏ గతి పట్టిందో ఇక్కడ మన రాష్ట్రంలో కూడా ఆ పార్టీకి ఆ గతే పడుతుంది. వాళ్లకు చంద్రబాబు నాయుడు గారి మీద నమ్మకం లేదు. వేరే పార్టీ వాళ్లువచ్చి మమ్మల్ని పైకి ఎక్కిస్తారేమోననే భ్రమలో తెలుగుదేశం నాయకులు ఉన్నారు. కానీ వాళ్లను పట్టుకుంటే పట్టుకున్న వాళ్లు కూడా కింద పడి సర్వనాశనం అవుతారు.

అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారి మీద, జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం మీద ఈ రోజున ఏ రకమైన విమర్శలు చేయడానికి అవకాశాలు లేక, బుద్ధిలేని తెలుగుదేశం పార్టీ, సిగ్గులేని చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో సారాను, చీప్ లిక్కర్‌ను, వైన్ షాపులను, బెల్టు షాపులను, బార్లను విచ్చలవిడిగా ప్రోత్సహించిన పనికిమాలిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఇక్కడకు వచ్చి చెబుతుంటే బయట జనం నవ్వుకుంటున్నారు. దయచేసి తెలుగుదేశం సభ్యులకు చెబుతున్నాను. మీరన్నా పార్టీ మారండి. లేకుంటే మీ నాయకుడినైనా మార్చేసుకోండి. అదీ లేకుంటే మీరూ, చంద్రబాబు నాయుడు గారు కలిసి కట్టకట్టుకుని ఏట్లో కొట్టుకుపోయే ప్రమాదం ఉంది. కాబట్టి ప్రస్తుతం ఈ రోజు సభలో ఉన్న నలుగురైదుగురు సభ్యులు ఉన్నవాళ్లల్లో కొద్దిగా బెటర్‌గా ఉన్న వ్యక్తులు. దయచేసి కూర్చొని సభ సజావుగా నడవడానికి సహకరించాలని గొట్టిపాటి రవికుమార్ గారికి, గణబాబు గారికి, రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన మాజీ హోం మినిస్టర్ నిమ్మకాయల చినరాజప్ప గారిని, జోగేశ్వరరావు గారిని, భవాని గారిని కోరుతున్నాను. సభలో చిడతలు కొట్టి సభ నుండి సస్పెండ్ అయి బయటకు రమ్మని వాళ్ల నాయకుడు, చంద్రబాబు నాయుడు గారు చెప్పి పంపారు. కానీ వారి మాట వినకుండా కూర్చొని సభ సజావుగా జరిగేట్టుగా సహకరించండి.

ఉ.11.10

MR. SPEAKER: The remaining questions are deemed to have been answered.

ACCIDENTAL INSURANCE SCHEME TO FISHERMEN

L.A.Q No.1596(77)

Notice given by:

Sri Ramakrishna Babu Velagapudi, Sri P.G.V.R. Naidu, M.L.A's

Will the Minister for Animal Husbandry, Dairy Development and Fisheries be pleased to state:

a. Whether the Accidental Insurance Scheme (Rs.10Lakhs) announced by the State Government for fishermen who accidentally died during fishing in the Sea is being implemented in the State;
b. The number of Fishermen died accidentally in the sea in Visakhapatnam District from 2019 to till the date;
c. The insurance amount paid to deceased fishermen families; and
d. The details thereof?

Hon'ble Minister for Animal Husbandry, Dairy Development and Fisheries (Sri Seediri Appala Raju)

ANSWER

a. Yes, Sir.
b. Till date, in the Visakhapatnam District (14) claims have been registered.
c. Out of (14) families, a total of (10) families were paid insurance amount of Rs.50.00 lakhs each @ Rs.5.00 lakhs from Fisheries Department under YSR Matsyakara Bharosa Scheme. Remaining (4) claims are under process.
d. The details are as follows:

S.No	District	Name of the Deceased Fishermen	Date of Death	Aadhar No.
1	VISAKHAPATNAM	DAILAPALLI TATA RAO	29-11-2019	338561626426
2	VISAKHAPATNAM	GANAGALLA DEMUDU	29-02-2020	617088731147
3	VISAKHAPATNAM	PALIKA GANGARAJU	13-06-2020	563970343400
4	VISAKHAPATNAM	DARAPU ESHWARA RAO	14-09-2020	416284022424
5	VISAKHAPATNAM	VASAPILLI RAM KIRAN	01-09-2020	444581363780
6	VISAKHAPATNAM	KURMADASU NARASING	07-08-2020	630757160995
7	VISAKHAPATNAM	MOSA APPARAO	08-10-2020	968224434282
8	VISAKHAPATNAM	SURIVINA VEERAJU	08-08-2020	869140017603
9	VISAKHAPATNAM	MERURU JANNADHAM	16-07-2020	272457271010
10	VISAKHAPATNAM	PUKKALA GANTLA RAO	05-04-2020	288508220484
11	VISAKHAPATNAM	PERLA SATTAYYA	24-10-2020	249772567482
12	VISAKHAPATNAM	MALLI RAMANA	11-11-2020	668233492483
13	VISAKHAPATNAM	POTTI KRISHNA	18-02-2021	736005566645
14	VISAKHAPATNAM	KODA RAMANA	26-03-2021	832940915910

ENCOURAGEMENT TO SPORTS IN THE STATE

L.A.Q No.1593(78)

Notice given by:

Sri Shilpa Ravi Chandra Kishore Reddy, Sri Gudivada Amarnath, Sri Kaile Anil Kumar, Sri N. Venkate Gowda, Sri Abdul Hafeez Khan, M.L.A's.

Will the Minister for Tourism be pleased to state:

a. Whether the Government is contemplating to promote various sports in the State;
b. If so, the measures taken thereon; and
c. The incentives that are being provided to sports Authorities and sports persons?

Hon'ble Minister Youth Advancement, Tourism and Culture (Sri Muttamsetti Srinivasa Rao (Avanthi Srinivas)

ANSWER

a. Yes, Sir.
b. Yes sir, SAAP is conducting regular coaching activities in sports schools, all stadia and KVKs in all the 13 districts of Andhra Pradesh and also providing financial assistance to the meritorious sports persons. SAAP is conducting SAAP league tournaments and CM Cup tournaments from Mandal level, Constituency level / District level to State Level to promote sports from gross root level.
c. Yes, Sir.

CONSTRUCTION WORKS OF JAGANANNA COLONIES

L.A.Q No.1536(79)

Notice given by:

Dr. Dola Sree Bala Veeranjaneya Swamy, Dr. Nimmala Rama Naidu, Sri Atcham Naidu Kinjarapu, Smt. Adireddy Bhavani and Sri P.G.V.R. Naidu, M.L.A's.

Will the Minister for Housing be pleased to state:

a. The brand-wise details and quantum of cement used by the Government for the Construction of Jagananna Colonies;
b. The details of Construction Material supplied through tenders for the Construction of Jagananna Colonies by the Government; and
c. The details of total amount that has been paid to the suppliers?

Hon'ble Minister for Housing (Sri Cherukuvada Sriranganadha Raju)

ANSWER

a. Sir, 4,69,411 MTs of Cement has been supplied for Construction of Jagananna Colonies so far. Details are in Annexure
b. (14) construction materials are being supplied through state level Tenders at the discretion of the beneficiaries: Details are in Annexure
c. Rs.413.61Crores has been paid so far to the companies.

ANNEXURE to Reply to the LAQ No.1536 (Starred) given by Sri. Dr.Dola Sree Bala Veeranjaneya Swamy, MLA and (4) Other MLAs regarding "Construction works of Jagananna Colonies"

a. **Company wise cement supplies :**

Sl. No	Name of the Company	Qty. Supplied in MTs	Payment Released as on 28.02.2022 (Rs in Crs)
1	The India Cements Limited	81692	36.04
2	UltraTech Cement Limited	73440	33.58
3	Bharathi Cement Corporation Private Limited	66434	29.40
4	The Ramco Cements Limited	37039	16.20
5	Penna Cement Industries Limited	33713	14.86
6	MY Home Industries Pvt.Ltd.	30224	13.99
7	Sagar Cements Limited	25413	11.58
8	Dalmia Cement (Bharat) Limited	21531	9.00
9	The KCP Limited	20588	8.18
10	Chettinad Cement Corporation Limited	17549	7.62
11	Sree Jayajotho Cements Pvt.Ltd.	13167	5.84
12	Zuari Cement Limited	10417	4.21
13	Rain Cements Limited	9826	4.16
14	NCL Industries Limited	8914	4.13
15	Parasakti Cement Industries Limited	8885	3.53
16	Srichakra Cement Limited	4984	2.00
17	Bhavya Cements Private Ltd	3606	1.62
18	JSW Cement Limited	1992	0.84
	Total:	**469411**	**206.78**

a) **Details of Construction Material supplied through tenders :**

S.No	Name of the Material
1	Cement
2	Steel
3	Powder coated Galvanized Steel Door frame
4	Pre Painted Steel(GI) Window Frame with Glazed Shutter
5	Flush Door Shutters
6	PVC Toilet door frame with shutter
7	Electrical Items
8	Water supply and Sanitary items
9	Orissa pan
10	White lime
11	Paints
12	polyethylene water storage tank and taps
13	MS Angle sections for verandah
14	Galvalume sheet

HEREDITARY RIGHTS TO ARCHAKAS

L.A.Q No.1592(80)

Notice given by:

Sri Malladi Vishnu, M.L.A.

Will the Minister for Endowments be pleased to state:

a. Whether it is a fact that the Hereditary rights of archakas revived in 2007 is not implemented upto 2019 in the State; and
b. If so, the steps taken by the Government to provide hereditary rights to the temple priests?

Hon'ble Minister for Endowments (Sri Vellampalli Srinivasa Rao)

ANSWER

a. Yes Sir.
b. The Government issued orders vide G.O.Ms. No.439, Revenue (Endts.I) Department, dated 21.10.2019 framing rules stipulating the conditions of the service and payment of emoluments to the Hereditary Archakas.

Zero Hour

MR.SPEAKER: Now Zero Hour.

(తమ తమ స్థానాల్లో నిలబడి ఉన్న తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులను ఉద్దేశించి) ప్లీజ్ కూర్చోండి.

శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి (SRI MANUGUNTA MAHIDHAR REDDY)(కందుకూరు): అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో ఉండే మా కందుకూరు నియోజకవర్గం ఇటీవల జరిగిన జిల్లా పునర్విభజన కార్యక్రమంలో నెల్లూరు జిల్లాలో చూపించారు. అతి పురాతనమైన, అతి పెద్దదైన మా రెవెన్యూ డివిజన్‌ను సంపూర్ణంగా రద్దు చేసినట్లుగా ప్రాథమిక నోటిఫికేషన్‌లో తెలియపర్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారికి మేము విజ్ఞప్తి చేసినపుడు ఆయన సానుకూలంగా స్పందిస్తూ, రెవెన్యూ డివిజన్‌ను కొనసాగిస్తామని చెప్పినందుకు వారికి మా ధన్యవాదాలు. అయితే జిల్లాకు సంబంధించి కందుకూరును ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలి. మా ప్రాంత ప్రజలు నెల్లూరు వెళ్లాలంటే సుమారు 120 కిలోమీటర్లు ప్రయాణించాలి. ఇప్పుడు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రకాశం జిల్లాలో ఉంటే కందుకూరు ప్రజలకు చాలా సౌలభ్యంగా ఉంటుందని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాము. ఈ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామనే మాటను ఆయన కూడా మాకు చెప్పారు.

అధ్యక్షా, కందుకూరు రెవెన్యూ డివిజన్ సుమారు 120 సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలోనే రెండవ అతి పెద్ద రెవెన్యూ డివిజన్‌గా కొనసాగుతోంది. ఒక సబ్ కలెక్టరు హోదాతో ఈ రెవెన్యూ డివిజన్ పనిచేస్తోంది. ఎప్పుడైతే ప్రాథమిక నోటిఫికేషన్ వచ్చిందో గత 60రోజుల నుంచి అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన ఆందోళనతో తమ నిరసనలను నిరవధికంగా తెలియజేస్తూనే ఉన్నారు. దీనికి ఉన్న ప్రాధాన్యతను తమరు అర్థం చేసుకోవాలి. ప్రజల మనోభావాల గురించి మీకు తెలియపర్చకుండా, మా ప్రాంతానికి జరిగే అన్యాయం గురించి మేము సకాలంలో స్పందించకపోతే ఇది తప్పకుండా మా

తప్పవుతుంది. అందువల్ల కందుకూరు నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలోనే కొనసాగించే విధంగా ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను. అలాగే, రెవెన్యూ డివిజన్‌ను యధాతథంగా కేవలం 4 మండలాలతో కాకుండా గతంలో మాదిరిగా ఈ రెవెన్యూ డివిజన్ హోదాను ఎక్కడా తగ్గించకుండా ఈ రెవెన్యూ డివిజన్‌ను కొనసాగించాలని కోరుతున్నాను. ఈ డివిజన్‌ను ఎప్పుడైతే రద్దు చేస్తామని చెప్పారో, ఆర్థికంగా, సామాజికంగా సంపూర్ణంగా చిన్నాభిన్నమయ్యే పరిస్థితి. అక్కడ ప్రజల ఆర్థిక వ్యవస్థలపై ఇది సమగ్రమైన మార్పును తీసుకొచ్చే పరిస్థితి కనిపిస్తోంది. తప్పకుండా ఈ అంశాన్ని పరిశీలించి కందుకూరును ప్రకాశం జిల్లాలోనే కొనసాగిస్తూ, ఆ రెవెన్యూ డివిజన్‌ను యథాతథంగా కొనసాగించాలని మీద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను.

అధ్యక్షా, మరొక అంశం. ఇది రాష్ట్ర హోంశాఖ మంత్రి గారికి సంబంధించిన అంశం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 250 మంది హోంగార్డులు నేడు తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని వీరందరినీ మన రాష్ట్రానికి తీసుకు రావడం కోసం తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): గౌరవ సభ్యులు శ్రీ మానుగుంట మహీధర్ రెడ్డి గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. ఆ విషయాలను ముఖ్యమంత్రి గారు మరియు సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళతాం.

("మార్షల్స్‌ను అడ్డం పెట్టుకుని సభను నడుపుతున్న స్పీకర్ – షేమ్, షేమ్" అంటూ తమ తమ స్థానాల్లో నిలబడి ఉన్న తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ గొర్లె కిరణ్ కుమార్ (SRI GORLE KIRAN KUMAR)(ఎచ్చెర్ల): అధ్యక్షా, లావేరు, ఎచ్చెర్ల, జి.సిగడం మండలాల్లో మడ్డువలస స్టేజ్–2 మిగిలిన పనులు ప్రారంభం కాకుండా అలాగే ఉన్నాయి. దానికి సంబంధించిన ఎస్టిమేట్లు కూడా ప్రభుత్వానికి పంపించాము. ఈ పనులను వెంటనే పూర్తిచేస్తే ఈ 3 మండలాల్లో సుమారు 16వేల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందించవచ్చు. అంతేగాక, అక్కడున్న ప్రజలకు త్రాగునీరు కూడా అందుతుంది. వెంటనే ప్రభుత్వం స్పందించి మడ్డువలస స్టేజ్–2 పనులను పూర్తిచేయాలని మీద్వారా కోరుతున్నాను.

మా నియోజకవర్గంలోని లావేరు మండలంలో బుడుమూరు నారాయణసాగరం అనే మినీ రిజర్వాయరు పనులు ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్నాయి. 400 ఎకరాల్లో ఉన్న ఈ చెరువును ఒక మినీ రిజర్వాయరుగా నిర్మించాలని గతంలో నిర్ణయించారు. దానికి సంబంధించిన ఎస్టిమేట్లు కూడా ప్రభుత్వానికి సమర్పించాము. ఈ మినీ రిజర్వాయరు పనులు పూర్తిచేయడం వల్ల లావేరు మండలంలోని దాదాపు 15 గ్రామాలకు సాగునీరు అందుతుంది. కాబట్టి ఈ బుడుమూరు

రిజర్వాయరు పనులు వెంటనే పూర్తిచేసి అక్కడున్న ప్రజలకు సాగునీరు అందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, తోటపల్లి రిజర్వాయరు పనుల కోసం రూ.63కోట్లు మంజూరు చేసినందుకు మీద్వారా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సుమారు 40 కిలోమీటర్ల తీరప్రాంతం మా నియోజకవర్గంలో ఉంది. తుపాన్లు, గాలుల వల్ల ఈ తీర ప్రాంతంలో ఉన్న సుమారు 13 పంచాయితీల్లో విద్యుత్ స్తంభాలు, వైర్లు పడిపోవడం వల్ల అక్కడ తరచుగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. అక్కడ కొత్తగా విద్యుత్ స్తంభాలను, వైర్లను ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో రైతులు సోనామసూరి ధాన్యాన్ని ఎక్కువగా పండిస్తున్నారు. ఆ ధాన్యాన్ని అమ్ముకోవడానికి వారు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వమే వారికి విత్తనాల సరఫరా చేసింది. నేడు రూ.1900ల వరకూ ఉన్న ధాన్యం రేటు రైతులకు చాలదనే ఆలోచనలో ప్రభుత్వం ఉండడం వల్ల చాలామంది మిల్లర్లు, వ్యాపారులు ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. దానివల్ల రైతుల ధాన్యమంతా వారి ఇళ్ల వద్దనే ఉండిపోయి వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి సత్వరమే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఆ గ్రేడ్ ధాన్యం తీసుకోవాలని ప్రభుత్వాన్ని గౌరవసభ్యులు ఆప్షన్ అడుగుతున్నారు. నోట్ చేయండి.

డా. సీదిరి అప్పల రాజు (DR. SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ గొర్లె కిరణ్ కుమార్ గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. ఆ విషయాలను సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళతాం.

("మార్షల్స్‌ను అడ్డం పెట్టుకుని సభను నడుపుతున్న స్పీకర్ – షేమ్, షేమ్" అంటూ తమ తమ స్థానాల్లో నిలబడి ఉన్న తెలుగుదేశం సభ్యులు నినాదాలు చేయసాగారు.)

శ్రీ అన్నా వెంకట రాంబాబు (SRI ANNA VENKATA RAMBABU)(గిద్దలూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. ఎప్పుడో బ్రిటీషు కాలంలో నేడు ఉన్న 13 జిల్లాల స్థానంలో 11 జిల్లాలు ఉన్నాయని మనందరికీ తెలుసు. గత 75 సంవత్సరాలుగా కేవలం 2 జిల్లాలు మాత్రమే అదనంగా ఏర్పడ్డాయి. వాటిలో ప్రకాశం జిల్లా కూడా ఉంది. ముఖ్యమంత్రి గారి ఆలోచనా విధానం ప్రకారం ప్రజల సౌకర్యం కోసం ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేసి రాష్ట్రంలోని 13 జిల్లాలను 26 జిల్లాలుగా ఏర్పాటు చేస్తున్నందుకు మీద్వారా ముఖ్యమంత్రి గారికి నా ధన్యవాదాలు

తెలియజేస్తున్నాను. నేడు జనాభా పెరిగిన కారణంగా పరిపాలన వికేంద్రీకరణ చేస్తూ అన్ని ప్రాంతాలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు.

అధ్యక్షా, మా ప్రకాశం జిల్లాలో మార్కాపురం రెవెన్యూ డివిజన్ అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో ఒకటిగా చెప్పవచ్చు. ఇది అందరికీ తెలిసిన విషయం. బ్రిటీషు కాలంలో మేము కడప జిల్లా పరిధిలో, కర్నూలు జిల్లా పరిధిలో కూడా ఉన్నాము. 1970వ సంవత్సరంలో మేము ప్రకాశం జిల్లాకు వచ్చారు. ఏ ప్రాంతం నుంచి చూసినా మేము సుదూరంగా ఉన్నాము కాబట్టి మా ప్రాంత ప్రజల మనోభావాలను గుర్తించి ప్రత్యేకంగా మా ప్రాంతాన్ని పరిగణించి మా ప్రాంతాన్ని ఒక జిల్లాగా ప్రకటించినట్లయితే 26 జిల్లాలతో పాటు మా ప్రాంత ప్రజలు కూడా సంతోషిస్తారని ఆశిస్తున్నాను. ఒకవేళ ఏదైనా కారణం చేత వారు ఆ 26 జిల్లాలకే పరిమితమైతే మేము ఇప్పటివరకూ ఉన్న ప్రకాశం జిల్లాలోనే మా గిద్దలూరు నియోజకవర్గాన్ని కొనసాగించవలసిందిగా తమరి ద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY) (VASU): గౌరవ సభ్యులు శ్రీ అన్నా వెంకట రాంబాబు గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. ఆ విషయాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాము.

ఉ. 11.20

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ (SRI MOHAMMAD MUSTAFA SHAIK)(గుంటూరు తూర్పు): అధ్యక్షా, గుంటూరు నగరంలో వక్ఫ్‌బోర్డుకు సంబంధించి సుమారు 300 ఎకరాల భూమి ఉంది. ఆ భూమి అన్యాక్రాంతం అయిపోతుంది. ముస్లిమ్‌లు ఇబ్బందులు పడుతున్నారు. గుంటూరు లోని మాయ బజార్ అని పిలువబడే ఆటోమొబైల్ ప్రాంతంలో చాలా మంది ముస్లిం ప్రజలు అన్ని రకాల వాహనాల రిపేర్స్, ఇతర అనుబంధ చిన్నచిన్న పనులు చేసుకుంటున్నారు. అటువంటి వారి జీవితాలకు వెలుగులు నింపిన వ్యక్తి రాజశేఖరరెడ్డి గారు. ముఖ్యమంత్రి గారు కూడా ముస్లిం సోదరుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారు. రాజకీయంగా చైతన్యవంతుల్ని చేస్తున్నందుకు తమ ద్వారా అభినందనలు తెలియజేసుకుంటున్నాను. గుంటూరు నగరం మాయా బజార్‌లో పనిచేసుకుంటున్న వారిలో చాలా మంది నిరుపేదలున్నారు. అటువంటి వారికి జీవనోపాధి కల్పించాలంటే వక్ఫ్‌బోర్డుకు చెందిన సుమారు 187 ఎకరాల భూమి రెడ్డి పాలెంలో ఉంది. ఆ భూములను మాయా బజారులో పనిచేసుకుంటున్న పేదలకు ఒక్కొక్కరికి కనీసం ఐదు నుండి పది ఎకరాల చొప్పున ఇచ్చినట్లైతే ఆ భూమిలో వారంతా ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకుని జీవనోపాధి కొనసాగించుకోవచ్చు. గుంటూరు పట్టణం మధ్యలో మాయా బజార్ ఉన్నందున ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు. కాబట్టి వారిని అక్కడకు తరలించవచ్చు. రెడ్డిపాలెంలో ఉన్న వక్ఫ్‌బోర్డ్ భూములను మాయాబజార్‌లో మెకానిక్ పనులు,

ఆటోమొబైల్ అనుబంధ పనులు చేసుకుంటున్న ముస్లిం ప్రజలకు కేటాయించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉర్దూ భాషను ద్వితీయ భాషగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లింలు వెనుకబడి ఉన్నారు. ఉర్దూ భాష నేర్చుకుంటే ప్రపంచంలోని ఏ ఇతర ప్రాంతంలో అయినా ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుంది. అందుకు ముఖ్యమంత్రి గారికి అభినందనలు తెలియజేసుకుంటున్నాను. గత ప్రభుత్వం గుంటూరు నగరంలోని బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధిని మరచింది. గుంటూరులోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియంను అభివృద్ధి చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY) (VASU): గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియచేస్తాను.

(మార్షల్స్‌ను అడ్డుపెట్టుకుని సభ నడుపుతున్న స్పీకర్ షేమ్, షేమ్ అంటూ ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల వద్ద నిలుచొని నినాదాలు చేయసాగారు)

శ్రీ కొట్టు సత్యనారాయణ (SRI KOTTU SATYANARAYANA) (తాడేపల్లిగూడెం): మా తాడేపల్లి నియోజకవర్గంలో ఎర్ర కాలువ ప్రవహిస్తోంది. ఎగువ ప్రాంతం అంతా కూడా ఈ ఎర్ర కాలువను ఆనుకుని ఉంది. అధిక వర్షాలు కురిసే సమయంలో వరదలు వచ్చి ఎర్ర కాలువ గుండా వరద నీరు ప్రవహిస్తూ దిగువనున్న ఉప్పుటేరులో కలుస్తుంది. వరద దాడికి తట్టుకోలేక ఎర్ర కాలువ గట్లు తెగిపోయి సమీప పంట పొలాలకు నీరు చేరి పంట నష్టం జరుగుతోంది. 2007 సంవత్సరం ఆగస్ట్ నెలలో వచ్చిన భారీ వరదల సమయంలో ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి దృష్టికి ఆ విషయాన్ని తీసుకెళ్లి జరిగిన నష్టాలను వివరించినప్పుడు వారు చాలా పెద్దమనసుతో ఆగస్ట్‌లో మేము నష్టాన్ని వివరిస్తే అదే సంవత్సరం నవంబర్ నెలలో ఉత్తర్వులు ఇచ్చి ఎర్ర కాలువను ఆధునీకరించాలని సూచిస్తూ అందుకు కావల్సిన రూ.104.20 కోట్ల మొత్తాన్ని జీ.వో నం.258 ద్వారా విడుదల చేశారు.

అనంతరం ఎర్ర కాలువ ఆధునీకరణ పనులు నిర్లక్ష్యం చేసిన కారణంగా ఆలస్యంగా పనులు ప్రారంభించారు. 2016 సంవత్సరం నాటికి కల్వర్ట్‌లు, చెక్ డ్యామ్, ఇతర కాంక్రీట్ పనులు 60 శాతం పూర్తి చేయబడ్డాయి. తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నాయకుల కన్ను ఈ ఎర్ర కాలువ పనులపై పడింది. మిగిలిన 40 శాతం పనులు కూడా దాదాపు కాలువ గట్ల బలోపేతానికి చేయవలసిన మట్టి పనులుగా మిగిలిపోయాయి. రూ.31.23 కోట్ల విలువ కలిగిన పనులకు సంబంధించి జిల్లా కలెక్టర్ గారిని మేనేజ్ చేసుకున్నారు. పనులు చేయడంలో విఫలం చెందినట్లు గుర్తించినప్పుడు నిబంధన 61-సి క్రింద ఆ నష్టం మొత్తాన్ని ప్రభుత్వం తిరిగి రాబట్టడం, వేరే కాంట్రాక్టర్‌తో పనులు చేయించాల్సి రావడం అనేది సహజమే. కాని అందుకు భిన్నంగా ఆ కాంట్రాక్టర్

అలా చేస్తే కోర్టును ఆశ్రయించి ఇబ్బంది పెడుతాడని భావించి ఆ కాంట్రాక్టర్‌కు నష్టం లేకుండా నిబంధన 60–సి క్రింద, అంటే జరిగిన నష్టాన్ని ప్రభుత్వమే భరించే విధంగా మిగిలిన పనులను తెలుగుదేశం నాయకులకు అప్పగించారు. ఆ కారణంగా మారిన కాంట్రాక్టర్స్ ఎర్ర కాలువ గట్లకు సంబంధించి మిగిలిన 40 శాతం మట్టి పనులను ఎటువంటి ప్రమాణాలు పాటించకుండా, నాసిరకం పనులు చేశారు. ఎక్కడా కాలువ గట్లు బలోపేతం చేయలేదు. నేను ఆ కాలువ గట్లపై తిరిగి నాసికరం పనులపై ప్రశ్నించాను. వరద నీరు ఉధృతంగా పారుతున్న సమయంలో కాలువ గట్లు తెగి పంట నష్టం జరుగుతుందని చెప్పాను. ఆ ఎర్ర కాలువకు ఇటువైపు తాడేపల్లిగూడెం నియోజకవర్గం ఉండగా అటువైపు గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాలు ఉంటాయి. గతంలో ఏ ముఖ్యమంత్రీ ఇవ్వని ఆదేశాలు ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు ఇచ్చి ఎర్ర కాలువ గట్లు బలోపేతం చేయాలని ఉత్తర్వులు జారీ చేస్తే ఆ ఉత్తర్వులను వాళ్ల స్వార్థం కోసం దుర్వినియోగం చేశారు. 2018 ఆగస్ట్ నెలలో వరదలు సంభవించినప్పుడు వీరు చేసిన పనులన్నీ వరద నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి, కాలువకు గండ్లు పడ్డాయి. కేవలం నా నియోజకవర్గం పరిధిలోనే 86 చోట్ల గండ్లు పడి సమీప పంట పొలాలు నీటిమయమయ్యాయి. నాసిరకం పనుల కారణంగా రైతాంగం నష్టపోయారన్న పశ్చాత్తాపం కూడా ఏ కోశానా వారిలో కలుగ లేదు. ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చాను. విజిలెన్స్ అధికారులతో విచారణ చేపట్టేందుకు ఆదేశాలు ఇచ్చారు. అనంతరం తాత్కాలిక పనులు చేపట్టేందుకు కనీసం రూ.6.69 కోట్లు అవసరమని వారిని కోరాను.

అత్యంత అవసరమైన పది పనులకు గాను రూ.1,49,80,000లు ఎన్‌ఆర్‌ఈజీఎస్ క్రింద తాత్కాలిక పనులు చేపట్టాలని కోరాను. పంచాయితీ రాజ్ శాఖ మంత్రి గారు అంగీకరించి, పనులు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. ఈ పనులకు సంబంధించి పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్ గారు సాఫ్ట్‌వేర్ అనుమతులు ఇవ్వాల్సి ఉంది. జల వనరుల శాఖ పనులు చేపట్టాలంటే సాఫ్ట్‌వేర్ అనుమతులను కమిషనర్, పంచాయితీ రాజ్ శాఖ ఇవ్వాల్సి ఉందని చెబుతున్నారు. వేసవి కాలం ముగిసి వర్షాలు వచ్చే సమయానికి పనులు పూర్తి చేయాలని, అందుకు కావల్సిన సాఫ్ట్‌వేర్ ప్రొవిజన్ కల్పించాలని, ఎర్ర కాలువ పనులపై శ్రద్ధ తీసుకోవాలని తమ ద్వారా గౌరవ పంచాయితీ రాజ్, జలవనరుల శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY) (VASU): గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను.

ఉ.11.30

శ్రీ మద్దాలి గిరిధర్ రావు (SRI MADDALI GIRIDHAR RAO) (గుంటూరు పశ్చిమం): థాంక్యూ స్పీకర్ సర్. గుంటూరు పట్టణానికి సంబంధించి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో

సుమారు 9 నుంచి 10లక్షల జనాభా నివసించే ప్రాంతం. 2015లో అండర్ గ్రౌండ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్‌తో ఈ పథకాన్ని ప్రారంభించారు.

(తమ స్థానాల వద్ద నిలబడి ఉన్న ప్రతిపక్ష సభ్యులు చిడతలు కొడుతూ సభను డిస్టర్బ్ చేయసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మద్దాలి గిరిధర్ రావుగారూ ఒక్క నిమిషం కూర్చోండి. మార్షల్స్, దయచేసి ప్రతిపక్ష సభ్యుల దగ్గరున్న ఇన్‌స్ట్రుమెంట్లను తీసుకోండి. ఎవరిదగ్గరున్నాయో తీయండి. మీ దగ్గరున్న ఇన్‌స్ట్రుమెంట్స్ తీయండి. మార్షల్స్ దయచేసి ఆ ఇన్‌స్ట్రుమెంట్లను తీసుకోండి. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీరు బాధ్యతారాహిత్యంగా బిహేవ్ చేస్తున్నారు. ఎంత సంయమనంతో వ్యవహరించినా మీకు అర్థం కావడం లేదు. ఏమనుకొంటున్నారు మీరు? ఒక రోజు సభ నిర్వహణకు ప్రజా ధనం ఎంత ఖర్చు అవుతుందో తెలుసా మీకు? ఒక రోజు సభ నిర్వహణకు రూ.53.28లక్షలు ఖర్చు అవుతోంది. Expenditure for the House per minute Rs.88,802/- వెచ్చిస్తున్నాము. ఇది ఎవరిది? ప్రజా ధనం కాదా? మీరు ఈ విధంగా సభను మిస్ యూజ్ చేయడం ఏంటిది?

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం, జుడీషియల్ ఎంక్వైరీ వేయాలన్నారు)

వినండి. మీ వలన ఎంతమంది సభ్యులు తమ హక్కులు, అవకాశాలు కోల్పోతున్నారో తెలుసా? ఇది పద్ధతి కాదు. మీరు ప్రభుత్వానికి చెప్పారు, Government has given a reply. అంతేగానీ, మీకు ఈ విధంగా సభ జరగాలీ అంటే అలా జరగదు. ప్రభుత్వానికి నిర్దిష్టమైన అజెండా, నిర్దిష్టమైన గోల్స్ ఉంటాయి. ఆ విధంగానే వెళ్తుంది తప్ప ఇదే కావాలని మీరు పీకులాడితే ఏ ప్రభుత్వం అలా చేయదు. అది కరెక్ట్ కాదు. ఇవాళ ఇంత ప్రజా ధనం దుర్వినియోగం అవుతోంది. మీరు ఏమనుకొంటున్నారు?

(ప్రతిపక్ష సభ్యులు సార్, మీరు మాకు అధ్యక్షులు అన్నారు)

నాకు ఆ విషయం తెలుసు. మీరు ఇక్కడ అధ్యక్షులు, గౌరవిస్తున్నాం అంటారు, బయటికెళ్లి స్పీకర్ డౌన్ డౌన్ అంటారు. అది మీ వ్యక్తిత్వం, మీ సంస్కారం. మీరు చాలా heinous attitude తో బిహేవ్ చేస్తున్నారు. మీరు శాసనసభ్యులుగా వ్యవహరించండి. ఇది కరెక్ట్ కాదు.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం, జుడీషియల్ ఎంక్వైరీ వేయాలన్నారు.)

ఈ శాసనసభలో ఉన్న తెలుగుదేశంపార్టీ సభ్యులందర్నీ ఇవాళ, రేపు రెండు రోజులు సస్పెండ్ చేస్తున్నాను. For two days you are suspended from this House.

"That Under Sub Rule (4) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, the following Members are suspended from the service of the House for two days i.e. 23rd and 24th March, 2022".

1) Smt. Adireddy Bhavani
2) Sri Vegulla Jogeswara Rao
3) Sri Gottipati Ravi Kumar (Bujji)
4) Sri Nimmakayala China Rajappa
5) Sri P.G.V.R.Naidu (Gana Babu)

దయచేసి బయటకి వెళ్లండి.

(ప్రతిపక్ష సభ్యులు గౌరవంగా చెప్పండి సర్ అన్నారు)

గౌరవంగానే చెప్పాను. వెళ్లండి.

(ప్రతిపక్ష సభ్యులు సభ నుండి బయటికి వెళ్లిపోయారు)

ఇది చాలా విపరీతమైన ప్రవర్తన. విజిల్స్ పట్టుకొని వస్తారు, భజన చేస్తారు. వాళ్లు విజిల్స్ ఊదుకోవడంలో మనకేమీ అభ్యంతరం లేదు. కాకపోతే ఇక్కడ కాదు, బయట ఎక్కడ కావాలంటే అక్కడ వాళ్లను ఊదుకోమనండి. ఇబ్బందేమీ లేదు. భజన అంటే ఇక్కడ కాదు, దేవాలయాలకు వెళ్లి చేసుకోమనండి. ఇది మంచి పద్ధతి కాదు. వారికి మళ్లీ మళ్లీ చెబుతున్నాను. ప్రజలు మనల్ని, మన ప్రవర్తనను గమనిస్తున్నారు. దీనిని మనం కంట్రోల్ చేసుకోకపోతే శాసనసభ్యుల పట్ల, శాసన వ్యవస్థ పట్ల విశ్వాసం పోతుంది. ఈ రోజు వాళ్లు చేసినట్లుగా లేదు ఇది. గతంలో ప్రజా ప్రతినిధుల ప్రమాణాలు ప్రజల్లో ఎలా ఉండేది? ప్రజా ప్రతినిధి వస్తున్నారంటే ఒక దేవుణ్ణి చూస్తున్నట్లుగా లేచి నమస్కారం పెట్టేవారు. ఇవాళ ఏంటి పరిస్థితి? ఎక్కడికి దిగజారుస్తున్నాము మనం? ఆ ప్రమాణాలు, విలువలను కోల్పోయిన వాటిని తిరిగి పునరుద్ధరించాల్సిన బాధ్యత మనపై ఉంది. అంతే తప్ప, ఇవాళ మరీ హీన స్థితికి దిగజార్చడం ఏం పద్ధతి ఇది? I am sorry. వాళ్లను సస్పెండ్ చేస్తే వెళ్లిపోతామని వాళ్లు అనుకొంటున్నారు. సభ్యులను సస్పెండ్ చేసిన రోజు రాత్రంతా నాకు నిద్ర పట్టదు. వాళ్లకేం తెలుసు? ప్రతి రోజూ ఈ చర్య చేస్తున్నప్పుడు ఎంత మానసికంగా ఇబ్బంది పడుతున్నానో వాళ్లకు అర్థం కావడం లేదు. వాళ్లను ఎన్నుకున్న ప్రజలకు వాళ్లు ఏమి సమాధనం చెబుతారు? Ok. గిరిధర్ రావుగారు మాట్లాడండి.

శ్రీ మద్దాలి గిరిధర్ రావు (SRI MADDALI GIRIDHAR RAO): సర్, గుంటూరు పట్టణానికి సంబంధించి, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో సుమారు 9 నుంచి 10లక్షల మంది నివాసం ఉంటున్నారు. గుంటూరు పట్టణం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా అది ఒక మహా నగరం అని దేశంలో అందరికీ తెలిసిన విషయమే. 2015లో కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లతో, అలాగే రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు గుంటూరు నగరానికి తీసుకొచ్చారు. 2015లో అప్పుడున్న తెలుగుదేశం ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.550కోట్లు నిధులు జమ అయ్యాయి. మొత్తం ప్రాజెక్టు ధర రూ.900కోట్లు. కానీ 2015లో, రూ.550కోట్లు జమ చేసిన తరవాత కూడా ఈ పనులు ప్రారంభించకుండా సుమారు 2018వ సంవత్సరం దగ్గరకు వస్తున్న తరుణం, అంటే ఎన్నికలకు 15 నెలల ముందు ఆదరాబాదరగా కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. తరవాత నత్తనడకన ఈ

పనులన్నీ సాగుతూ, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అంటే కరెక్టుగా రోడ్డుకు మధ్యలో వస్తుంది. అది అందరికీ తెలిసిన విషయమే. రోడ్లు మధ్యన మొత్తం పగులగొట్టుకుంటూ వెళ్లిపోయి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి మేము చూశాము. ఈ రూ.550కోట్లు అప్పట్లో వాడుకోవడం కానియ్యండి, వీటి గురించి ఎక్కడా ఏమీ చెప్పకుండా ఈ రోజు ఆ పనులను ఆపేశారు. ముఖ్యమంత్రిగారికి, సంబంధిత మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. మన ప్రభుత్వం వచ్చిన తరవాత సుమారు రూ.80 నుంచి రూ.90కోట్లు ఆ కాంట్రాక్టరుకు ఇచ్చినా సరే ఆ పనులు ఇంకా ప్రారంభించని పరిస్థితి ఉంది. ఈ రోడ్లన్నీ చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉన్నాయి. త్వరగా ఆ పనులు ప్రారంభించేలా చేయాలని ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే దీనికి సంబంధించి ఐదు జోన్లు ఉంటే, రెండు జోన్లలో ఆల్‌రెడీ 82 నుంచి 85శాతం పనులు పూర్తయ్యాయి. ఆ కాంట్రాక్టర్‌ను మంత్రిగారు పిలిచి మాతో సమావేశం పెట్టిస్తానని చెప్పారు. దాని కొరకు కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నగర ప్రజలను ఆ సమస్య నుంచి బయటపడే విధంగా చేయాలని కోరుతున్నాను.

ఇంకో ముఖ్యమైన విషయం. గుంటూరు పట్టణానికి సంబంధించి అరండల్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి కట్టి సుమారు 67సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఇక్కడ ట్రాఫిక్ ఇబ్బంది చాలా ఉంటుంది. 67సంవత్సరాల క్రితం ఉన్న ట్రాఫిక్, ఈ రోజు ఉన్న ట్రాఫిక్ గురించి మనందరికీ తెలుసు. ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ఆరు లేన్ల బ్రిడ్జిని ఇక్కడ కూడా ఏర్పాటుచేయాలని సభా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ధన్యవాదాలు సార్.

శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు(SRI CHERUKUVADA SRIRANGANADHA RAJU): గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను సర్, సంబంధిత మంత్రివర్యులకు తెలియజేస్తాను.

శ్రీ ఉన్నమట్ల ఎలీజా (SRI VUNNAMATLA ELIZA) (చింతలపూడి): ధన్యవాదాలు అధ్యక్షా. మెట్ట ప్రాంతమైన చింతలపూడి నియోజకవర్గానికి, వరదాయిని అయిన చింతలపూడి ఎత్తిపోతల పథకానికి ఈ బడ్జెట్‌లో రూ.487కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూసేకరణ చేసినప్పుడు దాంట్లో కొంత ఇబ్బంది కలిగింది. మా నియోజకవర్గంలో ఎక్కడైనా గానీ, ఎకరం భూమి విలువ కనీసం రూ.30లక్షలు ఉంటుంది. కానీ రైతులకు సరైన పరిహారం దక్కలేదు. దయచేసి ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ.11.40

మౌలిక సదుపాయల కల్పనలో భాగంగా, చింతలపూడి నుండి గ్రీన్ ఫీల్డ్ హై వే అని కొత్త రోడ్డు వేస్తున్నారు, అందుకు ధన్యవాదాలు అధ్యక్షా. అభివృద్ధికి మౌలిక సదుపాయల కల్పన అనేది చాలా అవసరం. కానీ రైతుల దగ్గర రూ. 30 లక్షలు విలువ చేసే భూములు తీసుకుని, రూ.12 లక్షలు మాత్రమే వారికి ఇస్తున్నారు. దాని వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రివర్యులు, ముఖ్యమంత్రివర్యులు దృష్టిలో పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

అలాగే, చింతలపూడి మండలం, లింగగూడెం మండలం రెండూ ఇంతకు ముందు ఏలూరు రెవెన్యూ డివిజన్‌లో ఉండేవి. కానీ, కొత్తగా ఏర్పాటు చేస్తున్న జిల్లాలలో, ఈ రెండు మండలాలను నూజివీడు రెవెన్యూ డివిజన్‌లో కలుపుతున్నారు, ఇది ఆ రెండు మండలాల్లోని ప్రజలకు చాలా ఇబ్బంది కలిగిస్తుంది. కాబట్టి, ఈ రెండు మండలాలను ఏలూరు రెవెన్యూ డివిజన్‌లో ఉంచడం గానీ, లేదా మాకు మరొక కొత్త రెవెన్యూ డివిజన్‌ను ఇవ్వాలని మనవి చేస్తున్నాను. మొన్నీమధ్యనే ముఖ్యమంత్రి వర్యులు ఆర్ అండ్ ఆర్ ఇళ్ళ నిర్మాణాలు చూడడానికి తాడ్వాయి ప్రాంతానికి వచ్చారు. తాడ్వాయిలో ఇప్పటివరకు ఎర్రకాలువ ప్రాజెక్టుకు గానీ, చింతలపూడి ఎత్తిపోతల పథకానికి గానీ, ఆర్ అండ్ ఆర్ ఇళ్ళ నిర్మాణాలకి గానీ దాదాపు 2,500 ఎకరాల భూమిని సేకరించారు. దాన్ని వల్ల అక్కడున్న రైతాంగానికి పనులు లేకుండా పోయాయి. కొత్తగా 20,000 మంది ప్రజలు వచ్చి తాడ్వాయిలో ఉంటారు, వారికి ఉపాధి కల్పించడానికి వారి కోసం అక్కడ ఏదైనా పరిశ్రమను ఏర్పాటు చెయ్యాలని, మీ ద్వారా మనవి చేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): శాసనసభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI)(పాలకొండ): ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు వైద్యం పట్ల ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి గారు చూపిస్తున్న శ్రద్ధ వల్ల పాలకొండ నియోజకవర్గం లాంటి వెనుకబడిన, గిరిజన ప్రాంతాలలో కూడా ప్రతి ఒక్కరూ ఆరోగ్య లబ్ధి పొందుతున్నారని తెలియచేస్తూ, మా నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మాకు ఐటిడిఏ తరఫున ఒక మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను శాంక్షన్ చేశారు. అదే కాకుండా, సీతమ్మ పేటలోని ఆసుపత్రిని ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసి, రూ. 22 కోట్లు మంజూరు చేశారు. అది ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయిన తరువాత ముఖ్యమంత్రి గారితో మాట్లాడి, అక్కడ వైద్యులను కూడా నియమించారు. అక్కడ ఔట్ పేషెంట్స్ కూడా పెరిగి, తాకిడి ఎక్కువగా ఉంది. కానీ ఆసుపత్రి భవనాల నిర్మాణపు పనులు చాలా నెమ్మదిగా జరుగుతున్నాయి. నిర్మాణ సమయానికి ఇచ్చిన 18 నెలలు గడువు కూడా మార్చితో ముగుస్తుంది. కనుక ప్రజలకు మేలు కలిగే విధంగా, సీతమ్మ పేటలో ఏరియా ఆసుపత్రికి సంబంధించిన భవనపు నిర్మాణ పనులు

త్వరితగతిన అయ్యేలా చూడాలని, ప్రభుత్వాన్ని కోరుతున్నాము. అలాగే, 14 మండలాలు కలిసి ఉన్న రెవెన్యూ డివిజన్ పాలకొండ ఆసుపత్రిలో చాలా సౌకర్యాల కొరత ఉంది అధ్యక్షా. అక్కడ ఎమ్ఆర్ఐ స్కానింగ్ లేదు. అందువల్ల పోస్ట్ కొవిడ్ తరువాత వస్తున్న సమస్యలను గుర్తించడానికి ఎమ్ఆర్ఐ స్కానింగ్ లేకపోవడం వల్ల, ప్రజలు శ్రీకాకుళం వరకు వెళ్ళవలసి వస్తోంది. కనుక అక్కడ సౌకర్యాల కొరత తీర్చవలసిందిగా కోరుతున్నాను. అలాగే కెజిహెచ్ ఆసుపత్రిలో కూడా మాకొక సమస్య ఉంది. ఐటిడిఏల ద్వారా మాకు గిరిమిత్రలను పోస్ట్ చేశారు, వీరి ద్వారా మాకు ఎన్నో సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం కెజిహెచ్ ఆసుపత్రిలో గిరి మిత్రలు ఒక్కరే ఉన్నారు. ఐటిడిఏ ద్వారా సవర భాషకు చెందిన ఫిమేల్ స్టాఫ్ నర్సును కూడా నియమించాలని మీ ద్వారా కోరుతున్నాము. కలెక్టర్ గారు ఐటిడిఆర్ ఛైర్మన్‌గా ఉంటారు, వారి ద్వారా నియామకం జరుగుతుంది అధ్యక్షా. ఐటిడిఏ ద్వారా గిరిమిత్రులు ఎవరైతే ఉన్నారో వారు రూ.1150లకు చాలా కాలం నుంచి పనిచేస్తున్నారు. వారికి APCOS ద్వారా రూ.18,000 జీతాలు ఇస్తూ, భద్రత కల్పించవలసినదిగా కోరుతున్నాము. అలాగే ఐటిడిఏ ద్వారా, ఎంపీ నిధులతో మాకు అంబులెన్స్‌లు ఇచ్చారు. కానీ, ఆ అంబులెన్సుల డ్రైవర్‌లకు జీతాలు మాత్రం ఐటిడిఏ ద్వారా ఇవ్వడం వల్ల, ఐటిడిఏలో ఫండ్ లేనప్పుడు, వారికి జీతాలు ఇవ్వలేకపోతున్నారు. కాబట్టి 104, 108 అంబులెన్స్ సర్వీసుల్లో డ్రైవర్లలా, వీరికి కూడా సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాము.

అలాగే మా ప్రాంతంలో ఆశా వర్కర్ల పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. త్వరలో ఆ ఖాళీలను భర్తీ చేయాల్సిందిగా కోరుతున్నాను. మాకున్న మరొక ఇబ్బంది ఏమిటంటే, మాకు బ్లడ్ బ్యాంకు కాకుండా బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఉంది, కనుక బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయవలసినదిగా కోరుకుంటున్నాము.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు మినిస్టర్ గారికి రిప్రజెంటేషన్ ద్వారా ఇవన్నీ ఇవ్వండి. ఇక్కడే అందరూ ఉన్నారు కదా. చాలా మంది సభ్యులు మాట్లాడవలసి ఉంది, త్వరగా కానివ్వండి.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI): అలాగే అధ్యక్షా. మాకు ఆక్సిజన్ ప్లాంట్ ఇచ్చారు, కానీ లిక్విడ్ ఆక్సిజన్ ప్లాంట్ ఇస్తేనే, ఆక్సిజన్ సప్లై పూర్తి స్థాయిలో జరుగుతుందని, మంత్రిగారికి మీ ద్వారా తెలియచేస్తున్నాను.

అలాగే ఆశ్రమ పాఠశాలలో ఎఎన్ఎమ్‌లను కూడా నియమిస్తే, వారి ఆరోగ్యాలను కూడా చూసుకోవడానికి వీలవుతుంది. అంతకు ముందు ఉన్న ఎఎన్ఎమ్‌ల నియామకాలను తిరిగి ప్రారంభించవలసిందిగా మీ ద్వారా కోరుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) (SRI ALLA KALI KRISHNA SRINIVAS)(ALLA NANI): శాసనసభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

డా. సతి సూర్యనారాయణ రెడ్డి(DR. SATHI SURYANARAYANA REDDY)(అనపర్తి): మా తూర్పు గోదావరి జిల్లాలో రాజమండ్రి, కాకినాడకు మెయిన్ కనెక్టింగ్ రోడ్డు కెనాల్ రోడ్డు. ఈ

కెనాల్ రోడ్డు 5 అసెంబ్లీ నియోజకవర్గాల ద్వారా వెళుతుందీ. గతంలో ప్రపంచ బ్యాంకు రూ.250 కోట్లు నిధులు లోను రూపంగా మంజూరు చేసింది. కానీ అప్పటి తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంపీకి సంబంధించిన ట్రాన్స్‌ట్రాయ్ సంస్థ చేసిన మోసం వల్ల, ప్రపంచ బ్యాంకు ఇచ్చిన గ్రాంటు కూడా రద్దు అయ్యింది. దానితో ఆ రహదారి ఎవ్వరూ కూడా ప్రయాణించలేని విధంగా తయారయ్యింది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్యాచ్‌వర్క్ చేసింది. అయినా కూడా దీనికి పక్కా రోడ్డు నిర్మించాలని, ఇది భారీ మొత్తంతో కూడుకున్న వ్యవహారం కాబట్టి, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి, దీనికి ప్రత్యేకంగా గ్రాంటు తెప్పించవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, ఇది కాకినాడ పోర్టుకు కూడా కనెక్టింగ్ రోడ్డు, ఇది 5 అసెంబ్లీ, 3 పార్లమెంటు నియోజకవర్గాలకు సంబంధించిన అతి ప్రధానమైన రోడ్డు. కాబట్టి, ప్రభుత్వం, ముఖ్యంగా ఆర్ అండ్ బి మినిస్టర్ గారు దీని మీద ప్రత్యేకంగా దృష్టిసారించి, మాకు ఈ రోడ్డును నిర్మించవల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా, మా అనపర్తిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉంది, ఇది సుమారు మూడు నియోజకవర్గాలకు సెంటరు. రోజూ సుమారు 400-500 వరకు ఔట్ పేషెంట్లు ఉంటారు. ఇది గతంలో 100 పడకల ఆసుపత్రిగా శాంక్షనైతే, తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చిన తరువాత దాన్ని 30 పడకల ఆసుపత్రి చేశారు. మళ్ళీ దానిని 100 పడకల ఆసుపత్రిగా పెంచవలసినదిగా కోరుతున్నాను. ఈ విషయం తమకు కూడా తెలుసు కాబట్టి, దీనిపై తక్షణం స్పందించి, దీనిని 100 పడకల ఆసుపత్రిగా మార్పు చేయవలసినదిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా. ధన్యవాదాలు.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): శాసనసభ్యులు చెప్పిన వివరాలు నోట్ చేసుకున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): గడచిన కొద్ది రోజులుగా, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన శాసనసభ్యుల అనుచిత ప్రవర్తన, ఈ సభ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉంది. వాళ్ళ చేష్టలను, ప్రవర్తనను, వాళ్ళ తాలూకు వ్యవహారశైలిని, Ethics Committeeకి రెఫర్ చేస్తున్నాను. దీని మీద Ethics Committee స్పష్టమైన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను.

ఉ.11.50

శ్రీ దూలం నాగేశ్వర రావు (డి.ఎన్.ఆర్) (SRI DOOLAM NAGESWARA RAO) (DNR)(కైకలూరు): అధ్యక్షా, కైకలూరు నియోజకవర్గంలో ఉన్న కొల్లేరు పైన రెగ్యులేటర్‌కు, అలాగే ఉప్పుటేరు శివారు సముద్ర ముఖ ద్వారం వద్ద చిన్నగొల్లపాలెం వద్ద రెగ్యులేటర్‌కు, అలాగే గరిసెపూడి పెదలంక డ్రైన్ పైన out fall sluice cum double lane bridge. ఇలా సముద్ర ప్రాంతం నుంచి వచ్చే ఉప్పు నీరు ముంపుకు అడ్డుకట్ట వేసే విధంగా మూడు ప్రధాన డ్రైన్‌ల పైన out fall sluice double lane bridgeకు రూ.452కోట్లు మంజూరు చేసినందుకు మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి మా కైకలూరు నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కైకలూరు, దెందులూరు, ఉంగటూరు, ఉండి, పెడన, భీమవరం నియోజకవర్గ రైతులకు out fall sluice double lane bridge ఉపయోగకరంగా ఉంటుంది.

ప్రత్యేకంగా మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఎన్నికల ముందు ప్రతిపక్ష నాయకుడిగా మా ప్రాంతం వచ్చినప్పుడు మా ప్రాంతంలో ఉన్న సమస్యలను, కొల్లేరు ప్రాంతం నుండి ఉప్పుటేరు ముఖ ద్వారం వరకు, అలాగే సముద్ర ముఖ ద్వారం వరకు అక్కడ చేపట్టవలసిన రెగ్యులేటర్ విషయాలను తెలియజేసినప్పుడు, మన ప్రభుత్వం వచ్చిన తరవాత అన్నీ నిర్మాణం చేద్దామని చెప్పారు. మళ్లీ అసెంబ్లీలో మేము చెప్పిన వెంటనే దీనిని చాలా బాధ్యతగా తీసుకొని అధికారులందరినీ ఆదేశించి ఈ మధ్య కాలంలో దీనికి రూ.452కోట్లు మంజూరు చేసినందుకు ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ నిర్మాణాలు కృత్తివెన్ను, బంటుమిల్లి, కలిదిండి, ముదినేపల్లి, గుడ్లవల్లేరు, మా కృష్ణా జిల్లా ప్రాంతంలో 19వేల హెక్టార్లు వరి ప్రాంతానికి, 74వేల హెక్టార్లు చేపలు, రొయ్యల చెరువులకు కూడా ఉపయోగపడుతుంది. అలాగే పశ్చిమ గోదావరి జిల్లాకు ఇంకా ఎక్కువగా ఉపయోగపడుతుంది. రూ.452కోట్లు మంజూరు చేసినందుకు మా ప్రాంతమే కాదు వెస్ట్ గోదావరి ప్రాంతాల వారందరికీ కూడా ఉపయోగపడుతుందని తెలియజేస్తూ జగన్మోహన్‌రెడ్డిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

అలాగే ముదినేపల్లి వ్యవసాయ ప్రాంతం. మా కైకలూరు నియోజకవర్గంలో 26,400 ఎకరాలు మాత్రమే వ్యవసాయ భూమి ఉంటే, ఒక్క ముదినేపల్లిలోనే 17వేల ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నారు. అలాగే 75వేల ఎకరాల చేపల, రొయ్యల చెరువులు మా నియోజకవర్గంలో ఉన్నాయి. ప్రత్యేకంగా ముదినేపల్లిలో ధాన్యం పంట పండించిన రైతులకు సరైన రేటు రాకపోతే వాళ్లు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి Agricultural Market Committees (AMC)లు, గోడౌన్స్ లేవు. మార్కెట్ యార్డు కమిటీ ద్వారా గోడౌన్స్ లేక రైతులు నష్టపోతున్నారు. ముదినేపల్లి ఎమ్మార్వో గారి ఆఫీసు పక్కన ఒక ఎకరం ఇరిగేషన్ భూమి నిరుపయోగంగా ఉంది. అక్కడ గోడౌన్ నిర్మాణం చేసినట్లయితే రైతులు ధాన్యం నిల్వ చేసుకుని ధరలు పెరిగినప్పుడు అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. అందువలన ఇరిగేషన్ భూమిలో ఒక ఎకరం మార్కెట్ యార్డు ఏఎంసీకి బదలాయింపు చేసి, కైకలూరు ఏఎంసీ ద్వారా గోడౌన్ నిర్మాణం చేసి ముదినేపల్లిలో రైతులందరికీ న్యాయం చేయాల్సిందిగా వ్యవసాయ మంత్రిగారిని కోరుతున్నాను. అవకాశం లేకపోతే కనీసం రెండు ఎకరాలైనా కొనుగోలు చేసి ముదినేపల్లి మండల హెడ్‌క్వార్టర్‌లో ఏఎంసీ ద్వారా నిర్మాణం చేయించవలసిందిగా వ్యవసాయ శాఖా మంత్రి గారిని ప్రత్యేకంగా కోరుకుంటున్నాను.

అలాగే కొల్లేరు గ్రామాల్లో పేదల సొంత స్థలాల్లో పూర్వం నుండి తాతలు, తండ్రులు నివాసం ఉంటున్న గుడిసెలు, రేకుల షెడ్లల్లో ఇందిరమ్మ ఇళ్లతో సహా ఆ రోజు నిర్మాణం చేసుకున్నారు. కానీ వాటి స్థానాల్లో జగనన్న హౌసింగ్ ద్వారా ఇళ్లు కట్టుకోవడానికి possession certificate ఇవ్వమంటే, ఈ

గ్రామం కాంటూరులో ఉంది కాబట్టి మేము possession certificate ఇవ్వకూడదని అక్కడ సంబంధిత మండలాల ఎమ్మార్వోలు possession certificate ఇవ్వడం లేదు. అక్కడ ఇళ్లు కట్టుకోవడానికి వీలు లేకుండా ఉంది. స్థానిక ఎమ్మార్వోలు possession certificate ఇచ్చే విధంగా పై అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని మీ ద్వారా సంబంధిత రెవిన్యూశాఖా మంత్రిగారిని కోరుతున్నాను. (బెల్)

అలాగే కొల్లేరు ప్రాంతాన్ని ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిందిగా కొల్లేరు ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ప్రజల జీవనోపాధి మెరుగుపరచడానికి, వారి ఆర్థిక స్థితిగతులు మార్చే బాధ్యత మన ప్రభుత్వం తీసుకొని కొల్లేరు ప్రాంత ప్రజలకు మన ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వరం కొల్లేరు ఉప్పుటేరు ముఖ ద్వారం దగ్గర ప్రత్యేకంగా 87కోట్ల రూపాయలతో రెగ్యులేటర్ నిర్మాణం చేయడం అనేది అదృష్టంగా భావిస్తున్నాను.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అలాగే నా నియోజకవర్గంలో కరెంటు విషయం చాలా ప్రధానమైంది. నా నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో 20,400 ఎకరాల్లో వ్యవసాయం చేస్తున్నారు. అయితే చేపలు, రొయ్యల చెరువులు సుమారుగా 75,000 ఎకరాల్లో సాగు జరుగుతున్నది. జగనన్న ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం కరెంటు యూనిట్‌కు రూ.1.50పైసలు అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డిగారిదని తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER)ః మీరు చాలా పాయింట్లు మాట్లాడారు. దయచేసి క్లుప్తంగా చెప్పండి.

శ్రీ దూలం నాగేశ్వర రావు (డి.ఎన్.ఆర్) (SRI DOOLAM NAGESWARA RAO) (DNR)ః అలాగే రైతులు కరెంటు వాడకం పెరగడం వల్ల సబ్ స్టేషన్ల అవసరం ఏర్పడింది. రైతులు కరెంటును ఎక్కువ వాడటం వల్ల రోజుకు నాలుగు గంటల సేపు కరెంటు నిలుపుదల చేస్తున్నారు. వైర్లన్నీ మెల్ట్ అవుతున్నాయి, అందుకని కరెంటు నిలుపుదల చేస్తున్నామని చెబుతున్నారు. దానివల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గంట సేపు ఫ్యాన్ సెట్లు ఆగితే రొయ్యల రైతుల జీవితాలు తారుమారై పోతాయి. బాలినేని శ్రీనివాస్‌సరెడ్డి గారిని నాలుగు రోజుల క్రితం కలిసి పరిస్థితి వివరించాను. ఇంకా ఐదు సబ్ స్టేషన్లు కావాలని మంత్రిగారిని అధికారులు అడిగితే, మంత్రిగారు రెండు సబ్‌స్టేషన్లు ఇస్తానని చెప్పారు. మంత్రిగారిని మూడు సబ్‌స్టేషన్లు మంజూరు చేయమని కోరాను. ఆయన మూడు సబ్ స్టేషన్లు ఇచ్చినట్లయితే నిర్మాణం జరిగి రైతులకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. ప్రత్యేకంగా బాలినేని శ్రీనివాసరెడ్డిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY) (VASU)ః గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను.

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ (SMT. K.V. USHASRICHARAN)(కళ్యాణదుర్గం): అధ్యక్షా, ధన్యవాదాలు. కళ్యాణదుర్గం ఇప్పుడు డివైడ్ అయి అనంతపురం, పుట్టపర్తి జిల్లాలో కలుస్తుంది. ఈ నేపథ్యంలో ధర్మవరం డివిజన్‌లో డివిజినల్ పంచాయతీ ఆఫీసు, డివిజినల్ కో–ఆపరేటివ్ ఆఫీసు, డివిజినల్ ఫైర్ ఆఫీసు, డివిజినల్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసు, ఇరిగేషన్ ఆఫీసు, హౌసింగ్ ఆఫీసు, పంచాయతీ రాజ్ ఆఫీసు, డిఎంహెచ్‌వో ఆఫీసు, ఎడ్యుకేషనల్ ఆఫీసు, ఈ ఆఫీసులన్నీ డివిజినల్ హెడ్ ఆఫీసులుగా కళ్యాణదుర్గంకు షిఫ్టు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. దీనికి సంబంధించి కలెక్టర్ గారికి ఇప్పటికే రిప్రజెంటేషన్స్ ఇచ్చామని ఈ సభ ద్వారా మీకు తెలియజేసుకుంటున్నాను.

అదే విధంగా డప్పు కళాకారులకు, చర్మ కళాకారులకు, నేతన్న నేస్తంకు పింఛన్లు ఇస్తున్నాం. ఉరుము కళాకారులు ప్రాచీన కళ, గ్రామ దేవత ఉత్సవాల ఊరేగింపులో పాల్గొంటారు. దయచేసి వీరికి కూడా పింఛన్ ఇవ్వాలని ఈ సభ ద్వారా కోరుతున్నాను. అనంతపురం జిల్లాలో ఉరుము కళాకారులు ఉన్నారు. దయచేసి దీనిని పరిశీలించండి.

అదే విధంగా కళ్యాణదుర్గం టూ రాయదుర్గం వయా కన్నేపల్లి రోడ్డు. 1983 నుంచి ఈ రోడ్డు దుస్థితిలో ఉంది. దయచేసి మేడా రోడ్డు ద్వారా ఇదంతా extension చేయాలని సభా ముఖంగా కోరుకుంటున్నాను.

ముదినేపల్లి ఎస్టీ రెసిడెన్షియల్ స్కూల్స్ టెండర్ ఫ్లోటింగ్ ENC Level లో ఆగిపోయింది. అది కూడా పూర్తి చేయాలని సభా ముఖంగా కోరుకుంటున్నాను.

అమ్మ ఒడి పథకం చాలా సమర్థవంతంగా జరుగుతోంది. పిల్లలు 70శాతం హాజరు అయితేనే ఈ పథకానికి అర్హులు. చిత్తూరు మండలంలో ములకలేడు పంచాయతీ, పెరుగుపాలెం పంచాయతీలో నెట్‌వర్క్ సమస్య ఉంది కాబట్టి ఆ యాప్ ద్వారా హెడ్ మాస్టర్స్ అప్‌లోడ్ చేయలేకపోతున్నారు. అమ్మ ఒడి పథకం ఫుల్‌ఫిల్ చేయాలంటే అటెండెన్స్ తప్పనిసరి కాబట్టి దీనిని పరిగణనలోకి తీసుకోవాలి. ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ.12.00

శ్రీమతి రెడ్డి శాంతి (SMT. REDDY SHANTHI): ధన్యవాదాలు అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో మా పాతపట్నం నియోజకవర్గం అత్యంత వెనుకబడిన నియోజకవర్గం. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రతిపక్షనాయకుడిగా జగన్మోహన్‌రెడ్డి గారు ఉద్దానంలో కిడ్నీ సమస్యలు తలెత్తినపుడు ఆ బాధితులతో మాట్లాడడం, పాతపట్నంలోని వంశధార నిర్వాసితుల సమస్యలపై మాట్లాడడం కోసం రెండుసార్లు ఆ రెండు కార్యక్రమాలకు అక్కడకు విచ్చేశారు. గతంలో అక్కడ జరిగిన బాధాకరమైన పరిస్థితి ఏమిటంటే తెలుగుదేశం ప్రభుత్వం ఉద్దానంలో ఉండే ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలలో పూర్తిగా కిడ్నీ

బాధితుల సమస్యలను విస్మరించి వాళ్లను నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. అక్కడ జిల్లాలో ఒక nephrologist ను పెట్టకపోవడం వల్ల చిన్న వయసులోనే చాలామంది ప్రజలు చనిపోయారు. అలాగే గతంలో వంశధార నిర్వాసితులకు ఇవ్వవలసిన పునరావాసాలలో, నష్టపరిహారాలలో కేవలం దోచుకునే తత్వంతో ఉండేవారు. ప్రపంచంలో ఎక్కడా జరగని వింత ఏమిటంటే తెలుగుదేశం ప్రభుత్వం మా వంశధార నిర్వాసితులు హిరమండలం అనే మండలంలో 23 గ్రామాలు, ఏడు వేల మంది పైన కుటుంబాలు, 20 వేల మంది ప్రజలను మహిళల జుట్టులు పట్టుకుని, రైతుల చేతులు పట్టుకుని వాళ్లను లాఠీలతో కొడుతూ బయటికి తీసుకొచ్చి మొత్తం ఏడు వేల కుటుంబాలలో ఉన్న ఇళ్లను బుల్డోజర్స్‌ను పెట్టి ధ్వంసం చేశారు. గత ప్రభుత్వ హయాంలో అన్యాయాలు, అక్రమాలు చేసి ఎన్నో విధాలుగా ప్రజలను పూర్తిగా నాశనం చేసి అభివృద్ధిని కాలరాశారు. ఆ సమయంలో మన ముఖ్యమంత్రి గారు అప్పుడు ప్రతిపక్షనాయకుడిగా అక్కడకు విచ్చేసి అందర్నీ ఓదార్చి ఉద్దానంలోని కిడ్నీ బాధితులను, పాతపట్నం నియోజకవర్గంలోని హిరమండలం మండలంలో ఉన్న వంశధార నిర్వాసితులను ఓదారుస్తూ తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే వంశధార నిర్వాసితులను ఆదుకుంటాను, కిడ్నీ బాధితులకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తానని చెప్పడమే కాకుండా అక్కడ నీటి ద్వారా ఈ వ్యాధి సంక్రమిస్తోందని ఎంతోమంది తెలియజేయగా, ముఖ్యమంత్రి అయిన మరుక్షణమే 2019 సెప్టెంబర్ నెలలో వచ్చి హిరమండలం మండలానికి రూ.800కోట్లు ఖర్చు పెట్టి ఉద్దానం వాటర్ స్కీమ్ తీసుకొచ్చారు. అలాగే మా పాతపట్నం నియోజకవర్గంలో మూడు మండలాలు హిరమండలం, మెయిలపుట్టి, పాతపట్నానికి 100 పంచాయితీలు, 300 గ్రామాలు ఉన్న మా మూడు మండలాలకు రూ.300కోట్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రిగారికి ఈ సభ ద్వారా శాసనసభ్యుల సమక్షంలో మీద్వారా, ప్రజల ద్వారా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ తోగూరు ఆర్థర్(SRI THOGURU ARTHUR): ధన్యవాదాలు అధ్యక్షా, నందికొట్కూరు నియోజకవర్గంలో Handri Niva Sujala Sravanthi(HNSS) కానీ, పోతిరెడ్డిపాడు, మాళయాళం, వాడకచర్ల వంటి ప్రాజెక్టుల నుంచి నీరు కిందకు మా దగ్గర నుంచే వెళుతుంటాయి. 'అంగట్లో అన్నీ ఉన్నాయి. అల్లుడి నోటిలో శని' అన్నట్లు మేం నీటిని రాయలసీమలోని జిల్లాలకు నెల్లూరు, తమిళనాడుకు తాగడానికి, సాగునీటికి ఇవ్వడం జరుగుతోంది. కానీ మాకు తాగునీటికి, సాగునీటికి దానిని సక్రమంగా ఉపయోగించుకొనుటకు లిఫ్ట్ ఇరిగేషన్లు లేవు. వాటిని ఉపయోగించుకోవాలంటే మాకు కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు కావాలి. ఎంతోమంది పాలకులు వచ్చారు కానీ అప్పటి దివంగత నేత వై.ఎస్సార్.రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరవాతనే కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టినందువల్ల ఆ లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా పోలపాడు, జూపాడు, కొత్తపల్లి నియోజకవర్గాల్లో 25,000 ఎకరాలకు నీరు అందించవచ్చు. అక్కడ ఉన్న కొన్ని ఇబ్బందుల వలన అది 13,000 ఎకరాలకు మాత్రమే మేము నీరు ఉపయోగించుకొనుటకు వీలు కలుగుతోంది. కారణం ఏమంటే మూడు మోటార్లు ఉన్నాయనుకున్న ప్రదేశాలలో ఒక మోటరు మాత్రమే పనిచెయ్యడం, అలాగే అక్కడున్న పరిస్థితుల వలన, కొన్ని సాంకేతిక

సమస్యల వలన మోటర్లు సరిగా పనిచెయ్యకపోవడం వలన, అవి సక్రమంగా ఉపయోగంలో లేనందువలన 25,000 ఎకరాలకు పారవలసిన నీటిని 12000–13000 ఎకరాలకు సరిపెట్టుకుంటున్నాము. కాబట్టి మోటర్లను త్వరగా రిపేర్లు చేయించి రైతులకు అండగా ఉండాలని మేం కోరుకుంటున్నాం.

అలాగే కొన్ని ప్రాజెక్టుల గురించి మిర్త్తూరు, కొత్తపల్లి, పోలపాడు మండలాల్లో కొన్ని లిఫ్ట్ ఇరిగేషన్లు కావాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లినపుడు వారు ఎంతో సానుకూలంగా స్పందించి వాటిని వెంటనే చెయ్యాలని రాశారు. కరోనా తెచ్చిన ఇబ్బందులతో వాటికి సంబంధించిన ఫైల్స్ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. అధికారులు తొందరగా వాటిని పరిష్కరించాలని, వాటి ద్వారా ఎన్నో వేల ఎకరాల భూమి సాగు చేసుకుని రైతులు బాగు పడతారని మీ ద్వారా అర్థిస్తున్నాను. (బెల్)

అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వ్యవసాయానికి ఇచ్చిన టార్గెట్ రీచ్ కానందువల్ల మైనర్ ఇరిగేషన్ IDC ద్వారా పలమనేరు ప్రాజెక్టు నుంచి మాకు మిడ్తూరు మండలం, కలమందలపాడు, మండ్లెం, పారుమంచాల చెరువులకు నీటిని ఇస్తే ఆ నీటి ద్వారా కొన్ని వేల ఎకరాల భూమి సాగవుతుందని రైతులు సంతోషంగా ఉంటారని మీ ద్వారా వారిని అర్థిస్తున్నాను.

శ్రీశైలం నీటి ముంపు ద్వారా మాకు ఎంతో విలువైన రెండు పంటలు సాగుచేసుకునే భూములను రైతులు నష్టపోయారు. ఆ నష్టపోయిన రైతులకు కొంతమందికి ఉద్యోగాలు ఇస్తామని అప్పట్లో చెప్పారు. కానీ ఇవ్వలేదు. దివంగత నేత డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు వచ్చిన తరవాత 1200 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. దానిలో ఇంకా 640 మంది left over batch ఉంది. దానిని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాము. ముఖ్యమంత్రి గారు స్పందించి దానిని సానుకూలంగా చెయ్యవలసిందిగా అధికారులకు రాశారు. అది ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారుల వద్ద పెండింగ్ పడింది. వాళ్లలో ఎంతోమంది చనిపోయారు, ఎంతోమంది రిటైర్‌మెంట్ స్టేజ్‌కి కూడా వచ్చారు. దానిని త్వరగా పరిష్కరించవలసిందిగా మీ ద్వారా ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

అలాగే మిడ్తూరి మండలంలో సుమారు 10 గ్రామాలకు జింకల బెడద ఉంది. ఆ జింకల బెడద వలన చాలా పొలాలు దెబ్బతిని రైతులు చాలా నష్టపోతున్నారు. కాబట్టి ఆ జింకల బెడద ఉన్న గ్రామాలకు నష్టపరిహారం పెంచాలని, అటవీ అధికారులు జింకలను అరికట్టాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): ప్లీజ్ కంక్లూడ్..

శ్రీ తోగూరు ఆర్థర్ (SRI THOGURU ARTHUR) : చాలా గ్రామాలలో స్మశానవాటికలు లేవు. వాటిని కూడా ఇవ్వాలని మేము అడుగుతున్నాం. చివరిగా ఒకటి అధ్యక్షా.. ఉమ్మడి రాష్ట్రంలో బాసరలో

చదువుల తల్లి సరస్వతి దేవి ఆలయం ఉంది. మనందరం మన పిల్లలకు అక్కడ అక్షరాభ్యాసం చేయించే వాళ్లం. మన ఆంధ్రప్రదేశ్‌లో నా నియోజకవర్గంలో కొత్తపల్లి నియోజకవర్గంలోనే కొలనుభారతి అనే ఆలయం ఉంది. చాలా ఫేమస్. కానీ అది అడవిలో ఉంది. చాలా natural గా ఉంటుంది. తమిళనాడు, కర్ణాటక నుంచి అక్షరాభ్యాసానికి అక్కడకు వస్తారు. వారు అక్షరాభ్యాసానికి వచ్చినపుడు వారిని అటవీశాఖాధికారులు ఆటంక పరుస్తున్నారు. ఆ గుడిని కొద్దిగా అభివృద్ధి చేసి ఒక పర్యాటక కేంద్రంగా చెయ్యాలని మీ ద్వారా అర్థిస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వశాఖకు తెలియపరుస్తాం.

శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి (SRI RACHAMALLU SIVA PRASAD REDDY)(ప్రొద్దుటూరు): ధన్యవాదాలు అధ్యక్షా, నూతన జిల్లాలు ఏర్పాటు చేసిన ప్రక్రియలో భాగంగా వైఎస్సార్ జిల్లాలో కూడా రాజన్న పేటను మరొక జిల్లాగా చేస్తూ రాయచోటిని కేంద్రంగా ప్రకటించారు. చాలా సంతోషం. ఒక అడుగు ముందుకు వేసి చెప్పాలంటే కడప జిల్లాలో ఉన్న 10 నియోజకవర్గాలలో ప్రజలు పన్నుల రూపంలో ఆదాయ వనరుల నుంచి ఎక్కువ డబ్బులు చెల్లిస్తున్నది ప్రొద్దుటూరు నియోజకవర్గం వైపు నుంచే. ప్రభుత్వానికి అంత పెద్దగా ఉపయోగపడే పరిస్థితి. జనాభా గానీ, ఆ స్థాయి గానీ ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ఉండడం చేత కడప హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న కొన్ని ఆఫీసులను ఆనాటి నుంచి ఈనాటి వరకు ప్రొద్దుటూరులో ఏర్పాటు చేశారు. ఉదాహరణకు District Registrar Office(DRO) ప్రొద్దుటూరులో ఉంది. RTA ఆఫీస్ కడపలో ఉంది. రాయచోటి హెడ్ క్వార్టర్ అయిన తరవాత రాయచోటిలో, కడపలో ఆర్‌టీఏ ఆఫీసు ఉంటుంది అది అభ్యంతరం కాదు.

మ.12.10

కాకపోతే ఎక్కువ వాహనాల రిజిస్ట్రేషన్ ఆదాయాన్ని సేకరించే పరిస్థితుల్లో, ప్రొద్దుటూరు అగ్రభాగంలో ఉంది. కాబట్టి రాయచోటిలో ఏర్పాటు చేసినప్పటికీ, కడపలో ఉన్నట్లుగానే ప్రొద్దుటూరులో ఉన్న డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ ఆఫీసులు, ఆర్టీఓ ఆఫీసు తరలించవద్దని కోరుతున్నాను.

ప్రభుత్వ స్కూళ్లను విలీనం చేసిన నేపథ్యంలో 37 మంది టీచర్లు అదనంగా వచ్చారు. వీళ్లను రాజంపేట జిల్లాకు బదిలీ చేయకుండా ప్రొద్దుటూరు పట్టణానికి సంబంధించిన అప్పర్ ప్రైమరీ, ప్రైమరీ, హైస్కూళ్లల్లో చదివే మా పిల్లలకు విద్యను బోధించే విధంగా అక్కడే ఉంచాలని, ఆర్టీఏ ఆఫీసును, డిఆర్ఒ ఆఫీసును తరలించవద్దని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సంబంధిత మంత్రులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుని ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు మేలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియపరుస్తాను.

శ్రీ కోనేటి ఆదిమూలం (SRI KONETI ADIMULAM)(సత్యవేడు): ధన్యవాదాలు అధ్యక్ష. మొట్ట మొదటి సారిగా ప్రియతమ నేత మన ముఖ్యమంత్రి గారు తిరుపతిని బాలాజీ జిల్లా చేసినందుకు మా శాసనసభ్యులందరి తరఫున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా సత్యవేడు నియోజకవర్గం తమిళనాడు బోర్డర్‌లో ఉంది. ఏడు మండలాలకు సంబంధించి ఏడు జూనియర్ కాలేజీలను ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారు. మేము సత్యవేడుకి వెళ్లాలంటే తమిళనాడులోని ఊతుకోడు మీదుగా వెళ్లాలి. కరోనా సందర్భంలో చాలా ఇబ్బంది పెట్టారు. అందుకని ముఖ్యమంత్రి గారు బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం దాదాపు రూ.24 కోట్లు మంజూరు చేశారు. దానిని ఆర్ అండ్ బి మినిస్టర్ గారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు త్వరగా మంజూరు చేస్తే ప్రజలకు ఇబ్బంది లేకుండా మన ప్రాంతంలో నుంచే వెళ్లడానికి బాగుంటుంది.

అధ్యక్షా, నారాయణవనం మండలంలో రోడ్డు పక్కనే బాలికల హైస్కూలు ఉంది. మా నియోజకవర్గంలో కూడా హైస్కూలు ఉంది. వాలంటరీగా హైస్కూల్స్ ఏవైతే ముఖ్యమంత్రి గారు పెట్టారో ప్రతి హైస్కూల్‌లో ఒక వాచ్‌మేన్‌ను నియమించాలని మీద్వారా కోరుతున్నాను. చాలా సందర్భాల్లో ఎలిమెంటరీ స్కూలుకు, హైస్కూలుకు కాస్ట్లీ వస్తువులు మన ముఖ్యమంత్రి గారు ఇచ్చారు. నాడు–నేడు ద్వారా గానీ, నాబార్డు ద్వారా గానీ అద్భుతమైన వసతులు ఏర్పాటు చేశారు. టీవీలు, గ్రీన్ బోర్డులు, డెస్క్‌లు, ఫ్యాన్స్ ఇచ్చారు. కానీ ఏ హైస్కూల్‌లో కూడా వాచ్‌మెన్ లేడు. మంత్రి గారు, ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి, ప్రతి హైస్కూల్‌కు ఒక వాచ్‌మన్‌ను ఏర్పాటు చేయాలని మనవి చేసుకుంటున్నాను.

అధ్యక్షా, మనమందరం ఏసీ కార్లలో తిరుగుతూ, ఏసీ బంగళాల్లో ఉంటాము. కానీ మా నియోజక వర్గంలో చనిపోయిన తరువాత కంప షెడ్డులో వేస్తున్నారు. ప్రతి గ్రామంలో స్మశానం లేదు. రెవెన్యూ మినిస్టర్ గారు చొరవ తీసుకుని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి ఎక్కడైతే స్మశానం లేదో ఆ ప్రాంతంలో ఒక ఎకరా అయినా ల్యాండ్ ఎక్విజిషన్ చేసి స్మశానం ఏర్పాటు చేయాలని మీద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, మా నియోజకవర్గానికి సంబంధించి ఏడు మండలాల్లో మూడు మండలాలను తిరుపతి రెవెన్యూ డివిజన్‌లో చేర్చారు. మిగిలిన నాలుగు మండలాలు నాయుడుపేటలో చేర్చారు. కాళహస్తి డివిజన్‌లో గానీ, లేదా తిరుపతి డివిజన్‌లో ఉంచినా సంతోషం. ఇవన్నీ తమరి ద్వారా సంబంధిత మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను. ముఖ్యంగా అటవీ శాఖా మంత్రి గారు ఇక్కడనే ఉన్నారు. దివంగత నేత రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎస్సీలకు వేలాది డికెటి పట్టాలిచ్చారు. ఇప్పుడు ఫారెస్ట్ వాళ్లు అవన్నీ వాళ్లవని రైతులను, ఎస్సీలను ఇబ్బందిపెడుతున్న సందర్భంలో సంబంధిత మంత్రి గారికి నేను రిప్రజెంట్ చేశాను. కె.వి.బి.పురం, నాగాలపురం, వరదయ్యపల్లి, సత్యవేడు ఈ నాలుగు మండలాల్లో రైతులకు ఇచ్చిన డికెటి భూములన్నీ వారికే చెందే విధంగా మంత్రి గారు చర్యలు తీసుకోవాలని మీద్వారా సవినయంగా మనవి చేసుకుంటూ ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY) (VASU): అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా దానిమీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ చింతల రామచంద్రా రెడ్డి(SRI CHINTHALA RAMACHANDRA REDDY)(పీలేరు): అధ్యక్షా, ఏదైతే జీరో అవర్‌లో మాట్లాడుతామో ఆ అంశాలన్నింటికీ సమాధానం ఇవ్వాలని తమరు గతంలో రూలింగ్ ఇచ్చారు. మూడు సంవత్సరాల నుంచి మేము నిరీక్షణ చేస్తున్నా గానీ ఒక్క మంత్రి గారు కూడా ఏమీ సమాధానం ఇవ్వలేదు. కాబట్టి దయచేసి ఇప్పటికైనా జీరో అవర్‌లో మాట్లాడిన దానికి గౌరవ మంత్రివర్యులు సమాధానం ఇస్తే బాగుంటుందని తమరి ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇది రెవెన్యూ శాఖకు సంబంధించిన సబ్జెక్టు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం లోని కలికిరి పట్టణంలో సర్వే నంబరు 375 లో ఒక రిటైర్డ్ ఎంపీడీఓ రమణా రెడ్డి అనే వ్యక్తి ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా తన భార్య రెడ్డిమల్లి ఉమాదేవి అనే ఆమె పేరుతో అత్యంత విలువైన భూమిని ఇంటి పట్టా పేరుతో తీసుకున్నాడు. అది తీసుకోవడమే కాకుండా దాని పక్కనే ఉన్న స్థలాన్ని ఆక్రమించి పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ కట్టి ప్రతి నెలా వేలాది రూపాయలు అద్దె రూపంలో డబ్బులు తీసుకుంటున్నాడు. దీనిమీద ప్రజలు ఫిర్యాదు చేసిన తరువాత జిల్లా కలెక్టర్, కమీషనర్, ల్యాండ్ రెవెన్యూ కూడా పట్టాను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అతనికి కలికిరి మండలంలోనే మర్రికుంటపల్లి అనే గ్రామంలో 12 ఎకరాల 36 సెంట్ల సొంత వ్యవసాయ భూమి ఉంది. పెద్ద ఆస్తిపరుడు. భూస్వామి. ఏ తహశీల్దార్ అయితే అప్పట్లో ఒక ప్రభుత్వ ఉద్యోగికి ఇంటి పట్టా ఇచ్చాడో, అత్యంత విలువైన స్థలాన్ని ఇచ్చాడో ఆ తహశీల్దార్ మీద క్రిమినల్ కేసు పెట్టి అరెస్టు చేయాలి. ఒకవేళ రిటైర్ అయి ఉంటే అతని పింఛను నిలిపివేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రిటైర్డ్ ఎంపీడీఓ రమణారెడ్డి అక్రమంగా పొందిన పట్టాను రద్దు చేసి, ఆ షాపింగ్ కాంప్లెక్స్ ఏదైతే కట్టారో ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఒక సచివాలయానికో, ఇతర ప్రభుత్వ కార్యకలాపాలకో వినియోగిస్తే బాగుంటుంది. కాబట్టి తక్షణమే ఈ కాంప్లెక్సును స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి సాక్షి దినపత్రికలో పెద్ద కథనం వచ్చింది. అది కూడా మీకు పంపుతున్నాను. రెవెన్యూ మినిస్టర్ గారికి మనవి చేస్తున్నాను. కలికిరి పెద్ద పట్టణం కాబట్టి ఈ షాపింగ్ కాంప్లెక్సును స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యక్రమాలకు వినియోగించాలని కోరుతున్నాను. తక్షణమే దీని మీద ప్రభుత్వం ఎంక్వైరీ వేయాలని కోరుతున్నాను. ఈ పిటీషన్ కూడా ఇప్పుడు మీకు సమర్పిస్తున్నాను. పత్రికల్లో వచ్చిన కథనాలు, దీనికి సంబంధించిన వివరాలన్నీ మీకు పంపుతున్నాను. తక్షణమే చర్య తీసుకోవలసిందిగా తమర్ని కోరుతున్నాను.

(పిటీషన్‌ను, పేపర్లను గౌరవ ఉప సభాపతికి సమర్పించారు)

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. రెవెన్యూ శాఖకు తెలియపరుస్తాను.

శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU) (జగ్గయ్యపేట): అధ్యక్షా, జీరో అవర్‌లో చాలా ముఖ్యమైన అంశం గురించి ప్రస్తావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో 175 నియోజకవర్గాలకు సంబంధించిన ఒక ముఖ్యమైన విషయం. ఇవాళ ఎంఎల్‌ఏల కార్యాలయాలు నియోజకవర్గ హెడ్‌క్వార్టర్స్‌లో ఉండాలి. మనకు నియోజకవర్గ స్థాయిలో ఆఫీసర్లను రెవ్యూ చేయడానికి ఒక మీటింగ్ హాలు, పి.ఎ.లు ఉండటానికి రూమ్స్, అకామడేషన్ ఉంటే నియోజకవర్గం స్థాయిలో అనేక రకాల ప్రజల సమస్యల మీద మాట్లాడటానికి అవకాశం ఉంటుంది కాబట్టి తెలంగాణలో కూడా ప్రభుత్వ స్థలాల్లో ఒక బిల్డింగును ఏర్పాటు చేశారు. అదే విధంగా ఒక బిల్డింగును ఒక ఇంట్లోనో, ప్రైవేటు హౌస్‌లోనో ప్రభుత్వ కార్యాలయం ఉంటే అది జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వారి హయాంలో ఎంఎల్‌ఏలకి ఒక కార్యాలయం కట్టారని చిరస్థాయిగా ఉంటుంది. పక్క రాష్ట్రాల్లో ఏ విధంగా ఏర్పాటు చేశారో ఒక సువిశాలమైన బిల్డింగు కింద మీటింగ్ హాలు, ఆఫీస్ స్టాఫ్, పైన అకామడేషన్ ఉంటే, ఏ నియోజకవర్గంలోనైనా సరే అన్ని రకాలుగా ప్రజలకు అందుబాటులో ఉపయోగంగా ఉంటుందని నేను భావిస్తున్నాను. తప్పనిసరిగా దీనిని అమలు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయాన్ని తెలియచేస్తున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియచేస్తాను.

శ్రీ బడ్డుకొండ అప్పలనాయుడు (SRI BADDUKONDA APPALANAIDU)(నెల్లిమర్ల): అధ్యక్షా, మా నెల్లిమర్ల నియోజకవర్గంలో తీర ప్రాంతం ఉంది. ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ఉన్న అక్క, చెల్లెమ్మలందరూ అవస్థ పడకూడదని, ఇంటింటికీ కుళాయిలు ఇవ్వాలని Jal Jeevan Mission(JJM) స్కీము కింద మంజూరు చేశారు. ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఇందులో తీర ప్రాంచీతాలను కూడా ఇన్‌క్లూడ్ చేయాలని మీద్వారా సంబంధిత శాఖకు ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. తీర ప్రాంతాల్లో ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ మీద ఉన్న కేసరాలు, కండక్టర్లు ఉప్పుగాలికి సంవత్సరంలోపే అన్నీ రాలిపోవడం, పడిపోవడం, రస్ట్ పట్టడం జరుగుతుంది కాబట్టి పైలట్ ప్రోగ్రామ్ కింద తీరప్రాంతంలో ఉన్న ఆ స్థంభాలన్నీ బాగు చేయాలని మీద్వారా తెలియచేస్తున్నాను. నేషనల్ హైవే పైన భోగాపురంలో ట్రామా కేర్ సెంటర్ కావాలనేది ఎప్పటి నుంచో చిరకాల వాంఛ. దానిని కూడా సంబంధిత మంత్రి గారికి చెప్పి అవి కూడా చేయమని మీద్వారా కోరుతున్నాను.

మ.12.20

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA)(నగరి): అధ్యక్షా, జీరో అవర్‌లో అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. చాలా ముఖ్యమైన అంశం. నియోజకవర్గానికి సంబంధించిందే కాదు

మా చిత్తూరు జిల్లాకు సంబంధించిన అంశాన్ని నేను ప్రస్తావిస్తూ మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, అగ్నికుల క్షత్రియులకు గతంలో బీసీ సర్టిఫికెట్లు ఇస్తుండేవారు. కానీ 2016లో మా ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవలేదు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో గెలిచారనే కక్ష సాధింపుతో మా జిల్లాలో అగ్నికుల క్షత్రియులకు బీసీ సర్టిఫికెట్లు జారీ చేయకుండా పూర్తిగా నిలిపివేశారు. కడప, నెల్లూరుతో పాటు ప్రక్కనున్న తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో అగ్నికుల క్షత్రియులకు బీసీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. కేవలం చిత్తూరు జిల్లాలో బీసీ సర్టిఫికెట్లు జారీచేయడంలేదు.

అధ్యక్షా, ''The Andhra Pradesh Scheduled Castes, Scheduled Tribes, Backward Classes issue of Community, Nativity and Date of Birth Certificates Rules, 1997 లోని రూల్ 5 (a) నుండి రూల్ 5 (e) ప్రకారం'' సంబంధిత అధికారి దరఖాస్తుదారుడు ఇచ్చిన సమాచారాన్ని, పత్రాలను, సాక్ష్యాలను ధృవీకరించాలి లేదా తదుపరి విచారణ లోతుగా చేయాలని భావించినచో తల్లిదండ్రుల, బంధువుల సర్టిఫికెట్లను పరిశీలించాలి లేదా గ్రామంలో బహిరంగంగా నోటీసు ఇచ్చి విచారణ ద్వారా చూడాలి గానీ, కేవలం చట్టబద్ధమైన ప్రక్రియ చేయకుండా ఎన్నికల్లో ఓటమి దృష్ట్యా అధికార బలంతో, కక్ష సాధింపుతో నగరి, పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి మరియు చిత్తూరులో అగ్నికుల క్షత్రియులకు బీసీ సర్టిఫికెట్లు జారీ చేయకుండా అందరినీ ఇబ్బందులు పెడుతున్నారు. తద్వారా చిత్తూరు జిల్లాలో సుమారు 22 వేల మంది అగ్నికుల క్షత్రియులు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందక ఇబ్బందులు పడుతున్నారు, నిరుద్యోగులు కుల ధృవీకరణ పత్రాలు పొందలేకపోవడం వల్ల ఉద్యోగావకాశాలను పోగొట్టుకుంటున్నారు. ఎందుకంటే తాతలకు, తండ్రులకు, ఇంట్లో పెద్ద కొడుకుకు ఉండి, అదే ఇంట్లో చిన్న కొడుకు బీసీ సర్టిఫికెట్ పొందని కుటుంబాలు చాలా ఉన్నాయి. బీసీ సర్టిఫికెట్ల జారీ లేక అగ్ని కుల క్షత్రియులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

అధ్యక్షా, ముఖ్యంగా అర్హులైన అగ్నికుల క్షత్రియులకు బీసీ సర్టిఫికెట్లు లేని కారణంగా జగనన్న వెల్ఫేర్ స్కీమ్స్ ఫలాలు అందక చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ప్రజా సంకల్ప యాత్ర నిమిత్తం మా జిల్లాకు వచ్చినప్పుడు వారి దృష్టికి తీసుకెళ్లాం. వాస్తవానికి మా ప్రాంతం తమిళనాడు బార్డర్‌లో ఉంది. సత్యవేడు, నగరి, పుత్తూరు తమిళనాడు బార్డర్‌లో ఉన్నాయి. కొండ ప్రాంతం, వర్షాలు ఉండవు ప్రజలు చాలా కష్టాలు పడుతున్నారు. వాళ్ల పరిస్థితిని చూసి, కచ్చితంగా అగ్నికుల క్షత్రియులకు న్యాయం చేస్తానని జగన్మోహన్ రెడ్డి గారు ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా చెప్పారు. మీద్వారా ఈ రోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి సంబంధిత ఫైల్‌ను సంబంధిత మంత్రి గారు అందజేయాలని అభ్యర్థిస్తున్నాను. గతంలో కూడా అగ్నికుల క్షత్రియులకు బీసీ సర్టిఫికెట్లు జారీ చేసేవారు. కేవలం ఎన్నికల్లో ఓటు వేయలేదనే నెపంతో కక్షసాధింపు చర్యగా బీసీ సర్టిఫికెట్లు జారీ

చేయడం లేదు. ఇంతవరకు జిల్లా కలెక్టర్ గారి ద్వారా సంబంధిత ఎమ్మార్వోలకు ఏ విధమైన ఆదేశాలు జారీకాకపోవడం వల్ల గెజిట్‌లో తీసివేశారు కాబట్టి చిత్తూరు జిల్లాలో అగ్నికుల క్షత్రియులకు బీసీ సర్టిఫికెట్లు జారీ చేయడం కుదరదని అధికారులు దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. ప్రక్క జిల్లాలో అగ్నికుల క్షత్రియులకు బీసీ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నప్పుడు చిత్తూరు జిల్లాలోని అగ్నికుల క్షత్రియులు బీసీ సర్టిఫికెట్లు అందక అన్యాయమైపోవడం కరెక్టు కాదు కాబట్టి సదరు అంశాన్ని పెద్ద మనసుతో పరిశీలించి సత్వరమే అర్హులైన అగ్నికుల క్షత్రియులకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నాను. Thank you so much.

శ్రీ తిప్పల నాగిరెడ్డి (SRI TIPPALA NAGIREDDY)(గాజువాక): అధ్యక్షా, గాజువాక నియోజకవర్గ కేంద్రంలో సుమారు 900 ఎకరాల ఇనామ్ భూమికి సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హౌస్ కమిటీలను ఏర్పాటుచేశారు. తరవాత ఆ భూములకు రేట్లు ఫిక్స్ చేశారు. గత పది సంవత్సరాల కాలం నుండి పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది గానీ హౌస్ కమిటీ సమర్పించిన నివేదికను అమలుపర్చలేదు. కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరవాత జీ.ఓ.ఎం.ఎస్.నంబర్. 44 జారీచేసి, అర్హులైన 200 మందికి ఏవిధమైన కండీషన్ లేని పట్టాలిచ్చారు. వారి హయాంలో ఇచ్చిన పట్టాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు అయ్యేవి, ఇళ్లు కట్టుకునే వాళ్లకు ప్లాన్ అప్రూవల్ కూడా వచ్చేది. వారి మరణం తరవాత పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. పట్టా భూమి రిజిస్ట్రేషన్ జరగడం లేదు. 2014-2019 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మరొకసారి జీ.ఓ.ఎం.ఎస్.నంబర్: 301 ను తీసుకొచ్చి, అంతకు ముందు అధికారంలో ఉన్న రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను కూడా రద్దుచేసి, కండిషన్‌తోకూడుకున్న పట్టాలను మంజూరుచేసి, ఎక్కువ సంఖ్యలో పట్టాలిచ్చినట్లుగా రికార్డుల్లో చూపించుకుని పట్టాలిచ్చారు. కానీ ఇచ్చిన పట్టా భూములు నాలుక గీసుకునేందుకు కూడా పనికి రావడం లేదు. పట్టాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు కావడం లేదు, ప్లాన్ అప్రూవల్ కావడం లేదు, కనీసం మార్ట్‌గేజ్ చేసుకునేందుకు కూడా పనికిరావడం లేదు. సమస్య పరిష్కారం కాకపోతే అక్కడున్న ప్రజానీకం చాలా ఇబ్బందులు పడతారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన పట్టాలు కూడా తప్పుడు తడకలతో ఇచ్చారు. సదరు అంశంపై ప్రభుత్వం జీ.ఓ.ను ప్రత్యేకంగా జారీచేసి ఏ విధమైన కండీషన్ లేని పట్టాలను గతంలో రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఇచ్చినట్టుగా పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కలిసినప్పుడు చెప్పాను. జిల్లా అధికారుల నుంచి కూడా సదరు అంశంపై నివేదిక ప్రభుత్వానికి అందింది. సత్వరమే అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను.

రెండవ అంశం గంగవరం గ్రామం, ఫిషర్‌మెన్ విలేజీగా పేరుగాంచింది. గంగవరం పోర్టు కారణంగా మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయారు. ఫిషింగ్ ఆగిపోయింది. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గంగవరం చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలను షిఫ్ట్ చేస్తామన్నారు, కానీ షిఫ్ట్ చేయలేదు. అట్లాగే

యారాడ దగ్గర జెట్టీ కడతామన్నారు, పనులు మొదలుపెట్టి మధ్యలోనే పనులు చేయకుండా చేతులెత్తేశారు. వాళ్ల తాతలు, తండ్రుల తరాల నుంచి సంక్రమిస్తున్న కులవృత్తి కోల్పోయినందున మత్స్యకారులు ఇబ్బందులు పడుతున్నారు. జెట్టీ నిర్మాణం జరగని కారణంగా livelihood కోల్పోయారు. గత ప్రభుత్వంలో వాళ్లకు జీవనభృతిని ఇస్తామని చెప్పారు, one time settlement క్రింద రూ.10.00 కోట్లు ఇస్తామని తెలుగుదేశం ప్రభుత్వం చెప్పిన సొమ్ము ఇవ్వకుండా మత్స్యకారులను మోసం చేసింది. రూ.4.00 కోట్లు కాకినాడ పోర్ట్ నిధుల నుండి, మరో రూ.2.00 కోట్లు ఎమ్మెల్యేల నిధుల నుండి ఇస్తామన్నారు. కానీ గత ప్రభుత్వ హయాంలో అమలు చేయలేదు. గంగవరం గ్రామానికి రూ.10.00 కోట్లు ఫిషర్‌మెన్ కమ్యూనిటీ సంక్షేమానికి ఇచ్చి, మత్స్యకారుల జీవనభృతికి ఇబ్బంది లేకుండా సత్వరమే సొమ్ము విడుదల చేయాలని, అలాగే యారాడ వద్ద జెట్టీ నిర్మాణాన్ని తక్షణమే చేపట్టి మత్స్యకారుల జీవనోపాధికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ఫిషింగ్ చేసుకునే విషయంలో ఇబ్బందులు తొలగించి మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మీద్వారా సంబంధిత మంత్రి గారికి మరియు ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియపరుస్తాను.

శ్రీ కంబాల జోగులు (SRI KAMBALA JOGULU)(రాజాం): అధ్యక్షా, రాజాం నియోజకవర్గంలో రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. అందుకు కారణం గత ప్రభుత్వ నిర్లక్ష్యమే. గత ప్రభుత్వ హయాంలో రోడ్ల మరమ్మతు పనులు జరగలేదు. కొత్తగా రోడ్ల నిర్మాణం కూడా గత ప్రభుత్వ హయాంలో జరగలేదు. ఆ కారణంగా మా ప్రాంతంలోనే కాదు యావత్ రాష్ట్రం మొత్తంలో ప్రజానీకం సరైన రోడ్ల నిర్మాణం లేక, పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు చేయనందున ఇబ్బందులు పడుతున్నారు.

రాజాం నియోజకవర్గ పరిధిలో చాలా విస్తీర్ణమైన రోడ్ల నిర్మాణం అవసరం ఉంది. ముఖ్యంగా సంతకవిటి మండలంలో డబుల్ లేన్ రోడ్డు నిర్మాణం అవసరం ఉంది. అదే విధంగా వంగర మండలంలోని అరసాడ గ్రామం నుండి డబుల్ లేన్ రోడ్డు నిర్మాణం జరగాలి. అదేవిధంగా పాలకొండ నుండి రాజాం వరకు వెళ్లే రోడ్డు కూడా హైవే రోడ్డు. ఆ దారి గుండా చాలా ఎక్కువ మంది నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అదే విధంగా వాహనాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఆ రోడ్డును కూడా డబుల్‌లేన్ రోడ్డుగా మార్చాలి.

అధ్యక్షా, మా జిల్లాలో ఎక్కువగా రైతులు వరి పండిస్తుంటారు. పండిన వరి పంటను మిల్లర్స్ కొనలేదు. మా జిల్లాతో పాటు తూర్పు గోదావరి జిల్లాలో అమ్ముకునేందుకు అనుమతి ఇవ్వనందున రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇ.క్రాపింగ్‌పై రైతులకు సరైన విధంగా అధికారులు అవగాహన కల్పించలేకపోయారు. తద్వారా కొంత నష్టం జరిగింది. రాబోయే కాలంలో అటువంటి

తప్పిదం జరగకుండా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుకు గిట్టుబాటు ధర లభించేట్టుగా చర్యలు తీసుకోవాలని సంబంధిత మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా రాజాం నియోజకవర్గానికి విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉంది. సంతకవిటి మండలంలోని మందరడ గ్రామం, అలాగే రేగడి మండలంలోని బొరాడ, వంగర మండలంలోని వి.వి.ఆర్.పేట గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు జరగాలి.

అధ్యక్షా, మా ప్రాంతంలో ఉన్న సాయన్న గెడ్డకు వరద వచ్చిన కారణంగా ఆ ప్రాంతమంతా ముంపుకు గురవుతుంది. అదే విధంగా ఏ.కే.ఎల్.గెడ్డ నుంచి వచ్చే వరద వల్ల రేగడి మండలంలోని చాలా గ్రామాలు ముంపుకు గురి అవుతాయి. ఆ రెండూ సంతకవిటి మరియు రేగడి మండలాల్లో ఉన్నాయి. వర్షా కాలంలో మా ప్రాంతం ముంపుకు గురికాకుండా కాలువ పనులు సత్వరమే చేపట్టాలని మీద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతూ, అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియపరుస్తున్నాను.

మ.12.30

శ్రీ ముదినూరి ప్రసాదరాజు (SRI MUDINURI PRASADA RAJU)(నరసాపురం): అధ్యక్షా, మన రాష్ట్రంలో పరిపాలనను సులభతరం చేయడం కోసం 13 జిల్లాలుగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 26 జిల్లాలుగా ప్రభుత్వం ప్రకటించి. జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న నిర్ణయం వల్ల భవిష్యత్తులో పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి అవకాశముంటుంది. నరసాపురం పార్లమెంటు నియోజకవర్గాన్ని పశ్చిమ గోదావరి జిల్లాగా ప్రకటించడం, ఈ జిల్లా ప్రధానకేంద్రంగా భౌగోళికంగా చూసి భీమవరాన్ని ప్రతిపాదించారు. మేము కొంత నిరాశ చెందాము. కానీ, నరసాపురం నియోజకవర్గం బ్రిటీష్ కాలం నుంచి పార్లమెంటు హెడ్‌క్వార్టర్‌గా, రెవెన్యూ డివిజన్ హెడ్‌క్వార్టర్‌గా ఉంది. అక్కడ అనువైన భూములు, అన్ని రకాలుగా కనెక్టివిటీ కలిగిన సముద్ర తీరప్రాంతం కూడా ఉంది. మా ప్రజల మనోభావాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఒక నివేదిక రూపంలో భౌగోళికంగా కాకుండా పరిపాలనా పరంగా చూసి నరసాపురాన్ని జిల్లా హెడ్‌క్వార్టర్‌గా ప్రకటించమని, పరిశీలించమని గతంలో కూడా కోరాము. భవిష్యత్తులో మా జిల్లా ప్రజలందరి మనోభావాలకు అనుగుణంగా మంచి నిర్ణయం తీసుకోవాలని మీద్వారా ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ముదినూరి ప్రసాదరాజు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. ఈ విషయాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాము.

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY)(పాణ్యం): అధ్యక్షా, పాణ్యం నియోజకవర్గానికి సంబంధించిన కర్నూలు టౌన్‌లో ఉన్న 16 వార్డులకు 3రోజులకు ఒకసారి త్రాగునీరు వచ్చే పరిస్థితి ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇంటింటికీ కుళాయి అనే పేరుతో నీటిని చూడకుండానే కనెక్షన్లు ఇవ్వడంతో అక్కడ త్రాగునీటికి చాలా ఇబ్బందికరంగా ఉంది. నీటిని స్టోరేజి చేయడం కోసం అక్కడ ఓవర్ హెడ్ ట్యాంకులను సమకూర్చినట్లయితే ఆ 16 వార్డుల్లో త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి అవకాశముంటుంది.

అధ్యక్షా, ఓర్వకల్లు మండలంలో మల్లికార్జున రిజర్వాయరు కోసం ఇప్పటికే ప్రతిపాదనలు పంపించాము. సుమారు రూ.1200కోట్లతో 15 టిఎంసీల నీటి కోసం రిజర్వాయరును ఏర్పాటు చేయడానికి అక్కడ అవకాశముంది. కర్నూలు టౌన్‌కు త్రాగునీటితో పాటు ఓర్వకల్లు పారిశ్రామిక ప్రాంతానికి కూడా నీటిని సమకూర్చడం కోసం రూ.500కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. రూ.400కోట్లు అదనంగా మంజూరుచేస్తే రూ.1200కోట్లతో మల్లికార్జున రిజర్వాయరు పనులు పూర్తి చేయడానికి అవకాశముంటుంది. ఈ అంశాన్ని పరిశీలించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఓర్వకల్లు మండలానికి సంబంధించి తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన ఘనకార్యాల గురించి కూడా చెప్పవలసిన అవసరముంది. ఓర్వకల్లు విమానాశ్రయానికి సంబంధించి పురిచెర్ల గ్రామంలో సర్వే నంబరు 550 సి, సర్వే నంబరు 386 మొత్తం విస్తీర్ణం 110 ఎకరాల భూమికి కేవలం రెండు ఎకరాల భూమి మాత్రమే మిగిలి, ఈ భూమి అంతా అసైన్‌మెంట్ కమిటీతో సంబంధం లేకుండానే దొంగ పాస్‌బుక్కులు తీసుకొచ్చి ఆనాటి తెలుగుదేశం పార్టీ నాయకులంతా ఈ పట్టాలను వారి సొంత మనుషుల పేర్లపై తీసుకుని వాటిని అమ్ముకున్నారు. అక్కడ నిజమైన పేదలకు అన్యాయం జరిగింది. ఓర్వకల్లు మండలం పరిధిలో ఎపిఐఐసికి భూములిచ్చిన రైతులందరికీ 2004 నుంచి 2009, 2009 నుంచి 2014 వరకూ అసైన్‌మెంట్ కమిటీలో పట్టాలిచ్చారు. కానీ, తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు డబ్బులు ఇవ్వవలసి వస్తుందనే ఉద్దేశంతో ఆనాటి కలెక్టరు మొత్తం 127 మంది రైతులకు 268 ఎకరాలకు పరిహారం ఇవ్వకుండా అన్యాయం చేశారు. ఒకసారి అసైన్‌మెంట్ కమిటీలో ఇస్తే, 3 సంవత్సరాల వరకూ వారి భూమిపై మనకెవ్వరికీ అధికారం ఉండదు. చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో వర్షాలు లేక ఓర్వకల్లు మండలంలో 3 మండలాలను కరవు మండలాలుగా డిక్లేర్ చేశారు. పురిచెర్ల గ్రామంలో అన్యాయం జరిగిన రైతులందరికీ న్యాయం చేయాలని గత 3 సంవత్సరాల నుంచి రెవెన్యూ అధికారులకు, రెవెన్యూ మంత్రి గారికి కూడా లేఖలు ఇచ్చాము. నేటి వరకూ ఎటువంటి చర్యలు చేపట్టలేదు. కచ్చితంగా దీనిపై విచారణ జరిపించి ఎవరైతే దోషులున్నారో, ఎవరైతే అన్యాయంగా డబ్బులు తీసుకున్నారో వారిపై రికవరీ యాక్టు ప్రకారం వారి నుంచి డబ్బులు రాబట్టడానికి, నిజమైన పేద రైతులకు న్యాయం చేయడానికి కచ్చితంగా తగిన చర్యలు తీసుకోవాలని మీద్వారా రెవెన్యూశాఖ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. ఈ విషయాలను సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను.

శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు (SRI VELAGAPALLI VARAPRASAD RAO)(గూడూరు): అధ్యక్షా, ధన్యవాదాలు. గూడూరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని తెలియజేయడానికి నాకు చాలా సంతోషంగా ఉంది. 1950వ సంవత్సరంలో శాటిలైట్ లాంచింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఇండియా అంతా గాలించిన తర్వాత చివరకు ఒక ఐలాండ్ మాదిరిగా బాగుందని శ్రీహరికోటలో ఆ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ దాదాపు 50 గ్రామాలుంటే, ఆ గ్రామాల్లో చాలామంది నిరాశ్రయులు, వెనుకబడిన వారు, దళితులు, ఎస్టీలను నవాబ్‌పేట వంటి ప్రాంతాల్లో పెట్టారు. తప్పనిసరిగా వారికి అన్ని మౌలిక సదుపాయాలు, రహదారులు, త్రాగునీరు కల్పిస్తామని చెప్పాము. అక్కడ పులికాట్ సరస్సు ఉండడం వల్ల దురదృష్టవశాత్తూ కొన్ని అటవీ ఆంక్షలు వారికి విధించారు. గత 70 సంవత్సరాలుగా అటవీ ఆంక్షలు వారికి ఉండడం వల్ల మౌలిక సదుపాయాలు లేక వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని అటవీ శాఖ మంత్రి గారి దృష్టికి కూడా తీసుకెళ్లాము. వారు కూడా ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. అక్కడున్న దాదాపు 30 గ్రామాలను అటవీ ఆంక్షల నుంచి తొలగించినట్లయితే వారికి రహదారులు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు వస్తాయి. ముఖ్యంగా వాకాడు ప్రాంతం, చిట్టమూరు మండలంలో బురడగాలి, కొత్తపాలెం మొదలైన గ్రామాలకు అటవీ ఆంక్షాలు తొలగించవలసిందిగా మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అధ్యక్షా, అక్కడ ముఖద్వారాల వల్ల అక్కడున్న ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖద్వారం వల్ల ఇసుక పూడుకుపోవడం, పులికాట్‌లో నీరు సముద్రం లోకి, సముద్రంలోని నీరు ఇటు రాకపోవడం వల్ల అక్కడ చేపల ఉత్పత్తి కూడా తగ్గిపోవడం వల్ల వారి జీవనోపాధికి చాలా ఇబ్బందిగా ఉంది. కేవలం మత్స్యకారులకు మాత్రమే కాక సూళ్లూరుపేట, గూడూరు, సర్వేపల్లి నియోజకవర్గాల నుంచి దాదాపు లక్షమంది ప్రజలు జీవనోపాధి కోసం ఆధారపడి ఉన్నారు కనుక ఒకసారి ఆ ముఖద్వారాలను ఓపెన్ చేయించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, అక్కడ ఉప్పునీరు ఉండడం వల్ల వ్యవసాయం కూడా బాగా తగ్గింది. అక్కడ ఏ విధమైన పరిశ్రమలు లేవు కనుక పర్యాటక శాఖ కూడా తూపులపాలెం లాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే కొంతమంది జీవనోపాధికి అవకాశముంటుంది. డిస్ట్రిక్ట్ రీఆర్గనైజేషన్ విషయంలో ఎన్నికలకు ముందు చెప్పిన విధంగానే ముఖ్యమంత్రి గారు అమలు చేస్తున్నారు. వారు ఏ నిర్ణయం తీసుకున్నా మేము దానికి కట్టుబడి ఉంటాము. అన్ని పార్టీలు కలిసి తెలుగుదేశం, కాంగ్రెస్, బీజేపీ, కమ్యూనిస్టులంతా కలిసి

అడుగుతున్నారు కనుక తిరుపతికి, గూడూరు దాదాపు 120 కిలోమీటర్లు ఉంది కనుక గూడూరును నెల్లూరు జిల్లాలో ఉంచితే బాగుంటుందని మీద్వారా ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY) (VASU): అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ వెలగపల్లి వరప్రసాద్ రావు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. ఆ విషయాలను ముఖ్యమంత్రి గారికి, సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్తాము.

మ.12.40

డా. జరదొడ్డి సుధాకర్ బాబు(DR. JARADODDI SUDHAKAR BABU)(కోడుమూరు) ః అధ్యక్షా, మాది కర్నూలు జిల్లా, కోడుమూరు నియోజకవర్గం. కోడుమూరు నియోజకవర్గం నుండి గెలుపొందిన వారు ముఖ్యమంత్రులయ్యారు. కోడుమూరు కర్నూలు జిల్లా కేంద్రానికి కేవలం 30 కి.మీ. ల దూరం ఉంది కానీ అభివృద్ధికి నోచుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారు రూ.30 కోట్లు రహదారుల అభివృద్ధికి మంజూరు చేసింది. ఈనాటి ప్రతిపక్ష నాయకులు గతంలో గూడూరు నుండి కొత్తకోట వరకు పాదయాత్ర చేశారు. ఆయన 2014లో ముఖ్యమంత్రిని అయితే కచ్చితంగా రహదారి వేస్తానన్నారు కాని వేయలేదు. జగన్మోహన్ రెడ్డి గారు ఆ రహదారి పూర్తి చేశారు. కోడుమూరు చుట్టూ నీరున్నప్పటికీ దాదాపు 60 సంవత్సరాలుగా కోడుమూరుకు మంచినీటి సౌకర్యం లేదు. ముఖ్యమంత్రి గారు గూడూరు పట్టణానికి రూ.55 కోట్లతో త్రాగునీరిచ్చారు. కోడుమూరులో ఆర్‌టీసీ బస్‌స్టాండ్ గత 40 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉండగా, ఈ ప్రభుత్వం ఆ బస్టాండ్‌ను ఉపయోగం లోకి తెచ్చింది.

భారతదేశంలోనే గుడి లేని ఊరు ఉందంటే అది కర్నూలు జిల్లా, కోడుమూరు నియోజకవర్గంలోని కర్నూలు మండలం, ఎదురూరు గ్రామం అని చెప్పవచ్చు. ఎందుకంటే గుడి కడితే ఒకాయన వాస్తు దోషంతో ప్రజలు చనిపోతారని అంటుంటారు. మన ప్రభుత్వం వచ్చిన తరువాత గుడి నిర్మాణాన్ని తలపెట్టగానే ఆయన కోర్టులో కేసులు వేశారు. కోడుమూరు నియోజకవర్గంలో ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు రహదారులు లేవు. అందుకు గూడూరు గ్రామస్తులు పంచాయితీ ఎన్నికలను బహిష్కరించారు. ఆర్.కె. దుద్యాల, సుంకేసుల గ్రామాలకు రహదారులు లేవు. గత ప్రభుత్వంలో కమిషన్ల కోసం కాంట్రాక్టర్స్‌ను భయపెట్టారు. ఆ విషయాలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లాను.

కోడుమూరు నియోజకవర్గంలో పూసలి కులస్తులు జీవనోపాధి కోసం ఊరూరా తిరుగుతూ సంచార జీవులుగా ఉన్నారు. వారికి తహసీల్దార్లు కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదు, వారంతా ఇబ్బందులు పడుతున్నారు. వారంతా కోడుమూరు పట్టణంలో గత ముప్పై సంవత్సరాలుగా జీవిస్తున్నప్పటికీ వారికి సొంత ఇంటి పట్టాలు లేవు. కాబట్టి వారికి ఇంటి పట్టాలు ఇప్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 2009 వ సంవత్సరంలో రాజశేఖర రెడ్డి గారు జగన్నాథగట్టు గ్రామంలో

సుమారు 10వేల ఇళ్లు నిర్మించారు. కానీ ఆ ఇళ్లు నిరుపయోగంగా ఉన్నాయి, రహదారులు లేవు. గౌరవ గృహనిర్మాణ శాఖ మంత్రి గారు కూడా ఆ గృహాలను సందర్శించారు. కోడుమూరు పట్టణంలో సుమారు ఏడువేల మంది చేనేత కార్మికులున్నారు. వారికి ఒక్కొక్కరికి సెంటున్నర చొప్పున ఇళ్ల పట్టాలు ఇచ్చాము. వారి జీవనోపాధి మగ్గాలు, చేనేత పని కాబట్టి వారికి ఆ స్థలం సరిపోదు. మూడు సెంట్ల ఇంటి స్థలం ఇచ్చినట్లైతే చేనేత మగ్గాలను కూడా ఇంటి వద్దే ఏర్పాటు చేసుకోగలరు. కాబట్టి కోడుమూరు లోని చేనేత కార్మికులకు కనీసం మూడు సెంట్ల స్థలం మంజూరు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇటీవల గోరంట్ల, కొత్తపల్లి బ్రిడ్జ్ శాంక్షన్ చేసినందుకు తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథ రాజు (SRI CHERUKUVADA SRIRANGANADHA RAJU)ః గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను.

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు(SRI SAMBANGI VENKATA CHINA APPALANAIDU)(బొబ్బిలి)ః విజయనగరం జిల్లా లోని బొబ్బిలి చాలా పురాతన మున్సిపాలిటి. గత ప్రభుత్వంలో పనిచేసిన శాసనసభ్యులు బొబ్బిలి ఏరియా ఆసుపత్రిని 30 నుండి 50 పడకలకు మార్చామని మాటలు చెప్పి మోసం చేశారు. చెప్పడమే తప్ప ఇప్పటి వరకు ఎటువంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. సుమారు 60వేల మంది జనాభా కలిగిన బొబ్బిలి మున్సిపాలిటీ ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి గారి దయవలన డివిజినల్ హెడ్ క్వార్టర్ అయింది. రోగుల సంఖ్య రోజు, రోజుకూ పెరుగుతోంది, రోగులకు సరిపడా అకామడేషన్ లేదు. తమ ద్వారా ఆరోగ్య శాఖ మంత్రి గారిని ఒక సారి బొబ్బిలి ఏరియా ఆసుపత్రిని విజిట్ చేయమని కోరాను, సమయాభావం వలన వారు రాలేకపోయారు. ఆసుపత్రి మొదటి అంతస్తు నిర్మించారు, రెండవ అంతస్తుకు కావలసిన నిధులతోపాటు పరిపాలనా అనుమతుల ఇవ్వాలని కోరుతున్నాను.

నియోజకవర్గంలో జమిందారీ పాలన కాలం నాటి పురాతన దేవాలయాలు ఉన్నాయి. అందులో ప్రధానంగా వేణుగోపాలస్వామి, సీతారామ స్వామి దేవాలయాలు ముఖ్యమైనవి. ఆ దేవాలయాలు జమిందారీ తాలూకు వంశ పారంపర్యంగా వస్తోన్న ట్రస్టీల ఆధీనంలోనే ఉన్నాయి. ఆ దేవాలయాలకు సుమారు 1100 ఎకరాల భూమి ఉన్నప్పటికీ స్వామి వారికి ధూప, దీప, నైవేద్య ఖర్చులకు కేవలం భక్తులిచ్చే కానుకలపై ఆధారపడుతున్నారు. దేవునికి కేజీల కొద్దీ బంగారం, వెండి ఉంది. దేవునికి చెందిన బంగారం, వెండి మరియు భూములు అన్యాక్రాంతం అవుతున్నట్లు సమాచారం ఉంది.

ఆ దేవాలయాలపై ఏ ప్రభుత్వంలోనూ దేవాదాయ శాఖ సమీక్షలు జరపలేదు. మా జిల్లాలో గౌరవ మున్సిపల్ శాఖ మంత్రి గారు, దేవాదాయ శాఖ మంత్రిగారు రెవ్యూ చేశారు. ఆ సందర్భంలో అన్యాక్రాంతం కాబడుతున్న దేవుని ఆస్తుల విషయాన్ని ప్రస్తావించాను. దానిపై విచారణకు మంత్రి గారు ఒక కమిటి వేశారు. 1104 ఎకరాల భూమి ఉన్నట్లు తేల్చారు కానీ తుది నివేదికను ప్రభుత్వం దృష్టికి

తీసుకు రాలేదు. సంవత్సరంగడిచినా ఇప్పటి వరకు ప్రభుత్వానికి నివేదిక చేరలేదు, ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. దేవుడు మూగబోయి ఉంటాడు కాబట్టి ఆ ఆస్తులను ప్రభుత్వమే కాపాడాలి. దేవుని ఆస్తులను అన్యాక్రాంతం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేస్తాను.

శ్రీమతి జొన్నలగడ్డ పద్మావతి (SMT. JONNALAGADDA PADMAVATHY) (సింగనమల): అధ్యక్షా, వాల్టా చట్టం క్రింద కొన్నిచోట్ల గ్రామాలలో బోర్ బావుల త్రవ్వకాలు నిషేధించబడ్డాయి. అందులో భాగంగానే వైఎస్ఆర్ జలకళ క్రింద వేసే బోర్లును కూడా 2020–21లో నిషేధించారు. నా నియోజకవర్గంలోని ఎల్లలూరి మండలంలో 09 గ్రామాలు, పుట్లూరు మండలం పరిధిలో 07 గ్రామాల చొప్పున, అనంతపురం జిల్లాలో మొత్తం 131 గ్రామాలు, రాష్ట్ర వ్యాప్తంగా 385 గ్రామాలు ఈ చట్టం క్రింద నిషేధింప బడ్డాయి. తగినంత నీరులేని సాగుబడి అంత లాభదాయకం కాదు. కాని రైతుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే సందర్భంలో ఉన్న నిబంధనల ప్రకారం కనీసం 03 ఎకరాల మెట్ట భూమి, 10 ఎకరాల మాగాణి భూమి ఉండాలన్న నిబంధనలు పెట్టారు. వాల్టా చట్టం కారణంగా ఎలాగూ వ్యవసాయమే జరగట్లేదు కాబట్టి వీళ్లకైనా వెసులుబాటు కల్పించి వాల్టా చట్టానికి మినహాయింపు ఇచ్చి బోర్లు వేసుకునేందుకు అవకాశం కల్పించాలని మీ ద్వారా సంబంధిత మంత్రి గారికి విన్నవించుకుంటున్నాను. అతి తక్కువ నీటి వాడకంతో పంటల సాగుబడి చేస్తున్న రైతులకు కూడా ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరుతున్నాను.

మ.12.50

ఎక్కువ నీటి వినియోగం ఉండే ప్రతి ఒక్క ఫార్మింగ్ క్రాప్‌కు ఇప్పుడు మనం ఏవిధంగా ప్రోత్సాహకాలు ఇస్తున్నామో, అటువంటి వాటికే కాకుండా ఇప్పుడు మనకు ఎలాగూ మిల్లెట్స్ బోర్డును కూడా తీసుకొస్తామని చెప్పారు. అది త్వరితగతిన కార్యాచరణలోకి రావాలని కోరుతున్నాను. అటువంటిది వస్తే మా అనంతపురం జిల్లా రైతులకు బాగా ఉపయోగపడుతుంది. మిల్లెట్స్‌ను ఎంకరేజ్ చేస్తే ఆరోగ్యానికి కూడా మంచిది.

అలాగే, యానిమల్ హాస్టల్ అని ఇంటి ముందు చాలా చిన్న చిన్న స్థలాలు ఉంటాయి. వాళ్ల ఇంటి ముందు ఆవులను, గేదెలను తెచ్చి పెట్టుకునే పరిస్థితి. ఇలాంటి వాళ్లందర్నీ ఒక గ్రూపుగా చేసి యానిమల్ హాస్టల్ అని కేంద్ర ప్రభుత్వ స్కీమ్‌ను ఇంకా మనం మెరుగుపరిచి, ప్రతి గ్రామంలో యానిమల్ హాస్టల్ పథకాన్ని తీసుకొచ్చినట్లయితే చిన్న చిన్న ఇళ్లు ఉన్న వారంతా ఒక్కొక్క ఆవును, ఒక్కొక్క జీవాన్ని తీసుకెళ్లి ఒకే ప్లేసులో పెట్టుకొని యానిమల్ హాస్టల్‌ను రన్ చేయడానికి వీలవుతుంది.

అలాగే జగన్మోహన్ రెడ్డిగారు క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కింద సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లను మంగళగిరి, తాడేపల్లి, కర్నూలు, మాచర్లలో ఏర్పాటు చేస్తున్నారు. అట్లాంటివి మా అనంతపురం జిల్లా, సింగనమల నియోజకవర్గంలో కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే అనంతపురం పట్టణం నుంచి వచ్చే సీవరేజ్ వాటర్ అంతా ట్రీట్‌మెంట్ చేయకుండా నేరుగా చిక్కబడియా, బుక్కరాయల చెరువుల్లో కలిసిపోయి డ్రెయినేజ్ వాటర్‌తో నిండిపోతున్నాయి. ఈ చెరువుల నీళ్లు తాగేందుకు కూడా వాడుకుంటాము. దీనివల్ల కొంచెం ఇబ్బంది పడుతున్నాము. మా సింగనమల నియోజకవర్గాన్ని కూడా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్)లో యాడ్ చేయాలని కోరుతున్నాము.

అలాగే, మనకు హెల్త్ ఎమర్జెన్సీ వచ్చినప్పుడు స్కూల్స్‌ను మూసేశాము. హెల్త్‌కు మన ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఇటీవల రుజుతా దివేకర్‌గారు ఒక చిన్న ట్వీట్ చేశారు. "Only in India, actors and cricketers can endorse colas, chips, chocolates etc and know that their audience or followers are going to applaud and enjoy the ad. The rich get richer, the poor get junk. That's what happens when there's no regulation on marketing junk".

జంక్ మార్కెటింగ్ మీద ఒక రెగ్యులేషన్‌ను మన ప్రభుత్వం తీసుకురావాలని హెల్త్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను. Farmer does not have any say. వాళ్లు వచ్చి వాళ్ల ప్రోడక్ట్‌ను ఎండార్స్ చేసుకోలేరు. కాబట్టి మనం వారికి వాయిస్‌గా నిలబడాలని కోరుకుంటూ, ఈ జంక్ మార్కెటింగ్ మీద కూడా మానిటర్ చేయాలని కోరుతున్నాను. ఆరోగ్యం అన్నది మనం తినే ఫుడ్ నుంచే వస్తుంది కాబట్టి దీనిని కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియజేస్తాను.

శ్రీ తలారి వెంకట్రావు (SRI TALARI VENKAT RAO) (గోపాలపురం): ధన్యవాదాలు అధ్యక్షా. గోపాలపురం నియోజకవర్గంలో చాలా గ్రామ పంచాయతీల్లో పర్మిషన్లు లేకుండా అపార్ట్‌మెంట్లు కట్టారు. ఈ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం చాలా ఉన్నాయి. గ్రామ పంచాయతీల్లో జీరో ప్లస్ 1, 2కు అనుమతి ఉంటుంది. కానీ, జీరో ప్లస్ నుంచి నాల్గవ అంతస్తు వరకూ గత ప్రభుత్వంలో కట్టిన వాటిని ఇవాళ పడగొడతామని అధికారులు వాళ్లకు నోటీసులు ఇవ్వడంతో ప్రజలంతా కంగారు పడుతున్నారు. అదే విధంగా మునిసిపాలిటీలో అయితే unauthorized buildings అన్నింటికీ, Building Penalization Scheme ద్వారా అడ్మిట్ చేయడానికి అవకాశం ఉంది. అదే విధంగా పంచాయతీలకు కూడా చేయమని కోరుతున్నాము.

అదే విధంగా గోపాలపురం నియోజకవర్గంలో నల్లజెర్ల మండలం, దూబచెర్ల, ముసిలికుంట, పుల్లలపాడు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్కు పెట్టేందుకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం 550 ఎకరాలను హోల్డ్ చేసింది. ఆ పార్క్ వల్ల ఆ రోజుల్లో సుమారు 150ఎకరాలల్లో ఎస్సీ, బీసీ రైతులు

ధర్నాలు చేశారు. అప్పుడు మన జగన్మోహన్ రెడ్డిగారు పాదయాత్రకు వచ్చినప్పుడు ఇక్కడ ఏ పార్కు చేయరు, మీకు న్యాయం చేస్తానని ఆ రోజుల్లోనే చెప్పారు. ఆ భూములన్నీ ఇవాళ హోల్డ్‌లో ఉన్నాయి. ఆ హోల్డ్ తీసి వాళ్లకు రైతు భరోసా, అదే విధంగా దానిని అమ్ముకోడానికి, అమ్మాయిల పెళ్లిళ్లకు కట్నాలు ఇచ్చేందుకు ఉపయోగపడే విధంగా ఆ భూములు ఇప్పించాలని కోరుతున్నాము.

అదే విధంగా మా గోపాలపురం నియోజకవర్గంలో ఇప్పటివరకూ ఒక్క ఇల్లు కూడా మాకు ఇవ్వలేదు. మంత్రివర్యులు రంగనాథరాజు గారికి కూడా చెప్పాము. ఎందుకంటే ఇటు ఏలూరు అర్బన్‌కు, అటు రాజమహేంద్రవరం అర్బన్‌కు మధ్యలో ఉండడం వలన మాకు ఇళ్లు ఇవ్వలేదు. ఆ ఇళ్లను కూడా ఇప్పించాల్సిందిగా కోరుతున్నాము.

అంతేగాకుండా గోపాలపురం నియోజకవర్గం, గోపాలపురం మండలం, దేవరపల్లె మండలాల్లో అకాల వర్షాలు వచ్చినప్పుడు సుమారు 5,000ఎకరాల పంట ముంపుకు గురవుతుంది. వ్యవసాయ శాఖ వారు సంవత్సరానికి రెండు, మూడు కోట్లు నష్ట పరిహారం ఇస్తున్నారు. అంటే నష్ట పరిహారం ఇవ్వకుండా, అక్కడ వాళ్లకు కువ్వాడ కాలువ ఉంది. ఆ కువ్వాడ కాలువలో వేసవి వచ్చినప్పుడు పూడికను తీసి నీళ్లు ముందుకు వెళ్లే విధంగా చేస్తే బాగుంటుంది.

అదే విధంగా మా నియోజకవర్గంలో బీసీ రెసిడెన్షియల్ స్కూల్ శాంక్షన్ అయింది. దానిని అద్దె భవనంలో నడుపుతున్నారు. దానికి కూడా శాశ్వత భవనం ఏర్పాటుచేయాలని కోరుతున్నాను.

గతంలో ఎస్సీ హాస్టల్స్ చాలా మూతపడిపోయాయి. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు వచ్చిన తరవాత ఆ హాస్టల్స్‌ను కొన్ని ఓపెన్ చేశారు. మిగతావి కూడా ఓపెన్ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా మా నియోజకవర్గంలో టొబాకో ఎక్కువగా పండుతుంది. ముఖ్యమంత్రిగారు లాస్ట్‌టైం వచ్చి టొబాకోను మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ఏర్పాటుచేస్తానని చెప్పారు. ఈ నెల 28వ తేదీ తరవాత కొనుగోలు ప్రారంభమవుతుంది. 4000బ్యారెల్స్ ఉన్నాయి. వాటిని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో ఫైర్ స్టేషన్ లేదు. ఫైర్ స్టేషన్ కావాలని గత 25సంవత్సరాల నుంచి మా నియోజకవర్గ ప్రజల కోరిక. ఫైర్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిగారికి మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియజేస్తాను.

ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే) (SRI ALLA RAMAKRISHNA REDDY (RK)) (మంగళగిరి): ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు అమరావతిని శాసన

రాజధానిగా చేసిన తరవాత, గత శాసనసభా సమావేశాల సమయంలో ఇదే జీరో అవర్‌లో అడిగాను. ఆ రోజున గౌరవ సభాపతి కూడా హామీతోపాటు ఒక మాట చెప్పారు. విషయం ఏంటంటే, “సుమారు 175ఎమ్మెల్యేలం, 50మంది ఎమ్మెల్సీలము. అంటే, 225మంది సభ్యులం శాసనసభ సమావేశాలకు వస్తున్నాము. మన పిఎస్‌ఓలు, అంటే గన్‌మెన్లు, డ్రైవర్లు వీళ్లంతా బయట ఇదే శాసనసభ ముందు ఎండలో విధులను నిర్వర్తిసున్నారు. శాసనసభ నిర్వహించేటప్పుడు ఈ సమావేశాలకు ప్రత్యేకంగా నియమించబడ్డ పీసీలు, ఇతర పోలీసు అధికారులు, అదే విధంగా ఉమెన్ పీసీలకు కానివ్వండి, కనీసం వారికి మినిమం టాయిలెట్ సదుపాయం కూడా లేదు. ఇంత ఎండలో ఇప్పుడే 38 డిగ్రీల టెంపరేచర్ ఉన్నప్పుడు వాళ్లు ఎక్కడ నిలబడుతున్నారు? కనీసం వాళ్లు భోజనం చేయడం కానివ్వండి, నాచురల్ కాల్‌కు వెళ్లడం కానివ్వండి, మినిమం ఫెసిలిటీస్ కూడా వారికి మనం కల్పించ లేకపోతున్నాము సర్ ” అని ఆ రోజు నేను అడిగితే, వెంటనే కనీసం ఒక షెడ్ అయినా వేద్దాం అని స్పీకర్ గారు చెప్పారు. వాళ్లు భోజనం చేయడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. వాళ్ల కోసం కచ్చితంగా షెడ్ నిర్మాణం కానివ్వండి, లేదా ఒక భవన నిర్మాణం కానివ్వండి, ఇవాళ ఎండ వస్తే ఎక్కడో ఒక చోట ఏ చెట్టు నీడ కిందకో వెళ్తున్నారు. ఇక్కడ పెద్ద చెట్లు కూడా లేవు. రేపు వర్షాకాల సమావేశాల్లో వర్షం పడితే వాళ్లు ఎక్కడ ఉండాలనేది ఆలోచన చేసి, కనీసం వచ్చే సమావేశాల సమయానికైనా సరే, మంత్రివర్యులు మన సమస్యలన్నీ నోట్ చేసుకుంటున్నారు, ఈ సమస్యను కూడా నోట్ చేసుకుని కచ్చితంగా వాళ్ల కోసం ఆ భవన నిర్మాణాలు కాని, షెడ్ నిర్మాణం కాని ఏర్పాటుచేసి, మన రక్షణ కోసం విధులు నిర్వర్తిసున్న పిఎస్‌ఓలకు, మన వాహనాలను నడిపే డ్రైవర్లకు మినిమమ్ వసతిని ఏర్పాటు చేయవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిత్వ శాఖకు తెలియజేసి తప్పకుండా చర్యలు చేపడతాము.

మ 1.00

శ్రీ జ్యోతుల చంటిబాబు (SRI JYOTHULA CHANTI BABU)(జగ్గంపేట): జగ్గంపేట నియోజకవర్గంలో పోలవరం కాలువ, అదే విధంగా పుష్కర కాలువకు సంబంధించి భూసేకరణ జరిగింది సార్. రైతాంగం దగ్గర నుంచి తీసుకున్న భూముల విషయానికి వస్తే, ఒక రైతుకు 4 ఎకరాలు ఉంటే, అందులో నుంచి భూసేకరణ నిమిత్తం ఒక ఎకరమో ఒకటిన్నర ఎకరమో తీసుకుంటే, మిగిలిన భూమికి సబ్ డివిజన్ చేయకపోవడం వల్ల ఆ రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సమగ్ర సర్వే చేసి, ఆ భూముల్ని సబ్ డివిజన్ చెయ్యడం వల్ల, వారు ఆ మిగిలిన భూములను కుదువ పెట్టుకోడానికో, మరో రకంగానో వారికి ఉపయోగపడుతుందని మీ ద్వారా సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నాను.

అదే విధంగా పోలవరం స్పాయిల్ బాంక్ మీద, గండేపిల్లి మండలంలో జగనన్న ఇళ్ళని చెప్పి, ఆ స్పాయిల్ బాంక్‌ను గతంలో ఇచ్చారు. మళ్ళీ అవి ఇరిగేషన్ భూములు, జగనన్న కాలనీలకు ఇవ్వడానికి కుదరదు, టెక్నికల్‌గా ఏదో ఇబ్బంది ఉంది అని ఆపేశారు. సుమారు 7, 8 గ్రామాలకు సంబంధించిన ఇళ్ళ పట్టాలు ఏవైతే ఉన్నాయో, ఆ గ్రామాలలో భూ సేకరణకు అనుమతి ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా గోకవరం మండలం పరీవాహక ప్రాంతాల్లో గిరిజనులుంటారు. కానీ మాది ప్లెయిన్ ఏరియా. ఏజన్సీ ఏరియాల్లో ఉండే గిరిజనులకు, ప్లెయిన్ ఏరియాల్లో ఉండే గిరిజనులకు చట్టాలలో తేడాలుండటం వల్ల, జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న గిరిజనులు కొన్ని కొండ పోడు భూములు బాగుచేసుకున్నారు. వారికి కుల ధృవీకరణ పత్రాలు, అదే విధంగా కొండపోడు భూముల పట్టాలు ఇప్పించవలసినదిగా కోరుతున్నాను.

గోపవరం మండలం అనేది కాకినాడ పార్లమెంటు పరిధిలో ఉంది. ప్రతి పార్లమెంటును ఒక జిల్లాగా ప్రకటించే పరిస్థితి ఉంది కాబట్టి ఈ గోపవరానికి కాకినాడ హెడ్‌క్వార్టర్ సుమారుగా 75 కిలోమీటర్లు దూరంగా ఉంది. ఈ గోపవరం రాజమండ్రికి సమీపంగా ఉంది, అదే విధంగా భౌగోళికంగా గానీ, వారి అలవాట్లను చూసుకున్నా గానీ ఈ గోపవరాన్ని రాజమండ్రి జిల్లాలో చేర్చవలసినదిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

పుష్కర ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్న తాళ్ళూరి లిఫ్ట్ పైప్‌లైను మెయింటెనెన్స్‌కు వచ్చింది. అక్కడ సుమారుగా రెండు వరసల పైపు లైను వేస్తే తప్ప, అక్కడున్న రైతుల పొలాలకు నీళ్ళు సరిగా అందే పరిస్థితి లేదు. ఈ విషయం సంబంధిత మంత్రివర్యులను సంప్రదించినా కూడా ఎందుచేతనో తెలియదు గానీ కొంచెం అలసత్వం ఉంది. రెండు పైపు లైనులు కాకపోయినా, కనీస ఒక పైపు లైను వేయడానికైనా అనుమతి ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

అదే విధంగా జగ్గంపేట నియోజకవర్గం అనేది మెట్ట ప్రాంతం సార్. పంట పొలాలకు పుంత రోడ్డు అనేది ఇక్కడ ఎక్కువ అవసరం ఉంటుంది. మొన్న మంత్రివర్యులతో కూడా మాట్లాడాను. ఎన్ఆర్‌జియస్ ద్వారానో, మార్కెటింగ్ శాఖ ద్వారానో ఈ పుంత రోడ్లను వేయడం వల్ల, రైతులకు మనం మేలు చేసిన వాళ్ళం అవుతామని తెలియచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియపరుస్తాను.

శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి(SRI RAMIREDDY PRATAP KUMAR REDDY)(కావలి): ధన్యవాదాలు అధ్యక్షా. ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో ఆసుపత్రులకు సంబంధించి దాదాపు రూ. 25 కోట్లు మన ముఖ్యమంత్రిగారు మంజూరు చేయడం జరిగింది. ఆ

పనులన్నీ దాదాపుగా పూర్తవుతున్నాయి. అక్కడ అన్ని సౌకర్యాలు ఉన్నాయి, కానీ సరైన డాక్టర్లు లేరు. మంత్రిగారు కూడా ఇక్కడే ఉన్నారు కాబట్టి ఆసుపత్రులకు తగిన సిబ్బందిని ఇవ్వాల్సిందిగా కోరుతున్నాము. అలాగే, డయాలసిస్ సెంటర్ మాకు చాలా అవసరం, డయాలసిస్ కోసం నెల్లూరు వరకు వెళ్ళాల్సి వస్తోంది. కాబట్టి వీలైనంత త్వరగా డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

అదే విధంగా అభివృద్ధికి సంబంధించి, ఆర్టీసీ బస్టాండ్ ఉంది. అది ఎవరూ ఉపయోగించడం లేదు, బస్సులు కూడా అక్కడ పెట్టడం లేదు, అన్ని బస్సులు కూడా రోడ్ల మీదే నిలుపుతున్నారు. అక్కడ సరైన సదుపాయాలు లేక, రోడ్లు కూడా సరిగా లేక ఆగిపోయి ఉన్నాయి. ఆ బస్టాండును అభివృద్ధి చేస్తే, బస్సులన్నీ కూడా అక్కడ ఆపడానికి అవకాశం ఉంటుంది, అలాగే ఈ రోడ్డు కూడా మాకు ఉపయోగపడుతుంది. అలాగే కావలి బస్టాండ్‌లో రద్దీ ఎక్కువయ్యింది. ఎందుకంటే చాలా మంది గ్రామాల నుంచి కావలికి వస్తూ ఉంటారు. అక్కడ టాయిలెట్లు చాలా దీన పరిస్థితిలో ఉన్నాయి. కాబట్టి అక్కడ టాయిలెట్లను అభివృద్ధి చేయాలి.

కావలి నియోజకవర్గపు మరొక ముఖ్యమైన సమస్య, గతంలో వరదలు వచ్చినప్పుడు, ఆత్మకూరు మరియు ఉదయగిరి దగ్గర ఉన్న వరద నీరు మొత్తం కావలి మీదుగా వచ్చే పరిస్థితి. ఆ వరద నీరు పెన్నా నదికి కూడా వెళ్ళే పరిస్థితి లేదు, ఇటే వస్తుంది. కాబట్టి కావలిలో ఒక ప్రదేశంలో చిప్ప వాగు అని ఉంది దాని ద్వారానే పోవాల్సిన పరిస్థితి. దానికి సరియైన బండ్స్ అన్నీ లేనందువల్ల, వరదలు వచ్చినప్పుడు ఆ ప్రాంతంలో వరద నీరు హైవే మీద నుంచి కూడా పోయే పరిస్థితి అధ్యక్షా. వరదలు వచ్చినప్పుడు దాదాపు 20 అడుగుల లోతు నీళ్ళు ఉంటాయి. కాబట్టి దానికి బండ్స్ పటిష్టం చేస్తే బాగుంటుంది, ఈ విషయం గతంలో సిఎమ్ గారికి కూడా తెలియచేశాము.

అదే విధంగా, కావలి దాదాపు లక్షన్నర జనాభా ఉండే ప్రదేశం. అక్కడ మార్కెట్ అనేది లేదు. పావు ఎకరంలో చిన్న మార్కెట్ ఉంటే దాన్ని కూడా కూల్చేశారు. మళ్ళీ కట్టాలన్నా కూడా ఆ స్థలం సరిపోదు. ఆర్టీసీ బస్టాండుకి సంబంధించి ఒక ఎకరా భూమి ఉంది. అది కనుక మార్కెట్‌కు ఇస్తే, టౌన్‌కు సెంటర్లో ఉంటుంది కాబట్టి అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. కావలిలో దాదాపు 5 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి, చాలా మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. ఈ రోజు రామాయపట్నం పోర్టు, ఎయిర్‌పోర్టు వస్తోంది. రామాయపట్నం సముద్ర తీరాన్ని ఆనుకుని 6,500 ఎకరాల స్థలం ఉంది, అందులో 5,000 ఎకరాలు ప్రభుత్వ స్థలం, 1500 ఎకరాలు ప్రైవేటు స్థలం. అక్కడ ఇండస్ట్రియల్ హబ్ కట్టాలని మేము సిఎమ్ గారిని కూడా అడిగాము. దాని గురించి సీఎమ్ గారు వీలైనంత త్వరగా చర్యలు తీసుకుని, మాకు అనుమతి ఇస్తే, అక్కడ ఇండస్ట్రియల్ హబ్ వస్తే, చాలా మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంటుంది. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాము. దానికి సంబంధిత పూర్తి వివరాలు తీసుకునే చర్యలు నేను గౌరవ సభ్యులకు తెలియచేస్తాను.

శ్రీ కుందూరు నాగార్జునరెడ్డి (SRI KUNDURU NAGARJUNA REDDY)(మార్కాపురం): ధన్యవాదాలు అధ్యక్షా. ముందుగా మార్కాపురం నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. ఈ విషయం ప్రతి నియోజకవర్గానికి, రాష్ట్రానికి, దేశానికి సంబంధించిన విషయం. సమాచారం ప్రజలకు చేరవేయడానికి రకరకాల మాధ్యమాలున్నాయి. సమాచారం తొందరగా చేరవేయడానికి వార్తాపత్రికలు, టీవీ, ఇంటర్నెట్, ఫోన్ కాల్స్, ఎస్సెమ్మెస్ ఈ మాధ్యమాలన్నింటినీ ఉపయోగిస్తుంటారు. కానీ వీటిల్లో ఎన్నో పొరపాట్లు, సమస్యలు. తప్పుడు సమాచారం తోటి చాలా మంది మోసపోతుంటారు. గోల్డ్ స్కీమ్ ఫ్రాడ్స్, హెల్త్ స్కీమ్ ఫ్రాడ్స్, కాలేజ్ అడ్మిషన్ ఫ్రాడ్స్, జాబ్ స్కామ్స్, చిట్‌ఫండ్ ఫ్రాడ్స్, లేదా అగ్రికల్చర్ ఇన్స్యూరెన్స్ ఫ్రాడ్స్, వీటన్నిటిలో ఎస్సెమ్మెస్ ఫ్రాడ్స్, ఫోన్ కాల్ ఫ్రాడ్స్ ఉన్నాయి. అధ్యక్షా, గత పది సంవత్సరాలలో వీటికి సంబంధించి లిస్టును పోలీసు డిపార్ట్‌మెంటు నుంచి తీసుకుంటే కేవలం 3,686 కేసులు మాత్రమే నమోదయ్యాయి. ఇలా మోసపోయిన వారిలో కేవలం 5-10% మాత్రమే పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి కేసులు నమోదు చేస్తున్నారు. మిగిలిన 95%, మనం మోసపోయాంలే, సరే వదిలేద్దాం అనే రీతిలో ఉన్నారు. దీనికి ఉదాహరణ మా మార్కాపురం నియోజకవర్గం పొదిలిలో జరిగింది. ఢిల్లీ నుంచి ఫోన్ కాల్ ద్వారా ట్రాప్ చేసి, వారి దగ్గర నుంచి దాదాపు రూ.14 లక్షలు తీసుకోవడం జరిగింది. దాని తరువాత పోలీస్ డిపార్ట్‌మెంటులో కేసు రిజిస్టర్ చేస్తే, ఎస్‌పి, డిఎస్‌పి, సిఐ గారు రెండు, మూడు నెలల్లో ఢిల్లీలో ముగ్గురుని పట్టుకున్నారు. వాళ్ళల్లో ఒకరు నైజీరియన్, ఇద్దరు ఇండియన్స్. వాళ్ళ ముగ్గురినీ కస్టడీలోకి తీసుకుని, ఒక సంవత్సరం తరువాత వారిని శిక్షించారు. కాకపోతే, దీంట్లో రూ.14 లక్షలు పోగొట్టుకున్న వ్యక్తికి న్యాయం జరగలేదు. ఇటువంటి స్టోరీలు, కథనాలు మనం చూస్తే ఎంతో మంది దేశంలో ఈ విధంగా మోసపోతున్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి, హోం డిపార్ట్‌మెంటు నుంచి సమాచారం సేకరిస్తే, ఫ్రాడ్ జరిగిన తరువాత, ఒక ఫోన్ నంబరు ఇస్తారు లేదా పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి సబ్మిట్ చేసుకోమంటారు.

మ.1.10

సమస్య ఉత్పన్నమయిన తరవాత మాత్రమే మనం పోలీసు స్టేషన్‌లో కంప్లైంట్ చేస్తాం. నేను మీ ద్వారా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరేది దిశా యాక్ట్ ఏ విధంగా అయితే first of its kind ఆలోచన చేసి మొదలు పెట్టారో, ఆ విధంగా preventive mechanism ఆలోచన చేసి ఇటువంటి frauds, వీళ్లు ఏవిధంగా ఉన్నారంటే న్యూస్ పేపర్లలో, టీవీల్లో ప్రకటనలు ఇస్తారు. ఇదిగో ఫలానా జాబ్‌కి మమ్మల్ని కాంటాక్ట్ చేయండి అని ఇస్తారు. లేకపోతే ఫలానా చిట్‌ఫండ్‌కి మమ్మల్ని కాంటాక్ట్ అవ్వండి. ఫలానా

కాలేజీ అడ్మిషన్‌కి కాంటాక్ట్ అవ్వమని ప్రకటనలు ఇస్తారు. కానీ అక్కడికి వెళ్లిన తరవాత ప్రజలు కొన్ని లక్షల రూపాయలు చెల్లించి మోసపోతారు. రాష్ట్రంలోని జిల్లాల్లో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసి, ఎటువంటి ప్రకటన వచ్చినా, ఎటువంటి ప్రతిపాదన వచ్చినా ఫేస్‌బుక్‌లోగానీ, ఇతర నంబర్ల నుంచి ఎస్ఎమ్ఎస్ వచ్చినా, పోలీసు డిపార్ట్‌మెంట్‌కు ఫోను చేసి నాకు వచ్చిన మెసేజ్ కరెక్ట్ మెసేజేనా అని check చేసుకోవడానికి ఒక వ్యవస్థ ఉంటే చాలా బాగుంటుంది. ప్రతి ఒక్క మెసేజ్ పోలీసు డిపార్ట్‌మెంట్‌కి తెలియనవసరం లేదు. వాళ్లు ఫోన్ కాల్ రిసీవ్ చేసుకున్న 48 గంటల తరవాత కాల్ బ్యాక్ చేసి, ఇది తప్పుడు సమాచారం అని చెప్పగలిగితే బాగుంటుంది. Frauds ఆఫీసు పెట్టినా, అక్కడ దగ్గరలో ఉన్న పోలీసు డిపార్ట్‌మెంట్ నుంచి fraudsకి ఫోను కాల్ వెళ్లినా లేదా పోలీసు స్టేషన్‌కు వెళ్లినా, వాళ్లు వెంటనే మకాం మార్చేస్తారు. ఆ ఏరియాలో ఉండే వాళ్లు ఎంతో మంది మోసపోతారు. అందుకని జిల్లాల్లో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

రెండవ అంశం. ప్రతి రోజూ మనం పేపరులో ఎన్నో తప్పుడు వార్తలు చూస్తున్నాం. ఆ తప్పుడు వార్తలు ప్రభుత్వాన్ని టార్గెట్ చేయడం, వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం, లేదా పూర్తిగా పార్టీని టార్గెట్ చేయడం ఇంకా వీలైతే క్యారెక్టర్ assassinate చేయడానికి టార్గెట్ చేస్తుంటారు. ఇటువంటి అధికారం ఎవరిచ్చారు? ప్రతి ఒక్కరికీ స్వేచ్ఛ అవసరం, స్వేచ్ఛగా మాట్లాడటం అవసరం, ఆ స్వేచ్ఛతో కథనాలు రాయడం అవసరం, కాకపోతే ఏదైతే స్వేచ్ఛ ఉందో దానిని అవతలి వాళ్లను పూర్తిగా ఇబ్బంది పెట్టే విధంగా మనం కథనాలు రాయడానికి లేదు. సొంత ఆలోచనల్తో ఏ విధమైన నిజాలు లేకుండా ఏవిధమైన authenticated information లేకుండా మెయిన్ పేపర్లలో వేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు మరియు మంత్రివర్యులు ఆలోచన చేసి దీనికి ఒక కమిటీ వేయాలని కోరుకుంటున్నాను. దేశంలో ఒక కొత్త విధానంలో ఆలోచన చేసి దీనికి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పెట్టి, facts and authenticated messages అయితే మెయిన్ పేపర్‌లో వచ్చేటట్టు, మిగతాది ఏదైతే సొంత కథనాలు, సొంత ఆలోచనలు ఉన్నాయో, వాటికి లోపల గాసిప్స్ పేజీ కానీ, రూమర్స్ పేజీ కానీ పెట్టగలిగితే చాలా బాగుంటుంది. ప్రతి ఒక్కరూ దీని మీద ఆలోచన చేసి, హౌస్‌లో కొత్త డిస్కషన్ తీసుకొచ్చి ఒక్క పేపర్‌కే కాదు, ప్రతి ఒక్క న్యూస్ ఛానల్ కూడా unnecessary information, unauthenticated information, rumors related information ఉందో అది మెయిన్ పేజీ, మెయిన్ కథనాలు కాకుండా గాసిప్స్, రూమర్స్ పేజీ ఒకటి క్రియేట్ చేస్తే బాగుంటుంది. మెయిన్ పేపర్‌లో కార్టూన్స్ అని దాదాపు 50సంవత్సరాల నుంచి చూస్తున్నాం. అది ఫన్నీ ఐటెమ్ కింద తీసుకుంటాం. దీనిని కూడా ఫన్నీ ఐటెమ్ కింద తీసుకొని ఒక్కసారి tea time ని tea break అంటారు. ఆ tea లో ఫస్ట్ లెటర్ t తో టీవీ–5, e లెటర్‌తో ఈనాడు , a లెటర్‌తో ఆంధ్రజ్యోతి కింద కన్సిడర్ చేసి tea break, tea time, ఫన్ ఐటెమ్ కింద, గాసిప్స్ పేజీ కింద, రూమర్స్ పేజీ కింద పెట్టగలిగితే చాలా బాగుంటుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER) : ప్లీజ్ కంక్లూడ్ .

శ్రీ కుందూరు నాగార్జునరెడ్డి (SRI KUNDURU NAGARJUNA REDDY): ఇంకొక విషయం. మా ముఖ్యమంత్రివర్యులు పాలనా వికేంద్రీకరణలో భాగంగా దాదాపు ఎన్నో సచివాలయాలు ఏర్పరిచారు. దానితోపాటు ఇప్పుడు 26 జిల్లాలు ప్రకటించబోతున్నారు. మార్కాపురం డివిజన్ ప్రాంతం మొత్తం వెనకబడిన ప్రాంతం. జిల్లా ప్రతిపాదన కూడా మార్కాపురం తరఫున ఉంది. అది ఒకసారి పరిగణనలోకి తీసుకొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) : గౌరవ సభ్యులు అనేక విషయాలు చెప్పారు. సంబంధిత మంత్రివర్యుల దృష్టికి తీసుకువెళ్లి కచ్చితంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం.

MR.DEPUTY SPEAKER: The House is adjourned for lunch.

(The House then adjourned at 1.15pm)

మ.2.10

(The House Re-assembled at 02.13 P.M. with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: Paper included in the agenda is deemed to have been laid on the Table of the House.

PAPER LAID :

"A copy of the Annual Report of Andhra Pradesh Power Development Company Limited for the Year 2020-2021, as required under section 394 (2) of the Companies Act, 2013."

MR.SPEAKER: Now, let us take up Government Bills.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH OFFICIAL LANGUAGES (AMENDMENT) BILL, 2022.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minorities Welfare) on behalf of the Minister for Tourism, Culture and Youth Advancement, to move the motion for leave to introduce the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER (MINORITIES WELFARE): Sir, on behalf of the Minister for Tourism, Culture and Youth Advancement, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minorities Welfare) on behalf of the Minister for Tourism, Culture and Youth Advancement, to move the motion for taking into consideration the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER (MINORITIES WELFARE): Sir, on behalf of the Minister for Tourism, Culture and Youth Advancement, I beg to move:

"That the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి(SRI AMZATH BASHA SHAIK BEPARI)ః అధ్యక్షా, ఉర్దూ భాష ఒక మతానికి సంబంధించినది కాదు. ఇండో–ఆసియన్ సంస్కృతుల కలయిక నుండి పుట్టిన హిందీ భాషకు పర్యాయ భాషగా ఉర్దూ అని చెప్పవచ్చు. ఉచ్చారణకు హిందీ భాష పోలిక ఉంటే, లిపి పార్సీ మరియు అరబిక్ స్టైల్‌లో ఉంటుంది. అలాగే అరబిక్ మరియు పార్సీకి సంబంధించిన ఎన్నో పదాలు ఉర్దూ భాషలో మిళితమై ఉన్నాయి. ఇది ఒక నిఖార్సైన భారతీయ భాష. ఈ భాషకు మాతృక ఖరిభోళి లేదా హిందుస్థానీ అంటారు. 12,13వ శతాబ్ధంలో ప్రముఖ కవి అమీర్ ఖుస్రో ఉర్దూ భాషలో మొదటి కవిగా చెప్పవచ్చు. ఆయన తన జానపదాలు, కవితలకు వాడిన భాషకు హిందీగా నామకరణం చేశారు. 17వ శతాబ్దంలో తొలిసారి గులామ్ నబీ మద్‌నీ ఒక కవి హిందీ భాషను ఉర్దూ భాషగా నామకరణం చేశారు. భారత స్వాతంత్ర్య సమరంలో భారతీయులలో దేశభక్తిని పెంపొందించడంలో ఉర్దూ భాష కీలక పాత్ర పోషించిందని చెప్పుకోవచ్చు. స్వయాన స్వతంత్ర భారత తొలి విద్యాశాఖ మాత్యులు మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారు ఉర్దూ రచనల ద్వారా భారతీయులలో దేశభక్తిని పెంపొందించారు. భారతదేశపు 23 అధికార భాషల్లో ఉర్దూ ఒకటి. ప్రపంచవ్యాప్తంగా 70 మిలియన్ల జనాభా ఉర్దూ భాషను మొదటి భాషగా వాడుతున్నారు. అదే విధంగా 100 మిలియన్లకు పైగా జనాభా ఈ రోజు ఉర్దూని రెండవ భాషగా వాడుకుంటున్నారు. మన భారతదేశానికి సంబంధించి లెక్కకు మించిన ఉర్దూ పదాలు న్యాయస్థానాలు, రెవెన్యూ మరియు ఇతర ప్రభుత్వ శాఖలు తమ డే టు డే

ఇతర transactions లో విరివిగా ఉపయోగిస్తున్నారు. మహాకవులు స్వర్గీయ మీర్జాగాలిబ్, అల్లామ ముహమ్మద్ ఇక్బాల్, ఫైజ్ అహ్మద్ ఫైజ్, మీర్ తక్ మీర్, పర్విన్ షాకీర్, అక్బర్ అల్హాబాదీ, కైఫీ ఆజ్మి లాంటి వారితోపాటు అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో స్వర్గీయ సయ్యద్ మక్ దూమ్ మొహియుద్దీన్ గారు, అదే విధంగా బుల్‌బుల్ హింద్‌గా పిలవబడే దాక్ దెహల్వీ గారు అలాంటి వారితోపాటు భారత ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావు గారు, ప్రముఖ కవి, సినీ గేయ రచయిత డాక్టర్ సి.నారాయణ రెడ్డి గారి లాంటి మహానుభావులు ఉర్దూ భాషలో ఎన్నో రచనలు చేశారు. ఈనాడు ఆంధ్రరాష్ట్రం నలుమూలల నుండి ఎందరో ఆధునిక ఉర్దూ కవులు జాతీయ స్థాయిలో కవి సమ్మేళనంలో కూడా ఆంధ్ర రాష్ట్ర కీర్తి బావుటాను ఎగరవేస్తున్నారు. ఈ అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో ఇచ్చిన ఈ Andhra Pradesh Official Language (Amendment) Act, 1996 లో ఈ రాష్ట్ర అధికార భాష తెలుగుతో పాటు అప్పటి అనంతపురం, కడప, గుంటూరు, హైదరాబాద్, కర్నూలు, మెదక్, నిజామాబాద్ మరియు రంగారెడ్డి జిల్లాల్లో ఉర్దూ భాషను రెండవ అధికారిక భాషగా గుర్తించడమైనది.

అలాగే Act No.2 of 2002 ద్వారా మరికొన్ని జిల్లాలను అదనంగా దాంట్లో కలిపారు. ఆ జిల్లాలు చిత్తూరు, మహబూబ్‌నగర్, అదిలాబాద్, వరంగల్ మరియు నెల్లూరు జిల్లాల్లో కూడా ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా గుర్తించడమైనది. రాష్ట్ర విభజనానంతరం పొరుగు రాష్ట్రమైన తెలంగాణాలో 2017వ సంవత్సరంలో ఆ ప్రభుత్వం ఉర్దూను రెండవ అధికార భాషగా చట్ట భద్రత కల్పించగా గత ఐదేళ్లు పాలించిన తెలుగుదేశం ప్రభుత్వం ఉర్దూ భాషను విస్మరించడం మూలాన విభజనానంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉర్దూ భాష అధికార భాష హోదాకు నోచుకోలేదు. మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ముస్లిం మైనార్టీల మీద ఉండే ప్రేమతో, అదే విధంగా ఉర్దూ భాషపైన ఉండే ప్రేమతో మన రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో కూడా ఉర్దూ భాష, రెండవ అధికార భాషగా నేడు చట్టబద్ధత కల్పించడం జరుగుతోంది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరిచారు)

దీని ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అధికార కార్యకలాపాలలో మరియు ఉత్తర, ప్రత్యుత్తరాలతో ఉర్దూ భాషకు తెలుగు భాషతో సమాన హోదా కల్పించడం జరిగింది.

మ.2.20

అధ్యక్షా, చివరిగా ఒకటైతే చెప్పుకోవాలి. **सदखेसे हवा वो मे खुषबू खिलसकती हैं , अभी कुछ लोग है , जो उर्दू बोल सकते हैं** అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఉండే ఉర్దూ భాష ప్రేమికుల తరఫు నుంచి మన గౌరవ ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను. ఇదొక చరిత్ర. గతంలో ఎవరూ గుర్తించనిది, మన ప్రియతమ ముఖ్యమంత్రి గారు ఇవాళ ఉర్దూ భాష ప్రాముఖ్యతను గుర్తించి, ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా మన రాష్ట్రంలో చేయడమనేది యావత్ ఉర్దూ ప్రేమించే ప్రజలందరూ

ఈ రోజు హర్షించడం జరుగుతుంది. వాళ్ల తరఫు నుంచి ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI)(చోడవరం): అధ్యక్షా, ఈ రోజు ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా గుర్తించేందుకు బిల్లు ప్రవేశపెట్టిన గౌరవ మంత్రి గారికి, ఉర్దూను రెండవ అధికార భాషగా గుర్తించాలనే తపనతో మన ముందు ప్రవేశపెట్టడానికి సంకల్పించిన ముఖ్యమంత్రి గారికి, నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

తేనెకన్నా తియ్యనిది తెలుగు భాష, నోరూరించే ఊరగాయంత ఎంతో తినాలనిపించే భాష ఉర్దూ భాష అని ఒక కవి చెప్పారు. నోరూరించే ఊరగాయ ఉర్దూ భాష, తేనె కన్నా తియ్యనిది తెలుగు భాష. కంబైన్డ్ స్టేట్‌లో ఉన్నప్పుడు ఆ రోజు 14 జిల్లాలకే ఉర్దూ పరిమితమయ్యే పరిస్థితి ఉండేది. అది కూడా ఆనాడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అదే సభలో నేను కూడా ఉన్నాను. ఇదే విషయం మీద మాట్లాడే అవకాశం ఆ రోజు కూడా నాకు కలిగింది. 2007లో అప్పుడు సవరణ చేశారు. ఆ సవరణకు, ఇప్పటి వివరణకు కొంత వ్యత్యాసం కూడా మీకు తెలియచేస్తాను. రాష్ట్రం విడిపోయాక తెలుగుతోబాటు మన రాష్ట్రంలో ఉర్దూను రెండవ భాషగా అమలు చేయడం కోసం ఈ చట్ట సవరణ చేయాలని సంకల్పించారు. ఉర్దూ మాట్లాడే వారిని ఉన్నత స్థితిలో ఉంచాలని, సమాజంలో వారి గౌరవం పెరగాలని, తెలుగువారి ఔన్నత్యం తెలుగు భాష మాట్లాడుతున్నప్పుడు, తెలుగుదనం తాలూకు తియ్యదనం ఎలా ఉంటుందో, అలాగే ఊరించే ఉర్దూ భాష గొప్పతనాన్ని చాటి చెప్పాలన్న సంకల్పంతో ఈ రోజు ఈ బిల్లు ప్రవేశపెట్టారు. ఇక్కడ ఒక మాట చెప్పాలి. తెలుగు భాషకు ఆ రోజు గౌరవ ముఖ్యమంత్రి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారు ప్రాచీన భాషగా గుర్తింపు తీసుకొచ్చారు. ఎప్పటి నుంచో ప్రాచీన భాషగా గుర్తించాలని పోరాటాలు చేశారు. ప్రగతి పథంలో ఉన్న అన్ని భాషల కన్నా సంస్కృతం నుంచి కన్నడియన్, కన్నడియన్ నుంచి తెలుగు భాష వచ్చింది. తెలుగును ప్రాచీన భాషగా గుర్తించాలని ఎన్ని చేసినా ఆ సంకల్ప బలం ఎక్కడా లేదు. ఆరోజు ప్రాచీన భాషగా తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడటం కోసం ఆనాటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు సంకల్పించారు. అలాగే ఈ రోజు తెలుగుతో బాటు ఉర్దూ భాషను కూడా అధికార భాషగా గుర్తించాలని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఈ బిల్లుని తీసుకురావడం నిజంగా ఆనందదాయకం. హిందీలో హిందూ,ముస్లిమ్‌లో భాయ్, భాయ్ అంటారు. తెలుగు, ఉర్దూ హాయి హాయి అని ఈ రోజు అంటున్నారు. ఎందుకంటే దీని అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసి అధికార భాషను సెకండ్ లాంగ్వేజీగా, రెండవ అధికార భాషగా 2007లోనే వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు తీసుకొచ్చారు. స్టేట్ డివిజన్ అయినప్పటి నాటికి కొన్ని జిల్లాలకే పరిమితమైనా మన స్టేట్ డివిజన్ అయిపోయిన తరువాత తెలుగు భాషను కేవలం మాటలకే పరిమితం చేసే పరిస్థితి గత ప్రభుత్వం చేసి, ఉర్దూ భాష గురించి పట్టించుకోలేదు. ఎందుకంటే ఉర్దూ భాష మాట్లాడుతున్న వాళ్లు కడపలో 19 శాతం, గుంటూరులో

11.55 శాతం, కృష్ణాలో 8.42 శాతం, ప్రకాశంలో 5.60 శాతం, నెల్లూరులో 7.84 శాతం మంది ఉర్దూ మాట్లాడుతున్నారు. మొత్తం మీద చూసినట్లైతే 32,45,000 పై చిలుకు ఉర్దూ భాష మాట్లాడుతున్నారు. వాళ్లకు చేయూత ఇవ్వాల్సిన అవశ్యం, అవసరం ఉందని గడచిన తెలుగుదేశం ప్రభుత్వం ఏ మాత్రం ఆలోచన చేయలేదు. కానీ ఈ రోజు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పూర్తిగా, ఆంగ్ల మాధ్యమాన్ని ఒకటవ తరగతి నుంచి తీసుకొచ్చే బాధ్యత తీసుకుని, సిక్స్ స్టాండర్డ్ వచ్చేటప్పటికే ఇంగ్లీషుకి ఎంత ప్రాధాన్యత ఇచ్చారో, అదేవిధంగా ప్రతి క్లాసులో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిగా ఉండాలని చెప్పడం ఒక భాగం కాగా, రెండవది మన భాష ఔన్నత్యంతో బాటు ఇక్కడున్న రెండవ అధికార భాష గా ఉర్దూ భాషకు సంబంధించి న్యాయం చేయాలని భావించారు. ఉర్దూ భాష, తెలుగు భాష, ఆంగ్లం అంటే ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా (బెల్) జైకొట్టు తెలుగోడా, పొగడరా నీతల్లి భూమి భారతిని అన్న రీతిలో తెలుగువాడు ఎక్కడకు వెళ్లినా ఇంగ్లీషులో గానీ, హిందీలో గానీ, హిందీకి అతి దగ్గరగా ఉన్న ఉర్దూ భాష, తెలుగుదనం తియ్యదనం, మూడు భాషలుంటే తెలుగువాడు ఎక్కడకు వెళ్లినా కీర్తి చాటి చెప్పే విధంగా ముందుకు వెళతాడనే ఉద్దేశంతో ఈ బిల్లును తీసుకొచ్చారు. ఇది మంచి బిల్లు, శుభ పరిణామం. ఎంతో భావతత్పరత ఉన్న, భావజాలం కూడుకున్న విషయాలుంటేనే మనకు ఇలాంటి మంచి ఆలోచన వస్తుంది. అందుకనే ముస్లిమ్ సోదరులు, తెలుగు సోదరులు అందరూ చాలా చక్కగా ఈ ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ సమర్థించే ప్రక్రియను తీసుకొచ్చారు. ప్రపంచంలో ఏ ప్రాంతానికి వెళ్లినా మన తాలూకు పరిస్థితులన్నీ అన్ని భాషల్లో కూడా ఈ భాష చాలా గొప్పదనే రీతిలో సోదర భావం ఉంటుంది. (బెల్) ఎందుకంటే సాధారణంగా ఉర్దూ వాళ్లన్నా, తెలుగు వాళ్లన్నా వారిలో సోదర భావం పెంపొందించాలంటే అధికార భాషకు సంబంధించి ఉర్దూ భాషను రెండో భాషగా గుర్తించడం చాలా సంతోషమని ఈ సందర్భంగా తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill."

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minorities Welfare) on behalf of the Minister for Tourism, Culture and Youth Advancement to move the motion for passing the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER (MINORITIES WELFARE): Sir, on behalf of the Minister for Tourism, Culture and Youth Advancement, I beg to move:

"That the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Official Languages (Amendment) Bill, 2022 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

2. THE ANDHRA PRADESH MINORITIES COMPONENT (OUTLAY, ALLOCATION AND UTILIZATION OF FINANCIAL RESOURCES) BILL, 2022.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minorities Welfare) to move the motion for leave to introduce the Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER (MINORITIES WELFARE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Introduced.

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minorities Welfare) to move the motion for taking into consideration the Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER (MINORITIES WELFARE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

మ.2.30

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి(SRI AMZATH BASHA SHAIK BEPARI): అధ్యక్షా, బిల్లును ఈ సభలో ప్రవేశపెట్టే సౌభాగ్యాన్ని కల్పించినందుకు ముందుగా మీకు మరియు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి దృష్టిలో సామాజిక న్యాయం అంటే ప్రయోజనాలు మరియు హక్కులు సమాజంలోని ప్రజలందరూ సమంగా అనుభవించడం, సమాజంలోని ఏ వర్గమైనా వ్యవస్థాగత అసమానతలు, అంటే విద్య, వైద్యం, ఉపాధి, గృహ వసతి, మౌలిక సదుపాయాల కల్పన మరియు ఇతర అంశాలలో అసమానతలను ఎదుర్కొంటుంటే అలాంటి అసమానతలను రూపుమాపే బాధ్యత, మానవతాధృక్పథం , సేవాతత్పరత మరియు సామాజిక స్పృహ కల్గినవాడే నాయకుడు అని అంటారు.

అదే విధంగా Martin Luther King Jr. గారు ఆయన మాటల్లో చెప్పారు. ఏమనంటే, "Injustice anywhere is a threat to justice everywhere" అని చెప్పారు. అధ్యక్షా, మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు దాటినా సామాజిక అసమానతలు పూర్తిగా తొలిగిపోలేదు. ఏ ఆదర్శవంతమైన సమాజ నిర్మాణం కోసం కలలుకన్న రాజ్యాంగాన్ని రాశారో ఆ కలలు నేటి వరకు కూడా పూర్తిగా సాకారం కాలేదు. బడుగు, బలహీన, మైనారిటీ వర్గాలు సమాజంలో ఇంకనూ వివక్షకు గురవుతున్నారు. దేశంలో డా.బి.ఆర్. అంబేడ్కర్ గారి ఆశయ సాధనకు, చిత్తశుద్ధితో కృషి చేస్తున్న నాయకులు చాలా అరుదు. అలాంటి అరుదైన నాయకుల్లో మన రాష్ట్రానికి సంబంధించిన మొదటివారు మహానేత, దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు కాగా, ఆయన తరవాత తండ్రిని మించిన తనయుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారేనని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు.

(సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, రాష్ట్రంలో ముస్లింలు, క్రైస్తవులు మరియు ఇతర మైనారిటీలు మిగిలిన సామాజిక వర్గాల కంటే సామాజికంగా, ఆర్థికంగా, విద్య మరియు ఉపాధి రంగాల్లో వెనకబడి ఉండటం వలన వారి సర్వతోముఖాభివృద్ధికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక అవసరాన్ని గుర్తించారు మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. అందుకే ముఖ్యమంత్రి గారు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సంక్షేమం కొరకు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ తరహాలో మరియు Sub-plan for Minoritiesకు అమలుచేస్తామని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నారు. అయితే సబ్ ప్లాన్ అనే నామకరణానికి సంబంధించి కొన్ని సాంకేతికపరంగా ఎదురైన అవరోధాలను సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

2017-18 ఆర్థిక సంవత్సరానికి పూర్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ మరియు ఎక్స్‌పెండిచర్లకు సంబంధించి ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ సిస్టమ్‌ను పాటించేవి. కానీ 2017-18 ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ ఖర్చులను కలిపి ప్రభుత్వ ఖర్చులను క్యాపిటల్ అండ్ రెవెన్యూ హెడ్స్ ఆఫ్ అకౌంట్ క్రింద చూపుతూ ఆ మేరకు బడ్జెట్ కేటాయింపులు జరిపే పరిస్థితి ఉండేది. ఆ విధంగా ప్లాన్ మరియు నాన్ ప్లాన్‌ల మధ్య ఉన్న తేడాను తొలగించిన కారణంగా 2017-18 ఆర్థిక సంవత్సరం నుండి ప్లాన్ అనే నామకరణం ఉనికిలో లేదు. ఈ మేరకు ఎస్సీ సబ్ ప్లాన్ మరియు ఎస్టీ సబ్ ప్లాన్‌లో మరియు రాష్ట్ర ప్రభుత్వ వాటాలో కూడిన కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసే ప్రత్యేక పథకాలన్నింటిలో ఎస్సీ కాంపొనెంట్ మరియు ఎస్టీ కాంపొనెంట్ క్రింద జనాభా దామాషా పద్ధతిలో బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. అందువలన ప్రస్తుతం మనుగడలో ఉన్న ఎస్సీ కాంపొనెంట్ మరియు ఎస్టీ కాంపొనెంట్ తరహాలోనే చట్టాన్ని అనుసరించి సబ్ ప్లాన్ ఫర్ మైనారిటీ స్థానంలో, ''The Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022'' ప్రతిపాదన చేయడం జరిగింది. దానివల్ల రాబోయే పది సంవత్సరాల్లో అల్పసంఖ్యాక వర్గాల జనాభాకు భద్రత, సామాజిక హోదాతో పాటు వారి మధ్య సమ ధర్మాన్ని పాటించేందుకు వీలవుతుంది. తద్వారా ఆర్థిక, విద్య మరియు సమాన మానవ వనరుల అభివృద్ధి విషయాలలో వారు త్వరితగతిన అభివృద్ధి చెందుతారని పరిపూర్ణంగా విశ్వసిస్తున్నాను. దీనిని సమర్థవంతంగా అమలుపర్చేందుకు సంస్థాపరమైన యంత్రాంగాలను ఏర్పాటు చేయడం కూడా జరుగుతుంది.

''The Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022'' ను సభలో ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయం. ఇది యావత్ ఆంధ్ర రాష్ట్రానికి వర్తిస్తుంది. భారతదేశంలో ఇప్పటి వరకు మైనారిటీల సమగ్రాభివృద్ధిని ఉద్దేశించి ఏ రాష్ట్రంలో కూడా ఇటువంటి చట్టం అమలులో లేదు. ఇవాళ ఈ చట్టాన్ని చేయబోతున్న మొట్టమొదటి రాష్ట్రం భారతదేశంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని కూడా గర్వంగా

చెప్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో మైనారిటీల పట్ల, వారి సర్వతోముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న నాయకుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని యావన్మంది మైనారిటీల తరఫున ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే, గతంలో ఎన్నడు కూడా ఎవ్వరూ మైనారిటీల సంక్షేమానికి, అభ్యున్నతికి పాటుపడలేదు, కనీసం ఆలోచన చేసిన దాఖలాలు కూడా లేవు. గత ప్రభుత్వ హయాంలో ఏ విధంగా మైనారిటీలను విస్మరించారో మనమందరం చూశాం. మైనారిటీల ప్రాతినిధ్యం లేని ప్రభుత్వం బహుశా భారతదేశంలో ఏదైనా మన రాష్ట్రంలో నడిచిందంటే అది గత ప్రభుత్వ హయాం, చంద్రబాబు నాయుడు గారి పాలనలోనేనని చెప్పుకోవాలి. గత ప్రభుత్వంలో ఒక్క మైనారిటీకి కూడా మంత్రి పదవి దక్కలేదు. అలాంటి పరిస్థితి నుంచి మన ప్రభుత్వ హయాంలో బయటపడగలిగాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత మైనారిటీలకు పెద్దపీట వేస్తూ, అన్ని రంగాల్లో కూడా మైనారిటీలు సర్వతోముఖాభివృద్ధి చెందాలనే ఆలోచన చేసింది. అందులో భాగంగానే బడ్జెట్‌లో కేటాయింపులు ఇతోధికంగా జరిగాయి. అదే విధంగా మైనారిటీలకు రాజకీయ పదవులు, నామినేటెడ్ పదవులు కల్పించడంలో, ఒక్క మాటలో చెప్పాలంటే అన్నింటిలో మైనారిటీలకు ప్రథమ పీట వేస్తున్న నాయకుడు మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కాంపొనెంట్ మరియు ఆర్థిక వనరుల వ్యయం, కేటాయింపు మరియు వినియోగం చట్టం,2022 ముఖ్యోద్దేశం మరియు నిర్దిష్ట ప్రయోజనాలు.

రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సామాజిక మరియు ఆర్థికపరమైన వెనుకబాటుతనం నిష్పత్తుల ఆధారంగా రాష్ట్రానికి సంబంధించి మరియు రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కూడిన Centrally Sponsored Schemes, అదే విధంగా Sectoral Decentralized planning ల వార్షిక బడ్జెట్‌లతో ప్రత్యేక కేటాయింపులు చేయడం, అలా కేటాయించిన బడ్జెట్‌ను ఆయా విభాగాల అభివృద్ధి పనులకు మాత్రమే ఉపయోగించడం జరుగుతుంది. ఈ చట్టం అమలులోకి వచ్చిన వెంటనే గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో State Council for Development of Minorities ను ఏర్పాటుచేయబడుతుంది. ఒక క్యాలెండర్ సంవత్సరంలో రెండు పర్యాయాలు సమావేశమై, ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కాంపొనెంట్ మరియు ఆర్థిక వనరుల వ్యయం, కేటాయింపు మరియు వినియోగం చట్టం, 2022 లో భాగంగా Centrally Sponsored Schemes మరియు Sectoral Decentralized planning ద్వారా విడుదలయ్యే నిధుల ఖర్చులు మరియు ఆయా విభాగాల అభివృద్ధి పనులపై సమీక్షలు జరపబడుతుంది. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి గారి అధ్యక్షతన మైనారిటీ సంక్షేమ శాఖ ఒక నోడల్ డిపార్ట్‌మెంట్‌గా వివిధ ప్రభుత్వ విభాగాల నోడల్ ఏజెన్సీలకు మార్గదర్శకం వహిస్తుంది మరియు ఆయా డిపార్ట్‌మెంట్లు జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో మరియు మైనారిటీస్ కాంపొనెంట్ రూపకల్పనలో తోడ్పాటుతో పాటు సమయానుకూలంగా ఆయా నోడల్

ఏజెన్సీలతో సమీక్షా సమావేశాలను నిర్వహించడం జరుగుతుంది. గ్రామ, మండల, పట్టణ, నగర మరియు జిల్లా స్థాయిలో ప్రభుత్వ పథకాల అమలుకు సంబంధించి ఖర్చుల విషయంలో పారదర్శకతను పాటిస్తూ లక్ష్యాలు మరియు పురోగతులను వెబ్‌సైట్లో అప్‌డేట్ చేయడం జరుగుతుంది.

మ.2.40

ఈ విషయంలో పరిపాలన మరియు సాంకేతిక పరమైన విషయాలలో మైనారిటీ సంక్షేమ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుంది. జిల్లా స్థాయిలో ఈ చట్టం అమలు కోసం ప్రతి జిల్లాలో ఆ జిల్లా కలెక్టరును చైర్‌పర్సన్‌గా, డిస్ట్రిక్ట్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే, ఈ మైనారిటీ కాంపొనెంట్ అమలు ప్రగతిని డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీ సమీక్షిస్తుంది.

అధ్యక్షా, ఇటువంటి చారిత్రాత్మకమైన బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టడం, అలనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముస్లిం మైనారిటీల సంక్షేమాన్ని మనస్ఫూర్తిగా ఆకాంక్షించి 4శాతం రిజర్వేషన్లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంటు సదుపాయాన్ని కల్పించి ఆ రాజన్న ముస్లిం మైనారిటీల హృదయాల్లో అమరజీవిగా నిలిచిపోతే, ఈనాడు ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కాంపొనెంట్ ఆర్థిక వనరుల వ్యయం మరియు కేటాయింపు విభాగం చట్టం, 2022 అమలు చేయడం ద్వారా మైనారిటీ వర్గాల హృదయాల్లో చెక్కు చెదరని ముద్ర వేసుకుని చరిత్రలో చిరస్మరణీయుడిగా నిలిచిపోతారు మన జగనన్న.

అధ్యక్షా, "పాలించే ప్రభువులా కాకుండా సేవించే బంటులా ఉంటూ ప్రజలిచ్చిన అధికారం అర్థం ఇదీ అని తెలిసేలా పనిచేస్తూ, ప్రజలకిచ్చిన మాటను తు.చ. తప్పకుండా పాటిస్తూ నాకెవరు రారు సాటి" అని జనరంజక పాలన చేస్తోన్న మన జగనన్న కీర్తి అజరామరంగా ఉండాలని కోరుకుంటూ, Thank you CM Sir on behalf of Andhra Pradesh Minorities Community.

శ్రీ అబ్దుల్ హాఫీజ్ ఖాన్ (SRI ABDUL HAFEEZ KHAN) (కర్నూలు): Thank you Speaker Sir, I will have to tell you that this session will be a Historic Session, because every Act, every reform and every Bill that has been laid in this august House is going to bring amazing changes in the future development of the whole Andhra Pradesh. We are really lucky Sir. I should thank CM sir and I should thank you to be part of this House where such great Bills are being introduced Sir.

మ.2.50

بات کیا ہے صاحب، ہم لوگ یہاں پر اس لئے آتے ہیں کہ لوگ ہم کو یہاں پر بھیجتے ہیں۔ان کی کچھ امیدیں، خواہشات اور ضروریات ہوتی ہیں۔ان کو پورا کرنے کے لئے ہم لوگ یہاں پر آتے ہیں لیکن پچھلے پانچ سالوں میں ان چیزوں پر کوئی reforms یا بلز کبھی نہیں آئے۔صرف ان تین سالوں میں اتنے زیادہ life changing reforms لائے گئے ہیں تو دکھ اس بات کا ہو رہا ہے کہ آج تلگودیشم کے اراکین یہاں پر نہیں ہیں۔یہی چندرابابو نائڈو صاحب نے کہا تھا کہ جب عوام نے آپ کو ایم ایل اے بنا کر اسمبلی کو بھیجا تو آپ اسمبلی چھوڑ کر باہر کیسے پھر سکتے ہیں، یہ بات انہوں نے جگن موہن ریڈی صاحب سے کہی تھی۔لیکن جگن موہن ریڈی صاحب کے اس دن باہر جانے کی وجوہات کیا تھیں؟ وہ یہ تھیں کہ ان کو مائک کا نہ دیا جانا، بات کرنے کے لئے انہیں وقت کا نہ دیا جانا، بار بار ان کی توہین اور بے عزتی ہونا اور ان کو باہر نکالنے کے لئے ڈھکیلنا۔یہ سب چیزیں اس دن ان کے باہر جانے کی وجوہات تھیں۔مگر آپ کیا کر رہے ہیں اسپیکر صاحب؟ آپ ان سے کہہ رہے ہیں کہ برائے مہربانی، بیٹھ جائیے، ہم آپ کو موقع دینا چاہ رہے ہیں، آپ کی بات سننا چاہ رہے ہیں ،آپ کا سوال ہے، آپ اس پر بات کیجئے اور ہم میں کوئی غلطیاں ہیں تو آپ بتائیے۔اگر دس اراکین غلطیاں کر رہے ہیں تو آپ صرف ایک یا دو کو سسپنڈ کر رہے ہیں اور باقی اراکین کے خلاف کوئی کارروائی نہیں کر رہے ہیں۔آپ democratic spirit کو قائم رکھنا چاہ رہے ہیں۔آپ نے صبح میں کہا ہے کہ اگر میں کسی ممبر کو ایک دن کے لئے سسپنڈ کرتا ہوں تو اس دن رات میں مجھے نیند نہیں آتی۔یہ true spirit of democracy ہے۔جگن موہن ریڈی صاحب بھی یہی بات بول رہے ہیں۔آپ یہاں رہئیے، بات کیجئے اور ہم میں کوئی غلطیاں ہوں تو بتائیے۔یہ اتنا بہترین اور تاریخی بل ہے لیکن تلگودیشم کے اراکین یہاں پر نہیں ہیں۔آپ کو صرف جھوٹ بول کے، تنگ کر کے اور ہماری حکومت کے خلاف بول کے یہاں سے جانا بڑی بدقسمتی کی بات ہے۔اوپر والا کچھ بڑے لوگوں کو بڑے کام کرنے کے لئے پیدا کرتا ہے۔اس کے لئے وہ کئی لوگوں کو منتخب کر لیتا ہے۔ They are chosen people to bring change in the lives of the poorest of the poor. I am very proud that my leader is the chosen leader by God himself to bring a change in the lives of the people of Andhra Pradesh. صاحب! آج سب پلان کی بات کی جاتی ہے۔وہ رہا تو بجٹ الوکیشن ہوتا ہے۔جب بجٹ الوکیشن ہوتا ہے تو اس کو 100% خرچ کرنا پڑتا ہے۔آپ اس کو دوسرے اسکیمس میں لے کر نہیں جا سکتے اور اس کو بغیر خرچ کئے واپس نہیں کر سکتے۔تو ہر بیکورڈ کلاس یہ مطالبہ کرتی ہے کہ ان کے لئے سب پلان ہو۔نیتی آیوگ نے سب پلان کے الفاظ کو ہٹا دیا ہے۔ابھی ہمارے ڈپٹی سی ایم صاحب نے 'component' بول کر نیا لفظ استعمال کیا۔جب ہم باہر نکلتے ہیں تو تلگودیشم پارٹی وغیرہ کے لوگ جھوٹی باتیں کہہ دیتے ہیں کہ سب پلان نہیں دئے بلکہ component دئے۔نیتی آیوگ کہہ رہی ہے کہ سب پلان باقی نہیں ہے ،اس لئے لفظ component استعمال کرنا پڑ رہا ہے۔ Component means a portion in the whole. پورے محکموں کے بجٹ میں سے ایک حصہ صرف اور صرف اقلیتوں کی ترقی کے لئے استعمال کرنے والا پلان اور ایکٹ جو آج لایا گیا ہے، اس کو Andhra Pradesh Minorities Component Act کا نام دیا جا رہا ہے۔اس کے ذریعہ بجٹ میں جو الوکیشن ہے، چاہے وہ

مرکزی اسکیمس کے لئے ہونے دیجئے، چاہے وہ sectoral یا decentralized plans کے لئے ہونے دیجئے، اس میں کئی محکمے آتے ہیں جیسے پنچایت راج، بلدیہ، تعلیم، سوشیل ویلفیر، امکنہ، ریونیو، زراعت مارکٹنگ، اینمل ہزبنڈری، صنعتیں، آئی سی ڈی ایس وغیرہ، ان سارے محکموں میں سے certain set of portion of budget will be allocated for the welfare and development of minorities. It is such a beautiful Act that is being brought in the State of Andhra Pradesh. Hats off to CM Sir for bringing such an amazing Act. If justice has to be seen in this current world in this generation of politics, then they will have to go and read about the period of Sri Jagan Mohan Reddy, یہ کہا جاسکتا ہے۔ آج انصاف صرف اقلیتوں ہی کے لئے نہیں کیا جارہا ہے۔ میں ہمیشہ کہتا ہوں کہ ہمارے سی ایم صاحب ہر غریب کو انصاف کی نظر سے دیکھتے ہیں۔ جو economically backward لوگ ہیں، ان کا بھلا کرنے کے لئے وہ کوشش کررہے ہیں۔ اس سے وہی ہوتا ہے جو فرینکلن روسویلٹ صاحب نے ایک بات کہی تھی کہ No democrary can long survive which does not accept as fundamental to its very existence the recognition of the rights of minorities. یعنی بڑے بڑے لوگ جن کو ساری دنیا پڑھتی، سنتی اور انہیں سمجھنا چاہتی ہے، جو philosophers ہیں، جو thinkers ہیں اور جو reformers ہیں جن کی کئی کتابیں ہیں، آج اے پی میں ایکٹس اور بلز کے ذریعہ انہیں تین سالوں میں کرکے بتانے والی شخصیت کا نام جگن موہن ریڈی صاحب ہے۔ صاحب! اس پلان سے کیا ہوتا ہے؟ لوگ کہتے ہیں کہ رمضان کا تحفہ نہیں دیا گیا اور ایک ٹوپی پہن کر ٹوپی نہیں پہنائے، ہمارے پاس اس طرح کی باتیں کی جاتی ہیں کہ ٹوپی پہنارہے ہیں کیا؟ آپ اس طرح کی باتیں کیوں کررہے ہیں؟ یہاں پر the intention، نیت دیکھئے۔ اوپر والا بھی کہہ رہا ہے کہ میں نیت کو دیکھ کر آپ کو دنیا اور آخرت عطا کرتا ہوں۔ This is intention. What is the intention of Jagan Mohan Reddy Sir? The intention of our Hon'ble CM Sir is overall development, equality in education and human development, security and social dignity. یہ components اقلیتوں میں اکثر یا تو زیرو پر رہتے یا تو مائنس میں رہتے۔ ان سارے components کو مدنظر رکھ کر اس پلان کے ذریعہ اقلیتوں کو uplift کرنے کا ایک great Act آج اس سیشن میں لایا گیا ہے۔ جوزف اسٹرگلس صاحب نے کہا کہ Developoment is about transforming the lives of the people, not just transforming economies. یہ سچ ہے۔ ہمارے لوگ human development, infrastructure development and economic development کی بات کرتے ہیں۔ انسانی ترقی کے لئے آج پورا نورتا لو کام کررہا ہے۔ اس کے لئے آج ایک ایکٹ کو لایا گیا ہے۔ They will not consider human development and

do not want to consider it. They also do not want to think about human development. Sri Nara Chandrababu Naidu is also one among them. ان کو صرف کنٹراکٹس اور کمیشنس ہونا۔ وہ چاہتے ہیں کہ لوگ نہ پڑھیں، ملازمت نہ کریں، خواب نہ دیکھیں اور انگریزی میڈیم نہ پڑھیں۔ آپ بیکورڈ کالونیز میں جائیں تو ایسا معلوم ہوتا ہے کہ یہ تو غریب محلے ہیں۔ اس ایکٹ کی وجہ سے ان غریب محلوں میں تبدیلی آئے گی۔ پنچایت راج اور بلدیہ میں جہاں اقلیتیں ہیں وہاں پر بجٹ الوکیشن ہوگا اور roads, bridges, sanitation and everything آنے والے ہیں، ان حقوق جن کے لئے اگر جان بھی دے دی جائے تو کم ہے، وہ چیز بغیر جان دئے اور بغیر کسی دھرنا منعقد کئے، بغیر گڑگڑائے، بغیر پوچھے اور بغیر بھیک مانگے یہ کہا گیا کہ یہ تمہارا حق ہے، تم لے لو، ایسا کہنے والی شخصیت کا نام جگن موہن ریڈی صاحب ہے ۔اس سے زیادہ کیا چاہئے؟ اسی کا نام انصاف ہے۔ ہم لوگ ستر سالوں سے کوشش کررہے ہیں۔ ان ستر سالوں میں سارے ہندوستان میں اگر کسی شخص نے اقلیتوں کے ساتھ انصاف کیا تو اس کا نام جگن موہن ریڈی ہے۔ یہ میں فخر کے ساتھ بول سکتا ہوں چاہے لوگ کچھ بھی بولیں۔ لوگ کہتے ہیں کہ ہم بھجن کررہے ہیں۔ ہم لوگ بھجن نہیں کررہے ہیں، ہم لوگ facts and figures بتارہے ہیں۔ ہم لوگوں نے ڈھائی سال میں 8,265 کروڑ روپے خرچ کئے جبکہ اگر تم لوگوں نے پانچ سالوں میں 2,600 کروڑ روپے بھی خرچ کئے تو ہماری بات کو بھجن کہا جا سکتا ہے۔ یہ کیا ہے صاحب؟ وہ لوگ اس طریقہ سے کیسے بول سکتے ہیں؟ How can they bring in the word 'bhajan' here? How can they kill the democratic spirit? وہ لوگ کس طریقہ سے divide کرسکتے ہیں؟ بھجن کون کرتے صاحب؟ جیمو جیمو چندرنا کس نے کیا صاحب؟ جو لاکھوں کروڑوں روپے سڑکوں پر، تعلیم پر اور صحت کے شعبہ پر خرچ کئے جا سکتے تھے، ان کو بسوں میں ڈال کر اور ان کے لوگوں کو کھلا پلا کر خرچ کیا گیا۔ جب پوچھا گیا کہ آپ کیا کر رہے ہیں تو کہا کہ جیمو جیمو چندرنا۔ اس پر سو کروڑ روپے خرچ کئے گئے۔ اگر دس اضلاع میں دس دس کروڑ روپے خرچ کئے ہوتے تو only on education and even on schools کتنی تبدیلی لا سکتے تھے۔ آج بھجن کون کر رہے ہیں؟ چندرا بابو نائیڈو صاحب کو بھجن سننے کی عادت ہے۔ ہمارے لیڈر کو راست پبلک کے پاس جا کر ان کے مسائل کو سننے کی عادت ہے، اسی لئے 3,500 کلومیٹر پدیاترا کرکے، لاکھوں کروڑوں لوگوں کی آواز اور ان کی تکلیف کو سن کر آج یہ reforms لانے والا شخص the great political, social, economic and political reformer جگن موہن ریڈی صاحب ہیں۔ ہم لوگ reform لا رہے ہیں جبکہ تم لوگ بھجن کر رہے ہیں۔ پولاورم کے پاس کس نے جا کر بھجن کیا؟ ان لوگوں نے کیا۔ آج کون الوکیشن کر رہا ہے؟ آج direct beneficiary transfer میں اور ہر چیز میں ایک لاکھ تیس ہزار کروڑ سے زیادہ لوگوں کو ہم نے پیسے دئے۔ لوگوں کو پیسے دے کر اور ان کی زندگیوں میں تبدیلی اور transparency لا کر، ان کو corruption free government دے کر اور door to door governance دے کر ہم لوگ اس کے بارے میں بات نہیں کرنا صاحب؟ اس کے بارے میں ہاؤز میں بحث نہیں ہوتا؟ اس کی عمل آوری کے بارے میں بحث نہیں ہوتا؟ That is what this Act is going to do but very

specifically to the minority areas which were always neglected areas. ہم اس کو کس طریقہ سے کرر ہے ہیں؟ یوں ہی بل لا لئے، دے دئے، بس خوش کردیں گے، اقلیتوں کو دھوکہ دے دیں گے، ایسا نہیں ہے صاحب۔ سی ایم صاحب خود State Council for Development of Minorities کے چیر مین رہیں گے اور ان کی سرپرستی میں یہ کونسل کام کرے گا۔ اس میں ضلع کی سطح پر کلکٹر صاحب رہیں گے، وزیر اقلیتی بہبود رہیں گے اور نوڈل ایجنسی رہے گی۔ میں نے جتنے بھی محکموں کا ذکر کیا، وہ تمام محکمے اس میں رہیں گے۔ جہاں پر بھی gaps ہیں، وہاں پر ان کو دیکھ کر پورے بجٹ کو الوکیٹ کرکے اور اس پر عمل آوری کرکے ایک تبدیلی لانے والا ایکٹ یہ ایکٹ ہے۔ یہ میں آپ کو سمجھانے کے لئے بول رہا ہوں۔ یہی نہیں بلکہ اگر زمینی سطح پر کسی چیز کی ضرورت ہو تو یہ ایکٹ advice بھی دے گا ہے۔ اسی طرح یہ پلاننگ بھی کرے گا اور عمل آوری بھی کرے گا۔ سب سے بڑی چیز یہ ہے کہ یہ ایکٹ ہمیں جو حق دے رہا ہے وہ سوشیل آڈٹ کرنے کا حق ہے۔ Social audit of expenditures of minorities component fund. اس کی annual report کو اس اسمبلی میں ٹیبل بھی کیا جائے گا۔ پیسے کہاں پر خرچ کئے، کس طریقہ سے کئے اور کیوں کئے، یہ بھی دیکھا جائے گا۔ اس ایکٹ کی وجہ سے with transparency and accountability at all levels, سماج میں ایک تبدیلی آئے گی۔ اس بجٹ میں 3,661 کروڑ روپئے اقلیتوں کی بہبود اور ان کی ترقی کے لئے پوچھے گئے ہیں۔ ایک امریکی اڈوکیٹ تھے جن کا نام وینڈل فلپس ہے جو سفید فام تھے لیکن ہمیشہ سیاہ فام لوگوں کے حقوق کے لئے کام کرتے تھے۔ تو ایک سیاہ فام افریقی امریکی اڈوکیٹ نے کہا کہ He is the only colour blind Advocate in a lighter humour. اس پر وینڈل فلپس نے کہا کہ Government exists to protect the rights of minorities. So, this is the Government which is actually protecting the rights of minorities in the true democratic spirit. I really thank you very much for the same. "Thank you" is a very small thing Sir. آج میں یہ محسوس کر رہا ہوں کہ یہ الفاظ بہت چھوٹے ہو گئے۔ ہم لوگ جتنا بھی سی ایم صاحب کا شکریہ ادا کریں، وہ اتنا ہی کم ہے۔ اس زمانہ میں ڈاکٹر وائی ایس راج شیکھر ریڈی صاحب مسلمانوں کے لئے 4% تحفظات لے کر آئے تھے، فیس ری امبرسمنٹ لے کر آئے تھے اور ایک تبدیلی لے کر آئے تھے جس کی وجہ سے ہمارے بچے آج امریکہ سے لے کر آسٹریلیا تک ہیں، کشمیر سے لے کر کنیا کماری تک ہیں، آئی اے ایس آفیسرس ہیں اور میڈیسین، انجینئرنگ اور قانون کے پیشوں میں ہیں۔ یعنی پہلے جو خواب تھا، آج وہ حقیقت میں تبدیل ہو چکا ہے۔ آج اس ایکٹ کی وجہ سے آنے والے پانچ دس سالوں میں دیکھا جائے گا کہ پہلے اقلیتوں کی socio-economic situation کیا تھی، اور اس ایکٹ کے آنے کے بعد کتنی تبدیلی آئی۔ یہ میں آپ کو بتانا چاہ رہا ہوں۔ That is the reason why this is the most historic session for the welfare and development of minorities. ان ہی باتوں کے ساتھ میں آپ کا شکریہ ادا

کرتا ہوں اور خاص طور پر ہمارے سی ایم جگن موہن ریڈی صاحب کا شکریہ ادا کرتا ہوں۔میں ان کا کہ جتنا بھی شکریہ ادا کروں ،وہ کم ہی ہوگا کیوں نکہ ہم لوگوں نے جتنا سوال کیا،آج وہ ہمیں اس ہاؤز کے ذریعہ دیا گیا۔میں ان کا جتنا بھی شکریہ ادا کروں،کم ہے۔اسی طریقہ سے آج ہمارے ڈپٹی سی ایم جناب امجد باشا صاحب نے جو gaps تھے،ان کو پُر کر کے سی ایم صاحب کو بتایا چاہے وہ مدرسوں میں ودیا کانو کا ہونے دیجئے ،اماموں اور موذنوں کا مشاہرہ ہونے دیجئے یا اردو دوسری سرکاری زبان ہونے دیجئے۔آج Minorities Component Act لے کر آئے ہیں۔اسی طرح وقف بورڈ کی تشکیل کے بعد آج اس کا سروے جاری ہے جس کی وجہ سے اوقافی جائیدادوں کا تحفظ ہو رہا ہے۔اس طرح سے مکمل طور پر اقلیتوں کا welfare, protection, security, stability and political empowerment جو ہو رہا ہے،اس کے لئے میں سی ایم صاحب کا بہت بہت شکریہ ادا کرتا ہوں۔ Thank you very much Speaker Sir.

మ. 3.00

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Considered.

I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 27, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2 to 27, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

"The motion is carried and Clauses 2 to 27, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minorities Welfare) to move the motion for passing the Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER (MINORITIES WELFARE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Minorities Component (Outlay, Allocation and Utilization of Financial Resources) Bill, 2022 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Bill is Passed.

MR.SPEAKER: I would like to make an announcement.

ANNOUNCEMENT

"I am to announce to the House that I have received the following message from the Legislative Council. In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of the Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 22nd March, 2022 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration. I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bills on 23rd March, 2022 without any Amendments."

1. The Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) (Amendment) Bill, 2022. (L.A.Bill No.1 of 2022).

2. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2022. (L.A.Bill No.4 of 2022).

3. The Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Bill, 2022. (L.A.Bill No.6 of 2022).

4. The Andhra Pradesh Mutually Aided Co-Operative Societies (Amendment) Bill, 2022. (L.A.Bill No.7 of 2022).

MR.SPEAKER: Now, moving of Demands for Grants. I shall now request the Minister for Labour, Factories, Boilers and Insurance Medical Services to move Demand No.XX (20) – Labour, Factories, Boilers and Insurance Medical Services.

SRI GUMMANUR JAYARAM (MINISTER FOR LABOUR, FACTORIES, BOILERS AND INSURANCE MEDICAL SERVICES): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.790,03,84,000/- under Demand No. XX (20) - Labour, Factories, Boilers and Insurance Medical Services".

MR.SPEAKER: I shall now request the Minister for Endowments to move Demand No.XXVI (26) – Administration of Religious Endowments.

SRI VELLAMPALLI SRINIVASA RAO (MINISTER FOR ENDOWMENTS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.211,40,22,000/- under Demand No. XXVI (26) - Administration of Religious Endowments".

MR.SPEAKER: I shall now request the Minister for Energy, Forests, Environment, Science and Technology to move Demand No.XXIX (29) – Forest, Science, Technology and Environment.

SRI BALINENI SRINIVASA REDDY (VASU) (MINISTER FOR ENERGY, FORESTS, ENVIRONMENT, SCIENCE AND TECHNOLOGY): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.685,35,71,000/- under Demand No. XXIX (29) - Forests, Science, Technology & Environment".

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning, Legislative Affairs, Commercial Taxes, Industries and Commerce and Information to move Demand No.XXXVI (36) – Industries and Commerce, Infrastructure and Investment and Demand No.XXXIX (39) – Information Technology, Electronics and Communications.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, LEGISLATIVE AFFAIRS, COMMERCIAL TAXES, INDUSTRIES AND COMMERCE AND INFORMATION): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3897,69,63,000/- under Demand No. XXXVI (36) - Industries & Commerce, Infrastructure and Investment".

"That the Government be granted a sum not exceeding Rs.212,13,18,000/- under Demand No. XXXIX (39) - Information Technology, Electronics & Communications".

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Minorities Welfare) on behalf of the Minister for Tourism, Culture and Youth Advancement, to move Demand No.XXXVII (37) – Tourism, Art and Culture.

SRI AMZATH BASHA SHAIK BEPARI (DEPUTY CHIEF MINISTER (MINORITY WELFARE): Sir, on behalf of the Minister for Tourism, Culture and Youth Advancement, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs130,62,81,000/- under Demand No. XXXVII (37) - Tourism, Art & Culture".

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning, Legislative Affairs, Commercial Taxes, Industries and Commerce and Information on behalf of the Chief Minister, to move Demand No.XL (40) – Public Enterprises.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING, LEGISLATIVE AFFAIRS, COMMERCIAL TAXES, INDUSTRIES AND COMMERCE AND INFORMATION): Sir, on behalf of the Chief Minister, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1,66,90,000/- under Demand No. XL (40) - Public Enterprises".

MR.SPEAKER: Demands moved. Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.790,03,84,000/- under Demand No. XX (20) - Labour, Factories, Boilers and Insurance Medical Services".

"That the Government be granted a sum not exceeding Rs.211,40,22,000/- under Demand No. XXVI (26) - Administration of Religious Endowments".

"That the Government be granted a sum not exceeding Rs.685,35,71,000/- under Demand No. XXIX (29) - Forests, Science, Technology & Environment".

"That the Government be granted a sum not exceeding Rs.3897,69,63,000/- under Demand No. XXXVI (36) - Industries & Commerce, Infrastructure and Investment".

"That the Government be granted a sum not exceeding Rs.212,13,18,000/- under Demand No. XXXIX (39) - Information Technology, Electronics & Communications".

"That the Government be granted a sum not exceeding Rs130,62,81,000/- under Demand No. XXXVII (37) - Tourism, Art & Culture".

"That the Government be granted a sum not exceeding Rs.1,66,90,000/- under Demand No. XL (40) - Public Enterprises".

Those who are for the Demands, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Demands are granted.

MR.SPEAKER: Now, short discussion on "Liquor Policy".

మ. 3.10

శ్రీ కొలుసు పార్థసారథి (SRI KOLUSU PARTHASARATHI)(పెనమలూరు): లిక్కర్ పాలసీ మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. నాలుగైదు రోజుల నుంచి సభలో జరుగుతున్న తంతును చూస్తున్నాము. దివాళా తీయడానికి సిద్ధంగా ఉన్న రాజకీయ పార్టీ ఏ విధంగా ప్రవర్తిస్తుందో, ఆ విధంగా దివాళా తీయడానికి సిద్ధంగా ఉన్న తెలుగు దేశం పార్టీ ప్రవర్తిస్తోందని భావిస్తున్నాను. ఎఫెక్టివ్‌గా ప్రజల కోసం పని చేయాలనే తాపత్రయంతో బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీ వారికి కేటాయించిన సభా సమయాన్ని చక్కగా వినియోగించుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. ప్రత్యేకంగా క్వశ్చన్ అవర్‌లో ప్రజల సమస్యలను సభ దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి

ప్రయత్నం చేస్తుంది. కానీ, ఇక్కడ దౌర్భాగ్యం ఏమంటే, క్వశ్చన్ అవర్‌ను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారు, ప్రజలకు మేలు చేసే విధానాలను రూపొందించడానికి వాళ్ళు అడ్డుపడతున్నారు. దీనికి కారణం ఏమంటే, ప్రభుత్వం చేస్తున్న మంచి పనిని సమర్థించే మనస్తత్వం లేక, జగన్మోహన్ రెడ్డిగారు అమలు చేస్తున్న పథకాలన్నీ ప్రజల్లోకి బాగా వెళ్లిపోతున్నాయి, వాటి మూలంగా వాళ్ల భవిష్యత్తు అంధకారమైపోతుందన్న ఒక దుగ్ధతో, అంతే కాకుండా జగన్మోహన్ రెడ్డిగారిని విధాన పరంగా ఎదుర్కొనే సత్తా లేక సభ నుంచి పారిపోవడానికి ఏదో కారణం వెతుక్కుని పోడియం దగ్గరకు వచ్చి విజిల్స్ వేయటం ఎంత నీచం? శాసనసభ్యులంటే సమాజంలో గౌరవం ఉంది. మనం కనపడగానే, ప్రజలు ఎమ్మెల్యే అని లేచి నమస్కారం పెడతారు. అటువంటి మనం అంత దిగజారి విజిల్స్ వేసి, తెచ్చుకున్న బూరలు ఊదటం అంటే ఎంత దిగజారిపోయారో ఒకసారి మనందరం కూడా అర్థం చేసుకోవాలి.

అధ్యక్షా, అసలు తెలుగుదేశం పార్టీకి లిక్కర్ పాలసీ మీద మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే, మనందరికీ బాగా తెలిసిన విషయమే. 1994లో ఎన్నికల హామీగా, ఆనాడు తెలుగుదేశం పార్టీ, సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని ప్రకటించి అధికారంలోకి రాగానే మద్యం షాపులు ఎక్కడా ఉండవు అని చెప్పి ఆనాడు ఎన్.టి. రామరావుగారు ప్రజలకు ప్రామిస్ చేసి అధికారంలోకి వచ్చారు. చంద్రబాబునాయుడు గారు ఒక సంవత్సరానికో, సంవత్సరంన్నరకో ఎన్.టి.రామారావుగారిని వెన్నుపోటు పొడిచి అధికారంలోకి రాగానే పల్లవి ఎత్తుకున్నాడు. ఈ రాష్ట్రం ఆర్థికంగా నష్టపోతుంది, ఆర్థికంగా దివాళా తీస్తుంది, మద్యపాన నిషేధాన్ని అమలుచేయలేము అని చెప్పి మద్యపాన నిషేధాన్ని ఎత్తి వేసిన విషయాన్ని ఒకసారి మనం ఆలోచించాలి. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయాల్లో ఎక్సైజ్ రెవెన్యూ అనేది ఎక్కువగా ఉంటుందనే విషయం అందరికీ తెలిసిందే. ఒకవేళ అదే కారణంతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తగ్గిపోతుందన్న ఉద్దేశంతో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసినట్లయితే మరి రూ.2లు కిలో బియ్యాన్ని రూ.5.50పైసలకు పెంచారు, విద్యుత్ చార్జీల రూపంలో విపరీతంగా మోయలేనంత భారం మోపారు. ఆ పెరిగిన విద్యుత్ బిల్లుల భారం మోయలేక రైతులు ఉద్యమం చేస్తే, లిబర్టీ దగ్గర బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిపించారు. అదే విధంగా ఆర్టీసీ ఛార్జీలు పెంచారు. అంటే ఇక్కడ, ఆయనకు కావాల్సింది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కాదు. ఆనాడు మద్యపాన నిషేధాన్ని ఎత్తేయడానికి వేల కోట్ల ముడుపులు ఆ రోజు డిస్టలరీల, బెవరేజీల దగ్గర నుంచి వసూలు చేసి, రాష్ట్ర ఆదాయం పెంచుదామనే ఉద్దేశంతో ఆ రోజు మద్యపాన నిషేధాన్ని ఎత్తేసారు. మళ్లీ 2014లో అధికారంలోకి వచ్చి సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకుంటానని చెప్పారు. మన విడిపోయిన ఆంధ్రప్రదేశ్ ఆయనకు చక్కగా బంగారు గుడ్డు పెట్టే బాతు లాగా దొరికింది. అధికారంలోకి రాగానే దాదాపు, 250 బ్రాండ్‌లకు అనుమతులు ఇవ్వడమే కాకుండా, ఇంకా అనేక డిస్టిలరీలను ఈ రాష్ట్రంలో స్థాపించడానికి ఆయన అనుమతులు ఇచ్చారు. ఈ రోజు వైయస్ఆర్ ప్రభుత్వాన్ని నిందించడానికి వాళ్ళు చాలా తాపత్రయపడుతున్నారు. మొన్న కూడా మనం చూశాము, జె-బ్రాండ్స్ అని కలెక్టరేట్లు, సబ్-కలెక్టరేట్ల దగ్గర తెలుగుదేశం నాయకులు ధర్నాలు చేశారు. నాకు అనిపించింది ఒక లారీ రాళ్లు

తీసుకొచ్చి వారిని కొడితేపోతుందని, కానీ అది తప్పు అధ్యక్షా. ప్రభుత్వం చేసిన తప్పుల్ని వాళ్ళు ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే తప్పు లేదు. కానీ అబద్ధాలను నిజాలుగా చిత్రీకరించడానికి, రెండు, మూడు సంవత్సరాల నుంచి జె-బ్రాండ్స్ అని ఏవిధంగా ప్రచారం చేస్తున్నారో మనం చూస్తున్నాం. వెకిలిగా మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారికి ప్రెసిడెంట్ మెడల్ వేస్తామని, భూం భూం బీర్ అని రకరకాలుగా చెబుతుంటే, ఇవన్నీ ఎప్పుడు ఇచ్చారో తెలియక మాకు కూడా ఆశ్చర్యం వేస్తోంది. ఈ మధ్య చూస్తే తెలిసింది అధ్యక్షా, ప్రెసిడెంట్ మెడల్ అనేది 2018లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బ్రాండ్ అనుమతులు మరియు సరఫరా చేయడానికి ఒకేసారి ఆర్డర్ కూడా ఇచ్చారు. అంతకుముందు నుంచి ఈ బ్రాండ్ ఈ రాష్ట్రంలో తయారవుతున్నదనేది వాస్తవం. భూం భూం బీర్ బ్రాండ్ కూడా 2017లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలోనే ఆర్డర్ ఇచ్చారు. ఈ బ్రాండ్లకు అనుమతులు ఆనాడు చంద్రబాబు నాయుడు గారు ఇచ్చి, జగన్మోహన్‌రెడ్డి గారు జె-బ్రాండ్ ఇచ్చారని చెబుతున్న విషయాన్ని ఒకసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. జె-బ్రాండ్, ఇతర బ్రాండ్ల గురించి ప్రతిపక్ష సభ్యులు ఏదైతే చెబుతున్నారో వాటన్నింటికీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అనుమతులు ఇచ్చారు. తేది.14-05-2019న కూడా అనుమతులు ఇచ్చారు. అప్పటికే ఎన్నికల కౌంటింగ్ కూడా అయిపోయిందని అనుకుంటాను, if I am not wrong. తేది.14-05-2019 తరవాత ఒక వారంలో కౌంటింగ్ ఉంది, పదిహేను, నెల రోజుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో రాబోతుందని, జగన్మోహన్ రెడ్డి గారు బ్రహ్మాండమైన మెజారిటీతో ముఖ్యమంత్రి అవుతారని అన్ని సర్వేలు కూడా చెప్పాయి. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి అంటే ఏమిటి? ఎటువంటి విధానపరమైన నిర్ణయాలు తీసుకోకుండా ప్రభుత్వ పరిపాలన చేయాలి. కానీ తేది.14-05-2019న కొన్ని వందల బ్రాండ్లకు ఆర్డర్స్ ఇచ్చారు. అంతగా దిగజారిన వ్యక్తి రాజకీయాల్లో ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే అని మనవి చేస్తున్నాను. అటువంటి వ్యక్తి, మా ప్రభుత్వ లిక్కర్ పాలసీపై విమర్శలు చేస్తున్నారంటే ఇది కేవలం దుగ్ధతో మాత్రమే. ఈ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే సత్తా గానీ, దమ్ము గానీ చంద్రబాబు నాయుడు గారికి లేక ఇటువంటి విమర్శలు చేస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు అమలు చేస్తున్న పథకాల్లో తప్పులను ఎత్తి చూపి దాని వల్ల ప్రజలకు అన్యాయం, నష్టం జరుగుతుందని ఒక్క కారణం కూడా చూపలేని వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. ఆర్థిక మూలాలను దెబ్బకొడితే తమకు లాభం వస్తుందని చంద్రబాబు నాయుడు గారు ఆలోచన చేస్తున్నారు. కరోనాతో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైనా కూడా, ఎంత కష్ట కాలంలో కూడా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలు కష్టాలపాలు కారాదని ఎంతో ఆదుకున్నారు. కరోనా సమయంలో ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో, ఆకలితో ఏ విధంగా అలమటించారో, చదువులు చదవలేక ఏ విధంగా స్కూల్స్ మానివేశారో అవన్నీ మనం చూశాం. అటువంటి పరిస్థితులు మన రాష్ట్రంలో లేకపోవడానికి కారణం కేవలం జగన్మోహన్ రెడ్డి గారు తీసుకున్న విధానపర నిర్ణయాలని తెలియజేస్తున్నాను. రాష్ట్ర ఆదాయ వనరులను ఏవిధంగా దెబ్బతీయాలని, బ్యాంకుల చైర్మన్ల దగ్గరకు వెళ్లడం, బ్యాంకుల దగ్గరకు వెళ్లి ఈ రాష్ట్రానికి అప్పులు ఇవ్వద్దని చంద్రబాబు

నాయుడు మొదలుపెట్టారు. కేంద్ర ప్రభుత్వంలో వారి ఎంపీలు చేసే పని ఇదే. ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, స్టీల్ ప్లాంట్‌ను తీసుకురావాలని, ప్రయత్నం చేయరు. జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్న గొప్ప పనులకు ఏవిధంగా ఆటంకం కల్గించాలి అని వ్యూహరచన చేస్తుంటారు. దాంట్లో భాగంగానే, మద్యపాన ఆదాయాన్ని పూర్తిగా గండి కొట్టాలి. అధ్యక్షా, మనమందరం చూస్తూ ఉంటాము తెలుగుదేశం నాయకుల్ని, ఎక్కడైనా పాము కాటుతో ఇద్దరు చచ్చిపోయారనుకోండి, జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో పాములు ఎక్కువైపోయాయి, రాష్ట్ర ప్రభుత్వం ఫెయిలైపోయింది అని ప్రచారం చేస్తుంటారు.

మ.3.20

అంటే శవ రాజకీయం. అదే యాక్సిడెంట్‌లో ఎవరైనా చనిపోతే, ఈ రోడ్డు సేఫ్టీ గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు, స్పీడు బ్రేకర్లు వేయడం లేదని ఈ ప్రభుత్వం ఫెయిల్ అయిపోయిందని చెబుతారు. దానికి తోడు ఎల్లో మీడియా. ఎల్లో మీడియా చూసి ఇటీవల జరిగింది అందరూ చెప్పుకుంటుంటే విన్నాను. రాష్ట్రంలో ఏ స్మశాన వాటికలో ఎక్కువ శవాలు వచ్చాయని కొన్ని పత్రికలు సర్వే చేసినట్టున్నాయి. అవి చూస్తే, జంగారెడ్డిగూడెంలో దురదృష్టవశాత్తు 15, 18మంది చనిపోయారు. ఇక దానిని అవకాశంగా తీసుకుని, దాంట్లో ఒకరో, ఇద్దరో ఏదైనా లిక్కరు తాగి చనిపోయారేమో తెలియదు. అవి సహజ మరణాలే. దాంట్లో ఒకరు, ఇద్దరు ఉన్నారేమో తెలియదు. దానిని అవకాశంగా తీసుకుని, వారం రోజుల నుంచి ఈ రాష్ట్రంలో ఏమీ సమస్యలు లేవు, దానినే ఒక పెద్ద సమస్యగా చిత్రీకరించడానికి ప్రతిపక్షం ఏవిధంగా ప్రయత్నం చేస్తుందో ఒకసారి అర్థం చేసుకోవాలి.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం ఏమి చేసింది, అటువంటి వార్త రాగానే వైద్య శాఖ మంత్రిగారు, కలెక్టరు, ఎస్పీగారు, ఆర్డీఓ, డిఎంఅండ్ హెచ్ఓ అందరూ వెళ్లి అక్కడి కుటుంబాలను పరామర్శించి వస్తే, కల్తీసారా తాగడం వల్ల కాదని వారి ఆరోగ్య కారణాల మూలంగా చనిపోయారని స్పష్టంగా చెప్పినా కూడా ప్రతిపక్ష పార్టీ వాళ్లు ప్రజలను మభ్య పెడుతున్నారు. మేము మీకు రూ.25లక్షలు ఇప్పిస్తాము, ప్రభుత్వం రూ.25లక్షలు ఇవ్వాల్సిందే అని చెప్పి బాధితులను మభ్య పెట్టి, వాళ్లు చీప్ లిక్కర్ తాగడం మూలంగానే చనిపోయారని చెప్పమని, వాళ్లు చెప్పడం ఇంత కంటే దిగజారుడు రాజకీయాలు ఈ రాష్ట్రంలో ఎప్పుడూ చూసి ఉండం.

ఆ రోజు చంద్రబాబునాయుడుగారి మద్యం పాలసీ, ఈ రోజు మన ప్రభుత్వం తీసుకున్న మద్యం పాలసీ చూడండి. ప్రతి సంవత్సరం కూడా రైట్స్ కానివ్వండి, లేక చీప్ లిక్కర్ ఆపే విధానం కానీయండి ప్రతి సంవత్సరం తగ్గించుకుంటూ చివరి సంవత్సరానికి వచ్చేసరికి అది ఎత్తేశారు. ఆయన పాలన 2014 నుంచి తీసుకుంటే, వాళ్లు 5సంవత్సరాల్లో కలిపి, 15, 20లక్షల లీటర్లు ఇల్లిసిట్ లిక్కర్‌ను పట్టుకుంటే, మన ప్రభుత్వం దాదాపు 45లక్షల లీటర్ల చీప్ లిక్కర్‌ను ధ్వంసం చేశాము. అదీ ఈ ప్రభుత్వం చిత్తశుద్ధి అని మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం 5సంవత్సరాల్లో కేవలం 15,000 నుంచి

20,000కేసులు పెడితే మనం దాదాపు 45,000 కేసులు పెట్టి ఇల్లిసిట్ లిక్కర్‌ను ఆపటానికి మన ప్రభుత్వం ప్రయత్నం చేసింది. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. ప్రజల ఆరోగ్యం గురించి, ఇటువంటి అక్రమ మద్యం ఆపాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. ఎమ్మెల్యేలందరం మాట్లాడుకుంటుంటాం. జగన్మోహన్‌రెడ్డిగారు చాలా strict గా ఉంటున్నారు. మన కార్యకర్తలు మూడు, నాలుగు సీసాలు తీసుకువెళుతున్నా కూడా ఆ SEB (Special Enforcement Bureau) వాళ్లు పట్టుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారికి కోపం రావచ్చు. కానీ ఆయన పాలసీ మీద కమిట్‌మెంట్‌తో ఉన్నారు. అది మన పార్టీనా, వేరే పార్టీనా అని చూడకుండా తప్పు చేయకూడదనే కమిట్‌మెంట్‌తో ఉన్నారు. ఎమ్మెల్యే ఫోను చేసినా, మినిస్టర్ ఫోను చేసినా SEB (Special Enforcement Bureau) వాళ్లు వినే పరిస్థితి ఉండదు. మద్యాన్ని నియంత్రణ చేయాలనేది మన ప్రభుత్వ లక్ష్యమని ప్రజలందరూ అర్థం చేసుకుంటున్నారు. ఈ రోజు ప్రతిపక్షం వారి దుర్బుద్ధిల్లా మద్యపాన ఆదాయాన్ని పూర్తిగా అరికట్టాలి. ఈ రోజు వాళ్లు చేసే తంతును రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలు చాలా స్పష్టంగా అర్థం చేసుకోవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. ఇందాక మైనార్టీ సోదరుడు హఫీజ్ ఖాన్ గారు చాలా బాగా చెప్పారు. ఈ రోజు రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎంతో సంతోషంగా ఉన్నారు. అగ్రవర్ణాలులా రోడ్డు మీదకి వచ్చి బట్టలు చించుకునే తత్వం లేకపోయి ఉండొచ్చు, లేకపోతే వాళ్ల మనసులో సంతోషాన్ని వ్యక్త పరిచే అలవాటు లేకపోయి ఉండొచ్చు, కానీ ఈ రాష్ట్రంలో ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదవాళ్లందరు కూడా చాలా సంతోషంగా ఉన్నారు. ఈ రోజు వాళ్ల చేతుల్లో రెండు రూపాయలు కనబడుతున్నాయి. వాళ్ల కుటుంబాలను పోషించుకోవడానికి ఈ రోజు గండికొట్టాలనే ఉద్దేశంతో మద్యపానం మీద రాజకీయం చేయడానికి ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నం చేస్తున్నారు. కానీ ప్రభుత్వానికి మద్యపాన నియంత్రణ చేయాలనే చిత్తశుద్ధితో మన ప్రభుత్వం పనిచేస్తుంది. నాకు తెలిసి ప్రభుత్వం ఒక డిస్టలరీకి గానీ, బ్రాండ్‌కు గానీ పర్మిషన్ ఇచ్చినట్లు నాకు తెలియదు. ఏ ఒక్క డిస్టలరీ కూడా రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడా ఒక్కటి కూడా ఏర్పాటు కాలేదు. నాకు తెలిసి నాలుగైదు బ్రాండ్లు ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత ఎక్కడా మంజూరు చేయలేదనేది వాస్తవం. కానీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు వాళ్లు ముడుపులు దండుకొని వందల బ్రాండ్లను ఆమోదించారు. నేను కూడా ఎక్సైజ్ మినిస్టర్‌గా చేశాను. ఇన్ని బ్రాండ్లు ఆమోదించడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమయింది. వాళ్లు ముడుపులు దండుకొని అడిగిన వాళ్లకు ఒక బ్రాండ్ ఇచ్చారు. తమరు కూడా ఎక్సైజ్ మినిస్టర్‌గా చేశారు. కొత్త బ్రాండ్‌ను శాంక్షన్ చేయాలంటే చాలా కష్టం. మూడు, నాలుగు బ్రాండ్లు, మొత్తం మూడు సంవత్సరాలు నేనుంటే మూడు నాలుగు బ్రాండ్లు ఇచ్చినట్టు జ్ఞాపకం లేదు. కానీ తెలుగుదేశం ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో కొన్ని వందల బ్రాండ్లకు ముడుపులు పుచ్చుకొని శాంక్షన్ చేశారు. వాళ్లకు ఇష్టం వచ్చినట్టు దండుకొని ప్రజల ఆరోగ్యం మీద కానీ, లేకపోతే మద్యం నియంత్రించాలనే లక్ష్యం లేకుండా కొన్ని వందల బ్రాండ్లు వారి హయాంలో శాంక్షన్ చేశారు. ఇప్పుడు మన ప్రభుత్వం మీద పడి ఏడుస్తారు. వాళ్లు శాంక్షన్ చేసినవి "జె" బ్రాండ్స్ కాదు. బాబు బ్రాండ్స్ లేక సి బ్రాండ్స్, కే బ్రాండ్స్ అని పెట్టుకోవాలి తప్పితే "జె" బ్రాండ్స్ కాదని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా కొంత మంది

వెధవలు మనుషులకు ప్రాణహాని కలిగే లిక్కర్‌ను తయారు చేస్తున్నారు. అంటే ఏ లిక్కర్ అయినా సరే, బాటిల్ లిక్కర్ ఏదైతే ఉంటుందో అది ప్రతి డిస్టిలరీ దగ్గర ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అధికారుల పర్యవేక్షణలో తయారు అవుతుందనేది మనందరికీ తెలిసిన విషయం. దీన్ని తమిళనాడులో మనం టెస్టింగ్ చేయించాం. కానీ ఎక్కడా ప్రాణహాని ఉన్నట్లుగా రిపోర్టు రాలేదు. కానీ వాళ్ల అబద్ధాలు goebbelsకి అమ్మ, భర్త చంద్రబాబునాయుడు గారు, చంద్రబాబునాయుడు గారు goebbelsకి అమ్మ, భర్త. అబద్ధాలు ప్రచారం చేయడంలో చంద్రబాబునాయుడుగారిని మించిన వారు రాష్ట్రంలో కాదు కదా దేశంలో ఎక్కడా దొరకరని చెబుతున్నాను. చంద్రబాబునాయుడుగారు చెప్పే అబద్ధాలకు Goebbels కూడా లేచి పరిగెత్తుకొస్తాడు. అబద్ధాలు సృష్టించి మన పార్టీ మీద, మన ప్రభుత్వం మీద, జగన్మోహన్‌రెడ్డిగారి మీద కేవలం బురద జల్లే కార్యక్రమాన్ని చేస్తున్నారు. ఈ ప్రభుత్వం మద్యపాన నియంత్రణకు కట్టుబడి ఉంది. ఎక్కడా కూడా కొత్త బ్రాండ్స్ తీసుకురాలేదు. ఏవైతే ఈ రాష్ట్రంలో అమ్మబడుతున్నాయో ప్రతి బ్రాండ్ కూడా తెలుగుదేశం పార్టీ హయాంలోనే శాంక్షన్ చేసిన బ్రాండ్స్ అని తెలియజేస్తున్నాను. సంక్షేమ కార్యక్రమాలు ఏవైతే ఉన్నాయో ఆ కార్యక్రమాలను ఇంకా బలంగా తీసుకు వెళ్లడానికి జగన్మోహన్‌రెడ్డిగారికి ఆశీర్వాదాలు ఇవ్వాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి నాగులపల్లి ధనలక్ష్మి (SMT. NAGULAPALLI DHANALAKSHMI) (రంపచోడవరం): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మనం చూస్తున్నాం. సమావేశాల నిర్వహణకు ఎన్నో లక్షలు ఖర్చు పెట్టినట్టుగా ఇందాక మీరు చెప్పారు. ప్రజా సమస్యల గురించి చర్చించడానికి సభ నడిపిస్తుంటే మొదటి నుంచి కూడా దీన్ని ఎలా ఇబ్బంది పెట్టాలి అని ప్రతిపక్షం వాళ్లు చూస్తున్నారు. అంతే కాకుండా మిమ్మల్ని కూడా రోజూ చాలా ఇబ్బంది పెడుతున్నారు. మీరు చాలా సహనంగా అన్నింటినీ భరిస్తున్నారు. టీడీపీ సభ్యులు అధికారంలో ఉన్నప్పుడు కానీ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కానీయండి వాళ్లకు ప్రజా సమస్యలు పట్టవు. వాళ్ల పంతాన వాళ్లే ఉంటారు. మేము మునిగిందే గంగా అన్న విధంగా వాళ్ల ఆలోచన, పద్ధతి తప్ప ప్రజల సమస్యల గురించి ఏ రోజూ పట్టించుకోలేదు. నిజంగా పట్టించుకుని ఉంటే పాపం వాళ్లకు ఆ కర్మ పట్టి ఉండేది కాదు. ఇప్పటికి కూడా తెలుసుకోకుండా అదే పంథాలో పోతున్నారు. వాళ్లు లిక్కర్ గురించి మాట్లాడుతుంటే, లిక్కర్ పార్టీ వాళ్లు లిక్కర్ గురించి మాట్లాడుతుంటే, ఎప్పుడూ మన పెద్దలు అంటుంటారు. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉందని నిజంగా అలాగే అనిపిస్తోంది. గత ప్రభుత్వంలో చూసినట్లయితే మా గిరిజన ప్రాంతంలో వీ.ఆర్.పురం మండలంలో ఎందుకు చనిపోతున్నారో ఏంటో కూడా తెలియని పరిస్థితుల్లో, ఒకేసారి 15మంది చనిపోయారు. వారి హయాంలో దాని మీద ఎంక్వైరీ లేదు, ఏమీ లేదు. బాధితులకు సమాధానం చెప్పిన పరిస్థితులు లేవు. అలాగే వై.రామవరం మండలంలో చాపరాయి అనే గ్రామం ఉంది. ఆ ప్రాంతంలో పుట్టి పెరిగిన నాకు, ఆ గ్రామంలో లిక్కర్ వల్ల చనిపోయారనే విషయం నాకు తెలియదు. ఆ ప్రాంతంలో ఒకేసారి 15మంది గిరిజనులు చనిపోయినప్పుడు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ ప్రాంతానికి వచ్చి అక్కడ ఏమి

జరిగింది? ఎందుకు వాళ్లు చనిపోతున్నారనేది గత ప్రభుత్వం హయాంలో పట్టించుకోలేదు. ఆ సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారు ఆ ప్రాంతానికి వెళ్లారు. ఆ ప్రాంతానికి వెహికల్స్ కూడా వెళ్లవు, చాలా రిస్క్, సెక్యూరిటీ కూడా చాలా కష్టమని చెప్పినా కూడా, అయినా సరే నేను వెళ్తాను. నన్ను అక్కడి ప్రజలే చూసుకుంటారు, ప్రజలే నన్ను కాపాడుకుంటారని జగన్మోహన్‌రెడ్డిగారు అన్నారు. అక్కడ నడవడానికి రోడ్డు కూడా లేకపోతే, జక్కంపూడి రాజా గారు వెహికల్ డ్రైవ్ చేశారు. కొంతదూరం వెళ్లిన తరవాత రోడ్డు లేక జారి పోతుంటే అక్కడ వెదురు తడకలు వేసి జారి పోకుండా వాటి మీద జగన్మోహన్‌రెడ్డిగారిని నడిపించుకొని తీసుకొని వెళ్లారు.

మ.3.30

ఆ రోజు జగన్మోహన్‌రెడ్డి గారు వెళ్లి వాళ్లందరికీ అండగా నిలబడ్డారు. ఆ తరవాత అక్కడ ఒక గ్రామం ఉందని ప్రపంచానికి తెలిసినప్పుడు, ఇన్ని తరాల తరవాత ఆ ఊరుకి ఒక రోడ్డు వచ్చింది. ఎన్నికలు అయిన తరవాత నేను ఆ గ్రామానికి వెళ్లినపుడు పెద్ద ముసలమ్మ వచ్చి తాను చనిపోయే లోపు మా ఊరుకి రోడ్డు వస్తుందో, లేదోనని అనుకున్నాను. జగన్ బాబు వచ్చిన తరవాత మాకు రోడ్డు వచ్చిందని చెప్పి జగన్ బాబు, నువ్వు ఇక్కడకు వచ్చి భోజనం చెయ్యండి అని నన్ను, అప్పటి ఎమ్మెల్యేను భోజనానికి పిలిచారు. మళ్లీ ఎప్పుడైనా వస్తాం అని చెప్పి తిరిగి రావడం జరిగింది.

గతంలో మా గ్రామంలో వరుసగా ఒకదాని తరవాత ఒకటి 52 మాతా శిశు మరణాలు జరిగాయి. అవి ఎందుకు జరిగాయని ఎంక్వైరీలు ఏమీ లేవు. అసలు వాటి గురించి పట్టించుకోలేదు. గత ప్రభుత్వంలో గిరిజన ప్రాంతంలో ఇన్ని వరుస మరణాలు జరిగినా ఏ రోజూ కూడా కనీసం ఎవరూ వచ్చి పట్టించుకున్న పరిస్థితులు లేవు. ఈ రోజు చాలా విచిత్రంగా ఉంది. రీసెంట్‌గా మా గిరిజన ప్రాంతంలో ఫిబ్రవరి 2న కల్తీ కల్లు తాగి కొంతమంది చనిపోయారని మనం ఇక్కడ చెప్పుకున్నాము. వాళ్ల హయాంలో చనిపోయిన వాళ్లకి ఇప్పటివరకు వాళ్లు సమాధానం చెప్పలేదు. ఎప్పుడైతే మా గిరిజనులు చనిపోయారు అని చెప్పి అన్నారో వెంటనే అక్కడ నిజ నిర్ధారణ కమిటీ అని కొంతమందిని వేసి అక్కడ ఏం జరిగిందో ఏమిటో చెప్పండని హడావిడి చేసి అక్కడికి పంపించాము. అక్కడ చనిపోయిన వెంటనే అచ్చెన్నాయుడు గారు దానిపై ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ స్టేట్‌మెంట్‌ను స్క్రీన్‌షాట్ తీసి పెట్టుకున్నాను. మీరు పర్మిషన్ ఇస్తే దానిని చదివి వినిపిస్తాను.

(పత్రికా ప్రకటనను గౌరవ సభాపతి అనుమతితో చదివి వినిపించారు)

ఆ పత్రికా ప్రకటనలో ఏముందంటే "ప్రభుత్వం మద్యం రేట్లు పెంచడం వల్ల గిరిజనులు కల్తీ కల్లు తాగి చనిపోతున్నారు. వాళ్లకి అవగాహన లేక శానిటైజర్‌ను తాగేసి ఈ రోజు రాజవొమంగి మండలం లోదొడ్డిలో ఐదుగురు గిరిజనులు చనిపోయారు దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిది" అని వాళ్లు ఒక పత్రికా ప్రకటన ఇచ్చారు. మాది చాలా చిన్న పల్లెటూరు. ఇప్పటికీ మా ఊరిలో ఒక 60-70 ఇళ్లు తప్ప ఎక్కువ ఉండవు. నేను అక్కడే పుట్టి పెరిగి చిన్నప్పటి నుంచి చూస్తున్నాను. కల్లు చాలామంది

తాగుతారు. ఎప్పుడూ చనిపోలేదు. తెలుగుదేశం వాళ్లు గిరిజనులు శానిటైజర్లు తాగి చనిపోతున్నారని చాలా పెద్ద గొడవ చేశారు. ఈ మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ప్రభుత్వం రేట్లు పెంచడం వల్లే గిరిజనులు శానిటైజర్లు, కల్తీ కల్లు తాగడం వల్ల చనిపోతున్నారని నానా హడావిడి చేశారు. అయితే అక్కడ పోలీసు ఎంక్వైరీలో మనకు తేలింది ఏమిటంటే అక్కడ వంతల రాంబాబు అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా ఆ కల్లులో ఏదో విషం కలిపాడు. అది సంబంధిత వ్యక్తితోపాటు నలుగురు తాగడం వల్ల చనిపోయారని తేలింది. ఆ వ్యక్తి కూడా నేను విషం కలపడం నిజమే, ఒక్కడే తాగుతాడని కలిపాను, నలుగురు తాగి చనిపోయారని ఒప్పుకున్నాడు. ఆ వ్యక్తి కూడా ఎవరైతే టీడీపీ మాజీశాసనసభ్యురాలు వంతల రాజేశ్వరికి సంబంధించిన వ్యక్తి. అలా సంబంధం లేని విషయాల గురించి మాట్లాడతారు. ఎవరైనా మనిషి చనిపోతే దూరపు చుట్టాలు లేదా పక్క ఇళ్లలో ఎవరైనా అయితే అయ్యో పాపం అని అనుకుంటాం. కొంచెం బంధుత్వం ఉన్న వాళ్లు కన్నీళ్లు పెట్టుకుంటారు. ఏదైనా చావు జరిగినపుడు ఎవరైనా సరే అయ్యో పాపం అనే అనుకుంటారు. కానీ ప్రతిపక్షం వాళ్లు అలా అనుకోరు. రాబందులు ఎక్కడ శవాలు దొరుకుతాయి పీక్కుతినడానికి అని, ఆ శవాల మీద కూడా చిల్లర, పేలాలు ఏరుకోవడంలాగా ఎక్కడ ఏం దొరుకుతుందని ఎదురుచూస్తారు. ఎవరైనా చెరువులో స్నానానికి దిగి ఈత రాక చనిపోతే సీఎం గారే చంపేశారు. ఈత రాని వాడికి చెరువులో నీళ్లు ఎందుకు ఉంచారు జగన్ గారు తోడెయ్యాలి కదా అని మాట్లాడతారు. ఎవరన్నా హార్ట్ అటాక్ వచ్చి చనిపోతే అసెంబ్లీలో గట్టి, గట్టిగా అరిచేశారు. టీవీలో అరుపులు విని చచ్చిపోయాడు దీనికి ప్రభుత్వానిదే బాధ్యత అని ఇలా సంబంధం లేకుండా మాట్లాడతారు.

మద్యపాన నియంత్రణ అనేది ఈ రోజు ఇప్పటికిప్పుడు టీడీపీ వాళ్ల మీద కక్షతో పెట్టిన పథకం కాదు. ఈ మద్యపాన నియంత్రణ అనేది నవరత్నాలలో భాగంగా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే దశల వారీగా మద్యపానాన్ని నియంత్రిస్తామని ఆ రోజే చెప్పాము. దానిలో భాగంగా ఈ రోజు అమ్మ ఒడి, రైతు భరోసా, చేయూత, ఆసరా వంటి పథకాలన్నింటినీ అమలు చేస్తున్నట్లే ఈ మద్యపాన నియంత్రణపై చర్యలు తీసుకుంటున్నాం. గత ప్రభుత్వంలో మనం చూసుకున్నట్లైతే వంద మీటర్లకు ఒక బెల్టు షాపు ఉండేది. మా ఊరిలో భార్యభర్తలు పని చేసుకుని రెండు లేదా మూడు వందల రూపాయలు సంపాదించుకునేవారు. భర్త తన డబ్బులు తీసుకెళ్లి తాగేసి వచ్చేవాడు. వాడు పడుకున్న తరవాత అర్థరాత్రి రెండు లేదా మూడు గంటలకు మెలుకువ వస్తే మళ్లీ డబ్బులు పట్టుకుని వెళ్లిపోవడం టక్, టక్ అని బెల్టుషాపు తలుపు కొడితే అతను బాటిల్ బయటికి ఇస్తే అది తాగి ఎక్కడో పడిపోవడం జరిగేది. ఇది continuous process. కానీ ఈ రోజు పరిస్థితి ఎలా ఉందంటే వాడు అర్థరాత్రి లేచి మందు తాగుదామని అనుకుంటే ఎక్కడా దొరకడం లేదు. వాడు కచ్చితంగా మంచినీళ్లు తాగి పడుకోవాలి. గతంలో కష్టం చేసుకుని వంద లేదా రెండు వందలు సంపాదించే వాళ్ల కడుపు కొట్టి, గత ప్రభుత్వం ఆడవాళ్ల ఉసురు పోసుకున్నారు. అందుకే అలా అయిపోయారు. ఈ రోజు మద్యపాన నియంత్రణ వల్ల మనం ఇచ్చే పథకాలతో పాటు, వాళ్ల ఇంట్లో

తాగుడు కూడా కంట్రోల్ అయ్యింది. ఈ పథకాలతో ప్రతీ కుటుంబం సంతోషంగా ఉన్నారు. అంతేకాకుండా మా లోదొడ్డి గ్రామానికి సంబంధించి కరోనా సమయంలో మద్యం ధరలు పెరిగిపోయి అందుబాటులో లేకపోవడం వలన మద్యం లేక ఎంతోమంది చనిపోయారు అని వాళ్లు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కరోనా టైంలో ఈ టీడీపీ నాయకులు కానీ, టీడీపీ ప్రతిపక్ష ముఖ్యనేత కానీ అసలు ఎక్కడ ఉన్నారో జనానికి ఎక్కడైనా కనిపించారా? దృష్టి మనం చూసే దాన్ని బట్టి ఉంటుందంటారు. (ఒక మంచినీళ్ల బాటిల్‌ను సభకు చూపిస్తూ) ఇప్పుడు ఈ బాటిల్‌లో చూసినట్లైతే ఒక ఆశావాదికి చూపిస్తే అతను సగం నీళ్లు ఉన్నాయనుకుంటాడు. అదే నిరాశావాదికి చూపిస్తే సగం నీళ్లేనా ఉన్నాయనుకుంటాడు. ఆశవాదికి, నిరాశవాదికి ఉన్న తేడా. అది వాళ్ల కర్మ.

కరోనా టైంలో కూడా ఏ ఒక్క అక్కా-చెల్లెమ్మ పస్తులతో ఉండకూడదని రాష్ట్రంలో అమలు చేసిన పథకాలు, హాస్పిటల్‌లో ఎక్కడికక్కడ కొవిడ్ సెంటర్లు పెట్టి వాళ్ల బాధ్యతల్ని చూసిన జగన్మోహన్ రెడ్డి గారు మంచి మనిషిగా కనిపించలేదు. వాళ్ల మైండ్ అంతా మద్యం పైన ఉంటే మంచి ఏం కనిపిస్తుంది? కరోనాలో మద్యం లేక చనిపోయిన 50మంది వాళ్లకు కనిపిస్తున్నారు. అది వాళ్ల దౌర్భాగ్యం అనుకోవాలో, దృష్టి లోపం అనుకోవాలో అర్థం కావడం లేదు. ఏది ఏమైనప్పటికీ కూడా మన ప్రభుత్వం వచ్చిన తరవాత జగన్ గారు జనం దృష్టిలో ఆకాశంలో ఉన్నారు. వాళ్లు పైకి మొహం ఎత్తి ఊసేద్దామని చూస్తున్నారు. పాపం అది తిరిగి వచ్చి వాళ్ల మొహం మీద పడుతుందని వాళ్లకు తెలియడం లేదు. అసెంబ్లీలోకి వచ్చి విజిల్ వేస్తున్నారు. చిడతలు వాయిస్తున్నారు. ఇలాగే మనం మొన్న చూశాం. అక్క-చెల్లెమ్మల చేతుల్లో చిడతలు పెట్టి జయము, జయము అని ఏదో పాడించుకుని చివరకు డ్వాక్రా అక్క-చెల్లెమ్మలకు సున్నం పెట్టారు. ఈ రోజు ఎమ్మెల్యేల చేతిలో చిడతలు పెట్టారు. రాబోయే రోజుల్లో వాళ్లకు ఏం సున్నం పెడతారో వాళ్లు చూసుకోవాలి. నాయకుడు ఏది చెబితే అది కాకుండా, పార్టీ పరంగా కాకుండా మంచి మనసుతో ఏ నాయకుడు ఎలాంటి వాడు, జగన్ గారు ప్రభుత్వంలో మనుషులకు ఏం మంచి చేశారు అని ఆలోచించాలి. గతంలో వాళ్లు పిల్లలు చదువుకునే బడులు మూయించేశారు. బెల్టుషాపులు తెరిపించారు. వ్యవసాయం దండగ అని అంటారు. మద్యాలన్నీ ఇంటికి డోర్ డెలివరీ ఇస్తారు. అటువంటి ప్రభుత్వం వాళ్లది. ఈ రోజు జగన్మోహన్‌రెడ్డి గారి ప్రభుత్వంలో అక్క-చెల్లెమ్మలందరూ కూడా మనం గతంలో చెప్పుకున్నాం. నవరత్నాలలో భాగమైన ఈ మద్యపాన నియంత్రణ కూడా ఆరోజు ఆడవాళ్లు ఓటు వేసి జగన్ గారికి పట్టం కట్టారు కాబట్టి ఆడవాళ్లే మనస్ఫూర్తిగా జగన్మోహన్‌రెడ్డి గారు ఏ నిర్ణయం తీసుకున్నా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నారని మీ అందరి ద్వారా మరొక్కసారి జగన్మోహన్‌రెడ్డి గారికి తెలియజేసుకుంటూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులందరు బల్లలు చరిచారు)

మ.3.40

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, అక్క, చెల్లెమ్మల భద్రత కోసం రెస్పాన్స్ టైమ్‌ను మరింతగా తగ్గించి ఇంకా మెరుగుపరచేందుకు దిశ వాహనాలను ఈ రోజు పొద్దున్నే లాంచ్ చేశాము. అక్క, చెల్లెమ్మలకు ఏమి అవసరం, వాళ్లకు ఇంకా ఏరకంగా బెటర్‌గా చేయగలుగుతామన్న ఆలోచనలతో ఈ ప్రభుత్వం ప్రతి అడుగూ వేస్తోంది. అందులో భాగంగానే ఈ రోజు 163 దిశ వాహనాలను, 18 వాహనాలను caravans with rest rooms and wash rooms ఇవి కూడా మహిళా కానిస్టేబుళ్లకు అందుబాటులో ఉంచేందుకు, తద్వారా వాళ్ల ప్రజలకు బెటర్‌గా ఉపయోగపడే పరిస్థితి రావాలని తీసుకొచ్చాము. రెస్పాన్స్ టైమ్‌ను తగ్గించేందుకు దిశ ఫోన్‌ను ఎవరైనా 5 సార్లు షేక్ చేస్తే, షేక్ చేసిన పది నిమిషాల్లోనే కచ్చితంగా పోలీసులు అందుబాటులోకి రావాలి, మీకు మేము తోడుగా ఉన్నామన్న మాట వినిపించాలన్న తపన, తాపత్రయంతో అడుగులు ముందుకు వేస్తూ వచ్చాం. ఇందులో భాగంగానే ఇప్పటికే 900 దిశ బైక్‌లను ప్రతి పోలీస్ స్టేషన్‌కు అందించాము. వీటితోబాటు వివిధ పోలీస్ స్టేషన్లలో ఉన్న 3000 వెహికిల్స్‌కు జిపిఎస్ అమర్చి వాటన్నింటినీ దిశ యాప్‌కు అనుసంధానం చేశాము. ఆ వెహికిల్స్ పూర్తిగా ఏ అక్క,చెల్లెమ్మకైనా ఇబ్బందికర పరిస్థితి ఉండి ఐదుసార్లు తమ ఫోన్ షేక్ చేసినా చాలు, పది నిమిషాల్లోనే రాష్ట్రంలో ఏ ప్రాంతంలో ఉన్నా సరే పోలీసులు అక్కడకు చేరుకుని ఆ అక్క, చెల్లెమ్మకు తోడుగా నిలవాలనే ఒక గొప్ప ఆశయంతో ఈ రోజు శాయశక్తులా ప్రయత్నం చేస్తున్నాం. ఈ రోజు దిశ యాప్ ఒక కోటి 16 లక్షల మంది అక్క చెల్లెమ్మలు వారి ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ దిశ యాప్ ఉపయోగించి ఇప్పటికే రాష్ట్రంలో 900 పైగా పోలీసులు సమయానికి వెళ్లి ఆదుకుని వారికి తోడుగా నిలబడగలిగారు. మహిళా పక్షపాత ప్రభుత్వంగా మనం ఈ 34 నెలల కాలంలోనే ఏమి చేశామని ఒకసారి ఆలోచన చేస్తే ఒక దిశ యాప్, దిశ బిల్లు కనిపిస్తుంది. దిశ పోలీస్ స్టేషన్లు, ప్రత్యేక ప్రాసిక్యూటర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వీళ్లందర్నీ తీసుకొచ్చాము. “దిశ” అనే పేరు చెబితే ఈ రోజు “రక్షణ” అనేది ప్రతి అక్క, చెల్లెమ్మకు గుర్తుకు వస్తుంది.

అధ్యక్షా, అమ్మ ఒడి అనే పథకం పేరు చెబితే చదువుల కోసం ఒక బాధ్యత గుర్తుకు వస్తుంది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో 43 లక్షల మంది అక్క, చెల్లెమ్మలు తద్వారా 84లక్షల మంది పిల్లలకు మంచి చేస్తూ ఇప్పటి వరకూ మనం రూ.13,023 కోట్లు ఏకంగా ప్రతి అక్క, చెల్లెమ్మకు ఇవ్వగలిగాము. వై.ఎస్.ఆర్.ఆసరా ద్వారా దాదాపు 79 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు పొదుపు సంఘాల ద్వారా అండగా నిలవడం జరిగింది. ఆసరా అనే పేరు ఎప్పుడు గుర్తుకొచ్చినా కూడా ప్రతి అక్కకూ, ప్రతి చెల్లెమ్మకూ ఒక ఆసరా నాకుంది అని వారి మనసుకు ఎప్పుడూ గుర్తుకొస్తుంటుంది. అక్క, చెల్లెమ్మలకు ఈ ఆసరా పథకం ద్వారా ఇంత వరకూ అక్షరాలా రూ.12,758 కోట్లు ఇచ్చాము. వై.ఎస్.ఆర్.చేయూత ద్వారా దాదాపు 25 లక్షల మంది అక్క, చెల్లెమ్మలకు రూ.9180 కోట్లు, కాపునేస్తం రూ.982 కోట్లు. ఈబీసీ నేస్తం రూ.589 కోట్లు అందించాము. ఈ కార్యక్రమాల పేర్లు విన్నప్పుడు ఈ అక్క, చెల్లెమ్మలందరి మనసుకు ఒక సాధికారత అనేది గుర్తుకొస్తుంది.

అధ్యక్షా, రాష్ట్రంలో 31 లక్షల ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కాకుండా ఆ స్థలాల్లో గృహ నిర్మాణం ఇప్పటికే మొదటి దశ అమలు కూడా అవుతోంది. 15,60,000 ఇళ్లు ఇప్పటికే మొదలు కూడా అయ్యాయి. అధ్యక్షా, ఈ ఇళ్ల నిర్మాణంతో అంటే వై.ఎస్.ఆర్.జగనన్న కాలనీల ద్వారా అక్క, చెల్లెమ్మలకు చేకూరే లబ్ధి ఈ స్థలాల్లో ఇళ్లు పూర్తయితే కనీసం రెండు, మూడు లక్షల కోట్ల రూపాయలు అక్క, చెల్లెమ్మ చేతుల్లో కనిపిస్తాయి. ఈ పట్టాలు, స్థలాలు, ఇళ్లు చూసినప్పుడు అక్క, చెల్లెమ్మలందరి కళ్లల్లో తమ సొంతింటి కల నెరవేరిన ఒక సంతృప్తి, ఆనందం కనిపిస్తోంది.

అధ్యక్షా, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, ఏ డబ్బైనా నేరుగా అక్క, చెల్లెమ్మల చేతుల్లో వివక్షకు తావు లేకుండా, ఏ లంచానికీ అవకాశం ఇవ్వకుండా జరుగుతోంది. ఇవికాక రాజకీయ పదవుల్లో కూడా చరిత్రలో ఎప్పుడూ కనీ, వినీ ఎరుగని విధంగా మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అక్క, చెల్లెమ్మలను పైకి తీసుకురావాలని పదవులు ఇచ్చిన పరిస్థితులన్నీ ఒకసారి చూస్తే వారి మొహాల్లో కనబడే ఆనందంతోబాటు అక్క, చెల్లెమ్మలకు మంచి చేసిన మన ప్రభుత్వం గుర్తుకొస్తుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇవి మన పథకాలని మనం గర్వంగా కూడా చెప్పుకుంటాం. ఇవేవీ చంద్రబాబు నాయుడు గారి హయాంలో లేవు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఏమి జరిగిందని అంటే పొదుపు సంఘాల అక్క, చెల్లెమ్మల రుణాల మాఫీ చేస్తామని వాగ్దానం చేసి మొత్తంగా పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలను సర్వ నాశనం చేసిన పరిస్థితులే కనిపిస్తాయి. అదీ ఆయనగారు అక్క, చెల్లెమ్మలకు ఇచ్చిన గిఫ్ట్. కాబట్టి మనం అక్క చెల్లెమ్మలకు చేస్తున్న మంచిని తక్కువ చేసి చూపించడానికి ఆయన ఎప్పుడూ ఆరాటపడుతూనే ఉంటాడు. ఆ ఆరాటం స్థాయి ఇప్పుడు శృతి మించిపోయి కనిపిస్తోంది. ఎందుకంటే మనం మంచి చేశాం. ఆయన చెడు చేశాడు. మంచి చేసినందుకు అక్క, చెల్లెమ్మలు చాలా సంతోషంగా ఉన్నారు. కాబట్టి ఆ బాధ ఆయన తట్టుకోలేడు కాబట్టి, ఆ కడుపు మంట తట్టుకోలేడు కాబట్టే రకరకాల రూపాల్లో అది బయటకు కనిపిస్తుంది. వికృతంగా కూడా కనిపిస్తున్నది. ఈ మధ్య కాలంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా మరణాలను రాష్ట్రంలో చీప్ లిక్కర్ అమ్ముతున్నారని ఏవేవో ఎప్పుడూ వినని పేర్లతో బ్రాండ్లు వచ్చాయని ఈ మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు గారూ, ఆయనకు తోడు ఆయనకు ఢంకా ఊదే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీ.వీ.5.లలో రోజూ ఇవే కథనాలను చూస్తున్నాం.

జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా మరణాలని, రాష్ట్రంలో చీప్ లిక్కర్ అమ్ముతున్నారని, ఏవేవో పేర్లతో బ్రాండ్లు వచ్చాయనే మూడు విషయాలు అనర్గళంగా ఈ మధ్యకాలంలో పత్రికల్లో వ్రాస్తున్నారు, టీవీల్లో చూపిస్తున్నారు, మాట్లాడుతున్నారు. అన్నీ జరుగుతున్నాయి.

మ.3.50

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు అక్క, చెల్లెమ్మలకు వారి హయాంలో ఏమేమి స్కీమ్‌లు పెట్టాడని ఒకసారి గట్టిగా ప్రశ్నిస్తే, ప్రజలకు ఎంత మంచి చేశాడని ఒకసారి గట్టిగా నిలదీస్తే ఈ పెద్ద మనిషి దగ్గర్నుంచి సమాధానం రాదు. ఎందుకంటే, ఆయన అక్క,చెల్లెమ్మలకు మంచి చేసే ఏ స్కీమ్ చరిత్రలో

ప్రవేశపెట్టలేదు. అక్క, చెల్లెమ్మలకు మంచి చేయాలనే ఆరాటం చూపించిన చరిత్ర ఈ పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు గారికి లేదు. కానీ చంద్రబాబు నాయుడు గారు తన హయాంలో ఏమి బ్రాండ్లు పెట్టాడు, ఎన్ని డిస్టిలరీలు, ఎన్ని బెవరేజ్‌లకు అనుమతులు ఇచ్చాడని అంటే దానికి మాత్రం సమాధానం దొరుకుతుంది. సమాధానాన్ని నేను చూపిస్తాను. ప్రస్ఫుటంగా ఆయన గారి హయాంలో ఎన్నెన్ని బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారు, ఎన్నెన్ని బెవరేజెస్‌కు, డిస్టిలరీస్‌కు పర్మిషన్లు ఇచ్చారో లెక్కలతో సహా చూపిస్తాను.

అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు, వాళ్ల నాయకుడు ప్రచారం చేస్తున్న ప్రతి ఒక్క బ్రాండ్ వారి హయాంలో వచ్చిందే. ఈ రోజు నాకు అదే ఆశ్చర్యం అనిపిస్తోంది. బ్రాండ్ల పేర్లు వింటే అసలు నాకే ఆశ్చర్యం అనిపిస్తోంది. ఆ బ్రాండ్లు ఏమిటి, ఆ పేర్లు ఏమిటనే ఆశ్చర్యం ప్రతి ఒక్కరికీ కల్గుతుంది. వాళ్లు ప్రచారం చేస్తున్న ప్రతి ఒక్క బ్రాండు మన హయాంలో వచ్చినవి కావు, చంద్రబాబు నాయుడు గారి హయాంలో వచ్చినవే. చంద్రబాబు నాయుడు గారి బ్రాండ్లే అవన్నీ. ఆయన గారి హయాంలోనే వచ్చిన బ్రాండ్లు అవి. ఆయన ప్రచారం చేస్తున్న ప్రతి ఒక్క బ్రాండు చంద్రబాబు నాయుడు గారి బ్రాండే. అంటే జగనన్న అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ జగనన్న ఇళ్ల పట్టాలు, ఇళ్లు, దిశ ఇవన్నీ మన బ్రాండ్స్ అయితే...

(సభ్యులు బల్లలు చరిచారు)

బూంబూం బీర్, ప్రెసిడెంట్ మెడల్, గవర్నర్స్ ఛాయిస్... ఇంకా స్పీకర్ ఛాయిస్ అని అనలేదు.

(సభలో నవ్వులు)

గవర్నర్స్ ఛాయిస్, పవర్ స్టార్ 999 ఫైన్ నైన్ (సభలో నవ్వులు), రష్యన్ రోమనోవ్ విస్కీ, ఏసీపీ, 999 లెజెండ్ ఇవన్నీ చంద్రన్న కానుకలే.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇవే కాదు. హైవెన్స్‌డోర్, క్రేజీ హోర్సెస్, Cliffhanger ఇంకా ఇటువంటివే దాదాపుగా 254 బ్రాండ్లు ఆయన గారి హయాంలో వచ్చాయి. కాసేపట్లో ఏమేమి బ్రాండ్లు ఎక్కడెక్కడ, ఎప్పుడెప్పుడు వచ్చాయో వివరాలతో సహా చూపిస్తాను.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి హయాంలో, చంద్రబాబు నాయుడు గారి అనుమతులతో, ఆశీస్సులతో వచ్చిన బ్రాండ్లు ఇవన్నీ. నిజంగా వారి హయాం ఎలా ఉందంటే, పిల్లనిచ్చిన మామను తానే వెన్నుపోటు పొడుస్తాడు, మామ చావుకు తానే కారణమవుతాడు, మళ్లీ అదే ఎన్.టి.రామారావు గారి విగ్రహానికి తానే ఎన్నికలు వచ్చినప్పుడు పోయి దండలు వేస్తారు. ఇవన్నీ మనం ప్రతిసారీ గమనిస్తూనే ఉంటాం. అది చంద్రబాబు నాయుడు గారి ట్రేడ్ మార్క్. అదే విధంగా ఇక్కడ తానే బ్రాండ్లకు, డిస్టిలరీలు, బెవరేజ్‌లకు అనుమతులిస్తారు, వాళ్ల డిస్టిలరీస్‌లో ఈ బ్రాండ్స్

తయారవుతాయి, మళ్లీ తానే వచ్చి ఆ బ్రాండ్స్ గురించి ప్రెస్‌మీట్లు పెట్టి ఎక్కడ లేని బ్రాండ్లు అంటూ ఎక్కడి పేర్లు, ఎక్కడి బ్రాండ్లు అని తానే విష ప్రచారం చేస్తుంటారు. రాష్ట్రంలో నిత్యం ఇదే తంతు జరుగుతుంది. నిజంగా మనకు ఆశ్చర్యం కల్గించే ఘటనలు మన రాష్ట్రంలో జరుగుతున్నాయి.

అధ్యక్షా, ఇక్కడ ఒక విషయం చెప్పుకోవాలి. రాష్ట్రంలో చీప్ లిక్కర్ అనేది లేదు. రేటు పరంగా తక్కువ ధరకు అమ్మే Processed Distilled Licensed Distilleries నుంచి వచ్చే లిక్కర్ మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లభ్యమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జరిగే విక్రయాలు ఏమిటంటే చీప్ లిక్కర్ అమ్మకాలు కాదు. కానీ మనిషిపరంగా చంద్రబాబు నాయుడు గారు, పార్టీపరంగా తెలుగుదేశం పార్టీ, మీడియాపరంగా ఎల్లో మీడియా అంటే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 ఛానల్. ఈ మూడు కలిస్తేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చీప్ బ్రాండ్స్, చీప్ ఫెలోస్‌గా మనం చెప్పుకోవాలి.

(సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, వాళ్లు మాత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పుడప్పుడు అందుబాటులో ఉంటారు. కానీ వాళ్ల వక్రీకరణలు, విష ప్రచారాలు మాత్రం ఎల్లప్పుడు రాష్ట్రంలో అందుబాటులో ఉంటాయి.

(సభలో నవ్వులు)

వాళ్ల బ్రాండ్స్ నుంచి వచ్చే ప్రోడక్ట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి.

అధ్యక్షా, ఈ మహిళా వ్యతిరేకపార్టీ, మహిళా వ్యతిరేక నాయకుడు, మహిళా వ్యతిరేక మీడియా చేస్తున్న చీప్ ప్రచారాల గురించి మరికొంత వివరంగా ప్రజానీకానికి తెలియజేస్తాను. సభ్యులకు తెలియాలి, తద్వారా రాష్ట్ర ప్రజలందరికీ వాస్తవాలు తెలియాలి కాబట్టి కచ్చితంగా అందరికీ తెలియజెప్పే కార్యక్రమం చేస్తున్నాను. రాష్ట్ర ప్రజలందరికీ నిజాలు, వాస్తవాలన్నీ తెలియాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, 2019 సంవత్సరం తరవాత... This is one fact that everybody should know about it. 2019 సంవత్సరం తరవాత అంటే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఏ ఒక్క డిస్టిలరీకి గానీ, ఏ ఒక్క బేవరేజ్‌కు గానీ మన ప్రభుత్వం అనుమతి ఇచ్చింది లేదని ఈ సందర్భంగా చెబుతున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, రాష్ట్రంలో 20 డిస్టిలరీస్‌కు అనుమతులు ఎప్పుడు వచ్చాయో ఒకసారి గమనించినట్లైతే ఆశ్చర్యం కల్గించే విషయాలు తెలుస్తాయి. రాష్ట్రంలో ఉన్న 20 డిస్టిలరీస్‌లో, రాష్ట్రంలో లిక్కర్ తయారుచేసే 20 డిస్టిలరీస్ ఉంటే, 1982 సంవత్సరానికి ముందు ఉన్నవి కేవలం ఐదు మాత్రమే. 1982 తరవాతనే మిగిలినవన్నీ వచ్చాయి. యాజమాన్యం మారిన రెండు కంపెనీలతో కలిపి కూడా చంద్రబాబు నాయుడు గారి హయాంలో అనుమతులు ఇవ్వగా వచ్చినవి అక్షరాల 14 డిస్టిలరీస్. 20 డిస్టిలరీస్‌లో 14 డిస్టిలరీస్

చంద్రబాబు నాయుడు గారి హయాంలో అనుమతులు పొందినవే ఉన్నాయి. అందులో మరొక కోణం ఉంది. 2014 నుండి 2019 వరకు అంటే ఈ పెద్ద మనిషి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఏకంగా ఏడు డిస్టిలరీస్‌కు అనుమతులు ఇచ్చారు. డేట్‌లతో సహా అక్కడ క్లియర్‌గా కనిపిస్తుంది. (సభలో ప్రదర్శించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వైపు చూస్తూ గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రసంగాన్ని తన కొనసాగించారు)

చూడండి అధ్యక్షా, అక్కడ డేట్‌లతో సహా క్లియర్‌గా కనిపిస్తోంది. ఈ పెద్దమనిషి హయాంలోనే 2014-2019 మధ్యకాలంలో ఏకంగా ఏడు డిస్టిలరీస్‌కు అనుమతి ఇచ్చారు.

అధ్యక్షా, మేమేమో 16 క్రొత్త జిల్లాలకు క్రొత్తగా 16 మెడికల్ కాలేజీలకు అనుమతి ఇస్తుంటే, ఆయన గారి హయాంలో 14 డిస్టిలరీస్‌కు అనుమతి ఇచ్చిన పరిస్థితి కనిపిస్తుంది.

సా.4.00

అందుకే ఆయన ఇంటిపేరు నారా బదులు సారా అంటే కరెక్టుగా సూటవుతుంది.

(సభలో నవ్వులు)

అధ్యక్షా, లిక్కర్ తయారీకి సంబంధించిన విధానంలో 2019 తర్వాత మన ప్రభుత్వం ఎటువంటి మార్పులను కూడా చేయలేదు. లిక్కర్ తయారీ సంస్థలన్నీ కూడా పెద్దపెద్ద లైసెన్స్‌డ్ డిస్టిలరీ సంస్థలే. ఇవన్నీ జాతీయ ప్రమాణాలను పాటిస్తూ లిక్కర్‌ను తయారుచేస్తాయి. ఈ పెద్ద కంపెనీలన్నీ ఒక ప్రాసెస్‌ను ఫాలో అవుతాయి కాబట్టి ప్రతి దశలోనూ క్వాలిటీ కంట్రోల్ ఉంటుంది. వారి కంపెనీ నుంచి బయటకు పంపేటపుడు కొన్ని వేల బాటిళ్లను టెస్ట్ చేసిన తర్వాత మాత్రమే లిక్కర్‌ను బయటకు పంపుతారు. మన డిపార్టుమెంటు కూడా కొన్ని లక్షల టెస్ట్‌లను నిర్వహిస్తుంది. In spite of the fact that they are licensed distilleries, గతంలో దాదాపు లక్షన్నర లిక్కర్ బాటిళ్లకు మన డిపార్టుమెంటు టెస్ట్‌లను నిర్వహించింది.

అధ్యక్షా, ఫలానా బ్రాండుకు అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ ప్రభుత్వం ఉండాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, ఇక్కడ బ్రాండు పేరు అనేది ప్రధానం కాదు. అది నిర్ధారించిన ప్రమాణాలతో licensed distilleries నుంచి లిక్కర్ తయారవుతుందా లేదా అనేది మాత్రమే ముఖ్యం. ఇది వాస్తవం. Licensed distilleries నుంచి నిర్ధారిత ప్రమాణాలతో ప్రోడక్టు వస్తుందా, లేదా అనేదే ముఖ్యం కానీ ఆ ప్రాజెక్టుకు పవర్‌స్టార్ 99 పెడతాడా, లెజెండ్ 999 పెడతాడా లేక బూమ్ బూమ్ అని పెడతాడా, మరో పేరు పెడతాడా అనేది ముఖ్యం కాదు. ఈ విషయాలన్నీ కూడా తెలిసి మరో కొత్త తతంగానికి ఆయన తెర లేపాడు.

అధ్యక్షా, ప్రమాదకర పదార్థాలు ఉన్నాయని ఎస్.జి.ఎస్. ల్యాబ్స్ ఈ విషయాలు చెప్పిందని మరో తప్పుడు ప్రచారం కూడా ఆయన మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లిక్కర్ ద్వారా ఎటువంటి ఆదాయం రాకూడదు, ఆ డబ్బులు వచ్చాయంటే అక్క, చెల్లెమ్మలకు జగన్ మంచి చేస్తాడు, ఆ అక్క

చెల్లెమ్మలకు మంచి జరగకూడదు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పు పుట్టకూడదని, ప్రతి రోజూ ఒక పద్ధతి ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎలా కుదేలు చేయాలని దిక్కుమాలిన ఆలోచనలు చేసే వ్యక్తి ఈ పెద్దమనిషి. దానిలో భాగంగానే కొత్తకొత్త డ్రామాలకు ఆయన తెరలేపుతూ ఉంటాడు. ఈ మధ్య కాలంలో మద్యంలో ప్రమాదకర పదార్థాలు ఉన్నాయని ఎస్.జి.ఎస్. ల్యాబ్స్ చెప్పినట్లుగా ఒక తప్పుడు ప్రచారాన్ని మొదలుపెట్టాడు. మన ప్రభుత్వ అధికారులు దీనిపై వెంటనే ఎస్.జి.ఎస్. ల్యాబ్స్‌ను సంప్రదిస్తే వారు లిఖితపూర్వకంగా మనకు ఒక లెటర్ ఇచ్చారు. నిర్దేశిత ప్రమాణాలను అనుసరించి BIS Standardsలోని IS-4449 whisky, IS-4450 Brandy ప్రమాణాల ప్రకారం పరీక్షించలేదని, శాంపిళ్లు ఇచ్చిన వ్యక్తులు ఈ స్టాండర్డ్స్ ప్రకారం పరీక్షలు చేయమని అడగలేదని వారు స్పష్టం చేశారు. పైగా వారు ఇచ్చిన శాంపిళ్లలో ఉన్న compounds ఆరోగ్యానికి హానికరమని తాము నిర్ధారించలేదని కూడా చాలా స్పష్టంగా లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చారు. అంతేగాక, ఎస్.జి.ఎస్. ల్యాబ్స్‌లో వీరు ఇచ్చిన శాంపిళ్లు కూడా ఎక్కడ నుంచి తెచ్చారో తెలియదు. మన షాపుల నుంచే తీసుకెళ్లి అదే బాటిల్ ఇచ్చినట్లు కూడా ఆధారాలు లేవు. అదొక క్వశ్చన్ మార్క్ అయితే ట్యాంపరింగు చేయడానికి కూడా అవకాశం ఉండవచ్చు కదా అనే మరొక క్వశ్చన్ ఆటోమేటిక్‌గా వస్తుంది.

అధ్యక్షా, అవే licensed distilleries నుంచి, అదే లిక్కర్, అదే ప్రాసెస్‌తో, అక్కడ నుంచే బయటకు వస్తే, బాబు గారి హయాంలో అది మంచిదే అవుతుంది, బాబు గారి హయాంలో త్రాగితే అది healthy drink అవుతుంది. మన హయాంలో అదే లిక్కర్ త్రాగితే అది విషమని ప్రచారం చేస్తారు. మాట్లాడితే అర్థం ఉండవలసిన అవసరం లేదా అని అడుగుతున్నాను. ఇప్పుడు చంద్రబాబు గారు 'జె' బ్రాండ్స్ అని పిలుస్తున్న వాటిని నిజానికి అవి బాబు బ్రాండ్స్ కాబట్టి 'బి' బ్రాండ్స్ అని, వారి అబ్బాయి లోకేశ్ ఉన్నాడు కాబట్టి 'ఎల్' బ్రాండ్స్ అని వారి పేర్లతో ఎందుకు పిలవకూడదని అడుగుతున్నాను. ఎందుకంటే, వీటన్నింటికీ మనం అనుమతి ఇవ్వలేదు. ఇవేవీ మనం ఇచ్చినవి కాకపోయినా మన హయాంలో ఇచ్చినట్లుగా ఏవో కథనాలు వారు చూపిస్తున్నారు. ఒకసారి ఆ slides కూడా చూపిద్దాము.

(ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఇచ్చిన లిక్కర్ బ్రాండ్ల అనుమతులకు సంబంధించిన slides సభలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు.)

అధ్యక్షా, ప్రెసిడెంట్ మెడల్ అనేది ఎవరి బ్రాండంటే, అది బాబు బ్రాండ్. ఆ బ్రాండ్ లిక్కర్‌కు తేది.06.02.2018నాడు ఆయన అనుమతిని ఇచ్చారు. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఈ లైసెన్సును ఇచ్చారు. కాబట్టి ఇది టీడీపీ ప్రెసిడెంట్ మెడల్ గానీ, లేకపోతే బాబు మెడలోనే ఈ బాటిళ్లతో ఒక మెడల్‌ను వేసే కార్యక్రమం కూడా చేయవచ్చు. ఆయన హయాంలో ఇచ్చిన బ్రాండుకు మనం అనుమతి ఇచ్చినట్లుగా దుష్ప్రచారం చేస్తున్నారు.

అధ్యక్షా, మరో బ్రాండు చూస్తే, గవర్నర్స్ రిజర్వ్. పేర్లు కూడా ఏవిధంగా పెట్టారో చూడండి. ఒక బ్రాండుకు ప్రెసిడెంట్ మెడల్ అని, మరో బ్రాండుకు గవర్నర్స్ రిజర్వ్ అని, రేపు స్పీకర్ లేదా మరొకరి

బ్రాండ్ అని కూడా అంటాడు. రాష్ట్రపతినే కాదు, గవర్నర్‌ను కూడా మేమే అవమానించామని అంటారు. ఆయనే పేరు పెట్టి, ఆయనే అనుమతినిచ్చి, చివరకు మేము రాష్ట్రపతినే కాకుండా గవర్నరును కూడా అవమానించామని మా మీదనే బురదచల్లే కార్యక్రమం చేస్తారు. ఈ గవర్నర్స్ రిజర్వ్ బ్రాండుకు కూడా సారా బాబు, మన చంద్రబాబు నాయుడు గారు తేది.05.11.2018 నాడు అనుమతి ఇచ్చారు. ఆ పర్మిషన్ లెటర్‌పై ఉన్న తేదీని చూడండి అధ్యక్షా.

సా.4.10

గవర్నర్స్ రిజర్వు మాత్రమే కాకుండా నెపోలియన్ పేరుమీద కూడా బ్రాండ్స్ తీసుకొచ్చారు. ఆక్టన్ పేరు మీద సెవన్త్ హెవెన్ పేరుతో బ్రాండ్ తీసుకొచ్చారు. వీటన్నింటికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ 2018 సంవత్సరం అక్టోబర్ 26 తేదీన అనుమతించింది. అంటే ఈ పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగిన పరిస్థితి. అలాగే ఒకసారి గమనించినట్లైతే ప్రెసిడెంట్ మెడల్‌తోపాటు హైదరాబాద్ విస్కీ బ్రాండ్లు. ఇవి కూడా మనమే అనుమతి ఇచ్చామని చెబుతారు. హైదరాబాద్ విస్కీ బ్రాండ్లుకు తేది:22-11-2022న అనుమతి ఇచ్చారు. అంటే ఇదే చంద్రబాబు నాయుడు గారి హయాం లోనే. ఇంకా రకరకాల బ్రాండ్ల గురించి మాట్లాడుతూ వీరా, బ్లామ్ డే, బూమ్, బూమ్ బీర్ అంట.. ఇవన్నీ శ్రీమాన్ మద్య మహాచక్రవర్తి చంద్రబాబు గారి హయాం లోనే వచ్చాయి. వీటికి అనుమతులు ఇచ్చింది ఎప్పుడంటే.. కొన్ని కొన్ని బ్రాండ్స్ అయితే ఏప్రిల్, మే నెలలో అనుమతులు ఇచ్చారు. అంటే అధికారం నుండి ఆయన వెళ్లిపోతున్నాడని తెలిసి ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉంటూ.. మే 23న ఎన్నికల ఫలితాలు లెక్కింపు జరుగుతుండగా, ఫలితాలు వస్తే ఎలాగూ దిగిపోతానని ఆగే ఓపిక లేక ఏప్రిల్, మే నెలల్లో ఈయన ఇచ్చిన మద్యం బ్రాండ్ల అనుమతులు చూస్తే.. అవి క్రేజీ డాల్, రాయల్ స్వీట్ డీలెక్స్, లెజెండ్ ట్రిపుల్ 9, లెజెండ్ విస్కీ , న్యూకింగ్ లూయిస్ 14వ, ప్రెసిడెంట్ మెడల్ ఫైన్ విస్కీ , రాయల్ పాలెస్ , సైనెట్ ప్రీమియం, ఏడీ 79, త్రిపులెక్స్ రమ్, వీరా 91 బ్లాండ్ సమ్మర్, లేగర్‌బీర్, క్లిఫ్ హ్యాంగర్, బూమ్‌బూమ్. చివరి క్షణాల్లో మే 14 తేదీన బూమ్‌బూమ్ బీర్‌కు కూడా అనుమతి ఇచ్చారు. అలాగే హై ఓల్టేజ్ గోల్డ్ బీర్, ఎస్ఎన్‌జె బీర్, బ్రిటీష్ ఎపైర్ బీర్ ఇవన్నీ రాష్ట్రంలో రంగ ప్రవేశం చేసింది చంద్రబాబు గారి హయాం లోనే. రాయల్ పాలెస్ బ్రాండ్స్, సైనోట్స్ రంగ ప్రవేశం చేసింది 2018 నవంబర్ 09 న. నిజానికి స్పెషల్ స్టేటస్, త్రీ క్యాపిటల్స్ అనే బ్రాండ్స్ లేకపోయినా కూడా మన ప్రభుత్వంపై బురద చల్లేందుకు సోషల్ మీడియాలో ఫేక్ ట్రోల్ కూడా చేశారు. అందుకోసం ఫేక్ లేబుల్స్ కూడా ప్రచారం చేశారు. ఆశ్చర్యమేమంటే ఈ బ్రాండ్స్ లేవు. త్రీ క్యాపిటల్స్ అనే బ్రాండ్ లేదు, స్పెషల్ స్టేటస్ అనే బ్రాండ్ లేదు. కాకపోతే మన మీద చెడు ప్రచారం చేసేందుకు వాళ్లంతట వాళ్లే దానికొక బాటిల్స్, స్టిక్కర్ తగిలించి సమాచార మాధ్యమాల్లో నకిలీ సమాచారం ట్రోల్ చేశారు. ఇంత దుర్మార్గమైన మనుష్యులు వాళ్లు తప్ప ప్రపంచంలో ఎవరూ ఉండరు. ఇవన్నీ మామూలు బ్రెయిన్స్ కాదు, క్రిమినల్ బ్రెయిన్స్. వీళ్లందరినీ జూలో పెట్టాలి. ఇవి కాకుండా దత్త పుత్రుని పేరు మీద బావ మరిది పేరు మీద బ్రాండ్లు తీసుకొచ్చారు.

లెజెండ్ త్రిపుల్ 9 లాంటి బ్రాండ్లు , త్రిపుల్ 9 పవర్ స్టార్ లాంటి బ్రాండ్లు ఇవన్నీ తీసుకొచ్చారు. ఎందుకో, ఏమనుకున్నాడో కాని కొంతమందికి కృతజ్ఞతలు చెప్పడం మరచిపోయాడు. పాపం పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు చెబుతూ పవన్ స్టార్, పవర్ స్టార్ త్రిపుల్9 తీసుకొచ్చారు, బావమరిదికి కృతజ్ఞతలు చెబుతూ లెజెండ్ త్రిపుల్ 9 బ్రాండ్ తీసుకొచ్చారు. కాని ఎందుకో రామోజీ రావు, రాధాకృష్ణ, టీవీ-5 గుర్తుకు రాలేదు. ఎందుకు గుర్తుకు రాలేదో తెలియదు.

(సభలో నవ్వులు)

అక్షరాలా 254 బ్రాండ్లు ఈ పెద్ద మనిషి గారి హయాంలో తీసుకొచ్చారు.

(గౌరవ సభాపతి అనుమతితో సభలో లిక్కర్ బ్రాండ్ల లిస్ట్ ప్రజెంట్ చేశారు.)

లిక్కర్‌కు సంబంధించి ఈ బ్రాండ్లన్నీ చంద్రబాబు హయాంలోనే ఆమోదం పొందాయి. చీప్ బ్రాండ్స్, చీప్ లిక్కరంటూ మన మీద ప్రచారం చేస్తున్నారు. ఇన్ని బ్రాండ్లు చంద్రబాబు హయాంలోనే ఆమోదం పొందాయి అంటే దాని అర్థం ఏమంటే ఇవన్నీ నాటు సారా బ్రాండ్స్ కాదనే కదా! ఆయన గారి హయాంలో నాటు సారా బ్రాండ్లకు అనుమతులు ఇచ్చారా? ఆయన హయాంలో జరిగినవన్నీ నాటుసారా బ్రాండ్లు కాదు అనే కదా అధ్యక్షా! ఇవన్నీ కోట్ల వ్యయంతో స్థాపించి అధికారికంగా అనుమతులు పొందిన డిస్టలరీస్‌లోనే తయారయ్యే బ్రాండ్లు అనే కదా దాని అర్థం. అది బీర్ కానివ్వండి మరో రకం బ్రాండ్ కానివ్వండి ఇవన్నీ ఒక ప్రొసీజర్ ప్రకారం అనుమతించిన ఆల్కహాల్ శాతంతో Licenced Distilleries Bewerages ద్వారా తయారవుతాయి. ప్రోడక్ట్ ఎక్కడ నుండి వస్తుందా, Licenced Bewerages నుండి వస్తుందా అన్నది మాత్రమే ముఖ్యమని ఇంతకు ముందే చెప్పాను.

ఐటీసీ కంపెనీ కూడా సిగరెట్స్ తయారు చేస్తుంది. ఐటీసీ కంపెనీస్ తయారు చేసే సిగరెట్స్ ఒకసారి గమనిస్తే. వాళ్లు తయారు చేసే సిగరెట్స్ కూడా ఆరోగ్యానికి హానికరమే. హానికరమని వాళ్లు కూడా ముద్రిస్తారు. కాని దీని అర్థం టొబాకోను అంతటి ప్రాసెస్ చేసిన తరువాత, ఫిల్టర్ చేసిన తరువాత కూడా వాటిని త్రాగడం వల్ల నష్టం ఉంటుందని, అదే ఏ ప్రాసెస్ లేకుండా నేరుగా త్రాగే చుట్ట, బీడీల వల్ల కానీ అంతకు మించిన ప్రమాదం ఉంటుందని దాని అర్థం. అదే విధంగా మద్యానికి సంబంధించి కూడా ఏ ప్రాసెస్ లేకుండా నాటు సారా చాలా ప్రమాదకరం. ఎందుకంటే ఏ ప్రాసెస్ అక్కడ జరగదు కాబట్టి Distilleries and Breweries లో తయారయ్యే మద్యం ఒక ప్రాసెస్ ప్రకారం distilled పద్ధతిలో, ఒక విధానంలో జరుగుతుంది. కొన్ని ప్రమాణాలు కచ్చితంగా అక్కడ పాటిస్తారు. కాబట్టి అది తక్కువ హానికరంగా ఉంటుంది.

అధ్యక్షా బాబు గారు గతంలో చెప్పినట్లుగా ఏవీ కూడా హెల్త్ డ్రింక్స్ కాదు, దీనివల్ల నష్టం జరుగుతుంది. అన్నింటి వల్ల నష్టం జరుగుతుంది నాటు సారా త్రాగితే ఎక్కువ నష్టం జరుగుతుంది. దీని వల్ల తక్కువ నష్టం జరుగుతుంది. గతంలో చంద్రబాబు మందు తాపించాలన్న ప్రేమతో ఇవన్నీ హెల్త్

డ్రింక్స్.. హెల్త్ డ్రింక్స్ త్రాగితే మంచిది, ఇంటికి వెళ్లిన తరువాత అలసిపోయి ఉంటాము. 2, 3 పెగ్గులు వేసుకుంటే ఆరోగ్యానికి మంచిది అంటూ ఉద్బోధ చేశాడు. ఏదైనా కూడా తక్కువ ప్రమాదకరమా, ఎక్కువ ప్రమదకరమా అన్నది మాత్రమే చూసుకోవాలి. చంద్రబాబు పాలనలో అయినా, మన పాలనలో అయినా మద్యం, బ్రాండ్ల తయారీకి ఒకే విధానం ఉంటుంది. ఈ తయారీ విధానంలో ఎలాంటి మార్పులు ఉండవు. మద్యం తయారైన తరువాత, తయారైన మద్యం బాటిల్స్ మీద బ్రాండ్స్ పేరు ముద్రించడం, లేబుల్స్ అతికించడం జరుగుతోంది. ఇక్కడ ఇంకొక విషయం కూడా గమనించాల్సిన అవసరం ఉంది.

సా.4.20

ఇవన్నీ ఏవైతే చెబుతున్నామో, ఈ డిస్టిలరీస్, ఈ బేవరేజెస్ ఏవైతే చూపిస్తున్నామో, అవి అనేకం ఉన్నాయి. ఇవన్నీ ఎవరివి అనేది కూడా చూడాలి. ఇవన్నీ తెలుగుదేశం పార్టీ వాళ్లవి కావా అని అడుగుతున్నాను.

ఎస్.పి.వై బ్రాండ్ ఎవరిది? ఎస్.పి.వై. రెడ్డి ఏ పార్టీలో ఉన్నారు? ఎస్.పి.వై. రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకుడు కాదా? తెలుగుదేశం పార్టీ నాయకుడికి సంబంధించిన ఎస్.పి.వై. డిస్టిలరీస్ నుంచి వారు అమ్మి, మా గురించి మాట్లాడుతూ ఉంటే ఇంతకన్నా దుర్మార్గం ఎక్కడైనా ఉంటుందా అని అడుగుతున్నాను?

విశాఖ డిస్టిలరీస్. ఆ 20డిస్టలరీస్ పేర్లు ఒకసారి స్క్రీన్‌లో చూపించండి.

(ఎస్.పి.వై. రెడ్డిగారు పార్టీ మారారని అధికార పార్టీ సభ్యులు అన్నారు.)

(సభలో ఉన్న స్క్రీన్లలో “సిఎం జగన్ ఏ ఒక్క డిస్టిలరీకి అనుమతి ఇవ్వలేదు” అని రాసి ఉన్న 20డిస్టిలరీస్ పేర్ల క్లిప్పింగ్‌ను ప్రదర్శించారు)

స్క్రీన్‌లో గమనించినట్లయితే ఎస్.పి.వై. డిస్టిలరీస్‌కు సంబంధించి కనిపిస్తుంది. అదే విధంగా విశాఖ డిస్టిలరీస్ అయితే 2019, ఫిబ్రవరి 25వ తేదీన, అంటే చంద్రబాబునాయుడుగారు దిగిపోతూ అనుమతి ఇచ్చిన విశాఖ డిస్టలరీస్. విశాఖ డిస్టిలరీస్ ఎవరిది? ఇది అయ్యన్నపాత్రుడిది కాదా? గత సంవత్సరం అమ్మేశానని ఈ పెద్ద మనిషి చెబుతున్నాడు. గత సంవత్సరం అమ్మేశానని చెప్పినంత మాత్రాన ఏడాది క్రితం వరకు అది అయ్యన్నపాత్రుడిది కాకుండా పోతుందా? 2019, ఫిబ్రవరిలో ఎన్నికలప్పుడు అనుమతి ఇచ్చింది వీరికి కాదా?

ఇంకొకటి పిఎంకె డిస్టిలరీస్. ఇది యనమల రామకృష్ణుడి వియ్యంకుడిది కాదా?

శ్రీకృష్ణా డిస్టలరీస్ ఆదికేశవుల నాయుడిది కాదా? వీరంతా తెలుగుదేశం పార్టీ వాళ్లు కాదా? వీరంతా ఏ పార్టీ వాళ్లు? ఈ విషయాలన్నీ తెలిసి కూడా తెలుగుదేశం పార్టీ ఈ IMFL Brands ను చీప్

లిక్కర్ అంటూ దానిని నాటు సారా మాదిరిగా ముద్ర వేసే ప్రయత్నం చేస్తోంది. దానికి కారణం ఏమంటే, రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయం తగ్గించడానికి దుష్ప్రచారం చేయాలన్నదే వాళ్ల కారణం. తద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలన్నింటినీ ఎలా అడ్డుకోవాలన్న దుర్బుద్ధితోనే ఈ కార్యక్రమం జరుగుతోంది.

ఇక రెండవ కారణం ఏమంటే, మహిళలకు ఈ ప్రభుత్వం వల్ల జరిగినంత మేలు చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. మహిళల్లో ఇదేదో నాటు సారా అన్న తరహాలో అపోహలు సృష్టించి మహిళల మనసులు కలత చెందేట్టుగా చేయాలని మరొక దుష్ప్రచారం.

అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైనది. ఇక జంగారెడ్డిగూడెంలో సహజ మరణాలను కూడా కల్తీ సారా మరణాలుగా చిత్రీకరించడానికి చంద్రబాబు చేయని ప్రయత్నమంటూ లేదు. చంద్రబాబునాయుడికి బాకా మోగించే ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ-5, వీళ్లు కూడా చేయని ప్రయత్నం లేదు. ఇక్కడ నిజంగా ఆశ్చర్యం కలిగించే విషయాలు కొన్ని బయటకు వస్తాయి. ఇదే ఈనాడులో జంగారెడ్డిగూడెంలో కల్తీసారా తాగి చనిపోయిన వాళ్ల కుటుంబాలు అని చెప్పి ఏకంగా వాళ్ల పేర్లు, వివరాలతో సహా అన్నీ రాశారు. ఆ ఈనాడు పేపర్ కటింగ్ చూపించండి.

(గౌరవ ముఖ్యమంత్రికి ఈనాడు పేపర్ క్లిప్పింగ్స్‌ను మెసెంజర్ అందజేశారు)

(ఈనాడు పేపర్ క్లిప్పింగ్‌ను సభకు చూపిస్తూ) ఈనాడు పేపర్‌లో ఈ కుటుంబాల వివరాలను రాశారు.

(సభలో ఉన్న స్క్రీన్లలో ఈనాడు పేపర్‌లో సారా మరణాలపై సిఎంవి అబద్ధాలు, "కల్తీ సారా"క్షసులపై హత్య కేసు పెట్టాలని రాసిన వాటిని ప్రదర్శిస్తూ, వివరించారు)

మొదటి పేరు గుండుగొలను నాగరాజు - ఏలూరు, బొంతు అప్పారావు-ఉణుదుర్రు ఆ పేర్లన్నీ ఇటువైపు కనిపిస్తున్నాయి. అటువైపు గమనిస్తే పితాని వెంకటరమణ, (36), (బీసీ), రాజీవ్‌నగర్ గుహ దగ్గర, తరవాత పైడేటి సత్యనారాయణ, (73), (ఓసి), ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా, కుట్టాయిగూడెం అని కనిపిస్తున్నాయి.

అధ్యక్షా, వీళ్లందరి ఇంటర్వ్యూలు. ఇప్పుడు నేను చెప్పిన ఈనాడులో రాసిన ఈ కథనాలు, జంగారెడ్డిగూడెంలో కల్తీ సారా తాగి చనిపోయారని చెప్పి ఏకంగా రాసి, రకరకాలుగా దానిని వక్రీకరించే కార్యక్రమం ఏదైతే చేశారో, ఇప్పుడు నేను చెప్పిన ఈ ఐదారు మందిని ఇంటర్వ్యూ చేశాము. వాళ్ల దగ్గరికి వెళ్లి ఎందుకు జరిగింది, ఎందుకు చనిపోయారు, ఏమి జరిగిందని అదే పనిగా అడిగించే కార్యక్రమం చేశాము. మా మంత్రిగారు కూడా అక్కడికి వెళ్లి వాళ్లందర్నీ కలిసి అన్ని విషయాలు తెలుసుకున్నారు. వాళ్ల నోటితో వాళ్లంతట వాళ్లు చెప్పిన మాటలను ఒకసారి ప్లే చేయండి. అది కూడా ఒకసారి చూడండి.

(నాగరాజు తల్లిః భార్యా భర్తల గొడవల కారణంగానే చనిపోయాడండి. వాళ్లిద్దరికీ చిన్న గొడవలున్నాయి. అమ్మాయి పుట్టింటికి వెళ్లింది. రమ్మంటే రావడం లేదు. దాంతో మనస్తాపం చెంది ఇలా తాగడం జరిగింది. ఎప్పుడన్నా డ్రింక్ చేసేవాడు, సిగరెట్ కాల్చేవాడు తప్ప నాటు సారా కాదండి. పురుగుల మందు తాగేసాడు. హాస్పిటల్‌లో డాక్టరు గారి దగ్గర చెప్పాడు.)

(నాగరాజు భార్యః నాటు సారా అలవాటు మా ఆయనకు లేదండి. విడిగా మామూలుగా డ్రింక్ తీసుకుంటాడు, సిగరెట్ అలవాటు ఇవి ఉన్నాయి తప్ప నాటు సారా అలవాటు అసలు లేదండి. మా ఇద్దరి వ్యక్తిగత గొడవల వల్ల ఈయన బెదిరించడమే గాని, అలా చేసుకుని ఇంతవరకు తెచ్చుకుంటారని కూడా మేము అనుకోలేదండి. అసలు ఆయనకు నాటు సారా అలవాటు లేదండి.)

(నాగరాజు తమ్ముడుః ఇది జరిగింది అనంతపల్లిలో. ఆయన బస్సులో ట్రావెల్ చేసి వచ్చి ఇక్కడ ఒక గంటలో పడిపోయాడు. మేము తీసుకెళ్లి పెద్దాసుపత్రిలో వెంటనే సాయంత్రం గం.4.30నిమిషాలకు జాయిన్ చేశాము. ఆరు గంటల తరవాత వాళ్లు చెబుతామన్నారు. ఆరు గంటల తరవాత రాత్రి గం.8.30నిమిషాలకు చనిపోయారు. నాటు సారా మాత్రం ఆయనకు అలవాటు లేదండి. లైట్‌గా డ్రింక్ అలవాటు ఉంది కానీ ఈ నాటు సారా అనడం కరెక్ట్ కాదు. ఈ రాజకీయం చేయడం అస్సలు కరెక్ట్ కాదు.)

(ఉణుదుర్రు అప్పారావు కూతురుః మా నాన్నగారిది సాధారణ మరణం అండి. పది రోజులు పొట్టకూటి కోసం గుడివాడ ఊరు వెళ్లారండి. గుడివాడ వెళ్తే అండి, అక్కడ పాపం ఆయన అప్పటికప్పుడు చేలో పడిపోయారండి. చేలో పడిపోతే నాలుగు గంటలప్పుడు ఇంటికి తీసుకొచ్చారండి. ఇంటికి తీసుకొచ్చాక అక్కడి హాస్పిటల్‌కు తీసుకెళ్లారండి. అక్కడ ఇంజక్షన్స్ చేయించారు, బాగానే ఉందని తీసుకొచ్చేసారు. మళ్లీ గం.11.30కు ఏదో తేడాగా ఉందని చెప్పారు. ఏలూరు హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడికి తీసుకెళ్లాక అరగంటలో చనిపోయారండి. ఇలా మా నాన్నగారిది సాధారణ మరణమండి. నాటు సారా తాగి చనిపోయారని ఇలా మామీద పెట్టారండి. మా బాధలో మేము ఉన్నామండి. వాళ్ల మీద చర్యలు తీసుకోవాలండి.)

(బొంతు అప్పారావు కొడుకుః మా నాన్నగారు బొంతు అప్పారావు. మినప కోతలకు వెళ్లారండి. కోతలకు వెళితే అక్కడ నొప్పి వస్తుందని చెబితే ప్రైవేటు డాక్టర్ గారి దగ్గరకు తీసుకెళ్లారండి. తీసుకెళ్లి అక్కడ ఇంజక్షన్లు, సెలైన్ ఎక్కించారండి. కొంచెం తగ్గిందని చెప్పారు. మళ్లీ రాత్రి గం.11.00లకు నొప్పి వస్తుందంటే మజ్జిగ ఇచ్చి పడుకోబెట్టారు. లాభం లేదు, ఏలూరు హాస్పిటల్‌కు తీసుకెళ్లిపోండి అని చెప్పారు. ఏలూరు హాస్పిటల్‌లో సెలైన్లు అవి ఎక్కించారు, పావుగంట బాగానే ఉన్నారు. తరవాత అటు ఇటుగా కాళ్లు, చేతులు చల్లబడిపోయాయి, ప్రాణం పోయింది.)

(అప్పారావు కోడలుః మమ్మల్ని వీధిలో పెట్టేశారండి. పేపర్లలో కూడా ఇచ్చారండి. ఒక్కసారి కూడా మాకు దెబ్బలాట అవ్వలేదండి. మేము ఏడ్చుకొని కూర్చుంటే, అసలు ఈ పేపర్ల వాళ్లు ఏంటండి అలా చేశారు? మా మామయ్య గారికి అసలు నాటు సారా అలవాటు లేదండీ. అందరేమో పేపర్లలో నాటు సారా తాగి చనిపోయారని వేశారండి. నాటు సారా అయితే కాదండి.)

(అప్పారావు భార్యః ఇంట్లో పని చేస్తూ చేస్తూ ఛాతిలో నొప్పి వస్తుందని చెప్పి పడిపోయాడండి.

విలేఖరిః సారా అలవాట్లు ఏమైనా ఉన్నాయమ్మా?

అప్పారావు భార్యః అసలు మా ఆయనకు ఏ అలవాట్లు లేవు.

విలేఖరిః నాటు సారా తాగి ఈయన చనిపోయాడని పేపర్లలో రాశారు కదా!

అప్పారావు భార్యః పేపర్లలో రాసి ఇలా మమ్మల్ని అల్లరి చేశారండి. మమ్మల్ని ముంచేస్తున్నారండి. ఇంటిలో ఉన్న వాళ్లను బయటకు లాగుతున్నారండి. ఈ సారా వల్ల కాదండి చనిపోయింది. మా ఆయనకు అసలు ఆ అలవాటే లేదండి బాబు. ఆయన చనిపోయాడని మేము ఏడుస్తూ ఉంటే ఇలా అల్లరి చేయాలని పెట్టారండి. రాజకీయాలు చేస్తున్నారండి. ఆ రాజకీయాలు మాకు ఏం తెలుసండీ బాబు? మేము ఇంట్లోనే ఉంటాము కదా! చనిపోయాడని మేము ఏడుస్తున్నామండి. ఇలా రాజకీయాలు చేసి పెడుతున్నారండి.

(ప్రధాన సచేతక్ మాట్లాడతూ సభలో శవ రాజకీయాలు చేస్తున్నారు, దీని కోసం 10 రోజుల నుండి సభను స్టాల్ చేస్తున్నారని అన్నారు)

(వీడియో ప్రదర్శన కొనసాగింపు)

సా. 4.30

(సాక్షి ఛానల్ విలేకరులు ఇటీవల జంగారెడ్డి గూడెంలో మృతి చెందిన వ్యక్తుల కుటుంబ సభ్యులతో జరిపిన సంభాషణల వీడియోలను శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సభలో ఉన్న స్క్రీన్‌లపై చూపిస్తూ వివరిస్తున్నారు)

మరణించిన వ్యక్తి పేరు: వేమవరపు గురుబ్రహ్మం

(వేమవరపు గురుబ్రహ్మం కూతురుః మాది పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు మండలం దేవాయగూడెం. మా నాన్నగారి పేరు వేమవరపు గురుబ్రహ్మం. ఆయన గత మూడు సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నారు. మంచం మీద నుంచి కాలు కింద పెట్టేవారు కాదు, అనుకోకుండా ఫిట్స్ వచ్చి చనిపోయారు. కానీ సారా తాగారు అని ఆయన మీద కేసు వచ్చింది, ఆయన చాలా మంచివారు. ఆయన మీద ఇలా రావడం మాకు చాలా బాధగా ఉంది. ఈ కేసు ఎవరు పెట్టారో మాకు

తెలియట్లేదు. మా వెనుక ఎవరూ తిరిగేవాళ్ళు లేక మేము ఊరుకున్నాము. ఆ కేసు ఎవరు పెట్టారో మాకు తెలియాలి).

మరణించిన వ్యక్తి పేరు: వెంకట రమణ, జంగారెడ్డి గూడెం

(వెంకట రమణ సోదరి: 2018 నుంచి తనకి మందు తాగే అలవాటుంది. ఆసుపత్రికి తీసుకెళ్ళేవాళ్ళం. అతను డ్రింకు గట్రా తీసుకునేవాడా అని అడిగేవారు, తాగుడు వల్ల అతనికి లివర్, ఎముకలు అన్నీ తినేసాయి. ఎక్స్‌రే, స్కానింగ్, బ్లడ్ టెస్టులు అన్నీ తీసారు. టీబీ టెస్టు కూడా చేశారు. రెండు నెలలు మాత్రం ఇవి వాడండి, ఆ తరువాత అతని స్టేజిని బట్టి చూస్తామని చెప్పారు. తాగుడు వల్ల నీకు ఇలా జరిగింది, లివర్ ప్రాబ్లమ్, హార్ట్ చుట్టూతా తినేసింది, ఎముకలను కూడా తినేసింది. నువ్వు కచ్చితంగా చనిపోతావు. నువ్వు బతుకుతావని మాకు కూడా నమ్మకం లేదు అని చెప్పేశారు).

(వెంకట రమణ తల్లి: 4 సంవత్సరాల నుంచి కూడా, ఎన్ని సార్లు వద్దని చెప్పినా నేనే ఆసుపత్రికి తీసుకువెళ్ళేదాన్ని. మీ అమ్మగారి మొహం చూసి కూడా నువ్వు మానట్లేదు, నీకు భార్యా పిల్లల్లేరా? ఎందుకు ఈవిడని ఇలా ఏడిపిస్తున్నావు? నీ తల్లి కాబట్టి నిన్ను పట్టుకుని తిరుగుతుంది, భార్యా కానీ పిల్లలు కానీ వస్తున్నారా నీతో? కన్న ప్రేమ వదులుకోలేక నీతో తిరుగుతుంది కాబట్టి ఈ సారైనా నువ్వు మందు మానకపోతే మేము ట్రీట్‌మెంటు చెయ్యం అని పుస్తకం విసిరేసారండి).

మరణించిన వ్యక్తి పేరు: సత్యనారాయణ, బుట్టాయిగూడెం.

(సత్యనారాయణ కుమారుడు: మా నాన్నగారి పేరు సత్యనారాయణ, వయస్సు 73 సంవత్సరాలు. ఆయనకి గత పది సంవత్సరాల నుంచి దగ్గు, ఆయాసం ఉంది. 6వ తేదీ తెల్లవారుజామున దగ్గు, ఆయాసం వచ్చింది. ఫ్లెమ్ అడ్డుపడి ఊపిరి ఆడట్లేదని, ఇక్కడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళామండి. వాళ్ళు ఆక్సిజన్ పెట్టారు, 6 గంటల వరకు ఉంచుకున్నారు. బాగానే ఉంది, ఇంటికి తీసుకెళ్ళిపోండి అన్నారు. ఇంటికాడికి తీసుకొచ్చేసామండి, ఫరవాలేదు, బాగానే ఉన్నారు. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో దగ్గు, ఆయాసం వచ్చి ఊపిరి ఆగిపోయిందండి. సమస్య ఏమిటంటే, అక్కడ ఉన్న సారా మరణాలు లిస్టులో మా నాన్నపేరు కలిపేశారు).

(సత్యనారాయణ కోడలు : కనీసం బయటకు వెళ్ళి టీ కూడా తాగరు మా ఇంట్లో పిల్లలు గానీ పెద్దలు గానీ. మాది బుట్టాయిగూడెం, మాది జంగారెడ్డి గూడెం కాదు మొర్రో, సిట్యుయేషన్ బట్టి ఇక్కడకు రావల్సి వచ్చింది అని చెప్పినా ఎవరూ వినలేదండి. బుట్టాయిగూడెంలో ఉంటే మాకు ఈ బాధ ఉండేది కాదేమో, జంగారెడ్డి గూడెంకి తీసుకెళ్ళడం వల్లే, ఈ ఇబ్బంది వచ్చిందేమో, ఆ లిస్ట్‌లోకి వెళ్ళిపోయారేమో అనుకుంటున్నాము. పెద్దాయన చనిపోయారు అనే బాధ కంటే, ఈ ఇబ్బందులు ఎక్కువయ్యాయి మాకు. పేపర్లలో కూడా వచ్చేసింది, అందరూ వచ్చి అడుగుతున్నారు ఇదేంటి ఇదేంటి అని)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా ఒకసారి గమనించమని అడుగుతున్నా, నిజంగా జరగనిది జరిగినట్లుగా చూపించాలని, విషపూరితమైన కుట్రతో ఏ రకంగా, ఒక చంద్రబాబు, ఒక ఈనాడు, ఒక ఆంధ్రజ్యోతి, ఒక టీవీ5, రాష్ట్రంలో రాజకీయాలను ఏ విధంగా భ్రష్టు పట్టిస్తున్నారో చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనాలు అవసరం లేదు. ఇంత దారుణంగా పొలిటికల్ సిస్టమ్ పొల్యూట్ చేస్తున్నారు అధ్యక్షా. నాటు సారా అన్నది ఇప్పుడు వచ్చింది కాదు. ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా దాని తయారీ జరుగుతూనే ఉంది. నాటు సారా అనేది ఇప్పుడే కొత్తగా వచ్చిందని చంద్రబాబునాయుడు గారు ప్రొజెక్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారు, ఇది వాస్తవం కాదు. కానీ దానిని గట్టిగా ఆపడానికి ప్రయత్నించింది మాత్రం మన ప్రభుత్వమేనని గట్టిగా చెప్పగలను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

దీని కోసం, అదే పనిగా Special Enforcement Bureau (SEB)ని తీసుకు వచ్చి, గట్టి ఆదేశాలు కూడా ఇచ్చాము. మద్యం అలవాటును మానిపించాలని, గట్టిగా ప్రయత్నం చేసింది కూడా మన ప్రభుత్వమేనని చెప్పడానికి గర్వపడుతున్నాను అధ్యక్షా. మద్యం అలవాటును మానిపించాలనే ఉద్దేశంతో, మద్యం ధరలను షాక్ కొట్టే విధంగా పెంచాము. అలా పెంచినప్పుడు, ఎందుకు పెంచుతున్నారని గోల చేసింది కూడా వాళ్ళే. వేరే రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం, నాటు సారా సరఫరా పెరుగుతుందని చెప్పి SEB, ఇతర ప్రజా ప్రతినిధుల దగ్గర నుంచి నాకు కూడా feed back రావడంతో, మళ్ళీ రేట్లను తగ్గించాము. మంచి చేయాలనే ఉద్దేశంతో, 43,000 బెల్ట్ షాపులను రద్దు చేశాము. 4,380 షాపులుంటే, గతంలో పర్మిట్ రూములని చెప్పి, అక్కడే అనుమతులిచ్చేవారు. ఆ పర్మిట్ రూముల్లో ఒక 20 మంది కూర్చుని అక్కడే మందు తాగేవారు. ఎవరైనా ఆడవాళ్ళు ఆ దారి వెంట పోవాలంటే చాలా ఇబ్బందులు పడేవారు. మనం అధికారంలోకి వచ్చిన తరువాత, మద్య నియంత్రణలో భాగంగా 43,000 బెల్టు షాపులను రద్దు చేయడమే కాకుండా 4,380 షాపుల పక్కన ఉన్న పర్మిట్ రూములను కూడా రద్దు చేశాము. ఇదే కాకుండా, 4,380 షాపులను 2,934కు తగ్గించాము. ఈ షాపులను తగ్గించడమే కాకుండా, ప్రైవేటు వ్యక్తుల చేతులలో ఈ మద్యం షాపులు ఉంటే, విచ్చలవిడిగా మందు పోస్తారు, బెల్టు షాపులను ఆపడానికి కుదరదు, మద్యం ఇష్టం వచ్చినట్లుగా తాగించడానికి చెక్ పెట్టాలంటే ప్రభుత్వం మద్యం షాపులను తీసుకుంటేనే జరుగుతుందనే ఉద్దేశంతో, ప్రభుత్వమే మద్యం షాపులను కూడా తీసుకుని, నడపడం జరుగుతోంది. దీని వల్ల నిర్ణీత సమయాల్లో మాత్రమే మద్యం అమ్మకాలు జరిగేలా ప్రభుత్వం అడుగులు వేసింది. గతంలో మద్యం షాపులు ప్రైవేటు వ్యక్తుల దగ్గర ఉండేవి కాబట్టి, ఎప్పుడు కావాలంటే అప్పుడు మద్యం లభించేది. మద్యం అమ్మకాలు కూడా ఇంకా ఎక్కువ పెంచాలి అనే తపన, తాపత్రయంతో ప్రతి ఊరులోనూ కూడా ఒక బెల్టు షాపు కాదు, రెండు బెల్టు షాపులు కాదు ఎక్కడపడితే అక్కడ బెల్టు షాపులు, ఇంట్లో నుంచి బయటకు వస్తూనే మద్యం కనిపించే విధంగా మద్యం దుకాణాలు అందుబాటులో ఉండేవి. ఇవన్నీ కూడా తగ్గాలనే ఉద్దేశంతో ఇప్పుడు ప్రభుత్వమే షాపులు తీసుకుంది కాబట్టి ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు

మద్యం దుకాణాలు పనిచేస్తాయి. 9 గంటల తర్వాత షాపులను బంద్ చేస్తున్నాము. ఇవ్వన్నీ కూడా మద్యాన్ని తగ్గించాలి అనే తపన, తాపత్రయంతో సిన్సియర్‌గా చేశాము. ఇందులో భాగంగానే, గతంలో రేట్లు షాక్ కొట్టే విధంగా పెంచాము. ఆ తరువాత రేట్లు విపరీతంగా పెంచేసరికి, illegal, illicit liquor వస్తున్నాయి, అవి రాకూడదు అని, మళ్ళీ రేట్లు తగ్గించేసి, కనీస నియంత్రణతో మద్యం అందుబాటులోకి తీసుకురావాలని చర్యలు చేపట్టాము. అలాగే నాటు సారా తయారీ, అమ్మకాల మీద కూడా గట్టి నిఘా వేశాము. SEB ఏర్పాటు చేయడమే కాకుండా, దాడులు కూడా విపరీతంగా నిర్వహిస్తున్నాము. కఠినంగా వ్యవహరించాం కాబట్టే, ఈ రెండున్నర సంవత్సరాల కాలంలోనే అక్షరాల 14.32 లక్షల సారా నిల్వలను స్వాధీనం చేసుకుని, ధ్వంసం చేయడం జరిగింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ సారా అనేది ఏదో కొత్తగా ఇప్పుడే పుట్టుకొచ్చినట్లు ఈ చంద్రబాబు, ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 వాళ్ళ బిల్డప్ చూస్తుంటే నాకు ఆశ్చర్యంగా అనిపిస్తుంది అధ్యక్షా. టీడీపీ హయాంలో కూడా ఈ సారాను కట్టడి చేసే ప్రయత్నాలు కొద్దోగొప్పో చేసేవాళ్ళు. వాళ్ళ 5 ఏళ్ళ కాలంలో 1,42,288 కేసులు పెట్టారు. అదే మన పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ రెండున్నర సంవత్సరాలలో, ఇప్పటికే 1,09,983 కేసులు నమోదయ్యాయి. అంటే మన 5 ఏళ్ళ కాలం అయ్యేసరికి బహుశా చంద్రబాబు నాయుడు గారు పెట్టిన కేసులకు రెట్టింపు మన హయాంలో కచ్చితంగా నమోదు అవుతాయి.

సా.4.40

చంద్రబాబునాయుడుగారి హయాంలో 1,42,000 కేసులు పెట్టారంటే దాని అర్థం ఏమిటి ? నాటు సారా ఉన్నట్టా? లేనట్టా అని అడుగుతున్నాను. ఆ కేసులు ఎందుకు పెట్టారని మీ ద్వారా చంద్రబాబునాయుడుగారిని అడుగుతున్నాను. 2016లో ఆయన నవోదయం అని ఒక పేరు పెట్టి, ఏకంగా నవోదయం పేరుతో సారాకి వ్యతిరేకంగా ప్రచారం కూడా చేశారు. చంద్రబాబునాయుడుగారి ఐదేళ్ల హయాంలో 254 బ్రాండ్స్, 7 distilleries కు కొత్తగా లైసెన్స్ ఇచ్చి మళ్లీ లిక్కర్‌ని ప్రమోట్ చేశారు.

(అధికార పక్ష సభ్యులు నవోదయం కాదు సార్ ఉషోదయం అని అన్నారు)

ఇలా చేశారు కాబట్టే సమస్య అనేది నాటు సారాది కాదు. నాటు నారాది. (అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు) కల్తీ అయినా, విషం అయినా ఎక్కడ ఉందంటే వాళ్ల మనస్సుల్లో ఉంది. వారికి అధికారం లేదన్న కడుపు మంట. మన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా అక్కచెల్లెమ్మలు సంతోషంగా ఉన్నారన్న పరిస్థితి చూడలేక కడుపు మంట అనేది కనిపిస్తోంది. వారి కడుపు ఇంకా మండాలని, ప్రతి ఒక్క సంక్షేమ అభివృద్ధి కార్యక్రమం దేవుడి దయతో, ప్రజలందరి చల్లని దీవెనలతో మరింతగా మెరుగ్గా చేయాలని దేవుడిని మనసారా కోరుకుంటున్నాను.

(జై జగన్ అని అధికార పక్ష సభ్యులు అన్నారు)

MR.SPEAKER: Now, the House is adjourned to meet again at 9am tomorrow.

(The House then adjourned at 4.42 p.m. to meet again at 9 a.m. on Thursday, the 24th March, 2022)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”